

కాకినాడలో ప్రభుత్వం చేపట్టిన 'మీజిల్స్-రుబెల్లా'టీకా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హోంమంత్రి చినరాజప్ప


అమ్మో టీకా! గాంధీనగర్ స్కూల్‌లో అమ్మాయి ఇలా..



రాజమహేంద్రవరం నారాయణపురం స్కూల్‌లో సిటీ ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ తను డాక్టర్ కావడంతో స్వయంగా చిన్నారికి టీకా వేస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY




తూర్పుగోదావరి

బుధవారం 2 ఆగస్టు 2017 • 16



సిట్టింగులు.. తస్మాత్ జాగ్రత్త!

ఆంధ్రజ్యోతి ప్రతినిధి -కాకినాడ



"పనితీరు మెరుగుపరుచుకోకపోతే ప్రజల కోసం, పార్టీ కోసం.. మళ్లీ ఆనాటి..చంద్రబాబును చూస్తారు!"

-చాలా సందర్భాల్లో సీఎం చెబుతున్న మాట

- ☆ ప్రైవేటు ఏజెన్సీలతో టీడీపీ ప్రతినిధుల సర్వే ☆ నలుగురు ఎమ్మెల్యేలకే పాస్‌మార్క్
- ☆ఎనిమిది నియోజకవర్గాలలో కొత్తవారి కోసం ఆరా? ☆ ముగ్గురు ఎంపీలకు టికెట్ అనుమానమే!
- ☆ 2019 ఎన్నికలలో అభ్యర్థులపై అధిష్ఠానం దృష్టి

2019 అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార టీడీపీ ఇప్పటి నుంచే కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జిల్లాలో పోటీ చేసేందుకు బలమైన అభ్యర్థుల కోసం ఆ పార్టీ పెద్దలు దృష్టి పెడుతున్నారు. జిల్లాలో 19 అసెంబ్లీ స్థానాలలో టీడీపీ బలం 15.. ఒక చోట మిత్రపక్షం బీజేపీ ఎమ్మెల్యే ఉన్నారు. మూడు స్థానాలలో వైసీపీ ఎమ్మెల్యేలు పదవిలో ఉన్నారు. టీడీపీకి ఉన్న 15 మంది ఎమ్మెల్యేలలో కేవలం నలుగురు మాత్రమే ఆ పార్టీ నిర్వహించిన సర్వేలో పాస్ మార్కులు సాధించినట్లు సమాచారం. మిగిలిన 11 మందిలో ఎనిమిది మందిని వచ్చే ఎన్నికలలో మార్చాల్సిందేనన్న అభిప్రాయం వ్యక్తమైంది. టీడీపీ కార్యాలయ ప్రతినిధులు, కొన్ని ప్రయివేటు ఏజెన్సీలో ఇటీవల నిర్వహించిన సర్వే ఫలితాలను క్రోడీకరించుకుని రాష్ట్ర పార్టీ కార్యాలయ ప్రతినిధులు నివేదిక రూపొందించారు. రాజధాని అమరావతి, ఏపీ ప్రజల జీవ నాడి పోలవరం ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సీరియస్‌గా దృష్టి సారించారు. ఈ విషయంలో జిల్లాల్లో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలు తమ పనితీరు మెరుగుపరుచుకోకపోతే..తాము ఇంత వరకు చేసినదంతా వృథా అయిపోతుంది. అందుకే పార్టీకోసం, ప్రజల కోసం అవసరమైతే తాను మునుపటి చంద్రబాబులా మారి కొరడా ఝులిపించక తప్పదని.. పలు సమావేశాల్లో ప్రత్యక్షంగా కొందరికి, పరోక్షంగా కొందరికి హెచ్చరిస్తూనే ఉన్నారు. అయితే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలూబాగానే నడుస్తున్నాయి. గతంతో పోలిస్తే పాలనపై పట్టు సడలిందన్న భావన సర్వత్రా నెలకొంది.ఈనేపథ్యంలో అధికారులపై ఎమ్మెల్యేలకు పట్టు తప్పిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో కొంతమంది ఎమ్మెల్యేలు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్న విమర్శలు తీవ్రంగా వస్తున్నాయి. ఇసుక, మైనింగ్, నీరు-చెట్టు పథకాలలో గ్రామ, మండల స్థాయి కార్యకర్తలకు అందకుండా చాలాచోట్ల నియోజకవర్గ స్థాయి నేతలే వాలిపోతున్నారు. రామేశ్వరంపేట మెట్ట ప్రాంతంలో **(మిగతా 15లో)**

ముగ్గురు ఎంపీలకు సీట్లు అనుమానమే..

జిల్లాలో మూడు లోక్‌సభ సీట్లకు అభ్యర్థులను కొత్తవారికి అవకాశం ఇస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాజమహేంద్రవరం ఎంపీగా ఉన్న మురళీమోహన్ 2019 ఎన్నికల నాటికి 80వ పడిలోకి చేరతారు. ఇదే తరుణంలో ఆయనకు కూడా క్రియాశీల రాజకీయాలపై ఆసక్తి సన్నగిల్లిందని చెబుతున్నారు. ఈకారణాల రీత్యా ఆయనే తప్పుకోవచ్చు. అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు.. ఆయన ముక్కుసూటిగా ఉంటారు.. ఉన్న రాజకీయనేతల్లో కొంత నిబద్ధతతో చేస్తారనే పేరుంది. ఆయన ఏం నిర్ణయం తీసుకుంటారో..దాన్ని బట్టి అక్కడ పరిస్థితి ఉంటుంది. రైల్వే శాఖ నుంచి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చినా.. పనులు మొదలు కాలేదు. దీంతో ఆయన అసంతృప్తిగానే ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. కాకినాడ ఎంపీగా ఉన్న నర్సింహం కూడా టీడీపీ నుంచి పోటీ చేయడానికి విముఖత చూపుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. 2004, 2009 అసెంబ్లీ ఎన్నికలలో జగ్గంపేట నుంచి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన ఆయన 2014లో టీడీపీ తరపున కాకినాడ ఎంపీగా **(మిగతా 15లో)**



రాస్తారోకో కోసం ట్రాక్టర్లపై తరలి వెళుతున్న పోలవరం నిర్వాసితులు

పట్టిసీమ తరహాలోనే.. పోలవరం పరిహారం చెల్లించాలి

చింతూరులో పోలవరం నిర్వాసితుల రాస్తారోకో..16లో



కిర్లంపూడిలోని తన స్వగృహంలో కుటుంబ సభ్యులు, కాపు నేతలతో కలిసి నిరసన తెలుపుతున్న ముద్రగడ

రేపు ఏం జరగబోతోంది?

3 నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానన్న ముద్రగడ ☐ నేటితో ముగియనున్న ఆంక్షలు ..7,15లో

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు లేఖ రాసిన ముద్రగడ.. మెయిన్ లో

సంక్షేమంలో..సంక్షోభం!

ఉన్నతాధికారి చోద్యంతో ఉద్యోగుల మధ్య లోపించిన సఖ్యత

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలపై ప్రభావం

బడ్జెట్ ఉన్నా 7 నెలల వేతనాలు పెండింగ్

ఆంధ్రజ్యోతి, కాకినాడ, వివరాలు...8 లో



పిఠాపురం పాదగయ క్షేత్రంలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఆయన సతీమణి శ్రేయ ..తమ కుమార్తె చిన్నారి మైత్రితో కలిసి స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు..16లో



అన్నవరం సమాచారం

అన్నవరం సత్యదేవుని సన్నిధిలో మంగళవారం 516 వ్రతాలు జరిగాయి. వివిధ విభాగాల ద్వారా రూ.6లక్షలు ఆదాయం లభించగా అన్నదాన పథకానికి రూ.17వేలు విరాళంగా సమకూరింది. దేవస్థానం విచారణ కార్యాలయం నెంబరు 08868-238163.

- అన్నవరం

సత్రం వివరం	గదులు	ఖాళీలు
సీతారామ సత్రం	93	18
ఓల్డ్‌సీసీ	47	12
న్యూసీసీ	47	8
ప్రకాశ్‌సదన్	86	20
ఎస్‌జీహెచ్	59	22
హరిహరసదన్	140	65
సత్యనికేతన్	60	30
వనదుర్గ	12	4



అంతర్వేది సమాచారం

అంతర్వేది: శ్రీ లక్ష్మీనరసింహ స్వామి నిత్యాన్నదానానికి మంగళవారం 656మంది భక్తులు విచ్చేయగా విరాళంగా రూ.25288 ప్రత్యేక టిక్కెట్ల ద్వారా రూ.22511 వచ్చినట్టు ఆలయ సహాయ కమిషనర్ వెత్సా దేముళ్లు తెలిపారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్	(రూ.)
ఫారం	63
రిటైల్	77
విత్‌స్కిన్	108
స్కిన్‌లెస్	127

నెక్.. కోడి గుడ్డు

గోదావరి జోన్
రైతు ధర రూ.3.05
తూ.గో.జోన్
రైతు ధర రూ.3.05

అమ్మపాలే అమృతం



తల్లిపాలు బిడ్డకు అందించే మొట్టమొద టి పౌష్టికాహారం. బిడ్డకు తల్లిపాలు పట్టడంవల్ల తల్లీబిడ్డ ఇద్దరు ఆరోగ్యంగా ఉంటారు. వారి మధ్య విడదీయరాని అనుబంధం ఏర్పడుతుంది. అందుకే బిడ్డ పుట్టిన నాటి నుంచి ఆరునెలల వయస్సు వరకు అవసరాన్ని బట్టి ఏడాది వరకు తల్లిపాలే తాగించాలని వైద్యులు సూచిస్తారు. తల్లిపాలలో విటమిన్‌లు, ప్రొటీన్‌లు మినరల్స్ సమపాళ్లలో ఉండడంవల్ల బిడ్డ శారీరక, మానసిక వికాసం వేగంగా వృద్ధి చెందుతుంది. కానీ ఆధునిక సమాజంలో చాలా మంది బిడ్డకు తల్లిపాలు పట్టడంలేదు. ఉద్యోగాలు, బిజీ లైఫ్, శారీరక సౌందర్యం తగ్గుతుందనే అపోహ వెరసి రకరకాల కారణాలతో పిల్లలకు డబ్బాపాలు, పౌడర్ పాలను అలవాటు చేస్తున్నారు. ఇది శిశువు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపెడుతుంది. ఈ పరిస్థితుల్లో శిశువుకు తల్లిపాలు పట్టాల్సిన ఆవశ్యకత దానివల్ల కలిగే ప్రయోజనాలపై ప్రతిఒక్కరికీ అవగాహన కలిగించేందుకు ప్రతిఏటా ఈనెల 1 నుంచి ఏడో తేదీ వరకు ప్రపంచ వ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు.

ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా..

తల్లిపాలకు, ఇతర పాలకు తేడా

ఆవుపాలలో క్యాషీన్ అనే ప్రోటీన్ ఎక్కువ మోతాదులో ఉంటుంది. ఈ ప్రోటీన్ కడుపులోకి వెళ్లాక ముక్కలు ముక్కలుగా విడిపోతుంది. దీనితో ఆహారం జీర్ణం కావడం కష్టం అవుతుంది. అదే తల్లిపాలలో ఈ ప్రోటీన్ తగినంత పరిమాణంలో ఉంటుంది.దీనివల్ల శిశువుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆహారం జీర్ణం అవుతుంది. తల్లిపాలలో లాక్టోజ్ పరిమాణం ఉండగా ఆవుపాలలో అది మోతాదు కొద్దిగా ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల తల్లిపాలు తాగే శిశువులకు చాలా మేలు జరుగుతుంది. తల్లి, గోవు పాలలోనే కొవ్వుశాతం ఒకేలా ఉన్నప్పటికీ నాణ్యతలో మాత్రం చాలా తేడా ఉంటుంది. తల్లిపాలలో ఉండే వినోబీయిక్ ఆమ్లాం శిశువు సంపూర్ణ వికాసానికి దోహదపడుతుంది. తల్లిపాలలో ఐరన్ 50శాతం వరకు ఉంటుంది. ఆవుపాలతో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. అందువల్ల ఏరకంగా చూసినా బిడ్డకు తల్లిపాలు పట్టడం ఇద్దరికీ శ్రేయస్కరం.

డబ్ల్యుహెచ్‌వో ఆధ్వర్యంలో ఏటా వారోత్సవాలు

తల్లిపాల ప్రాముఖ్యాన్ని గురించి అందరికీ అవగాహన కల్పించేందుకు ఏటా ఆగస్టు మొదటి వారంరోజులపాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యుహెచ్‌వో) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంది. మనదేశంలో బీపీఎన్ఐ అనే సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నా యి. జిల్లాలో స్త్రీశిశు సంక్షేమశాఖ(ఐసీడీఎస్) ఆధ్వర్యం లో ఏటా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భా గంగా ఐసీడీఎస్ సిబ్బంది అంగన్‌వాడీ కార్యకర్తలు తల్లిపాల ఆవశ్యకతను వివరిస్తూ గ్రామాల్లో, పట్టణాల్లో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు.

పరిశోధనలో తేలిన విషయాలు

తల్లి పాలకు సంబంధించి పరిశోధనలో అనేక ఆసక్తికరమైన అంశాలు వెలుగులోకి వచ్చాయి. తల్లి పాలు తాగించడం వల్ల శిశువుకు శ్వాస సంబంధిత వ్యాధులు, చెవిలో ఇన్ఫెక్షన్స్ వచ్చే అవకాశాలు తక్కువ, ఆస్తామా, మూత్ర సంబంధిత వ్యాధులు, చిన్నపేగు, పెద్ద పేగుల వ్యాధులు, మెదడుపై పొరల్లో వచ్చే ఇన్‌ఫెక్షన్‌లు కీళ్లవ్యాధులు, తెల్లరక్తకణాల వ్యాధులు రాకుండా అరికట్టవచ్చు. పెద్దపేగులో వుండే కొలాన్ అనే భాగానికి అలసట రాకుండా కాపాడవచ్చు. తల్లిపాలు తాగినవారికి డయాబెటిస్, ఊబకాయం, గుండెజబ్బులు వచ్చే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. గుండె పని తీరు, రక్తప్రసరణ వ్యవస్థలో ఇబ్బందులు తలెత్తే అవకాశం తక్కువ. ఆడవారిలో రొమ్ము కేన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది.

ఇవి పాటిస్తే మేలు

బిడ్డ పుట్టిన తొలి అరగంటలోనే తల్లిపాలు పట్టించడం ప్రారంభించాల్సిందే. తల్లి ఆపరేషన్ మత్తులో ఉంటే బిడ్డ పుట్టిన నాలుగు గంటలలోపు తల్లిపాలు తాగించాలి. తల్లిపాలలో తొలిగంట పట్టే పాలు అద్భుతమైన వ్యాధి నిరోధక శక్తి కలిగి ఉంటాయి. తల్లిపాలే తొలి టీకాగా మనం తెలుసుకోవాలి. ప్రతిగర్భిణికి వైద్యులు పురిటికి ముందుగానే తల్లిపాలు, శిశు సంరక్షణ గురించి అవగాహన కల్పించాలి. ఆరు నెలల గర్భిణి సమయంలోనే వైద్యులతో రొమ్ము పరీక్ష చేయించుకోవాలి. ఒకవేళ చనుమొనలు లోకి కూరుకుపోతే ఆరు, ఏడో నెల నుంచి వేళ్లతో నొక్కడంద్వారా ఇన్‌వెర్టెడ్ సిరంజ్ టెక్నిక్ ద్వారా చనుమొనల లోపాన్ని నివారించుకోవాలి. పాలిచ్చే తల్లి రోజుకు దాదాపు అరలీటర్ నుంచి లీటరు వరకు పాలు తాగాలి. పండ్లు, ఆకుకూరాలు, కాయగూరలు, క్యారెట్‌లు, పప్పులు, మాంసం వంటి బలవర్ధక ఆహారం తీసుకోవాలి. తల్లి ఆనందంగా ప్రేమతో ఆత్మవిశ్వాసంతో బిడ్డకు విధిగా పాలివ్వాలి. తనకున్న అనుమానాలను వైద్యులకు వివరించి నివృత్తి చేసుకోవాలి. పోతపాలు బిడ్డ ఎదుగుదలను అడ్డుకుంటాయి. నెలలు నిండే వరకు శిశువు కోరినప్పుడల్లా పాలు ఇవ్వాలి. మూడునెలల తర్వాత శిశువు అవసరాన్ని బట్టి పాలివ్వాలి. రెండు లేదా మూడు గంటల వరకు ఒకసారి పాలు తాగించాలి. దీన్ని టైమ్‌టేబుల్ ఫీడింగ్ అంటారు. బిడ్డకు రెండేళ్లు నిండే వరకు తల్లిపాలు తాగించాలి. ఆరోనెల నుంచి ఘనపదార్థాలు ఇవ్వాలి.

-సామర్లకోట

తల్లిపాలే సంతులిత ఆహారం

తల్లిపాలు సంతులిత ఆహారం. బిడ్డ ఆరోగ్యం, పోషణ కు అవసరమైన అన్ని రకాల పోషక విలువులు తల్లిపాలలో సమపాళ్లలో ఉంటాయి. తల్లి పాలు తాగించడంవల్ల శిశువు పెరుగుదల, ఆరోగ్యం, జీర్ణశక్తి తదితర వ్యవస్థలు అన్నీ చురుగ్గా పనిచేస్తాయి. తల్లిపాలలో ఉండే పసుపు పచ్చని కొలస్ట్రాల్ అనే పదార్థం గుండె, రక్త ప్రసరణ, నాడీ వ్యవస్థల పనితీరును అభివృద్ధి పరుస్తుంది. శిశువును ప్రమాదకరమైన పచ్చ కామెర్ల వ్యాధినుంచి కాపాడుతుంది. ఏ కృత్రిమ పాలలోనే ఉండని 100 రకాల పోషక విలువులు తల్లిపాలలో సమృద్ధిగా ఉంటాయి. ఇవి పిల్లల సంపూర్ణ ఆరోగ్య వికాసానికి దోహదపడతాయి. తల్లిపాలలో ఉండే మ్యాకోపేజెస్ అనే కణాలు శరీరంలోని బ్యాక్టీరియా వైరస్‌లను చంపి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. తల్లిపాలలో కార్బోహైడ్రేట్‌ల శాతం ఎక్కువగా ఉండడం వల్ల గెలక్టోజ్, గ్లూకోజ్‌ల వృద్ధి జరిగి శిశువులో మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుంది. తల్లిపాలలో కలిగి ఉండే డీహెచ్‌ఏ, ఏఆర్ఏ వంటి కొవ్వు పదార్థాల వల్ల మెదడు, రెటీనా తదితర ప్రధాన విభాగాల్లో కణజాలాలు అభివృద్ధి వేగంగా జరుగుతుంది.

23ప్రాజెక్టుల్లో వారోత్సవాలు నిర్వహణ



ఈ ఏడాది జరిపే తల్లిపాల వారోత్సవాలను సస్టయినింగ్ బ్రస్ట్ ఫీడింగ్ టుగెదర్‌గా పిలవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాలో 23 ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని సీడీపీవోలను ఆదేశించాం. ఈనెల 3న జిల్లా కేంద్రమైన కాకినాడలో జిల్లాస్థాయిలో ర్యాలీలు, అవగాహన సదస్సులు నిర్వహిస్తాం. వారం పొడవునా నిర్ధేశించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రాజెక్టుల పరిధిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం.

-జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శారదాదేవి

గతేడాది కంటే రెట్టింపు ఉత్పాదకత లక్ష్యం

15కోట్ల చేపనారు టార్గెట్..గోదావరిలో ఆరు కోట్ల చేప పిల్లలు వదులుతాం.. ఐదు కోట్ల కిలోల చేపల ఉత్పత్తి.. ఫిషరీస్ ఏడీ వెంకటేశ్వరరావు

దేవీచౌక్(రాజమహేంద్రవరం): గతేడాదికంటే రెట్టింపు ఉత్పాదకతను ప్రభుత్వం నిర్ధేశించిందని, దాన్ని లక్ష్యంగా చేసుకుని చర్యలు చేపడుతున్నామని మత్స్యశాఖ రాజమహేంద్రవరం డివిజన్ సహాయ సంచాలకులు జి.వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. గతేడాది 9కోట్ల చేప నారు ఉత్పత్తి చేయగా ఈ ఏడాది 15కోట్ల చేపనారు(పిల్లలు) ఉత్పత్తి చేసే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. తమ పరిధిలోని రాజమహేంద్రవరం, రామచంద్రపురం, రంపచోడవరం రెవెన్యూ డివిజన్లలో 18 మండలాలు ఉన్నాయన్నారు. ఆరోగ్యానికి చేపలు మేలు చేస్తాయని, అందువల్ల ప్రభుత్వం ఈ ఏడాది నుంచి చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి దిశానిర్ధేశం చేసిందని చెప్పారు. డివిజన్ పరిధిలోని కడియంలో చేపనారు ఉత్పత్తి కేంద్రం ఉందని, దాని ద్వారా ఇప్పటికీ 8కోట్ల9లక్షల చేప నారు ఉత్పత్తి చేశామని, నిర్ధారిత లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంకా మూడు నెలల సమయం ఉన్నందున ఈ లోపుగా లక్ష్యాన్ని చేరడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఒక హెక్టారుకు కోటీ స్పాన్ వేస్తే 30శాతం పైగా పిలిచే 20 నుంచి 25 ఎంఎం చేపపిల్లల రాబడి ఉంటుందని, మళ్లీ వాటిని ఫింగర్ లింగ్స్ అనబడే 80 నుంచి 100 ఎంఎం పిల్లలుగా పెంచుతామన్నారు. వీటిలో తరుగుదల దాదాపుగా ఉండదని చెప్పారు.

● పంచాయతీ చెరువులకు ఉచితంగా చేపనారు

చేపల ఉత్పత్తిని గణనీయంగా పెంచాలనే ప్రభుత్వ ఉద్ధేశ్యానికి అనుగుణంగా పంచాయతీ చెరువులకు ఉచితంగా చేపనారు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ మేరకు ఈ డివిజన్ పరిధిలోని 1051 పంచాయతీ చెరువులకు చేపనారు ఉచితంగా అందజేస్తున్నామని, వీటితోపాటు 55 మత్స్యశాఖ ట్యాంకులు, ఏడు రిజర్వాయర్లలో చేపల ఉత్పత్తి పెద్ద ఎత్తున చేపట్టామని చెప్పారు. ప్రైవేట్ చెరువులను లీజుకు తీసుకోవడం కూడా చేస్తున్నామన్నారు. కోరుకొండ మండలంలో రెండు, రాజానగరంలో రెండు, మండపేట మండలంలో ఒక చెరువుకు పది హెక్టార్ల మేర చేపల పెంపకానికి ఉచితంగా చేపనారు ఇచ్చామని తెలిపారు.

● గోదావరిలో...

గోదావరి నదిలో దాదాపు 12 వేల హెక్టార్ల మేర తమ పరిధిలోకి వస్తుందని, హెక్టారుకు 500 చొప్పున దాదాపు ఆరు కోట్ల చేప పిల్లలను నదిలో వదలడానికి చర్యలు చేపడుతున్నామని అన్నారు. సహజ సిద్ధంగా ఉత్పత్తి కాబడే వాటిని మినహాయిస్తే ఈ ఏడాది మత్స్యశాఖ ద్వారా రాజమహేంద్రవరం డివిజన్‌లో 5 నుంచి 7 కోట్ల కిలోల చేపల ఉత్పత్తి చేయనున్నట్టు పేర్కొన్నారు. చేపల ఉత్పత్తిని అధికం చేసే విధంగా 9మంది ఎఫ్‌డీఓలు, సిబ్బంది, తాను కృషి చేస్తున్నామన్నారు. చేపనారును ఈ ఏడాది ఉచితంగా అందజేయడంవల్ల మంచి దిగుబడి రావడానికి అవకాశం ఉందని తెలిపారు.



దళితులు, గిరిజనులపై దాడులను మొగ్గ దశలోనే అరికట్టాలి

● **కలెక్టర్ కార్తికేయ మిశ్రా**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

కలెక్టరేట్: ఎస్సీ, ఎస్టీ ప్రజల ఆర్థిక, సామాజిక భూ సంబంధ సమస్యలపై సత్వర, సమగ్ర పరిష్కారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ కార్తికేయ మిశ్రా పేర్కొన్నారు. ఈ వర్గాలపై జరిగే దాడులు, అరాచకాలను మొగ్గదశలోనే అరికట్టాలని కలెక్టర్ రెవెన్యూ, పోలీస్ అధికారులను కోరారు. మంగళవారం కలెక్టరేట్ కోర్టు హాలులో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నివారణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. దళిత, గిరిజనులపై జరిగే ఆకృత్యాలు ప్రధానంగా భూమి, ఆస్తి అంశాలకు సంబంధించిన వివాదాలే కారణమవుతున్నాయన్నారు. వీటికి సంబంధించిన సమస్యలపై అర్జీలు, ఫిర్యాదులు ప్రజావాణిలో ఎక్కువగా వస్తున్నాయన్నారు. వీరికి సంబంధించిన సమస్యలపై 15రోజులకొకసారి డివిజన్‌స్థాయిలో ఆర్డీవోలు, డీఎస్పీలు సమీక్షించాలన్నారు. దాడులు, అరాచకాలకులోనైన బాధితులకు పరిష్కారంకోసం వెంటనే చర్యలు చేపట్టాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. అట్రాసిటీ కేసుల పరిష్కారంలో అవినీతికి, వివాదాస్పద, అనుచిత చర్యలకు పాల్పడే అధికారులు, సిబ్బందిని ఉపేక్షించమని హెచ్చరించారు. ఈనెలాఖరులోగా మరోసారి సమావేశం నిర్వహిస్తామన్నారు. ఎస్పీ విశాల్‌గున్ని మాట్లాడుతూ అన్నివర్గాల ప్రజలు పరస్పర అవగాహన, ఆదరణ పెంపొందించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. సామరస్యం నెలకొల్పేందుకు రెవెన్యూ, పోలీసు అధికారులు నిర్మాణాత్మక కృషిచేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీలు ఆర్.గంగాధరరావు, ఆద్నాన్ నయీమ్ అస్మీ, జేసీ-2రాధాకృష్ణమూర్తి, డీఆర్వో ఎం.జితేంద్ర, సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు శోభారాణి, ఆర్డీవోలు, డీఎస్పీలు పాల్గొన్నారు.

నేడు జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక

కాకినాడ సిటీ: బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. ఈ కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కలెక్టర్, ప్రిసైడింగ్ అధికారి కార్తికేయమిశ్రా ఆధ్వర్యంలో ఈ ఎన్నిక కార్యక్ర మం జరగనుంది. ఉదయం 11 గంటల సమయంలో జడ్పీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను జడ్పీటీసీలు ఎన్నుకుంటారు. వాస్తవానికి సమావేశ హాలులోకి నిర్ణయించిన సమయం 10గంటల నుంచి సభ్యులను హాల్లోకి పంపిస్తారు. చైర్మన్, వైస్ చైర్మన్ పదవులకు ఎవరైనా పోటీలో ఉంటే ఎన్నిక నిర్వహిస్తారు. లేదంటే ఏకగ్రీవమే. ఎన్నిక జరిగితే పోటీలో ఉన్న వారికి జడ్పీటీసీలు చేతులు ఎత్తి వారి అభిప్రాయంమేరకు నిర్ణయం ఉంటుంది. పోటీలో ఎవరూ ఉండరని తెలుస్తోంది. జిల్లా పరిషత్‌కు 60 మంది జడ్పీటీసీలు ఉన్నారు. 45 మంది అధికార టీడీపీకి మెజార్టీ సభ్యులు ఉన్నారు. ప్రతిపక్ష వైసీపీకి 15మంది ఉన్నారు. ఇద్దరు కో-ఆప్షన్ సభ్యులు ఉన్నారు. జడ్పీటీసీలు 60మందికి ఓటు హక్కు ఉంటుంది. కో ఆప్షన్ సభ్యులకు ఓటు హక్కు ఉండదు. జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగే ఎన్నిక ప్రక్రియకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది.

అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



జగన్నాథరావుకు విరాళం అందిస్తున్న దాత బాలేపల్లి శ్రీనివాస్

అన్నవరం: సత్యదేవుని సన్నిధిలో ప్రతినిత్యం భక్తులకు అందిస్తున్న ఉచిత నిత్యాన్నదాన పథకానికి మంగళవారం ఒకదాత రూ.లక్ష విరాళంగా అందజేశారు. విశాఖజిల్లా పాయకరావుపేటకు చెందిన బాలేపల్లి శ్రీనివాస్ ఈ మొత్తాన్ని చెక్కు రూపంలో ఈవో జగన్నాథరావుకు అందజేశారు. వీటిపై వచ్చే వడ్డీతో ప్రతియేటా జూన్ 16వ తేదీన బాలేపల్లి బాపి రాజుపేరున అన్నదానం జరిపించాలని కోరారు.

కొనసాగుతున్న ఎస్జీటీ కౌన్సెలింగ్

● **మరో రెండు రోజులు జరిగే అవకాశం**

కాకినాడ (ఆంధ్రజ్యోతి): టీచర్ల బదిలీ కౌన్సెలింగ్ ప్రక్రియ చేపట్టి 11 రోజులు పూర్తవుతోంది. సుమారు 4 ఏళ్ల తర్వాత బదిలీలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో టీచర్లు పెద్ద సంఖ్యలో బదిలీకోసం దరఖాస్తు చేశారు. దీంతో గత నెల 22 నుంచి 31 వరకు బదిలీ కౌన్సెలింగ్ ప్రక్రియకు ఇచ్చిన షెడ్యూల్ రోజురోజుకూ మారుతోంది. పైగా అమరావతి నుంచి విడుదల చేయాల్సిన సర్వర్ లాక్ సకాలంలో ఇక్కడ ఓపెన్ కాకపోవడం కొంత సమస్య అయ్యింది. ఆది, సోమవారాల్లో జరిగిన ఎస్జీటీ కౌన్సెలింగ్ కాస్త మందకొడిగా సాగినా మంగళవారం నుంచి ఊపందుకుంది. 2250 మంది ఎస్జీటీలకు బదిలీ పూర్తయ్యింది. ఇంకా మరో రెండువేలకు పైగా మంది క్యూలో ఉన్నారు.

మండపేట పురపాలక సంఘం

పబ్లిక్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం.395/2014-జి1   ది.31-07-2017

మండపేట పురపాలక సంఘ పరిధిలో రెవెన్యూ సర్వే నెం.629/1, 630/1, 631/A, 631/1A2 మండపేట నందు గల విస్తీర్ణము ఎ 4.74 సెంట్లు ఇండస్ట్రీయల్ మరియు రెసిడెన్షియల్ వినియోగము నుండి కమర్షియల్ వినియోగముగా మార్పు చేయుటకు ప్రభుత్వము వారు మెమో నెం.2339/హెచ్1/2015, ది.22-06-2017 నందు నోటిఫికేషన్ జారీచేసియున్నారు. ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 15 దినములలో ఏమేనా అభ్యంతరములు/సూచనలు ఉన్న యెడల ఈ కార్యాలయమునకు లిఖిత పూర్వకముగా తెలియపరచవలసినదిగా మండపేట పట్టణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

మండపేట
ది.31-07-2017

కమీషనరు
మండపేట పురపాలక సంఘం

కాకినాడ నగరపాలక సంస్థ

'e' ప్రోక్యూర్మెంట్ నోటిఫికేషన్

ఆర్.ఒ.సి.నెం.4848/2017-ఇ.2   ది.01-08-2017

ఎపి 'e'ప్రోక్యూర్మెంట్ ప్లాట్ ఫారం ద్వారా రూ.90,83,065/-లు అంచనా కాంట్రాక్ట్ విలువతో పదిహేను పనులకు ఆన్లైనులో ఈ దిగువ విధముగా టెండర్లు పిలవడమైనది.

డాక్యుమెంట్ డౌన్‌లోడుకు ఆఖరి గడువు :ది.05-08-2017 సా.గం.4.00 వరకు
బిడ్ సబ్మిషన్‌కు ఆఖరి గడువు :ది.05-08-2017 సా.గం.4.30 వరకు

ఇతర వివరముల కొరకు 'ww:\tender.apeprocurement.gov.in' నందు 'e' ప్రోక్యూర్మెంట్ మార్కెట్ ప్లేసులో పొందవచ్చును.

ఆఫీసు చిరునామా: కమీషనర్, నగరపాలక సంస్థ, కాకినాడ-533001
కాల్‌సెంటర్ ఫోన్: 0884-2357722. e-mail: kkd_mplcorp@yahoo.com

S.ALEEM BASHA, కమీషనర్
నగరపాలక సంస్థ, కాకినాడ

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
తుని బ్రాంచ్, తూర్పుగోదావరి జిల్లా, ఫోన్ నెం.08854-252226

స్వాధీనత ప్రకటన

సెక్యూరిటైజేషను అండ్ రి కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసేట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 (2002 యొక్క యాక్టు 54) సెక్షన్13 (12) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (2002 యొక్క యాక్ట్ 54) సెక్షన్ 13 (12) మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూ 3 క్రింది సంక్రమించిన అధికారులను వినియోగిస్తూ దిగువ తెలిపిన ఋణ గ్రహీతల బకాయిల వివరాలు యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకం దారు డిమాండ్ నోటీసులో పేర్కొనబడిన మొత్తము మరియు వడ్డీ, ఇతర ఖర్చులతో తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొన్న ఋణ గ్రహీతలను కోరుతూ దిగువ తెల్పిన తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించడంలో విఫలమైనందున ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ మొక్క రూల్ 8 మరియు 9 తో చదువుకోవలసిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు తేది 27-7-2017న బ్యాంకుకు తనఖా పెట్టిన ఆస్థులను స్వాధీనత తీసుకున్నారు. ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సాధారణ ప్రజానీకానికి మరియు ఋణగ్రహీత సదరు ఆస్థితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్థికి సంబంధించి ఎట్టి లావాదేవీలైన దిగువ తేది మరియు వడ్డీ ఖర్చులతో సహా కెనరా బ్యాంకు, తుని బ్రాంచి, తూర్పుగోదావరి జిల్లా ఛార్జికి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామ	డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం	ఆస్తుల వివరములు
1. శ్రీ సాంభార సత్యప్రసాద్ S/o లేటు శ్రీ సన్యాసి శర్మ D.No. 2-59/7, సాయినగర్, రంపచోడవరం తూర్పుగోదావరి జిల్లా	14,03,823/- మరియు వడ్డీ ఇతర ఖర్చులు డిమాండ్ నోటీసు తేది 17-10-2016	తూర్పుగోదావరి జిల్లా, తుని మండలం ఎస్.అన్నవరం గ్రామం జగన్నాథగిరి గ్రామం ఏరియా, తలుపులమ్మ తల్లి దేవాలయం రోడ్డు లోనున్న సర్వేనెం.5/3 ప్లాట్ నంబరు 1లో విస్తరించి ఉన్న 326.66 చదరపు గజములలోని సాయి టౌన్‌షిప్ అను భవనపు సముదాయంలోని రెండవ అంతస్తు నందు గల భవనం మొత్తం విస్తీర్ణం 108.66 చదరపు గజముల విడదీయరానటువంటి ఆవిబాద్యపు ఆర్.సి.సి. బిల్డింగ్ మొత్తం చదరపు హద్దులో ఉత్తరం:25 అడుగుల వెడల్పుగల లే అవుట్ రోడ్డు, దక్షిణం: 44 అడుగుల తలుపులమ్మ అమ్మవారి దేవాలయానికి వెళ్ళురోడ్డు, తూర్పు: ప్లాట్ నంబరు 67లో కొంత భాగము మరియు ప్లాటు నంబరు 2లో కొంతభాగము పడమర:రోడ్డు.

తేది:
స్థలం: తుని

అధీకృత అధికారి
కెనరా బ్యాంక్

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు ప్రజలు సహకరించాలి

డొంకరాయి: ఆంధ్రప్రదేశ్‌ను ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దటానికి టీడీపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి కెవి.రమణ అన్నారు. మంగళవారం డొంకరాయి జిల్లా పరిషత్ పాఠశాలలో తట్టు, రుబెల్లా వ్యాధులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధుల నుంచి కాపాడేందుకు 9నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు ఈటీకాలు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో మంగంపాడు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శేషగిరిబాబు, పీహెచ్‌సీ సిబ్బంది, అంగన్‌వాడీ వర్కర్ జయకుమారి, జిల్లా పరిషత్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఊరూరా ఫ్రెండ్లీ పోలీస్ కార్యక్రమం

దేవీపట్నం: మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసులు విస్తృతంగా పర్యటించి బెల్టుషాపుల నియంత్రణ, నాటుసారా నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పిం చారని ఎస్ఐ ఎన్.రాజు తెలిపారు. నాటుసారా, బెల్టుషాపులపై మహిళలు ఉక్కుపాదం మోపాలని, వీటిపై ఎటువంటి సమాచారం ఉన్నా తెలియజేయాలన్నారు. అధికలోడుతో నడిపే ఆటోలపై చర్యలు చేపడతామని హెచ్చరించారు. కానిస్టేబుల్స్ దత్తత గ్రామాల్లో తరచూ పెట్రోలింగ్ చేపడుతూ పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తారన్నారు.

3వరకు పింఛన్ల పంపిణీ

వై.రామవరం: జూలై నెలకు సంబంధించి వృద్ధాప్య, వికలాంగ, వితంతు పింఛన్లు ఆగస్టు 1 నుంచి 3వ తేదీ వరకు పంపిణీ చేస్తామని ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. నిర్దేశిత పంపిణీ కేంద్రాల వద్ద ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. సకాలంలో పింఛన్లు తీసుకోకపోతే ఆ సొమ్ములు సంబంధిత ఏజెన్సీకి తిరిగి జమ చేస్తామన్నారు.

'హక్కుల కోసం పోరాడదాం'

చింతూరు: ప్రతి ఆదివాసీ తన హక్కుల కోసం పోరాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రచార కార్యదర్శి దుమ్మిరి సురేష్ పేర్కొన్నారు. మంగళవారం ఆదివాసీ జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ ఈనెల 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సం ఘనంగా జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు. అందుకు ప్రతి ఆదివాసీ కదలిరావాలన్నారు. ఆదివాసీ హక్కులు, చట్టాలు కాలరాస్తున్న తరుణంలో ఉద్యమ ఆవశ్యకత ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో వంజం సుబ్బారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

వై.రామవరం: వై.రామవరం ఒకటో అంగన్‌వాడీ కేంద్రానికి నూతనంగా నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఐసీడీఎస్ సీడీపీవో దుర్గావాణి పర్యవేక్షణలో మండల పరిషత్ అధ్యక్షురాలు కర్రా వెంకటలక్ష్మి, సర్పంచ్ గుడ్ల సత్యవతి రిబ్బన్ కత్తిరించి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశానికి తహసీల్దార్ ఎండీ యూసఫ్‌జిలానీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలు, ఐదేళ్లలోపు పిల్లలకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని, కిట్లు, ఇతర పౌష్టికాహార పదార్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాజేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు సత్యవతి, బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

మారేడుమిల్లి: పేకాట ఆడుతున్న ఆరుగుర్ని పోలీసులు అరెస్టు చేశారు. మారేడుమిల్లి గ్రామ శివారు వేటుకూరు వెళ్ళే మార్గంలో సోమవారం రాత్రి పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఎస్ఐ తులసీరామ్ దాడిచేసి పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.1480 స్వాధీనం చేసుకునిన, రంపచోడవరం కోర్టులో హాజరుపర్చారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం



రంపచోడవరంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పీవో

రంపచోడవరం: తట్టు-రుబెల్లా ఎమ్మార్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నూరు శాతం అమలు చేయాలని ఐటీడీఏ పీవో ఏఎస్ దినేష్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని ఇర్లపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక పాఠశాలలో ఏర్పాటుచేసిన తట్టు-రుబెల్లా వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ పరిధిలోని ఏడు మండలాల్లో 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఏజెన్సీలో 55వేల మందికి వ్యాక్సిన్ నను వేసేందుకు 1046 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. త్వరలో హెల్త్ వలంటీర్లను కూడా ఏర్పాటు చేస్తామని, వ్యాక్సిన్ వల్ల ఇబ్బందులు పడితే సంబంధిత పీహెచ్‌సీ, ఏఎన్ఎంలను సంప్రదించాలని సూచించారు. మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సేంద్రీయ పంటల ద్వారా పండించిన ఆహార పదార్థాలను తింటే, రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా వుండవచ్చన్నారు. కార్యక్రమంలో ఏడీఎంఅండ్‌హెచ్‌వో ఎం.పవన్‌కుమార్, డీఎంవో ప్రసాద్, తహసీల్దారు పి.రామోజి, ఎంపీడీవో బి.సరస్వతి, ఏటీడబ్ల్యూవో సుజాత, వైద్యురాలు ఎస్.ఇందుశ్రీ, ఎంపీహెచ్‌వో రామకృష్ణ, సీతపల్లి గడి బాపనమ్మ గుడి చైర్మన్ పండా చెల్లన్నదొర తదితరులు పాల్గొన్నారు

ఎస్టీ బాలుర హాస్టల్లో: రంపచోడవరం ఎస్టీ బాలుర హాస్టల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఉప సర్పంచ్ కెవిఎన్ గురుప్రసాద్, వార్డు సభ్యులు సంకురు పెంటమ్మలు ప్రారంభించారు. పెదగెద్దాడ పీహెచ్‌సీ సిబ్బంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, వార్డెన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తట్టు,రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమం

దేవీపట్నం: తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ టీకా కార్యక్రమాన్ని ఎంపీపీ పండా జయలక్ష్మి ఇందుకూరుపేటలో లాంచనంగా ప్రారంభించారు. దేవీపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.దుర్గాప్రసాద్, డా.సాగరికలు టీకాలు వేశారు. 9 నెలల నుంచి 15ఏళ్లలోపు చిన్నారులకు సెప్టెంబర్ 9వరకు టీకాలు వేస్తామని డా.దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. ఇందుకూరుపేటలో జరిగిన కార్యక్రమంలో ఇందుకూరుపేట పీహెచ్ సీ వైద్యాధికారి డా. విక్రమ్, ఎంఈవో గంజి వీరభద్రరావు, టీడీపీ నాయకులు ముండ్రు మధుసూదనరావు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జె.ఎస్.నగేష్. తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక వేయించాలి

మారేడుమిల్లి: తట్టు-రుబెల్లా టీకా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని 9 నెలల నుంచి 15 ఏళ్ల ప్రతి పిల్లలకు తప్పక వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై వుందని ఎంపీపీ కొండ్ల సీతా మహాలక్ష్మి అన్నారు. మంగళవారం ఏపీ గురుకుల పాఠశాలలో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి రూన్సీ, జడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు జి.అనిల్ ప్రసాద్, టీడీపీ మండల కన్వీనర్ కాసగాని సూరిబాబుగౌడ్, బసవ భుజంగరావు తదితరులు పాల్గొన్నారు.

బొడులూరు ఆశ్రమ పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి ప్రసాదరావు టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎంపీడీవో కెఎస్ సూర్యనారాయణ; వైద్యాధికారి ప్రశాంత్‌రాజ్, ప్రధానోపాధ్యాయుడు టి.రాజబాబు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పక ఇప్పించాలి

గంగవరం: తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని ఎంపీపీ తీగల ప్రభ అన్నారు. స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్నిఎంపీపీ ప్రభ లాంచనంగా ప్రారంభించారు. పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ లిడియా అధ్యక్షతన పిల్లల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీపీ మాట్లాడుతూ ప్రజల వైద్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వాస్పత్రులను ఉపయోగించుకుని వైద్యం పొందాలి తప్పితే మూఢనమ్మకాలు నమ్మకూడదన్నారు. పిడతమామిడి పీహెచ్‌సీ పరిధిలో తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు గల 2496మంది పిల్లలకు తొలిరోజు 1353 మందికి వ్యాక్సిన్ అందించామని పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. పిడతమామిడి పీహెచ్‌సీ పరిధిలో ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీని జడ్పీటీసీ సభ్యుడు పాము సూర్యకాంతం ప్రారంభించారు. గంగవరం పీహెచ్‌సీ పరిధిలో 2667మందికి 1300మందికి వ్యాక్సిన్ అందించామని డాక్టర్ లిడియా తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ విల్సన్, డాక్టర్ భవానీశంకర్, ఎంపీటీసీ బుల్లియ్యమ్మ, సర్పంచ్ కలుముల అక్కమ్మ, ఎస్ఐ రామలింగేశ్వరరావు, ఆర్ఐ చిరంజీవిబాబు, ఏఎస్ఐ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయురాలు నర్సయ్యమ్మ, ఎంపీహెచ్ఈవోలు పీటర్, రాజబాబు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

1,460 మంది విద్యార్థులకు టీకాలు

ఎటపాక: మొదటి రోజు ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం మంగళవారం విజయవంతమైంది. మండలంలోని మూడు పీహెచ్‌సీలైన గౌరిదేవిపేట, నెల్లిపాక, లక్ష్మీపురం పరిధిలోని పాఠశాలల్లో చదివే ప్రతీ విద్యార్థులకు మీజిల్స్ -రుబెల్లా వ్యాధి నిరోధక టీకాలు వేశారు. గౌరిదేవిపేట పీహెచ్‌సీ పరిధిలోని పాఠశాలల్లో తొలిరోజున 414 మంది విద్యార్థులకు టీకాలు అందించాలని టార్గెట్ పెట్టుకోగా, 357 మంది చిన్నారులకు టీకాలు వేశారు. నెల్లిపాక పీహెచ్‌సీ పరిధిలో మొదటి రోజు 997 మంది చిన్నారులకు టీకాలు వేయాల్సి ఉండగా 841 మంది టీకాలు వేశారు. లక్ష్మీపురం పీహెచ్‌సీ పరిధిలో తొలిరోజు 286 మందికి లక్ష్యం పెట్టుకోగా, 262 మంది ఎంఆర్ టీకాలు అందించారు. వైద్యులు ఉదయ్ కుమార్, స్వప్నికరెడ్డి, విజయభూషణ్ ఎంఆర్ వ్యాక్సిన్‌పై పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పిల్లలకు ఆరోగ్య ప్రదాయిని ఎంఆర్ వ్యాక్సిన్

వై.రామవరం: తట్టు, పొంగు వ్యాధుల నుంచి పిల్లలను కాపాడేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ దోహదపడుతుందని చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని యార్లగడ్డ ఆశ్రమ పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ ఎండీ యూసఫ్ జిలానీ, ఎంపీడీవో బాపన్నదొర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. పాఠశాలల్లో వసతిగృహ విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్లు వేశారు. తొమ్మిది నెలల నుంచి 15ఏళ్లలోపు వయస్సు పిల్లందరికీ వ్యాక్సిన్ అందిస్తామన్నారు. వసతి గృహాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. అనంతరం పి.యర్రగొండ గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో సత్యేంద్ర కుమార్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి తులసిదాస్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శాంతామణి, గురుకుల ప్రిన్సిపాల్ చిట్టిబాబు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్ టీకా కార్యక్రమం పకడ్బందీగా నిర్వర్తించాలి

చింతూరు: ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వర్తించాలని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం కస్తూర్బా పాఠశాలలో పీవో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పీవో పలు సూచనలు ఇచ్చారు. ప్రతి చిన్నారికి టీకా వేయాలన్నారు. నిర్దేశిత లక్ష్యం అధిగమించాలన్నారు. డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ డా.పుల్లయ్య, ఎంపీడీవో వెంకటరత్నం, హెల్త్ సూపర్‌వైజరు రాంప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


చింతూరులో ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు


దేవీపట్నం మండలం గౌరిదేవిపేట జడ్పీ పాఠశాలలో ఎమ్మార్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం


మారేడుమిల్లిలో వ్యాక్సినేషన్ ప్రారంభిస్తున్న ఎంపీపీ

మోతుగూడెంలో ఏపీజీఈఆర్ సర్వే పూర్తి

మోతుగూడెం: చింతూరు మండలం మోతుగూడెం పంచాయతీ పరిధిలోని మోతుగూడెం, పొల్లూరు, ఫోర్‌బై క్యాంపు, మల్లవరం, ఎంసీడీ క్యాంపుఇంతులూరు వాగు, ఒడియా క్యాంపులోని గ్రామాల్లో ఏపీజీఈఆర్ సర్వేలో భాగంగా 5నుంచి 14ఏళ్ల పిల్లల వివరాలను ఏపీజీఈఆర్ పాఠశాల ఉపాధ్యాయులు మీనా కబ్బారావు సేకరించారు. ఎంత మంది విద్యార్థులు పాఠశాలల్లో నమోదయ్యారు, గ్రామం వదిలి వెళ్లిన వారి వివరాలు సేకరించారు. ఇంకా బడిలో చేరని, డ్రాపౌట్ విద్యార్థుల వివరాలు సేకరించి ఏపీజీఈఆర్ ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. కార్యక్రమంలో మోతుగూడెం జడ్పీ పాఠశాల హెచ్ఎం తుర్రం లక్ష్మయ్య, ఉపాధ్యాయులు రాజబాబు, చుక్కమ్మ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

అడ్డతీగల: మండలంలోని గొంటువానిపాలెం గ్రామానికి చెందిన మొర్ల అర్జునరావు పాము కాటుకు మృతి చెందడంతో కుటుంబీకులకు సోమవారం సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి రూ.2లక్షలు నగదు చెక్కు రూపంలో స్థానిక టీడీపీ మండలాధ్యక్షుడు ఆడారి నాగబాబు, నాయకులు అందించారు.

సారా బట్టీలపై దాడి సారా ఊట ధ్వంసం

దేవీపట్నం: మండలంలోని ఇందుకూరు గ్రామంలో నాటుసారా కాస్తున్న బట్టీలపై దేవీపట్నం ఎస్సై ఎన్.రాజు ఆధ్వర్యంలో పోలీసులు దాడులు చేశారు. సుమారు 2000లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్టు ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో ఇందుకూరు గ్రామ డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు





ఉపకరణాల కోసం దరఖాస్తుల స్వీకరణ

వై.రామవరం: మండలంలోని వయోవృద్ధులకు అవసరమైన ఉపకరణాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎంపీడీవో బాపన్నదొర తెలిపారు. ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో వయోవృద్ధులకు అవసరమైన ఉపకరణాలు అందిస్తామన్నారు. చేతి కర్రలు, కళ్లజోళ్లు, ఎంసీఆర్ చెప్పులు, వీల్ చైర్, రెండుచక్రాల తోపుడు బండి కొరకు అవసరమైన వయోవృద్ధుల జాబితాను తయారుచేసి ఆ సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. పూర్తి వివరాలకు ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెల మృతి

రూ. 50 వేల మేర ఆస్తి నష్టం..



మృతి చెందిన గొర్రెలు

ఎటపాక: వీధి కుక్కల దాడిలో ఎనిమిది గొర్రెలు మృతిచెందాయి. గౌరిదేవిపేట గ్రామంలో కాటిబోయిన నర్సింహారావుకు గొర్రెల పెంపకమే జీవన ఆధారం. రోజూ మాదిరిగానే గొర్రెల మందను పాకలో వదిలి వేశాడు. సోమవారం అర్ధరాత్రి వీధి కుక్కలు పాకలో ప్రవేశించి గొర్రెలపై దాడి చేశాయి. దాడిలో ఎనిమిది గొర్రెలు మృత్యువాత పడ్డాయి. మరో రెండు గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. వీటి విలువ రూ.50 వేలకు పైగా ఉంటుందని బాధితుడు నర్సింహారావు చెప్పాడు. పశు వైద్యాధికారిణి మాధవి పంచనామ నిర్వహించారు.

పింఛన్ల పంపిణీ

దేవీపట్నం: స్థానిక పెద్దరామాలయం వద్ద మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి తెలిపారు. దేవీపట్నంలో వితంతు, వికలాంగు, వృద్ధాప్య పింఛన్ల లబ్ధిదారులు సుమారు రూ.3లక్షలు పంపిణీ చేసినట్టు ఆమె తెలిపారు.

ఉద్యోగ విరమణ సహజం

గంగవరం: ప్రతీ ఉద్యోగికి పదవీ విరమణ అనేది సహజమని స్థానిక ఆశ్రమ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం నర్సయ్యమ్మ అన్నారు. గంగవరం స్థానిక బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉద్యోగ విరమణచేసిన ఎం.రాజారావు దంపతులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించింది. ఈసందర్భంగా సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు రాజారావు చేసిన సేవలు కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడిగా, సహాయ గిరిజన సంక్షేమాధికారిగా పలు సేవలందించారన్నారు. కార్యక్రమంలో బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, వార్డెన్లు శ్రీనివాస్, సీతారత్నం, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

పరిహారం కోసం జాతీయ రహదారి దిగ్బంధనం



నిర్వాసితులతో కిక్కిరిసిన చింతూరు



సొమ్మసిల్లి పడిపోయిన మాజీ ఎంపీ

చింతూరు: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో న్యాయమైన పరిహారం, పునరావాసం, ప్యాకేజి కోసం నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించారు. పోలవరం నిర్వాసిత సంఘం పిలుపుతో ఉద్యమించింది. మూడు కిలోమీటర్లమేర కాలినడకన ర్యాలీ నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా జాతీయ రహదారిని దిగ్బంధించింది. న్యాయమైన పరిహారం కోసం పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మంగళవారం చింతూరులో భారీ నిర్వహించారు. కూనవరం, వరరామచంద్రపురం, ఎటపాక మండలాల నుంచి నిర్వాసితులు చింతూరు తరలివచ్చారు. ఊరూరా నిర్వాసితులు తరలిరావడంతో చింతూరు కిక్కిరిసిపోయింది. అనంతరం చట్టి కూడలి వద్ద జాతీయ రహదారిపై మూడు గంటల పాటు రహదారిని దిగ్బంధించారు. రాకపోకలు స్తంభించి, మూడు వైపులా వాహనాలు నిలచిపొయ్యాయి. తమకు న్యాయమైన పరిహారం చెల్లించాలంటూ నినదించారు. ప్లకార్డులు ప్రదర్శించి డిమాండ్లు నెరవేర్చాలంటూ డిమాండ్ చేశారు. పరిహారం చెల్లించకుండా ప్రాజెక్టు కట్టవద్దని నినాదాలు చేశారు. మూడు గంటల పాటు మండుటెండలో జాతీయ రహదారిపై కూర్చుని దిగ్బంధనం చేశారు. విషయం తెలుసుకున్న చింతూరు సీఐ దుర్గాప్రసాద్, సిబ్బందితో రాస్తారోకో వద్దకు చేరుకుని రాస్తారోకో విరమించాలని కోరారు. తమది న్యాయమైన పోరాటమని, వెనక్కు తగ్గేది లేదన్నారు. కేసులు పెట్టినా వెరిసేదిలేదన్నారు. పాలకులు వచ్చి తమకు సమాధానం చెప్పాలంటూ పట్టుపట్టారు. ఈసందర్భంలో సీఐ, నాయకుల మధ్య ఒకింత వాగ్వివాదం చోటుచేసుకుంది. చివరకు చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు రాస్తారోకో వద్దకు చేరుకుని నిర్వాసితులు, నాయకులతో మాట్లాడి, రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో నిర్వాసిత సంఘం నాయకులు మిడియం బాబూరావు, చిచ్చడి మురళి, కొమరం పెంటయ్య, కారం శిరమయ్య, కృష్ణమూర్తి, నాయకులు దాకి శేషవతారం, పరిటాల సత్యనారాయణ, కోట్లకృష్ణ, పల్లపు వెంకట్, కుర్సం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సొమ్మసిల్లిన మాజీ ఎంపీ మిడియం బాబూరావు

నిర్వాసిత సంఘ నాయకుడు, మాజీ ఎంపీ డా. మిడియం బాబూరావు మంగళవారం చింతూరులో నిర్వహించిన రహదారి దిగ్బంధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో ఆయన సొమ్మసిల్లి కిందపడ్డారు. అంతకు ముందు మిడియం బాబూరావు నిర్వాసితులకు న్యాయం చేయాలని, నిర్వాసితుల పక్షాన తమ పోరాటం సాగుతుందన్నారు. ప్రభుత్వం విలీన నిర్వాసితుల పట్ల పక్షపాత ధోరణినిన అవలంబిస్తున్నదన్నారు. పరిహారం పట్ల నిర్వాసితులు మనోవ్యధకు గురవుతు న్నారన్నారు. మున్ముందు తమ బతుకులు ఎట్లా ఉంటాయోనన్న ఆందోళనలో నిర్వాసితులు ఉన్నారన్నారు.

పోలరవం నిర్వాసితుల రాస్తారోకో
మూడు గంటలు స్తంభించిన రాకపోకలు



నిర్వాసితుల సంఘ నాయుకులతో మాట్లాడుతున్న చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు

నిర్వాసితుల డిమాండ్‌ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు

నిర్వాసితుల డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు పేర్కొన్నారు. చట్టి కూడలి వద్ద నిర్వాసితులు చేపట్టిన రాస్తారోకో వద్దకు చేరుకున్న చిన్నబాబు నిర్వాసితుల సంఘ నాయకులతో మాట్లాడారు. నిర్వాసితుల ప్రతి డిమాండ్‌ను ప్రభుత్వం, ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళతామని, ఆందోళనను విరమించాలని కోరారు. జిల్లా స్థాయి అధికారులతో చింతూరులో సమావేశం ఏర్పాటు చేయించి నిర్వాసితుల సందేహాలు తీరుస్తామన్నారు. దీంతో నిర్వాసితులు తమ ఆందోళన విరమించారు.

గృహాల మంజూరుకు ప్రతిపాదనలు తయారు

మండల సర్వసభ్య సమావేశంలో సభ్యుల సూచన



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అడ్డతీగల: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అన్నం సత్తిబాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రస్తుత వ్యవసాయ పనులు జరుగుతున్న దృష్ట్యా రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయాలని అధికారులకు సూచించారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలు అధికారులు, ప్రజాప్రతినిధులకు వివరించారు. గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టాలని అదేవిధంగా ప్రభుత్వం మంజూరుచేసిన అంగన్‌వాడీ బిల్డింగ్, గ్రామ పంచా యతీ భవనాలు, సీసీ రోడ్డు పనులు తక్షణం ప్రారంభిం చాలన్నారు. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సర ప్రణాళికల్లో భాగంగా గృహాలు మంజూరు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. దీనికి ప్రతీ గ్రామ పంచాయతీలో గ్రామసభలను నిర్వహించి అర్హులైన గిరిజన లబ్ధిదారులను ఎంపిక చేయా లని ఎంపీడీవో శ్రీనివాస్‌దొర సంబంధిత అధికారులకు సూచించారు. మండల ప్రత్యేకాధికారి వీర భద్ర రావు, జట్పీడీసీ సభ్యురాలు ఆడారి కృష్ణవేణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల ద్వారా సాగు నీరు: పీవో



మాట్లాడుతున్న పీవో

రంపచోడవరం: ఏజెన్సీలో వ్యవసాయ రంగానికి మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ల ద్వారా సాగు నీరు అందించేందుకు ప్రతిపాదనలు తయారవుతున్నాయని ఐటీడీఏ పీవో దినేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి చాంబర్‌లో మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్లు, హార్టికల్చర్, వెలుగు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో బిందు సేద్యం ద్వారా వ్యవసాయానికి కోట, పెద గెద్దాడ, కింద్ర, శరభవరం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గిరిజన రైతాంగానికి సాగునీరు అందించేందుకు ప్రణాళికలు తయారుచేసి అమలు పరుస్తున్నామన్నారు. ఎంత మందికి డ్రిప్ ఏర్పాటు చేసింది, ఏ స్కీమ్‌ల ద్వారా ఏర్పాటు చేసింది సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ క్రింద సాగు చేస్తున్న గిరిజన రైతులకు సాగునీటి సంఘాలను ఏర్పాటు చేసి వారి పేర్లను కూడా అందజేయాలన్నారు. సాగునీటి సంఘాల సమావేశాలు ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. సాగుచేస్తున్న భూములకు నీటి తీరువా పన్ను కట్టించాలన్నారు. నాలుగు ప్రాజెక్ట్‌ల ఆయకట్టు క్రింద సుమారు 700 ఎకరాలు సాగవుతున్నట్లు ఆయన తెలిపారు. ఏపీఎస్ఐడీసీ ఈఈ నరసింహం, డీఈ విజయభాస్కర్, ఏఈ దుర్గ, గురవయ్య, ఏపీఎంఐపీఓఎస్‌పీ పి.రవేష్, పి.డి.సుబ్బారావు, ఎంఐ కంటోని బైన్ మేనేజర్ సత్యనారాయణ, పీహెచ్‌వో శ్రీనివాసులు, ఏపీఓ జనరల్ పీవీఎస్ నాయుడు, ఏపీడీ అచ్చియ్యనాయుడు, మైక్రో ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేయాలి : పీవో



ఆదివాసీ ఆరోగ్యం పథకాన్ని ప్రారంబిస్తున్న ఐటీడీఏ పీవో

చింతూరు: ప్రభుత్వం ఆదివాసీ విద్యార్థులను నిత్యం ఆరోగ్యంగా ఉంచాలన్న దృక్పథంతో ప్రవేశపెట్టిన ఆదివాసీ ఆరోగ్యం పథకంలో విధులు నిర్వర్తించనున్న సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని చింతూరు ఐటీడీఏ పీవో చిన్నబాబు పేర్కొన్నారు. మంగళవారం పీవో ఆదివాసీ ఆరోగ్యం పథకాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్యమే లక్ష్యమే ధ్యేయంగా హెల్త్ వలంటీర్లు పని చేయాలన్నారు. నిరంతర పర్యవేక్షణ ఉంటేనే సత్ఫలితాలు సాధించేఅవకాశం ఉందన్నారు. ఎప్పటికపుడు సాంకేతికతను వినియోగించుకుంటూ విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను సంబంధిత బాధ్యులకు, వైద్యశాఖ అధికారులకు అందించాలని పీవో పేర్కొన్నారు.

బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాలి

ఎటపాక: పాఠశాలల్లో ఉపాధ్యాయులు తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరును నమోదు చేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ బయోమెట్రిక్ విధానంపై అవగాహన కల్గి ఉండాలని ఎంఈవో నీలి బాలరాజు అన్నారు. మంగళ వారం మండల విద్యావనరుల సమావేశపు హాల్‌లో పాఠశాలల హెచ్ఎంలతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ వినియోగించే విధా నంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంఈవో బాలరాజు మాట్లాడారు. మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించేలా హెచ్ఎంలు పర్యవేక్షణ చేయాలన్నారు. వారానికి మూడురోజులు తప్పనిసరిగా గుడ్లు పెట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ ముత్యాలనాయుడు

నన్నయ వర్సిటీ డిగ్రీ ద్వితీయ, నాలుగో సెమిస్టర్ ఫలితాల విడుదల

దివాన్‌చెరువు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను మంగళవారం వర్సిటీ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు విడుదల చేశారు. గత (2015-16 సంవత్సరం 4వ సెమిస్టర్, 2016-17 సంవత్సరం 2వ సెమిస్టర్) బ్యాచ్‌కి సంబంధించిన ఫలితాలు వివరాలు వీసీ తెలిపారు. బీఏ పరీక్షలు 2037 మంది రాయగా 32.45 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. 661 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. బీఏ (ఫిలాసఫీ) 35మంది రాయగా 31మంది ఉత్తీర్ణులై 88.57శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బీఏ(జియాలజీ)లో 25మందికి 18 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. బీకామ్‌లో 3060 మంది విద్యార్థులు 933 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 30.49గా ఉందని తెలిపారు. బీకామ్(ఒకేషనల్)లో 4107కు 1591మంది ఉత్తీర్ణులై ఉత్తీర్ణత శాతం 38.74 సాధించారన్నారు. బీఏస్సీలో 9653 కు 4524 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 46.87గా ఉంది. బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతాశాతం78.79గా ఉంది. బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33 మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతా శాతం 78.79గా ఉంది. బీసీఏలో 184కు 113 మంది ఉత్తీర్ణులై 61.41 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. 4వ సెమిస్టర్ పరీక్షలు 19వేల608మంది రాయగా వారిలో 8వేల259మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 42.12గా ఉంది. 2వ సెమిస్టర్ పరీక్షలు 24వేల681మంది విద్యార్థులు రాయగా 9వేల221మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 37.36గా ఉందని వీసీ తెలిపారు. ఈ పరీక్షా ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కె.శ్రీరమేష్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ వి.పెర్విన్, డీన్‌లు ఆచార్య ఎస్.టేకి, వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్‌వర్మ, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి, పరీక్షా విభాగం సూపరింటెండెంట్ జి.చంద్రకళ, వీఏఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మినీలారీ బోల్తా

మండపేట: పట్టణంలోని విజయలక్ష్మీనగర్‌లో మంగళవారం డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన కారు ఒకటి గేదెను తీసుకువెళ్తున్న మినీలారీని ఢీకొట్టడంతో వ్యాను తిరగబడినట్టు స్థానికులు తెలి పారు. ప్రమాదంలో గేదెకు గాయాలయ్యాయి. వ్యానులో ప్రయాణిస్తున్న ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయటపడడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. నిత్యం ప్రజలు, వాహనాలతో రద్దీగా ఉండే విజయలక్ష్మీనగర్‌లో ఓ ప్రైవేటు స్కూలు కూడా ఉంది. కాలనీలో స్పీడ్‌బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని స్థానికులు కోరుతున్నారు.



టేకిలో డిజిటల్ తరగతి గది ప్రారంభం

కపిలేశ్వరపురం: మండలంలోని టేకి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతి గదిని మంగళవారం ఎంపీటీసీ మేడిశెట్టి సత్యవేణి ప్రారంభించారు. ఎన్ఆర్ఐ మేకా సతీష్ రూ.80 వేలు విలువ చేసే రెండు కంప్యూటర్లు, ప్రొజెక్టర్‌ను సమకూర్చగా వీటిని గ్రామ ప్రముఖులు కమ్మ ఆనందరావు, నెక్కంటి బుచ్చి రామారావులు ప్రారంభించారు. డిజిటల్ క్లాసుల ద్వారా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందుతుందన్నారు. ఇందుకు ఎన్ఆర్ఐ తోడ్పాటునందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేడిశెట్టి దుర్గారావు, మేడిశెట్టి వెంకటరమణ, గుత్తుల శ్రీనివాస్, హెచ్‌ఎం కేవీ రమణ, ఉపాధ్యాయుడు యూవీబీ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యం కోసమే 'మీజిల్స్ రూబెల్లా': రాజప్ప



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న హోం మంత్రి చినరాజప్ప

పెద్దాపురం: పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం మీజిల్స్ రూబెల్లా టీకా వేస్తోందని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. మంగళవారం పాత హాస్పిటల్ వీధిలో ఉన్న జవహర్‌లాల్ మున్సిపల్ హై స్కూలులో మీజిల్స్ రూబెల్లా టీకా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంఆర్ టీకాలను 9నెలల నుంచి 15ఏళ్ల పిల్లలందరు తక్షణం వేయించుకోవాలన్నారు. తల్లిదతండ్రు లు ఈ టీకాలు వేయించడంలో శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. వైద్యాధికారులు, ఉపాధ్యాయులు, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె.చంద్రయ్య మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య సంరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమం విజయవంతం చేయాలని అధి కారులు, సంబంధిత శాఖల వారికి సూచించారు. ఏవిధమెన సైడ్ ఎఫెక్ట్స్ లేని ఈ టీకాల గురించి ప్రజలలో ఉన్న అపోహలను తొలగించాలన్నారు. నూరు శాతం పిల్లలకు ఈ టీకాలు వేయించేందుకు అందరూ సహకరించాలని చంద్రయ్య కోరారు. అనంతరం కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బీఆర్ శేషాద్రి, వైస్ చైర్మన్ కె.రాజు, హెచ్‌డీసీ చైర్మన్ బి.బంగారుబాబు, ప్రభుత్వాసుపత్రి డాక్టర్లు రాజు, సుదీప్తి, మాజీ వైస్ చైర్మన్ త్సలికి సత్యభాస్కరరావు, అన్నాబత్తుల అంజిబాబు, కౌన్సిలర్లు బేదంపూడి సత్తిబాబు, అణివిల్ల నాగమణి, హైస్కూలు హెడ్ మాస్టర్ చావలి రామారావు, మలేరియా డిపార్టుమెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీజేపీకి పేదల్లో ఆదరణ ఉంది: మాలకొండయ్య



మాట్లాడుతున్న మాలకొండయ్య

ఆలమూరు: భారతీయ జనతాపార్టీకి పేద బడుగుబలహీన వర్గాల ఆదరణ మెండుగా ఉందని, జిల్లాలో పార్టీ బలపడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వై.మాలకొండయ్య అన్నారు. ఆలమూరులో మంగళవారం బీజేపీ కార్యవర్గ సమావేశం జిల్లా యువమోర్చ నాయకుడు పోలా బత్తుల రామకృష్ణరాజు అధ్వర్యంలో జరిగింది. ఈసందర్బంగా జరిగిన సభలో మాలకొండయ్య మాట్లాడుతూ దేశంలో మోదీ పాలనకు పూర్తి ఆదరణ ఉందని, అన్ని వర్గాల నుంచి పార్టీ ఆదరణ పెరుగుతుందన్నారు. పార్టీని గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి జరుగుతుందని చెప్పారు. జిల్లాలో పార్టీ బలపడుతుందని రానున్న రోజులలో మరింత బలపడతామన్నారు. ఈసందర్భంగా కంకటాల నాని అధ్వర్యంలో 75మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాలూరి సత్యనందం, వేశినేటి కిరణ్, అరవింద్, జయప్రకాష్, మోహన్ సంతోష్‌రాజ్, సీతారామ రెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.

జిల్లాలో 8.05 లక్షల జాబ్‌కార్డులు

డ్వామా అడిషినల్ పీడీ శ్యామల



రాయవరం: జిల్లాలో ఉపాధి హామీ పథకంలో 8 లక్షల 5వేల మంది కూలీలు జాబ్‌కార్డులు కలిగి ఉన్నారని డ్వామా అడిషినల్ పీడీ ఎం.శ్యామల తెలిపారు. మంగళవారం రాయవరంలో ఆమె మాట్లాడారు. వీరిలో 7లక్షల 62వేల92మంది పనుల్లో పాల్గొంటున్నారని, ప్రతికూలీకి పనికి తగ్గవేతనం లభించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 45వేల 524 శ్రమశక్తిసంఘాలు ఉన్నాయన్నారు. జిల్లాలో 228 సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించగా, ఇప్పటికే 67 పూర్తయ్యాయన్నారు. 97 కేంద్రాలు వివిధ దశల్లో ఉండగా మిగిలినవి నిర్మించాల్సి ఉందన్నారు. అక్టోబరు 2నాటికి లక్ష్యాన్ని పూర్తిచేయ్యాలని కలెక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారన్నారు. లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సమావేశంలో ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్‌మూర్తి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పి.గన్నవరం రూరల్: మండలంలోని చాకలిపాలెం వద్ద మోటారుసైకిల్‌ను ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైనట్టు స్థానికులు తెలిపారు. లంకల గన్నవరం శివారు జొన్నల్లంకకు చెందిన చందాడి ఏడుకొండలు, కొపనాతి శ్రీను మోటార్‌బైక్‌పై జగ్గన్నపేట నుంచి జొన్నల్లంక వస్తుండగా అదే సమయంలో గన్నవరం నుంచి నగరం వెళ్తున్న ఆయిల్‌ట్యాంకర్ చాకలిపాలెం రైసుమిల్లి సమీపంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో చందాడి ఏడుకొండలుకు తీవ్రగాయాలయ్యాయి. కొపనాతి శ్రీనుకు స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వాసుపత్రికి తరలించిగా ఏడుకొండలు మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు.



కపిలేశ్వరపురంలో ధర్నా చేస్తున్న దృశ్యం


పాడిగేదె మృతిపై ధర్నా

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం పశువుల ఆసుపత్రి ఎదుట మాచర శివారు శ్రీరామపురానికి చెందిన పాడిరైతు దొమ్మేటి శ్రీనివాస్ మంగళవారం ధర్నాకు దిగారు. రూ.లక్షా 50వేలు విలువ చేసే పాడిగేదె వైద్యుడు అందుబాటులో లేని కారణంగా మృతిచెందిందంటూ ఆరోపించారు. గత నెల 31న తన మకాంలోని చూడిగేదె ఈనిక సమస్యతో బాధపడుతుండగా కపిలేశ్వరపురం ఆసుపత్రికి సమాచారం ఇచ్చానని వైద్యుడిలేని కారణంగా కింది స్థాయి సిబ్బందితో వైద్యం చేయించుకునే పరిస్థితి తలెత్తిందన్నారు. అదే రోజు పరిస్థితి విషమించడంతో గేదె మృతిచెందింది. సకాలంలో గేదెకు సరైన వైద్యం అందకపోవడం వల్ల మృతిచెందిందని బాధిత రైతు శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ పువ్వల చిట్టిబాబు, నామాల బొజ్జియ్య, మట్టపర్తి శ్రీకృష్ణ, డి. సత్యనారాయణ, కె. కృష్ణమూర్తి, డి. అప్పారావు, తదిరత రైతులు పాల్గొన్నారు.

బీసీ-సీ కోటాలో పదవి..అడ్డదారిలో ఎస్సీ సబ్‌ప్లాన్ రుణం

డీఆర్‌డీఏ అధికారుల నిర్వాకం

అల్లవరం: అధికార పార్టీకి చెందిన మండల పరిషత్ మైనార్టీ కో ఆప్షన్ సభ్యురాలికి ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల్లో రుణం మంజూరు చేయడంపై మండలంలో సర్వత్రా చర్చనీయాంశమైంది. డీఆర్‌డీఏ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను నిబంధనలకు విరుద్ధంగా మంజూరుచేసి లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు. తుమ్మలపల్లిలో వీవోఏ గుడ్డిగా వ్యవహరించడంతో బీసీ-సీ కోటాలో అధికార టీడీపీలో నామినేటెడ్ పదవి పొందిన మహిళకు ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.50 వేలు గేదెల రుణం(వడ్డీలేని రుణం) ఇచ్చి అక్రమాలకు పాల్పడ్డారన్న విమర్శలున్నాయి. తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మండల కోఆప్షన్ సభ్యురాలు వడ్డి సుభాషిణి బీసీ-సీకి చెందగా, ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి ఆమెకు ఎలా రుణం ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. సబ్‌ప్లాన్ నిధులనుంచి మండలంలో ఇలా ఎంతమంది అక్రమంగా రుణాలు పొందారన్న ఆరోపణలున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరానికి మండలంలో 42 విలేజ్ ఆర్గనైజింగ్ కమిటీలకు 420కి పైగా ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రూ.50వేలు వంతున గేదెల రుణాలు మంజూరుచేశారు. తుమ్మలపల్లి గ్రామంలో 10మందికి రుణాలు ఇవ్వగా, వారిలో 9 మంది అర్హులుకాగా, బీసీ-సీకి చెందిన మహిళకు రుణం ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశమైంది. 2001 తుమ్మలపల్లి పంచాయతీ ఎన్నికల్లో బీసీ మహిళగా సర్పంచ్ పదవికి పోటీచేసి పెమ్మాడి పార్వతిపై గెలుపొందగా, ఎన్నిక చెల్లదని అప్పట్లో కోర్టుకెక్కారు. సుభాషిణి ఎస్సీ మహిళ అని, బీసీ కోటాలో పోటీకి అనర్హురాలని పార్వతి భర్త సాయిబాబు కోర్టును ఆశ్రయించారు.



క్రైస్తవంలోకి మతమార్పిడై తాను బీసీ-సీగా ధ్రువీకరణ పత్రాలు అందించిన సుభాషిణి అప్పట్లో విజయం సాధించారు. ప్రస్తుతం బీసీ-సీ కోటాలో మండల కోఆప్షన్ సభ్యురాలిగా సుభాషిణి పదవిలో కొనసాగుతూ సబ్‌ప్లాన్ నిధుల నుంచి రుణం ఎలా పొందారన్న వాదనలు ఉన్నాయి. తుమ్మలపల్లిలో పదిమందికి ఎస్సీ ఎస్టీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి వీవోఏ ద్వారా రూ.50వేలు చొప్పున వడ్డీలేని రుణాలు ఇచ్చామని డీఆర్‌డీఏ ఏపీఎం వెంకటరమణ వివరణ ఇచ్చారు. అవకతవకలు జరిగినట్టు రుజువైతే రుణాన్ని రికవరీ చేస్తామన్నారు.

సక్రమంగానే రుణం పొందా: వడ్డి సుభాషిణి

దళిత మహిళనని ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల నుంచి సక్రమంగానే రు ణం పొందాను. వీవోఏ నా నుంచి ఏ సర్టిఫికెట్ తీసుకోలేదు. రూ.50వేల రుణానికి ఎటువంటి సబ్సిడీ లేదని, రుణవాయిదాల చెల్లింపులు ప్రారంభించాను.

అంగరలో ఎన్టీఆర్ విగ్రహానికి అవమానం

- గుర్తుతెలియని వ్యక్తుల దుశ్చర్య
- సంయమనం పాటించాలన్న ఎమ్మెల్యే వేగుళ్ల
- రామారావు విగ్రహానికి క్షీరాభిషేకం


అంగరలో ఎన్టీఆర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కపిలేశ్వరపురం: టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు విగ్రహానికి చెప్పులు దండలు వేసి పేడ పూసిన సంఘటన కపిలేశ్వరపురం మండలం అంగరలో జరిగింది. సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎన్టీఆర్ విగ్రహానికి చెప్పులు దండ వేసి పేడపూసి పార్టీ కార్యాలయం వద్ద ఎన్టీఆర్, చంద్రబాబు ఫోటోలపైన నల్లరంగు పులిమి జై ముద్రగడ, జై కాపు నినాదాలు రాసారు. జాతీయ నాయకునికి అపచారం జరగడంతో మండలంలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు మంగళవారం అంగరకు చేరుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని శుభ్రపరిచి క్షీరాభిషేకం నిర్వహించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. పార్టీ శ్రేణుల ద్వారా ఫిర్యాదు అందుకున్న మండపేట రూరల్ సీఐ లక్ష్మణరెడ్డి, అంగర ఎస్సై బి.రాజేష్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనపై కార్యకర్తలు ఎలాంటి ఉద్వేగాలకు లోనుకాకుండా సంయమనంతో ఉండాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కార్యకర్తలకు సూచించారు. ఎన్టీఆర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని తెలుసుకున్న ఆయన అంగర చేరుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడుతూ జాతీయ నాయకులు దేశ, రాష్ట్రాభివృద్ధికి దిశ, దశ నిర్దేశించిన మహనీయులని అలాంటి వారిని అవమానించడం అమానుషమని అన్నారు. సీఎం చంద్రబాబు బీసీలకు ఇబ్బందులు లేకుండా కాపు రిజర్వేషన్ ఇవ్వడం ఖాయమన్నారు. పార్టీ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కాద వెంకటరాంబాబు, జెడ్పీటీసీ జె. సూర్యావతి, ఏఎంసీ మాజీ చైర్మెన్ పువ్వల చిట్టిబాబు, పార్టీ నేతలు నెక్కంటి బాలకృష్ణ, పుత్సల శ్రీనివాస్, ముత్యాల వెంకట్రావు, అల్లూరి రామకృష్ణ చౌదరి, సర్పంచ్ వంగా శ్రీనివాస్, ఎంపీటీసీలు కె. నాగేశ్వర్రావు, ఎస్. సత్యనారాయణ పాల్గొన్నారు.

ఏదేమైనా పాదయాత్ర చేసి తీరుతాం

- ప్రభుత్వంపై మండిపడ్డ కాపు జేఏసీ నాయకులు
- కోనసీమలో కాపుల వినూత్న నిరసనలు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న పాదయాత్ర ఉద్యమానికి 13 జిల్లాల కాపులు అండగా నిలుస్తున్నార జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం కాపు జేఏసీ నాయకులు ఆకుల రామకృష్ణ, వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు 2014 ఎన్నికల్లో కాపులను బీసీల్లో చేరుస్తామని ఇచ్చిన హామీ అమలు కోసమే ఆందోళన చేస్తున్నామన్నారు. జిల్లాలో 30, 144 సెక్షన్ అమలుచేసి కాపు ఉద్యమాన్ని అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ప్రభుత్వం కాపు కార్పోరేషన్ ద్వారా 2200 కోట్లు ఖర్చు పెట్టామని చెప్పడం పట్ల శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ రామానుజం పదవి కాపాడుకోవడం కోసం కాపుజాతిని తాకట్టు పెడుతున్నారన్నారు. జీవో 30పై హైకోర్టు ఏడు నెలలు విచారణ జరిపిందని, జీవో నెం.30 సక్రమమేనని దానిని అమలు చేయాలని 2006లో జస్టిస్ రోహిణి ఆదేశాలు ఇచ్చారని, అటువంటప్పుడు జీవో 30 రద్దయిందని చంద్రబాబు మైండ్‌గేమ్ ఆడుతున్నారని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. సమంజసంకాని కారణాలతో పాదయాత్ర ఆపుతామనడం సరికాదన్నారు. కార్యక్రమంలో ప్రకాశ్, స్వామి, వెంకటరమణ, సత్యనారాయణ, ఆకుల భాగ్యలక్ష్మి తదితరులున్నారు. డీసీసీ జిల్లా అధ్యక్షుడు పంతం నానాజీ ముద్రగడ పాదయాత్రకు మద్దతు పలికారు.


కొత్తపేటలోని అవిడిలో కాపు నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

కంచాలు, గరిటెలతో నిరసన

ముద్రగడ పద్మనాభం కాపులను బీసీల్లో చేర్చాలని చేపట్టిన ఉద్యమం నేపథ్యంలో ఆయన స్వగృహంలో మంగళవారం కంచాలు, గరిటెలతో కాపుల ఆకలికేకలు వినిపించారు. కాపు మహిళలు, యువత ముద్రగడ ఇంటికి భారీ సంఖ్యలో చేరుకుని కంచాలను గరిటెలతో కొట్టి నిరసన తెలిపారు. సీఎం చంద్రబాబు కాపులకు ఇచ్చిన హామీను అమలు చేయాలన్నారు.


అమలాపురంలో సామూహిక భోజనాలు చేస్తున్న కాపు జేఏసీ నాయకులు


అమలాపురంలో అంబెద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇస్తున్న నాయకులు

అమలాపురం(ఆంధ్రజ్యోతి): కాపులకు బీసీ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ ముద్రగడ పద్మనాభం చేపట్టిన ఆందోళనకు మద్దతుగా 7వ రోజు మంగళవారం కోనసీమలో కాపులు వినూత్న రీతిలో ఆందోళనలకు దిగారు. కొత్తపేట మండలం అవిడిలో కాపులు పాతబస్టాండ్ సెంటర్‌లో కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. స్థానికుడు వంగూరి దుర్గారావు అనే యువకుడు గుండు గీయించుకుని నిరసన తెలిపారు. అమలాపురంలోని కల్వకొలనువీధిలో కాపునేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో వంటావార్పు కార్యక్రమం భారీగా నిర్వహించారు. అలాగే మరో కాపు ఉద్యమనేత నల్లా విష్ణుమూర్తి, నల్లా పవన్‌ల ఆధ్వర్యంలో కాపు యువకులు ఇంటి ఆవరణలోనే అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి వినతిపత్రాలు అందించారు. అంబాజీపేటలో ముద్రగడకు మద్దతుగా కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. పి.గన్నవరం మండలం యర్రంశెట్టివారిపాలెంలో కంచాలు, గరిటెలతో నిరసన తెలపడంతో పాటు వంటావార్పు నిర్వహించారు. అమలాపురం రూరల్ మండలం పేరూరులో కాపులు మంగళవారం రాత్రి కాగడాలు, కొవ్వొత్తులతో గ్రామంలో ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు. ఆత్రేయపురం మండలం పులిదిండి, మామిడికుదురు మండలం దొడ్డవరంలో కాపు యువకులు, నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. మలికిపురం మండలం కేశనపల్లి, తూర్పుపాలెం గ్రామాల్లో ముద్రగడకు మద్దతుగా యువత మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.


పి.గన్నవరం యర్రంశెట్టివారిపాలెంలో వంటా వార్పు చేసి నిరసన తెలుపుతున్న కాపు నాయకులు, మహిళలు

బ్యాంకుల్లోనే లబ్ధిదారుల ఎంపికలు

- కలెక్టర్ కార్తికేయ మిశ్రా వినూత్న నిర్ణయం
- బ్యాంకర్లతో సమావేశం



కలెక్టరేట్: ఎస్సీ, బీసీ, కాపు మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పథకాల లబ్ధిదారుల ఎంపిక ఇకపై బ్యాంకుల్లోనే నిర్వహిస్తామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి వీడియో సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పథకాల లబ్ధిదారుల ఎంపికలోని పలు సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికోసం ప్రత్యేక డ్రైవ్‌ను ఈ నెల 4నుంచి 11వ తేదీ వరకు బ్యాంకుల శాఖల్లో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సులభమవుతుందన్నారు. ఆయా బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాల కోసం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ఆయా మునిసిపల్ కార్పొరేషన్లలో ఎంపీడీవోలు, సంబంధిత శాఖల అధికారులు లబ్ధిదారుల ఎంపికకు బ్యాంకులకు హాజరుకావాలన్నారు. 2016-17 ఏడాదికి మంజూరైన ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం అమలును సమీక్షించారు. గృహ నిర్మాణ పను లు వేగవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ పథకం జిల్లాలో 27 వేల మంది లబ్ధిదారులు ఎంపికయ్యారన్నారు. జిల్లాలో ప్రారంభమైన మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం పటిష్టంగా, సక్రమంగా అమలు జరిపేందుకు అధికారులందరూ క్షేత్రస్థాయిలో పని చేయాలన్నారు. ఏజెన్సీలో ఉపాధి పనులు పెంచాలన్నారు. పంట కుంటలు, సీసీ రోడ్లు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాల నిర్మాణంలో ప్రగతి చూపాలన్నారు. సమావేశంలో జేసీ మల్లికార్జున, జేసీ-2 రాధాకృష్ణమూర్తి, డ్వామా పీడీ రాజకుమారి, డీఆర్డీఏ పీడీ మల్లిబాబు, జడ్పీ సీఈవో కె.పద్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజేశ్వరరావు, డీపీవో కుమార్, బీసీ, ఎస్సీ కార్పొరేషన్ల ఈడీలు జ్యోతి, డేవిడ్‌రాజు పాల్గొన్నారు.

లక్ష్యాలు నూరుశాతం సాధించాలి

ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ ఎండీ విజయకుమార్

కలెక్టరేట్: పేదవారిని ఆదుకోవడంలో సహాయ సహకారాలు అందించాలని తద్వారా అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాల సాధనలో నూరుశాతం సాధించేందుకు కృషి చేయాలని ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ ఎండీ విజయకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం విధానగౌతమి సమావేశ హాల్లో ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, బ్యాంకర్లతో 2017-18 ఏడాదిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరుపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఏడాదిలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేసే రుణాలకు జులై 31వ తేదీతో గడువు పూర్తయిందన్నారు. ఆగస్టు 1నుంచి దరఖాస్తుల ఎంపిక ప్రారంభిస్తారన్నారు. కార్యాచరణ ప్రణాళిక కింద 16,758 మంది లబ్ధిదారులకు 15,304 యూనిట్లకు రూ.307.86 కోట్లు, వివిధ పథకాలకు లక్ష్యాలుగా నిర్దేశించామన్నారు. రుణాల మంజూరుకు కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి అర్హులకు లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులు గ్రౌండ్ అయినప్పుడు యూసీలు సమర్పించాలన్నారు. భూమి కొనుగోలు, అభివృద్ధి పథకాలు ఎస్సీలకు ఉపయోగపడతాయన్నారు. భూమి అభివృద్ధి హెక్టారుకు రూ. 25వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. జేసీ మల్లికార్జున మాట్లాడుతూ కౌలు రైతులకు రుణాలు మంజూరుచేస్తున్నామన్నారు. భూమి కొనుగోలు పథకంలో సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డేవిడ్‌రాజు, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎం. జ్యోతి, ఎల్‌డీఎం సుబ్రహ్మణ్యం, నాబార్డ్ ఏజీఎం ప్రసాద్, ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

వృద్ధుడి దారుణ హత్య



తలపై కత్తితో నరికిన హతమార్చిన వైనం

రౌతులపూడి: రౌతులపూడి గ్రామ శివారు పంట పొలం వద్ద వృద్ధుడిని దారుణంగా హత్య చేశారు. అత్యంత కిరాతకం తలపై కత్తితో నరికి చంపారు. మంగళవారం తెల్లవారుజామున రౌతులపూడికి చెందిన కైశర్ల బొజ్జ(60) పొలంలో గుర్తు తెలియని వ్యక్తుల చేతుల్లో హత్యకు గురయ్యాడు. బొజ్జ కుమారుడు శ్రీను ఉదయం పొలంలోకి వెళ్లి చూసేసరికి తండ్రి మంచంపై రక్తపు మడుగులో ఉన్నాడు. బంధువులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. తుని ఎస్ఐ చెన్నకేశవరావు, కోటనందూరు ఎస్ఐ శంకరరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసును దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పంచనామ నిర్వహించి పీఎం నిమిత్తం తుని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

సంక్షేమంలో..సంక్షోభం..!



ఆంధ్రజ్యోతి, కాకినాడ: బాధ్యత గల అధికారి తన కిందిస్థాయి సిబ్బందిపై పర్యవేక్షణ కోల్పోతే పర్యవసానం ఎలా ఉంటుందో సాంఘిక సంక్షేమశాఖలో ఇప్పుడు అలాగే వుంది. ఈ శాఖ ఉన్నతాధికారి తన కార్యాలయంలో జరుగుతున్న శాఖాపరమైన పాలనపై దృష్టిసారించకపోవడంతో ఉద్యోగుల మధ్య సఖ్యత లోపించింది. ఆధిపత్య పోరుతో ఉద్యోగులు వర్గాలుగా విడిపోయారు. ఆపై ఒకరిపై ఒకరు పై చేయి సాధించడానికి ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటూ ఈ శాఖ పరువును బజారు కీడుస్తున్నారు. వెరసి దీని ప్రభావం ఈ శాఖలో పనిచేస్తున్న వందల మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై పడుతోంది. 2016లో పనిచేసిన సదరు ఉద్యోగుల నాలుగు నెలల వేతనాల బడ్జెట్‌ను ఈ శాఖకు ప్రభుత్వం విడుదల చేసినా వాటిని చెల్లించడానికి ఈ శాఖ మీనమేషాలు లెక్కిస్తోంది. తాజాగా ఈ ఏడాదిలో మరో మూడు నెలల వేతనాలకు సంబంధించి బడ్జెట్‌తో సంబంధం లేకుండా ట్రెజరీకి బిల్లు పెట్టి వేతనాలు విడుదల చేయడంలో తాత్సారం చేస్తోంది. ఈ పరిణామాన్ని నిశితంగా పరిశీలిస్తే ఈ శాఖ జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న సంబంధిత ఉద్యోగులు ఎవరికి వారే యమునా తీరు అన్నట్టు వ్యవహరిస్తూ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వచ్చిన జీతాల విడుదల చేయడంలో నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తున్నట్టు స్పష్టమవుతోంది.

గత ఏడాది అక్టోబరు 14న ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు బడ్జెట్‌తో సంబంధం లేకుండా ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ప్రతీనెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించేలా జీవో నెం.194 జారీ చేశారు. ఇది అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బందికీ వర్తించింది. జీవో జారీ చేసిన కొత్తలో ఈ శాఖలో అమలయ్యింది. అనుకున్న విధంగానే వీరికి మూడు నెలల పాటు సజావుగా జీతాలు చెల్లించారు. కొన్ని నెలల నుంచి వీరికి జీతాలు ఆగిపోయాయి. ఎందుకా అని ఆరా తీస్తే...ఈ శాఖలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఏడాది కాల పరిమితి ప్రతీఏటా రెన్యువల్ చేసి, జాబితాను సంబంధిత ఏజెన్సీకి పంపాలి. వారు తమ శాఖలో కొనసాగుతున్నట్టు బాండ్‌లను ట్రెజరీకి పంపాలి. కాని ఈ శాఖ బాండ్‌లను వికాస ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకి పంపలేదని తెలిసింది.

ఎందుకు...

జిల్లాలో దాదాపు అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఆయా కలెక్టర్ల అనుమతితో వికాస ఏజెన్సీ ద్వారా నియామకం పొందారు. గతంలో వివిధ ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగ నియామకాలు జరిగాయి. కొన్ని ఏజెన్సీలు ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించట్లేదని ఆరోపణలు రావడంతో అప్పట్లో జిల్లాలో పనిచేసిన కలెక్టర్లు రవిచంద్ర, నీతూప్రసాద్, అరుణ్‌కుమార్ వికాస ఏజెన్సీని కొనసాగించి బయటి ఏజెన్సీలను రద్దు చేశారు. తాజాగా 9 నెలల క్రితం కొన్ని ఏజెన్సీల నిర్వాహకులు వికాసపై కేసు వేశారు. దీంతో కలెక్టర్ కార్తికేయ మిశ్రా వికాస నుంచి కొందరు ఉద్యోగులను బయట ఏజెన్సీలకు కేటాయించాలని, దీని పర్యవేక్షణను ఎంప్లాయిమెంట్ అధికారి బాధ్యత వహించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అనుగుణంగా వికాస పరిధిలో ఉన్న కొన్ని శాఖల ఔట్ సోర్సింగ్ సిబ్బంది 8 ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు బదలాయింపు అయ్యారు. ఇందులో సాంఘిక సంక్షేమ శాఖ సిబ్బంది ఉన్నారు.

ప్రక్రియ సజావుగా...

ఈ ప్రక్రియ సజావుగా జరిగిన నేపథ్యంలో సాంఘిక సంక్షేమ శాఖ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి బదలాంపు అయ్యారు. దీనికి అనుగుణంగా వీరికి పెండింగులో ఉన్న జీతాలు విడుదల చేయాల్సిన సాంఘిక సంక్షేమ శాఖ వెనకంజ వేస్తోంది. వీరి రెన్యువల్ బాండ్‌లను ట్రెజరీకి సమర్పించే విషయంలో ఉద్యోగుల జాబితాను వికాస, లేక ఎంప్లాయిమెంట్ అధికారి ధ్రువీకరించాలా అనే విషయం సందిగ్ధంలో పడింది. దీంతో బాండ్‌ల జాప్యం వల్ల వీరికి నిధులున్నా జీతాలు చెల్లించలేకపోతున్నారు. ఆయా శాఖల్లో కొనసాగుతున్నట్టు 'వికాస'కు రెన్యువల్ బాండ్‌లు సమర్పించాల్సిన బాధ్యత ఆయా శాఖాధిపతులది. కాని వీరు పట్టించుకోవట్లేదు. సాంఘిక సంక్షేమ శాఖలో పనిచేస్తున్న కొందరు మినిస్టీరియల్ సిబ్బంది తిమ్మిని బమ్మి చేస్తూ అధికారిని చెప్పుచేతల్లో పెట్టుకోవడంతో ఇదంతా జరుగుతోందని తెలుస్తోంది.

ట్రెజరీ కొర్రీ

సిబ్బందికి విడుదలైన వేతనాల బిల్లులు ట్రెజరీలో పెండింగ్‌లో ఉంటున్నాయి. ఆయా శాఖల్లో వాస్తవంగా ఎవరెవరు పనిచేస్తున్నారు. వీరిలో ఎవరెవరికి కలెక్టర్ ఇచ్చిన నియమాక ఉత్తర్వులు ఉన్నాయి. వికాస ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ కాకుండా ఇంకా ఏమైనా ఏజెన్సీల నుంచి వీరు నియమాక ఉత్తర్వులు పొందారా... పొందితే అగ్రిమెంట్ ఎంతకాలం... ప్రతీఏటా అగ్రిమెంట్ రెన్యువల్ చేస్తున్నారా... అనే వివరాలు తమకు సమర్పిస్తే బిల్లు క్లియర్ చేస్తామని జిల్లా ట్రెజరీ వేతనాల చెల్లింపు విషయంలో కొర్రీ పెడుతోంది. కొర్రీని అధిగమించి తమ సిబ్బంది బాండ్‌లను ఎంప్లాయిమెంట్ కార్యాలయానికి ఈ శాఖ ఎందుకు పంపించట్లేదనే విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఇదే విషయమై 'బాండ్ల కిరికిరి' శీర్షికన ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. దీంతో ఈ శాఖ అప్రమత్తమై జీతాల చెల్లింపునకు నానా హంగామా చేసినదంతా హైడ్రామాగా కనిపిస్తోంది. వాస్తవాలు పత్రికల్లో వచ్చినా ఈ శాఖ మొద్దు నిద్ర వీడటం లేదనడానికి సిబ్బందికి ఇంకా జీతాలు చెల్లించకపోవడమే నిదర్శనం.





కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప. ఎమ్మెల్యే వనమాడి, కలెక్టర్ కార్తికేయ మిశ్రా. సమావేశంలో మాట్లాడుతున్న రాజప్ప

వ్యాధుల నివారణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు

డిప్యూటీ సీఎం రాజప్ప

కాకినాడ సిటీ: వ్యాధుల నివారణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. మంగళవారం కాకినాడలో గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండ బాబు కూడా హాజరయ్యారు. మంత్రి రాజప్ప మాట్లాడుతూ 9 నెలల పిల్లల నుంచి 15ఏళ్ళ వయస్సు ఉన్న వారందరికీ మీజిల్స్, రుబెల్లా వ్యాధి నివారణకు ఒక టీకాతో నయం చేయవచ్చని పిల్లలందరూ టీకా వేయించుకోవాలని సూచించారు. కలెక్టర్ కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8వ తేదీ వరకు వ్యాక్సినేషన్ కార్యక్రమం ఉంటుందన్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ళలోపు వారికి టీకా వేయించాలన్నారు. జిల్లాలో 11,226 కేంద్రాలు ఏర్పాటు చేశారని, 1,34,949 మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ డోసులు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మీజిల్స్, రుబెల్లా వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టిందన్నారు. లయన్స్‌క్లబ్ మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ మాట్లాడుతూ ఇమ్యూనైజేషన్‌కు లయన్స్ సంస్థ రూ.600 కోట్లు వెచ్చిస్తుందన్నారు. కార్యక్రమంలో జేసీ-2 రాధాకృష్ణమూర్తి, ఆర్‌బీఎస్‌కే జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.రాజేశ్వరి, డీపీఎంవో డాక్టర కేశవప్రసాద్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ఎ.సూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.











కాకినాడలో పలుచోట్ల చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యాలు

అంబేద్కర్ ఆశయంతో ముందుకు సాగాలి

ఏపీ ఎస్‌సీసీఎఫ్‌సీ ఎండీ విజయకుమార్

నాగమల్లితోట జంక్షన్ (కాకినాడ): శాంతి, అహింస ద్వారానే పోరాడి సాధించుకోవాలని అంబేద్కర్ ఆశయంతో ముందుకు సాగాలని ఏపీఎస్‌సీసీఎఫ్‌సీ వైస్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీఎస్ఆర్‌కెఆర్ విజయకుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం జేఎన్టీయూకే అలూమ్ని సమావేశ హాల్లో మంగళవారం జరిగిన సామాజిక అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, విజయకుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పూర్తిస్థాయిలో వారి హక్కుల కోసం ప్రశ్నించేతత్వాన్ని అలవాటు చేసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అనేక పథకాలు ప్రజల్లోకి చేరేలా చర్యలు చేపడుతున్నామన్నారు. వికాస ద్వారా ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్, నేషనల్ స్కిల్ డెవపల్‌మెంట్‌తో అనుసంధానం చేయడం ద్వారా నిరుద్యోగులకు శిక్షణ ఇస్తామన్నారు. విజయకుమార్ మాట్లాడుతూ పంచితే తరిగేది ధనం అని జ్ఞానాన్ని పంచితే పెరుగుతుందని పేర్కొన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎన్నో అవమానాలు, కష్టనష్టాలను అనుభవించారన్నారు. 1920 నుంచి 1956 వరకు అంబేద్కర్ పోరాటం చేశారన్నారు. ఒకరికి ఒకరు సంఘితమైతేనే ఏదైనా సాధించవచ్చుననే ఆలోచన కల్పించిన అంబేద్కర్ ఆశయం గొప్పదన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పథకాలను అందరికీ చేరేలా అవగాహన కల్పించడంతో పాటు నిరక్షరాశ్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దే కోరారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డేవిడ్‌రాజు, డాక్టర్ కిషోర్, జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫెషిలిటేలర్లు పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎండీ విజయకుమార్



ఆశాజనకంగా

దుంప సాగు

మెట్టలో అధిక విస్తీర్ణంలో పంట

జగ్గంపేట: వర్షాధారమైన మెట్టలో దుంప సాగు ఆశాజనకంగా సాగుతోంది. రాజానగరం, కోరుకొండ, గోకవరం, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, పెద్దాపురం, సామర్లకోట, ఏలేశ్వరం, తుని, ఏజెన్సీ మండలాలతో కలుపుకుని ప్రస్తుతం 25 వేల హెక్టార్లలో దుంప సాగవుతోంది. దశాబ్దాల క్రితం కేరళలో మాత్రమే ఈ పంటను పండించే వారు. దీనిని ఆంధ్రప్రదేశ్‌లో పండించడానికి అనువైన ప్రాంతంగా మెట్టప్రాంతాన్ని ఎంచుకుని మెట్టప్రాంతంలోని గరువు నేలల్లో వర్షాకాల సీజన్‌లో దుంప ముచ్చులను నాటుతున్నారు. వర్షాల మీద ఆధారపడే పంట సాగవుతోంది. ప్రభుత్వ సహకారం లేనప్పటికీ రైతులు ముందుకు వెళుతున్నారు. ఈ పంటకు వచ్చే ప్రత్యేక సబ్సిడీలు కూడా ఏమీ లేవు. ఎన్నో కుటుంబాలు దుంప సాగుపై ఆధారపడి పనిచేస్తున్నాయి. పంట పండించిన తర్వాత ప్రైవేటు మార్కెట్‌దారుల, మిల్లర్లు ధర నిర్ణయిస్తున్నారని అధికారులు దృష్టి సారించడం లేదు. గత సీజన్‌లో పుట్టుధర రూ.900 నుంచి 1400 వరకు పలికింది. దీంతో కొంత వరకు రైతులు ఉపశమనం పొందారు. అయితే ఈ సీజన్‌లో అధిక మొత్తంలో దుంప రైతులు 25 వేల హెక్టార్లలో పంటను వేశారు. ప్రస్తుత తరుణంలో కొన్ని చోట్ల పుష్కరజలాలు, విద్యుX బోర్ల కారణంగా రైతులకు మేలు జరుగుతోంది. ముఖ్యంగా శాగో ఫ్యాక్టరీస్ సామర్లకోట, పెద్దాపురం, తాళ్ళూరు, బూరుగుపూడి తదితర ప్రాంతాల్లో ఉండడంతో ఈ ప్రాంతంలో దుంపను ఎక్కువగా రైతులు పండించి మిల్లర్లకు కావలసిన ముడి సరుకును అందిస్తున్నారు. కేరళ, తమిళనాడుకు కూడా ఎగుమతులు జరుగుతున్నాయి. పంట లాభదాయకంగా ఉన్నా లేకున్నా మెట్టలో చాలా మంది రైతులు దుంప సాగు వైపే అడుగులు వేస్తున్నారు.

సాగు మొక్కలు సిద్ధం చేస్తూ..





నాటుతున్న రైతు

నారు ఎండుతోంది..



ఎండిపోతున్న నారు

ఎటపాక: ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల కారణంగా పొలాలు ఎండిపోతున్నాయి. సాగునీరు కరువై భూములు బీడు భూములుగా మారిపోతున్నాయి. అల్పపీడనం కారణంగా ఇటీవల వర్షాలు పడడంతో చాలా మంది నాట్లు వేసుకున్నారు. తర్వాత వరుణుడు ముఖం చాటేయడంతో ఇప్పుడు నారు ఎండిపోతోంది. రైతులు ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు, ప్రాజెక్టు నీరు వస్తున్న ప్రాంతంలో నాట్లు బాగానే ఉన్నా ఇతర ప్రాంతాల్లో మాత్రం పరిస్థితి దారుణంగా ఉంది. వర్షాలు ఎప్పుడు పడతాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు. వరి రైతులతో పాటు పత్తి పండించే రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. పదును తక్కువ అయిపోతుండడంతో పంట నష్టపోయే ప్రమాదం ఉందని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం గౌరీదేవిపేట, నల్లకుంట, నందిగామ గ్రామాల్లో వరినాట్లు వేస్తున్నారు. మరి కొన్ని ప్రాంతాల్లో కొందరు రైతులు వేసిన వరి నారు పెరిగి సాగుకు సిద్ధంగా ఉన్నప్పటికీ సరైన వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. అంతా సిద్ధంగా ఉన్నప్పటికీ వర్షం కోసం వేచి చూస్తున్నారు. వరి,పత్తి సాగు చేసిన రైతుల్లో ఆందోళన మొదలవుతోంది. ఇలానే మరికొన్ని రోజులు కొనసాగితే పంటలు దెబ్బతింటుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. .



పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

వాడపల్లి వెంకన్న ఆలయంలో పవిత్రోత్సవాలు

● ప్రత్యేక పూజా కార్యక్రమాలు ● తరలివచ్చిన భక్తజనం

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పవిత్రోత్సవాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రతి ఏడాది మూడు రోజులు పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నుంచి మూడు రోజులు పాటు వైఖానస ఆగమశాస్త్రం ప్రకారం స్వామివారికి పవిత్రోత్సవం నిర్వహిస్తున్నారు. శ్రీమాన్ ఖండవిల్లి రాజేశ్వర వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు వేకువజామున స్వామివారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, రుత్విక్‌వరుణ, రక్షాబంధనధారణ, అకల్మషహోమాలు, దీక్షాధారణ, వాహనసంప్రోక్షణ వంటి కార్యక్రమాలను రమణీయంగా నిర్వహించారు. ఆలయ చైర్మన్ కరుటూరి నరసింహారావు, శ్రీమతి విశ్వేశ్వరి దంపతులు పవిత్రోత్సావాల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణరాజుతో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న చైర్మX దంపతులు

రఘునాథ్ యత్నాలకు బ్రేక్

● అన్నవరం ఈవోగా రావాలని నెలరోజులుగా తీవ్ర ప్రయత్నాలు
● అనూహ్యంగా తెరపైకి ఆదాయానికి మించి ఆస్తుల కేసు

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-కాకినాడ: అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ఈవో పోస్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్న ఎం. రఘునాథ్‌కు మళ్లీ చుక్కెదురయింది. 2005 నుంచి 2008 వరకు రెండున్నరేళ్లపాటు అన్నవరంలో ఈవోగా పనిచేసిన రఘునాథ్‌పై అప్పట్లో ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదైంది. భారీగా బంగారం, స్థిరాస్తుల పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అప్పట్లో ఈకేసు సంచలనం సృష్టించింది. తర్వాత వేరే చోట పోస్టింగ్ తెచ్చుకున్నారు. ఎప్పుడు ఈవో పోస్టు ఖాళీ అయినా రఘునాథ్ మళ్లీమళ్లీ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. తాజాగా నెల క్రితం ఈవో నాగేశ్వరరావు బదిలీ అయ్యారు. మళ్లీ రఘునాథ్ ప్రయత్నాలు చేసుకుంటున్నట్లు వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా ఆగస్టు 1వ తేదీన రఘునాథ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీచేసింది. ఏసీబీ కేసుతోపాటు.. రఘునాథ్‌పై గతంలో పలు ఛార్జెస్ పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రఘునాథ్ అన్నవరం ఈవోగా రావడానికి మళ్లీ ఆటంకం ఏర్పడినట్లయింది. రఘునాథ్‌కి మళ్లీ ఈవో అవకాశం ఇవ్వాలని కొంతమంది ప్రజాప్రతినిధులు సిఫారసు చేశారు. ఈ విషయాన్ని కూడా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. గతంలో అన్నవరంలో పనిచేస్తుండగానే ఆదాయానికి మించి ఆస్తుల కేసు నమోదైంది. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎలా సిఫారసు చేస్తారనేదానిపైనా ప్రభుత్వం ప్రజాప్రతినిధులపై సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో రఘునాథ్‌కి ఈవోగా అన్నవరం వచ్చే ఛాన్స్ లేకుండా పోయింది. ప్రస్తుతం ఇన్‌చార్జి ఈవోగా ఈరంకి జగన్నాథరావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

సంధ్యా సమయాన..నీలాకాశాన..



ఏజెన్సీ గంగవరంలో మంగళవారం సాయంత్రం ఎరుపు, నీలం రంగులో అద్భుతంగా కనిపించిన ఆకాశం (గంగవరం)

ఆలోచన విధానం, సునిశిత దృష్టి.. ప్రధానం

పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో పదం, దానికి ఒక సంబంధం ఇస్తారు. మరో పదం ఇచ్చి ఆ పదానికి కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు. ఈ విభాగంలోని ప్రశ్నల్లో జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు కూడా ఉంటాయి. అభ్యర్థి ఆలోచన విధానం, విజ్ఞానం, సునిశిత దృష్టి, పరిశీలనాత్మకతను అంచనా వేయడమే ఈ పరీక్ష ముఖ్యోద్దేశం. ఇందులో మూడు రకాల ప్రశ్నలు ఉంటాయి. అవి..
1. పదాల పోలిక పరీక్ష
2. వర్ణమాల అక్షరాల పోలిక పరీక్ష
3. సంఖ్యలతో పోలిక పరీక్ష



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 1

1. **చాక్‌పీస్: నల్లబల్ల:: ---- : పలక**
ఎ) కలం బి) పెన్సిల్ సి) బలపం డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నల్లబల్లపై చాక్ పీస్‌తో రాస్తారు. అదేవిధంగా పలకపై బలపంతో రాస్తారు.

2. **విటమిన్ ఎ : రేచీకటి :: ----- : రికెట్స్**
ఎ) విటమిన్ బి బి) విటమిన్ సి
సి) విటమిన్ డి డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: విటమిన్ ఎ లోపంతో వచ్చే వ్యాధి రేచీకటి. అదేవిధంగా విటమిన్ డి లోపంతో వచ్చే వ్యాధి రికెట్స్

3. **పత్రం: క్లోరోఫిల్ :: రక్తం : -----**
ఎ) కెరోటిన్ బి) జాంథోఫిల్
సి) హిమోగ్లోబిన్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: పత్రాల ఆకులు పచ్చగా ఉండటానికి కారణం క్లోరోఫిల్. అదేవిధంగా రక్తం ఎర్రగా ఉండడానికి కారణం హిమోగ్లోబిన్

4. **థర్మామీటర్: ఉష్ణోగ్రత :: అమ్మీటర్ : --------**
ఎ) విద్యుత్ బి) ఉష్ణం సి) తేమ డి) వేగం
సమాధానం : ఎ
వివరణ: ఉష్ణోగ్రతను కొలిచే సాధనం థర్మామీటర్. అలాగే విద్యుత్‌ను కొలిచేది అమ్మీటర్

5. **రైతు : పొలం :: శాస్త్రజ్ఞుడు: --------**
ఎ) కర్మాగారం బి) పాఠశాల
సి) ప్రయోగశాల డి) రంగస్థలం
సమాధానం: సి
వివరణ: రైతు పనిచేసే ప్రదేశం పొలం. అదేవిధంగా శాస్త్రవేత్త పనిచేసే ప్రదేశం ప్రయోగశాల

6. **పక్షులు : ఆర్నిథాలజీ::గుండె: ------**
ఎ) హెమటాలజీ బి) కార్డియాలజీ
సి) సెమన్ టిక్స్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: పక్షులను గురించి వివరించే శాస్త్రం ఆర్నిథాలజీ. అదేవిధంగా హృదయ స్పందన గురించి వివరించే శాస్త్రం కార్డియాలజీ

7. **రైతు : నాగలి :: సైనికుడు: ----------**
ఎ) తుపాకి బి) కత్తి సి) సూది డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: నాగలిని ఉపయోగించే వ్యక్తి రైతు. అదేవిధంగా తుపాకిని ఉపయోగించే వ్యక్తి సైనికుడు

8. **పాల స్వచ్ఛత: లాక్టోమీటర్ :: భూకంపాలు: ---**
ఎ) బారోమీటర్ బి) అనిమోమీటర్
సి) ఆడో మీటర్ డి) సిస్మోగ్రాఫ్
సమాధానం: డి
వివరణ: పాల స్వచ్ఛతను కొలిచే పరికరం లాక్టోమీటర్. అలాగే భూకంప తీవ్రతను కొలిచే సాధనం సిస్మోగ్రాఫ్

9. **బలం: వాట్ :: విద్యుత్ : ---------**
ఎ) జౌల్ బి) డిగ్రీ సి) ఆంపియర్ డి) సెకండ్స్
సమాధానం: సి
వివరణ: బలానికి ప్రమాణం వాట్ అలాగే విద్యుత్‌కు ప్రమాణం ఆంపియర్

10. **ముఖేష్: హాకీ :: చెస్ : --------**
ఎ) గగన్ నారంగ్ బి) హరి కృష్ణ
సి) లక్ష్మణ్ డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ముఖేష్ హాకీ క్రీడాకారుడు. అలాగే హరికృష్ణ చెస్ క్రీడాకారుడు

11. **కొలంబో : శ్రీలంక :: ------- : ఆఫ్ఘనిస్థాన్**
ఎ) ఇస్లామాబాద్ బి) కాబూల్ సి) తింపు డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శ్రీలంక రాజధాని కొలంబో. అలాగే ఆఫ్ఘనిస్థాన్ రాజధాని కాబూల్

12. **హస్తినాపురం : న్యూఢిల్లీ :: మద్రాస్ : -----**
ఎ) చెన్నై బి) పనాజి సి) కోల్‌కతా డి) ముంబై
సమాధానం: ఎ
వివరణ: హస్తినాపురానికి కొత్త పేరు న్యూఢిల్లీ, అలాగే మద్రాస్‌కు కొత్త పేరు చెన్నై

13. **భరతనాట్యం: తమిళనాడు :: యక్షగానం: -------**
ఎ) కేరళ బి) మహారాష్ట్ర సి) కర్ణాటక డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: తమిళనాడు శాస్త్రీయ నృత్యం భరత నాట్యం. కర్ణాటక శాస్త్రీయ నృత్యం యక్షగానం

14. **న్యూజిలాండ్ జాతీయ పక్షి : కివి :: మన జాతీయ పక్షి : ---------**
ఎ) నెమలి బి) పావురం సి) చిలుక డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: న్యూజిలాండ్ జాతీయ పక్షి కివి అదేవిధంగా మన జాతీయ పక్షి నెమలి.

15. **చార్మినార్: హైదరాబాద్ :: తాజ్‌మహల్:--------**
ఎ) న్యూఢిల్లీ బి) ఆగ్రా సి) మీరట్ డి) ఔరంగాబాద్
సమాధానం: బి
వివరణ: చార్మినార్ హైదరాబాద్‌లో ఉంది. తాజ్‌మహల్ ఆగ్రాలో ఉంది.

16. **ఇండియా : రూపాయి :: జపాన్ : --------**
ఎ) డాలర్ బి) ఫ్రాంక్ సి) యెన్ డి) దీనార్
సమాధానం: సి
వివరణ: ఇండియా కరెన్సీ రూపాయి. జపాన్ కరెన్సీ యెన్

17. **గ్రహాలు : ఖగోళ శాస్త్రం :: నాణేలు : -----------**
ఎ) సిస్మోగ్రాఫ్ బి) పేలియోగ్రఫీ
సి) పాథాలజీ డి) న్యూమిస్‌మాటిక్స్
సమాధానం: డి
వివరణ: గ్రహాల గురించి వివరించే శాస్త్రం ఖగోళశాస్త్రం. అలాగే నాణేల గురించి వివరించే శాస్త్రం న్యూమిస్‌మాటిక్స్

18. **ఆర్య సమాజం: దయానంద సరస్వతి:: రామకృష్ణ మిషన్: ---------**
ఎ) అనిబిసెంట్ బి) స్వామి వివేకానంద
సి) నివేదిత డి) ఎవరూకాదు
సమాధానం: బి
వివరణ: ఆర్య సమాజ స్థాపకుడు దయానంద సరస్వతి. అదేవిధంగా రామకృష్ణ మిషన్ స్థాపకుడు స్వామి వివేకానంద

19. **స్వామి వివేకానంద: నరేంద్రదత్:: దయానంద సరస్వతి: -------**
ఎ) గదాధరుడు బి) మూల శంకర్
సి) రామచందర్ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: స్వామి వివేకానంద అసలు పేరు నరేంద్ర దత్ . దయానంద సరస్వతి అసలు పేరు మూల్ శంకర్

20. **మెగస్తనీస్: ఇండికా:: పాణిని: -----------**
ఎ) అష్టాధ్యాయి బి) హర్ష చరిత్ర
సి) చరక సంహిత డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మెగస్తనీస్ రచించిన గ్రంథం ఇండికా, అదేవిధంగా పాణిని రచించిన గ్రంథం అష్టాధ్యాయి.

21. **పాస్కల్: ఒత్తిడి:: ఆంపియర్: -------**
ఎ) విద్యుత్ బి) బలం సి) శక్తి డి) స్వచ్ఛత
సమాధానం: ఎ
వివరణ: పాస్కల్ అనేది ఒత్తిడికి ప్రమాణం. అలాగే ఆంపియర్ అనేది విద్యుత్‌కు ప్రమాణం

22. **కన్నడం: కర్ణాటక:: మరాఠీ: -------**
ఎ) మధ్యప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) గుజరాత్ డి) రాజస్థాన్

23. **హాంకాంగ్: చైనా:: వాటికన్: --------**
ఎ) నార్వే బి) డెన్మార్క్
సి) నెదర్లాండ్ డి) రోమ్
సమాధానం: డి
వివరణ: చైనాలోని ఒక నగరం హాంకాంగ్. అలాగే రోమ్‌లోని నగరం వాటికన్ సిటీ

24. **ఇన్సులిన్: హార్మోన్::ట్రిప్సిన్: -------**
ఎ) ఎంజైమ్ బి) విటమిన్ సి) హార్మోన్ డి) గ్రంధి
సమాధానం: ఎ
వివరణ: ఇన్సులిన్ అనేది హార్మోన్ . అలాగే ట్రిప్సిన్ అనేది ఒక ఎంజైమ్

25. **వినడం: చెముడు:: మాట్లాడడం: --------**
ఎ) నిశ్శబ్దం బి) మూగ సి) శాంతి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: వినలేకపోవడం చెముడు అలాగే మాట్లాడలేకపోవడం మూగ

26. **భాక్రానంగల్: సట్లెజ్:: హీరాకుడ్ : -------**
ఎ) గోదావరి బి) కృష్ణ సి) కావేరి డి) మహానది
సమాధానం: డి
వివరణ: భాక్రానంగల్ డ్యామ్ సట్లెజ్ నదిపై ఉంది అలాగే హీరాకుడ్ డ్యామ్ మహానదిపై ఉంది.

27. **హరిత విప్లవం: మొక్కలు:: నీలి విప్లవం: ------**
ఎ) చేపలు బి) పాలు సి) నూనె గింజలు డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: మొక్కల అధికోత్పత్తికి చేపట్టిన కార్యక్రమం హరిత విప్లవం. అలాగే చేపల అధిక దిగుబడికి చేపట్టిన కార్యక్రమం నీలి విప్లవం

28. **తూర్పు: వాయవ్యం:: నైరుతి: ----**
ఎ) ఈశాన్యం బి) తూర్పు సి) ఆగ్నేయం డి) ఉత్తరం
సమాధానం: బి
వివరణ: తూర్పునకు 135 డిగ్రీల అపసవ్యదిశ వాయవ్యం. నైరుతికి 135 డిగ్రీల అపసవ్య దిశ తూర్పు

29. **సత్యజిత్ రే: సినిమా:: పికాసో: -------**
ఎ) రచయిత బి) నాటక కర్త
సి) చిత్రకారుడు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సినిమా రంగానికి చెందిన ప్రముఖుడు సత్యజిత్ రే. అలాగే సుప్రసిద్ధ చిత్రకారుడు పికాసో

30. **రెస్టారెంట్: మెను:: లైబ్రరీ: -----**
ఎ) చదువు బి) పుస్తకాలు సి) విద్య డి) క్యాటలాగ్
సమాధానం: డి
వివరణ: మెను అనేది ఐటమ్స్ లిస్ట్. కేటలాగ్ అనేది బుక్స్ లిస్ట్

31. **ఓనం: కేరళ:: బిహు: ------**
ఎ) కర్ణాటక బి) మిజోరాం సి) అస్సోం డి) ఒడిశా
సమాధానం: సి
వివరణ: కేరళ ప్రజలు చేసుకొనే పండుగ ఓనం. అస్సోం ప్రజలు చేసుకొనే పండుగ బిహు

32. **ప్రమాదం: అజాగ్రత:: వ్యాధులు: -------**
ఎ) అపరిశుభ్రత బి) వైద్యుడు
సి) మందులు డి) వైద్యం సమాధానం: ఎ
వివరణ: అజాగ్రత్తతో ప్రమాదం లభిస్తుంది. అలాగే అపరిశుభ్రత వల్ల వ్యాధులు ప్రబలుతాయి.

33. **శిల్పం: రూపం:: పాట ------**
ఎ) సంగీతం బి) గానం సి) చెప్పలేం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: శిల్పానికి మంచి రూపం ఉండాలి. అలాగే పాటకు మంచి గానం ఉండాలి.

అడ్మిషన్స్

ఐఎన్ఎటి 2017

పుణెలోని ఇంటర్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రో ఫిజిక్స్ (ఐయుసిఏఏ), నేషనల్ సెంటర్ ఫర్ రేడియో ఆస్ట్రో ఫిజిక్స్ (ఎన్‌సిఆర్ఏ) సంస్థల్లో పీహెచ్‌డీ చేసే వారికి ఉద్దేశించిన రీసెర్చ్ స్కాలర్‌షిప్‌నకు ప్రకటన విడుదలైంది.
విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, ఫిజిక్స్
అర్హత: ఆగస్టు నాటికి 55 శాతం మార్కులతో (బీఎస్సీ/ ఎమ్మెస్సీ/ ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ)(ఫిజిక్స్/ ఎలక్ట్రానిక్స్/ ఆస్ట్రానమీ/ అప్లయిడ్ మేథమెటిక్స్) లేదా బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ పూర్తి.
ఎంపిక: ఐయుసిఏఏ - ఎన్‌సిఆర్ఏ అడ్మిషన్ టెస్ట్(ఐఎన్ఎటి 2017), ఇంటర్వ్యూ ద్వారా
పరీక్ష కేంద్రం: ఐయుసిఏఏ, పుణె
ఇంటర్వ్యూ: డిసెంబరు 7, 8
వేదిక: ఎన్‌సిఆర్ఏ - టిఐఎఫ్ఆర్, పుణె
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 15, 2017
వెబ్‌సైట్: http://inat.ncra.tifr.res.in/inat

పుణె పాలిటెక్నిక్

పుణెలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ - **అడ్వాన్స్‌డ్ డిప్లొమా(ఆటోమోటివ్ మెకట్రానిక్స్)** ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఈ స్కిల్ బేస్డ్ జాబ్ ఓరియంటెడ్ కోర్సును **'మెర్సిడెజ్ - బెంజ్'** సహకారంతో నిర్వహిస్తున్నారు.
కోర్సు వ్యవధి: ఏడాది
అర్హత: డిప్లొమా/ డిగ్రీ (ఇంజనీరింగ్)
ఎంపిక: ఎంట్రెన్స్ ఎగ్జామ్ ద్వారా
ఎంట్రెన్స్ ఎగ్జామ్: ఆగస్టు 18
పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్: www.gppuneamc.org

ఎయిమ్స్

న్యూఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)- పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి ఉద్దేశించిన **'ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్'**కు దరఖాస్తులు కోరుతోంది.
ఎగ్జామినేషన్ తేదీ: సెప్టెంబరు 8
పరీక్ష కేంద్రం: ఢిల్లీ/ ఎన్‌సిఆర్
ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 3, 2017
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 17, 2017
వెబ్‌సైట్: www.aiimsexams.org

డిఎస్‌సి

ద ఢిల్లీ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ (డిఎస్‌సి)- పీజీ(కమ్యూనికేషన్) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. మ్యాట్/ క్యాట్ అర్హత పొంది ఉండాలి. లేదా డిఎస్‌సి ఇంటర్నల్ అడ్మిషన్ టెస్ట్‌లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 7, 2017
వెబ్‌సైట్: www.dsc.edu.in/

డిఐఎంహెచ్

చెన్నైలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ అండ్ హోమియోపతి (డిఐఎంహెచ్)- బిఎస్ఎంఎస్/ బిఏఎంఎస్/ బిఎన్‌వైఎస్/ బియుఎంఎస్/ బిహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: హయ్యర్ సెకండరీ
క్యాంపస్‌లు: తిరునల్వేలి. చెన్నై, మధురై, కన్యాకుమారి **దరఖాస్తు ఫీజు:** రూ.500
అప్లికేషన్ డౌన్‌లోడింగ్‌కు చివరి తేదీ: ఆగస్టు 30, 2017
హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31, 2017
చిరునామా: The Secretary, Selection Committee, Directorate of Indian Medicine and Homoeopathy, Arignar Anna Govt.Hospital of Indian Medicine Campus, Arumbakkam, Chennai-600106
వెబ్‌సైట్: www.tnhealth.org

‘ద లైఫ్ డివైన్’ గ్రంథ రచయిత ఎవరు?

హోంరూల్ ఉద్యమం

1. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగా ఉంటూ స్వయంపాలన సాగించుకొనే స్థితిని సాధించే లక్ష్యంతో ప్రారంభమైన ఉద్యమం?
ఎ) సహాయనిరాకరణ ఉద్యమం
బి) హోంరూల్ ఉద్యమం
సి) క్విట్ ఇండియా ఉద్యమం డి) ఉప్పుసత్యాగ్రహం

2. హోంరూల్ లీగ్‌ను 1916 ఏప్రిల్‌లో స్థాపించింది?
ఎ) బాలగంగాధర్ తిలక్ బి) సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) పి.కె.తెలాంగ్

3. హోంరూల్ అనే పదాన్ని ఏ ఉద్యమం నుంచి స్వీకరించారు?
ఎ) గ్రీక్ ఉద్యమం బి) లాటిన్ ఉద్యమం
సి) ఐరిష్ ఉద్యమం డి) గ్రీన్ పీస్ ఉద్యమం

4. 1916 సెప్టెంబరులో హోంరూల్ లీగ్‌ను స్థాపించింది?
ఎ) మోతీలాల్ నెహ్రూ బి) అనిబిసెంట్
సి) పి.కె.తెలాంగ్ డి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్

5. 1897లో హోంరూల్ లీగ్ అనే పదాన్ని మొట్టమొదట ఉపయోగించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) శ్రీకృష్ణ కార్పడే
సి) నరసింహచింతామన్ కేల్కర్
డి) మోతీలాల్ నెహ్రూ

6. ‘న్యూ ఇండియా’ పత్రికను స్థాపించింది?
ఎ) శ్యాంజీ కృష్ణవర్మ బి) బి.పి.వాడియా
సి) జె.ఎస్.అరుండేల్ డి) అనిబిసెంట్

7. ‘ఇండియన్ ఉమెన్స్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహమ్మద్ అలీ జిన్నా
బి) అంబికా చరణ్ మజుందార్
సి) అనిబిసెంట్ డి) సురేంద్రనాథ్ బెనర్జీ

8. 1885లో Fabian societyలో చేరి Fabian Essays అనే పత్రికలో సోషలిజం మీద వ్యాసాలు రాసింది?
ఎ) అనిబిసెంట్ బి) భగవాన్ దాస్
సి) బి.పి.వాడియా డి) జె.ఎస్.అరుండేల్

9. అనిబిసెంట్ దివ్యజ్ఞాన సమాజంలో ఎప్పుడు చేరారు?
ఎ) 1885 బి) 1889 సి) 1895 డి) 1899

10. బెనారస్‌లో ‘కేంద్రీయ హిందూ కళాశాల’ను స్థాపించింది?
ఎ) గాంధీ బి) రాస్‌బిహారి ఘోష్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్

11. ‘భగవద్గీత’ను అనిబిసెంట్ ఎవరి సహకారంతో ఆంగ్లంలోకి అనువదించారు?
ఎ) రాస్‌బిహారి ఘోష్ బి) బి.పి.వాడియా
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) డాక్టర్ భగవాన్ దాస్

12. భారతీయులు పాశ్చాత్య సంప్రదాయాల పట్ల ఆకర్షితులు కావడాన్ని వ్యతిరేకించింది?
ఎ) సాండర్స్ బి) అనిబిసెంట్
సి) చెమ్స్‌ఫర్డ్ డి) మాంటేగ్

13. 1907లో కల్నల్ ఆల్కాట్ మరణం తరవాత దివ్యజ్ఞాన సమాజ బాధ్యతలు చేపట్టింది?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) జె.ఎస్.అరుండేల్

14. ‘ద లైఫ్ డివైన్’ అనే గ్రంథాన్ని రచించింది?
ఎ) అరవింద్‌ఘోష్ బి) తిలక్
సి) లాలాలజపతిరాయ్ డి) బిపిన్ చంద్రపాల్

15. 1895-1907 మధ్య బెనారస్ కేంద్రంగా హిందూ మతం గురించి ఉపన్యాసాలు చేసింది?
ఎ) పి.కె.తెలాంగ్ బి) ఎస్.సుబ్రమణ్య అయ్యర్
సి) సి.పి.రామస్వామి అయ్యర్ డి) అనిబిసెంట్

16. 1916 లక్నో సమావేశంలో అతివాదులు తిరిగి కాంగ్రెస్ చేరడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) అనిబిసెంట్ బి) సురేంద్రనాథ్ బెనర్జీ
సి) రాస్‌బిహారి ఘోష్
డి) బాలకృష్ణ శివరాం మోహన్ జీ

17. 'Englands difficulty is Indian opportunity' అనే నినాదాన్ని ఇచ్చింది?
ఎ) చాంబర్లీన్ బి) అనిబిసెంట్
సి) బి.పి.వాడియా డి) మహమ్మద్ అలీ జిన్నా

18. కాంగ్రెస్, ముస్లిం లీగ్ మధ్య 1916లో లక్నో ఒడంబడిక జరగడంలో కీలక పాత్ర పోషించింది?
ఎ) సి.పి.రామస్వామి అయ్యర్
బి) పి.కె.తెలాంగ్
సి) అనిబిసెంట్ డి) బి.పి.వాడియా


19. ‘న్యూ ఇండియా’ డైలీ ఎప్పుడు ధరావతును కోల్పోయింది?
ఎ) 1914 బి) 1912 సి) 1915 డి) 1916

20. హోంరూల్ ఉద్యమానికి ప్రతిస్పందిస్తూ ఆగస్టు ప్రకటన చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మాంటేగ్
సి) హార్డింజ్ డి) పాల్ రిచర్డ్

21. ఏ సంవత్సరంలో అనిబిసెంట్ రాజకీయ రంగప్రవేశం చేస్తూ భారతదేశానికి హోంరూల్ ఇవ్వాలని కోరారు?
ఎ) 1911 బి) 1912 సి) 1913 డి) 1914

22. 1917లో ఏ ఐఎన్‌సి సమావేశానికి అనిబిసెంట్ నాయకత్వం వహించారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) మద్రాసు డి) గౌహతి

23. ఐఎన్‌సికి అధ్యక్షత వహించిన తొలి మహిళ?
ఎ) దుర్గాబాయి దేశ్ ముఖ్ బి) విజయలక్ష్మి పండిట్
సి) నిర్మలాదేశ్ పాండే డి) అనిబిసెంట్


కె. చెంచుకుమార్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం-ఇండియన్ హిస్టరీ


బాలగంగాధర్ తిలక్


అనిబిసెంట్

24. ‘బాయ్ స్కౌట్ అసోసియేషన్’ అనే సంస్థను స్థాపించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) అనిబిసెంట్
సి) మోతీలాల్ నెహ్రూ
డి) వినాయక దామోదర్ సావర్కర్

25. మద్రాసులోని అడయార్‌లో అనిబిసెంట్ స్థాపించిన జాతీయ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గా వ్యవహరించింది?
ఎ) రవీంద్రనాథ్ ఠాగూర్ బి) శ్యాంజీ కృష్ణవర్మ
సి) విజయలక్ష్మి పండిట్ డి) బి.పి.వాడియా

26. 1916 మేలో చిత్తూరు జిల్లాలోని మదనపల్లిలో ‘థియోసాఫికల్ కళాశాల’ను స్థాపించింది?
ఎ) జె.ఎం.చటర్జీ బి) చాంబర్లీన్
సి) అనిబిసెంట్ డి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య

27. అనిబిసెంట్ ముఖ్య శిష్యుడు?
ఎ) కొండా వెంకటప్పయ్య
బి) పర్వతనేని వీరయ్య చౌదరి
సి) దుగ్గిరాల గోపాలకృష్ణయ్య డి) జిడ్డు కృష్ణమూర్తి

28. 'At the feet of master' గ్రంథ రచయిత?
ఎ) జిడ్డు కృష్ణమూర్తి బి) నీలకంఠ బ్రహ్మచారి
సి) అనిబిసెంట్ డి) విజయలక్ష్మి పండిట్

29. బ్రిటిష్ సార్వభౌమత్వం కింద ఉంచుతూనే భారతీయులకు క్రమానుగతంగా స్వయం పరిపాలన ఇస్తామని ప్రకటన చేసిన భారత రాజ్య కార్యదర్శి?
ఎ) మింటో బి) మాంటేగ్ సి) మార్లే డి) హార్డింజ్

30. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌లో ముఖ్యపాత్ర పోషించింది?
ఎ) గణేష్ శ్రీకృష్ణ కార్పడే
బి) నరసింహ చింతామన్ కేల్కర్
సి) బాలకృష్ణ శివరామ మోహన్ జీ డి) పైవారందరూ

31. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు అధ్యక్షుడిగా పని చేసింది?
ఎ) చాంబర్లీన్ బి) మార్లే
సి) జోసెఫ్ బాప్టిస్టా డి) పి.కె.తెలాంగ్

32. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు కార్యదర్శి?
ఎ) పాల్ రిచర్డ్ బి) కేల్కర్
సి) మీరా రిచర్డ్ డి) ఎస్.పి.సిన్హా

33. తిలక్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు పరిమితం అయింది?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) కర్ణాటక డి) బి, సి

34. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు గౌరవ అధ్యక్షుడిగా వ్యవహరించింది?
ఎ) సర్ ఎస్.సుబ్రమణ్య అయ్యర్
బి) కేల్కర్ సి) జోసెఫ్ బాప్టిస్టా
డి) బాలగంగాధర్ తిలక్

35. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ లీగ్‌కు ప్రధాన కార్యదర్శులుగా వ్యవహరించింది?
ఎ) జోసెఫ్ బాప్టిస్టా బి) సి.పి.రామస్వామి అయ్యర్
సి) పి.కె.తెలాంగ్ డి) బి, సి

36. అనిబిసెంట్ ఏర్పాటు చేసిన హోంరూల్ ఉద్యమం ఏయే ప్రాంతాలకు విస్తరించింది?
ఎ) దక్షిణ భారతదేశం బి) బీహార్, బెంగాల్
సి) యునైటెడ్ ప్రావిన్స్, సింధు డి) పైవన్నీ

37. అనిబిసెంట్ కృషి ఫలితంగా ఏ ఐఎన్‌సి సమావేశంలో బాలగంగాధర్ తిలక్ కాంగ్రెస్‌లో చేరారు?
ఎ) కలకత్తా బి) బొంబాయి సి) లక్నో డి) పూనా

38. 1916లో జరిగిన లక్నో కాంగ్రెస్ సమావేశానికి అధ్యక్షత వహించింది?
ఎ) రాస్‌బిహారి ఘోష్
బి) అంబికా చరణ్ మజుందార్
సి) అరుండేల్ డి) వాడియా

39. భారతదేశానికి స్వపరిపాలన ఇవ్వాలని ఏ ఐఎన్‌సి సమావేశం తీర్మానించింది?
ఎ) లక్నో బి) భోపాల్ సి) అమృత్ సర్ డి) లాహోర్

40. కాంగ్రెస్, ముస్లింలీగ్ మధ్య రాజ్యాంగ సంస్కరణల విషయమై కుదిరిన ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
ఎ) 1915 బి) 1916 సి) 1917 డి) 1918

41. Common Schemeను రూపొందించడంలో ముఖ్యపాత్ర వహించింది?
ఎ) మహాత్మాగాంధీ బి) బాలగంగాధర్ తిలక్
సి) సురేంద్రనాథ్ బెనర్జీ డి) మోతీలాల్ నెహ్రూ

42. 1916 డిసెంబర్‌లో ఏ ప్రాంతంలో సమావేశమై కాంగ్రెస్, ముస్లింలీగ్‌లు ఒక సామాన్య ప్రణాళిక కోసం చెరొక కమిటీని నియమించాయి?
ఎ) మద్రాస్ బి) తిరువనంతపురం
సి) లక్నో డి) బెంగళూరు

43. హోంరూల్ ఉద్యమ కాలం?
ఎ) 1916-18 బి) 1920-22 సి) 1930-32 డి) 1940-42

44. భారతదేశ వైస్రాయిగా 1916లో నియమితులైనది?
ఎ) మార్లే బి) లార్డ్ చెమ్స్‌ఫర్డ్
సి) మింటో డి) లార్డ్ కర్జన్

45. శాడ్లర్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
ఎ) 1914 బి) 1915 సి) 1916 డి) 1917

46. ‘వందేమాతరం’ అనే పత్రికను నడిపిన అతివాద నాయకుడు?
ఎ) మహాత్మాగాంధీ బి) అరవింద్ ఘోష్
సి) తిలక్ డి) లాలాలజపతి రాయ్

47. మితవాద రాజకీయాలను Policy of prayer, petition and protestగా అభివర్ణించింది?
ఎ) తిలక్ బి) లాలాలజపతిరాయ్
సి) అరవింద్ ఘోష్ డి) బిపిన్ చంద్రపాల్

48. ‘సావిత్రి’ అనే గ్రంథం రచించింది?
ఎ) మదన్ మోహన్ మాలవ్యా
బి) లాలాలజపతిరాయ్
సి) బాలగంగాధర్ తిలక్ డి) అరవింద్ ఘోష్

49. అరవింద్ ఘోష్ జన్మస్థలం?
ఎ) గౌహతి బి) కలకత్తా
సి) భువనేశ్వర్ డి) మద్రాసు

సమాధానాలు

1) బి	8) ఎ	15) డి	24) బి	33) డి	42) సి
2) ఎ	9) బి	16) ఎ	25) ఎ	34) ఎ	43) ఎ
3) సి	10) సి	17) బి	26) సి	35) డి	44) బి
4) బి	11) డి	18) సి	27) డి	36) డి	45) సి
5) ఎ	12) బి	19) డి	28) ఎ	37) సి	46) బి
6) డి	13) ఎ	20) బి	29) బి	38) బి	47) సి
7) సి	14) ఎ	21) సి	30) డి	39) ఎ	48) డి
		22) ఎ	31) సి	40) బి	49) బి
		23) డి	32) బి	41) డి	

JOBS ఉద్యోగాలు

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 173
పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, డిప్యూటీ అడ్వైజర్(ఫ్లెక్సీ పూల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్(ఫ్లెక్సీ పూల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీ పూల్)28, ఎకనామిక్ ఆఫీసర్ 44
అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబీబీఎస్
వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017
వెబ్‌సైట్: www.niti.gov.in

సఫ్దర్‌జంగ్ హాస్పిటల్

ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ హాస్పిటల్- జూనియర్ రెసిడెంట్ (నాన్ పీజీ) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 58
కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
అర్హత: ఎంబీబీఎస్ డిగ్రీ ఉత్తీర్ణత + ఢిల్లీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు పొంది ఉండాలి. అభ్యర్థులు 2015 జూలై 1 తరవాతనే ఇంటర్న్‌షిప్ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, కౌన్సెలింగ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500 (ఓబీసీలకు రూ.250 కాగా ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు మినహాయింపు వర్తిస్తుంది).
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును నిర్దేశిత చిరునామాకు పంపాలి
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
చిరునామా: The Medical Superintendent, Safdarjung Hospital & VMMC, New Delhi- 110029
వెబ్‌సైట్: www.vmmc.sjh.nic.in/

ఇండియన్ ఆర్మీ

ఇండియన్ ఆర్మీ కింది పోస్టుల భర్తీకోసం విడివిడిగా దరఖాస్తులు కోరుతోంది.
లా గ్రాడ్యుయేట్స్
ఖాళీలు: 14 (పురుషులకు 10, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: 55 శాతం మార్కులతో లా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ స్టేట్‌లో రిజిస్ట్రేషన్‌కు అర్హత పొంది ఉండాలి.
వయసు: 21 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
ఎన్‌సిసి స్పెషల్ ఎంట్రీ (43 కోర్స్)
ఖాళీలు: 54 (పురుషులకు 50, మహిళలకు 4 పోస్టులు కేటాయించారు)
అర్హత: ఎన్ సిసి సర్టిఫికెట్‌తోపాటు 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. బ్యాటిల్ క్యాజువాలిటీస్/ ఆర్మీ పర్సనల్ పిల్లలైతే ఎన్ సిసి సర్టిఫికెట్ అవసరం లేదు.
వయసు: 19 నుంచి 25 ఏళ్లు
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 23, 2017
కంబైన్డ్ రిక్రూట్‌మెంట్ **ఖాళీలు:** 142
ట్రేడ్స్ వారీ ఖాళీలు: మెటీరియల్ అసిస్టెంట్ 6, ఎల్‌డిసి 1, ఫార్మసిస్ట్ 1, టెలీ ఆపరేటర్ 1, ఫైర్‌మన్ 36, ట్రేడ్స్‌మన్ (మేట్) 94, ఎంటిఎస్ 1, దోబి 1, టైలర్ 1
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ డిఫార్మసీ/ డిప్లొమా / ఇంటర్/ 10వ తరగతి
వయసు: పోస్టును అనుసరించి 18 నుంచి 27 ఏళ్లు
ఎంపిక: ఫిజికల్ ఎండ్యూరెన్స్ టెస్ట్, స్కిల్ టెస్ట్, రాత పరీక్ష ఆధారంగా.
ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును స్పీడ్ / రిజిస్టర్డ్/ ఆర్డినరీ పోస్టుద్వారా నిర్దేశిత చిరునామాకు పంపాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: Commandant 21 Field Ammunition Depot - 909721
వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

మండల పరిషత్‌ కార్యాలయాన్ని పరిశీలించిన స్పెషల్‌ కలెక్టర్‌



ప్రత్తిపాడు: మండల పరిషత్‌ కార్యాలయాన్ని మంగళవారం స్పెషల్‌ కలెక్టర్‌ ఓ.ఆనంద్‌బాబు పరిశీలించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌లు, పొరపాండ్స్‌ వంటి నిర్మాణాలపై ఆయన సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.రామకృష్ణ, ఉపాధి హామీ పథకం అధికారులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు



కత్తిపూడిలో కంచాలు మోగిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఆందోళనలు



కోడూరులో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా మంగళవారం ధర్మవరంలో కాపులు నిరసన తెలిపారు. తాపీమేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో కాపు యువత, ముద్రగడ అభిమానులు ధర్మవరం సత్తెమ్మతల్లి గుడి వద్ద వినూత్నరీతిలో నిరసన చేపట్టారు. ఆందోళనలో ధర్మవరం కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, పుణ్యమంతుల కామరాజు, సానా నూకరాజునాయుడు, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు గంగారావు, రాయి వెంకటరమణ, కర్రి శ్రీనివాస్‌, చింతల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా మంగళవారం రాత్రి ఏలేశ్వరంలో కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలాజీచౌక్‌ సెంటర్‌ నుంచి పాతబస్టాండ్‌ సెంటర్‌, మార్కెట్‌వీధి, పోలీస్‌స్టేషన్‌ మీదుగా తిరిగి బాలాజీచౌక్‌ సెంటర్‌ వరకు ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోపు శ్రీనివాసరావు, బత్తుల గోపీ, కానూరి భద్రం, వీరంరెడ్డి దొరబాబు, కాళ్లారి సత్తిబాబు, చిక్కాల లక్ష్మణరావు, కామన నాగ, పిడుగు క్రాంతికుమార్‌, ఉగ్గిన రమణ తదితర కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.

శంఖవరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంకు మద్దతుగా కత్తిపూడిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఆవరణలో పలువురు నేతలు కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న అన్నవరం పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని విడిచిపెట్టారు. జిల్లాలో నిబంధనలు ఉన్నందున ఆందోళనలు చేయవద్దని అన్నవరం ఎస్సై పార్థసారధి తెలిపారు. కార్యక్రమంలో గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు అర్జిబాబు, గౌతు దొరబాబు, కరణం సుబ్రహ్మణ్యం, గౌతు వాసు, రావూరి వెంకటేశ్వరరావు, జీలకర్ర లక్ష్మణ్‌, గాబు కృష్ణ, జీలకర్ర త్రిమూర్తులు, జీలకర్ర విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో: కాపులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మండల కాపు యువత మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ అన్నారు. కోడూరు గ్రామంలో కాపులంతా కంచాలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటి శ్రీను, పడాల కృష్ణమూర్తి, లంక సూరిబాబు, యిజ్జపు లింగా, ఇ.రాములు, పడాల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో వైసీపీ నేతలను కలిసి వివరాలు వెల్లడిస్తున్న వైస్‌ ఎంపీపీ బాబ్జి

తెలుగుదేశం పార్టీకి వైస్‌ ఎంపీపీ రాజీనామా

వైసీపీలోకి చేరుతున్నట్లు సమావేశంలో వెల్లడి

ఏలేశ్వరం: మండలంలోని టీడీపీలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాల మధ్య వ్యక్తిగత కారణాలతో తాను టీడీపీని వీడుతున్నట్లు మండల ప్రజా పరిషత్‌ ఉపాధ్యక్షుడు కొవ్వూల బాబ్జి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో వైస్‌ ఎంపీపీ బాబ్జి మాట్లాడుతూ 2001లో తెలుగుదేశం పార్టీలో చేరిన తాను క్రియాశీలక నాయకుడిగా వ్యవహరించానన్నారు. మాజీ ఎమ్మెల్యే దివంగత పర్వత చిట్టిబాబు మరణంతో నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, మార్పుల మధ్య టీడీపీలో తనకు గుర్తింపు లభించడం లేదన్నారు. దీంతో తాను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం వైసీపీతోనే సాధ్యపడుతుందని గుర్తించి ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్‌ పర్వత పూర్ణచంద్రప్రసాద్‌ నేతృత్వంలో ఈనెల 3న వైసీపీలోకి చేరుతున్నట్లు బాబ్జి తెలిపారు. సమావేశంలో ఆయన వెంట అలమండ చలమ్మయ్య, శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్‌, కాశెపు నూకపతిరావు, వాగు బలరాం, ఇజ్జన గిరి శివప్రసాద్‌, తొండారపు రాంబాబు తదితర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న టీడీపీ మున్సిపల్‌ కౌన్సిలర్‌, లయన్స్‌ క్లబ్‌ ప్రతినిధులు

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

ఏలేశ్వరం: మొక్కల పెంపకంతోనే పర్యావరణానికి రక్షణ లభిస్తుందని టీడీపీ మున్సిపల్‌ కౌన్సిలర్‌ మూది నారాయణస్వామి, లయన్స్‌ క్లబ్‌ మాజీ అధ్యక్షుడు బదిరెడ్డి సతీష్‌ గోవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని దిబ్బలపాలెం నాగార్జున విద్యా సంస్థల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ కోరుతూ ర్యాలీ, అవగాహన సదస్సు, మొక్కల పంపిణీ వంటివి నిర్వహించారు. స్కూల్‌ ప్రిన్సిపాల్‌ నడిమింటి సత్యప్రసాద్‌ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణస్వామి, గోవిందబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ జోనల్‌, మండల ప్రతినిధులు చౌదరి రాంబాబు, ఒబ్బిణ్ణి రామకృష్ణ, సామంతుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

ఏలేశ్వరం: 108 అంబులెన్స్‌లో ఒక మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మర్రివీడు గ్రామంలో చోటుచేసుకుంది. కంబాలపాలెం గ్రామానికి చెందిన కె.శాంతికి మంగళవారం పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో కుటుంబీకుల సమాచారంతో 108 సిబ్బంది ఆమెను ఏలేశ్వరం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మర్రివీడు గ్రామం వద్దకు వచ్చేసరికి నొప్పులు అధికం కావడంతో 108 ఈఎంటీ ఎన్‌.ప్రసాద్‌, పైలెట్‌ సీహెచ్‌ బాలరాజు చికిత్సలు అం దించి ప్రసవం జరిపించారు. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభుత్వాస్పత్రిలో చేర్చామని 108 సిబ్బంది తెలిపారు.

• సినిమా గైడ్‌

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద
కత్తిపూడి:	
సత్యనారాయణ	గౌతమ్‌ నందా
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు



రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, జూనియర్‌ కళాశాల విద్యార్థులు

ఖాళీ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థుల ఆందోళన

ఏలేశ్వరం: ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్‌ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ పెద్దాపురం డివిజన్‌ అధ్యక్షుడు ఆర్‌.ఈశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.నూకరత్నం, ఎం.సూరిబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. నాలుగురోడ్ల జంక్షన్‌లో మానవహారం అనంతరం బాలాజీ చౌక్‌ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. పాఠాలు బోధించే వారు లేక ఐటీవల యూనిట్‌ పరీక్షలు రాయలేని పరిస్థితి ఎదురైందన్నారు. కార్యక్రమంలో వైశాఖ, బి.సాగర్‌, కె.రమేష్‌, డి.సాయికుమార్‌, అనిల్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వరుపుల

ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు

సమర్థవంతంగా పనిచేయాలి

ప్రత్తిపాడు: ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కోరారు. మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారంపై అధికారులు అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ముఖ్యంగా వెలుగు పథకంలో భాగంగా డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరు వ్యవహారం, ఆర్‌డబ్ల్యుఎస్‌ శాఖ పనితీరుపై ఎమ్మెల్యే సమావేశంలో అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి మండలంలో ప్రభుత్వాధికారుల సమావేశంలో మండలాభివృద్ధికి సహకరించాలని కోరారు. స్పెషల్‌ కలెక్టర్‌ ఆనంద్‌, ఏఎంసీ చైర్మన్‌ కొమ్ముల కన్నబాబు, సర్పంచ్‌ యాళ్ల విశ్వేశ్వరరావు, తహసీల్దార్‌ నాగమల్లేశ్వరరావు పాల్గొనగా ఈసమావేశంలో యుజెపురం ఎంపీటీసీ వట్టికూళ్ల కృష్ణసత్యనారాయణ, మండల కోఆప్షన్‌ సభ్యుడు దలే చిట్టిబాబు, యుజెపురం, పెదశంకర్లపూడి గ్రామాల్లో నెలకొన్న విద్యుత్‌ సమస్యలు, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల సమస్యలు సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎంపీడీవో వి.రామకృష్ణ, ఏవో ఏవి రాజేష్‌, ఏపీవో కొండలరావు తదితర అధికారులు శాఖల వారీ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.

ఉపాధికూలీల వేతన బకాయిలను తక్షణం చెల్లించాలి

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో ఉన్న ఉపాధి కూలీలకు చెల్లించిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఉపాధికూలీల సంఘం డిమాండు చేసింది. రెండు నెలల నుంచి వేతనాలు అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కూలీల ఆకలిబాధలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బ్యాంకుల చుట్టూ తిరగలేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సరిగా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు దారితీస్తున్నాయన్నారు. పాతపద్ధతిలోనే పోస్టాఫీసుల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొంతమంది కూలీలకు వేతనాలు ఉపాధి ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే వేతనాలు అందలేదని, క్షేత్రస్థాయి అధికారులు తక్షణమే సాంకేతిక సమస్యలను పరిష్కరించి వేతనాలు అందేలా చూడాలని ఉపాధి కూలీల సంఘ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

11న తంటికొండ వెంకన్న కొండపై సామూహిక వరలక్ష్మి వ్రతం

గోకవరం: మండలంలోని తంటికొండ వేంకటేశ్వర స్వామి ఆలయంపై ఈనెల 11న మహిళలతో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నట్టు ఈవో బిడిపి.రామా రావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి, గాజులు, జాకెట్టు ముక్కలు ఉచితంగా ఇస్తామని ఆయన అన్నారు. కావున మహిళా భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



బాధితుడికి చెక్కును అందిస్తున్న ఎంపీ నరసింహం

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల పంపిణీ

గండేపల్లి: సీఎం రిలీఫ్‌ఫండ్ నుంచి మంజూరైన రూ.14.70 లక్షల చెక్కులను కాకినాడ ఎంపీ తోట నరసింహం 14 మందికి పంపిణీ చేశారు. గండేపల్లి మండలం మల్లేపల్లికి చెందిన పోతుల సత్యనారాయణ కుటుంబానికి రూ.45వేలు, ఉండవిల్లి వరలక్ష్మికి రూ.1.60లక్షలు, కిర్లంపూడికి చెందిన ఎస్.సునీత రూ.50వేలు, నక్కా లక్ష్మి రూ.40వేలు, ఎద్దు జయమ్మ రూ.50వేలు, ఎ.నాగమణి రూ.50వేలు, కరపకు చెందిన నక్కా రామలక్ష్మి రూ.లక్ష, పిఠాపురానికి చెందిన ముమ్మిడి నాగేశ్వరరావు రూ.లక్ష, గొనేడకు చెందిన ఇ.గంగరాజు రూ.90వేలు, కాకినాడకు చెందిన సీహెచ్ వెంకట్రామకృష్ణ రూ.35వేలు, పాలపర్తి కి చెందిన సత్యసురేష్ రూ.2లక్షలు, జక్కా అపర్ణ రూ.1.50 లక్షలు, కెవిఎస్ఎస్ దుర్గాప్రసాద్ రూ.2లక్షలు, బర్రి నాగలక్ష్మి రూ.2లక్షల చెక్కులను అందించారు. ఎంతో మంది పేద కుటుంబాలను సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా చంద్రబాబు ఆదుకుంటున్నారని ఎంపీ అన్నారు. పేదలను ఆదుకున్న ఘనత టీడీపీకే దక్కుతుందని కొనియాడారు.



మల్లిశాలలో తల్లిపాల వారోత్సవాల చిత్రం

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

జగ్గంపేట: మండలంలోని మల్లిశాలలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం ప్రారంభించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పి.భూసమ్మ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె తల్లిపాల వారోత్సవాల ప్రాముఖ్యాన్ని వివరించారు. ముగ్గురు పిల్లలకు అన్నప్రాసన నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త జి.కామేశ్వరి స్టీల్ గిన్నెలు పంపిణీ చేశారు. ప్రీ స్కూల్‌లో 20మంది పిల్లలున్నారన్నారు. ఈనెల 7 వరకు తల్లిపాల వారోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గుడేల రాణి, సర్పంచ్ సాలెపు పైడమ్మ, తల్లులు పాల్గొన్నారు.

మద్యానికి యువకులు బానిసలు!

జగ్గంపేట: ఇటీవల మద్యంషాపుల వద్ద యువకులు అధిక సంఖ్యలో కనిపిస్తున్నారు. సినిమాల్లో చూసి సరదా కోసం పాకెట్ మనీతో ఇంట్లో తెలియకుండా మద్యానికి బానిసలైపోతున్నారు. ఇటీవల జాతీయరహదారి, ప్రధాన రహదారి పక్కనే మద్యంషాపులు తొలగించాలని ఆదేశాలు జారీ చేయడంతో మద్యం షాపుల న్నీ మూతబడి ఊరికి దూరంగా వెలిశాయి. రాష్ట్ర ప్రభుత్వం రోడ్లను మారుస్తూ ఇచ్చిన జీవోతో స్థానికులు నిరాశకు గురయ్యారు. ఇప్పుడు గ్రామ రహదారుల పక్కనే గుడి, బడి లెక్కచేయకుండా బ్రాందీషాపులు ఏర్పాటు చేశారు. ఆ రోడ్డు వెంబడి వచ్చే విద్యార్థులు, గృహిణులు, ఉద్యోగస్తులు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రాందీషాపు పక్కనే తినుబండారాలు ఏర్పాటు చేయడం తో వాటిని కొనుక్కునేందుకు పిల్లలు అక్కడికి వస్తున్నారు. మద్యం తాగే వారిని పరిశీలిస్తుండడంతో రేపటి తరం భవిష్యత్ ఎలా ఉంటుందోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రాందీషాపులను ఊరికి దూరంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.



జగ్గంపేట-గోకవరం రోడ్డులో బ్రాందీషాపు వద్ద చిరుతుళ్లు తింటున్న చిన్నారులు



నాట్లు వేస్తున్న కూలీలు

ఏలేరు ఆయకట్టు కింద ముమ్మరంగా వరినాట్లు

జగ్గంపేట: జగ్గంపేట, కిర్లంపూడి మండలాల్లోని ఏలేరు పరీవాహక ప్రాంతాలైన ఇర్రిపాక, సోమవరం తదితర గ్రామాల్లో ఏలేరు ఆయకట్టు కింద వరినాట్లు ముమ్మరం వేస్తున్నారు. తొలకరిలో కురిసిన వర్షాలతో సాగుకు సన్నద్ధమైన రైతులు దుక్కుదున్ని పనులు చేప ట్టారు. రెండు రోజుల క్రితం కురిసిన అడపాదడపా వర్షా లతో పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు కూలీలతో వరినాట్లు జోరుగా వేయిస్తున్నారు. ఏలేరు ఆయకట్టు కింద పొలాలన్నీ కళకళలాడుతున్నాయి. మరోపక్క అదే ప్రాంతంలో పత్తి పంట సాగులో ఉంది. అరకొర వర్షాలతోనే పత్తి పంటను రైతులు సాగు చేస్తున్నారు.

గోకవరం రోడ్డులో వీధి లైట్లు లేక అవస్థలు

జగ్గంపేట: స్థానిక గోకవరం రోడ్డు వెంబడి వీధిలైట్లు లేక స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఈ రోడ్డు వెంబడి ఇళ్లు నిర్మించుకోవడంతో రాకపోకలు పెరిగాయి. రాత్రి సమయాల్లో వీధుల్లో నుంచి ప్రధాన రహదారి పైకి వచ్చేవారు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. అంధకారంలో ఉన్నట్టు ఈప్రాంతం ఇబ్బందికరంగా మారింది. రహదారిపై వాహనాలు నిలుపుదల చేసిన ఎదురుగా వచ్చేవారికి, వెనక నుంచి వచ్చేవారికి కనిపించనంత విధంగా పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు వెంబడి తెల్లవారుజాము సమయంలో మహిళలు, వృద్ధులు వాకింగ్ చేస్తుంటారు. తెల్లవారుజామున చీకటిగానే ఉండడంతో వాకర్లు అవస్థలు పడుతున్నారు. తక్షణం పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

కోటి తలంబ్రాల పంటకు హనుమాన్ ఆవాహపూజ

గోకవరం: మండలంలోని అచ్యుతాపురంలో కోటి తలంబ్రాల పంటకు మంగళవారం హనుమాన్ ఆవాహపూజను నిర్వహించారు. విత్తనం నుంచి తలంబ్రాల వరకు అంతా రామమయం అనే భావంతో కోరుకొండ శ్రీచైతన్య సంఘం అధ్యక్షుడు కల్యాణ అప్పారావు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ముందుగా హనుమాన్ చాలీసా పారాయణంతో ఆంజనేయ వేషధారికి భక్తులు పాదపూజ చేశారు. అనంతరం శ్రీరామ నామ సంకీర్తనతో హనుమంతుడు వేషధారి ఆకుమడిలో ఆకుతీసి కట్టలు కట్టగా ఊడ్పు పొలంలో రామ భక్తులు వరినాట్లు వేశారు. శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం చేసి ముక్కోటి దేవతలను కోటి తలంబ్రాల పంటలోకి ఆహ్వానం పలికారు. శ్రీరామనామ విత్తనం మనస్సులో నాటుకుంటే జ్ఞానం పండుతుందని అప్పారావు అన్నారు.



చికిత్స పొందుతున్న మహిళ

ఆటో బోల్తా.. ఏడుగురికి తీవ్ర గాయాలు

గోకవరం: మండలంలోని తంటికొండ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామానికి చెందిన పందిరి చెల్లయమ్మ, వెలిశెట్టి అచ్చియమ్మ, వడ్డపాటి మేరీ, వెలిశెట్టి రామాయమ్మ, పిల్లి అచ్చియమ్మ, ఎమ్.అరుణ, అరిగి నూకారత్నం ఆటోలో తంటికొండ నుంచి రంపయెర్రంపాలెం వెళ్తుండగా మార్గ మధ్యలో ఆటో బోల్తా పడడంతో తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కొంతమందికి స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందించగా మరి కొందరిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



విద్యార్థులకు ఐడీ కార్డుల వితరణ

గోకవరం: గోకవరంలోని మోడల్ స్కూల్‌లోని 200 మంది విద్యార్థులకు శివ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఐడెంటిటీ కార్డులు వితరణగా అందజేశారు. ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కాంట్రాక్టర్ పద్మనాభరావు, నాగులకొండ కుమార్, మణికంఠ, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





11వ రోజుకు 'రిలే నిరాహార దీక్షలు'

గోకవరం: స్థానిక రాణా సెంటర్ సమీపంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 11వ రోజుకు చేరుకున్నాయి. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి తమకు న్యాయం చేయాలని ఆందోళనకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నాటి దీక్షా శిబిరంలో గుత్తుల జ్యోతి, అరసాల భాగ్యం, తాతూరి లక్ష్మి, కందుకూరి సత్యమ్మ, దొండపాటి నాగమణి పాల్గొన్నారు.

కాపుల ఆందోళనలు

కిర్లంపూడి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కాపుల కోసం చేస్తున్న నిరవధిక పాదయాత్రకు మద్దతుగా కాపు మహిళలు, యువత నిరసనలు కొనసాగిస్తున్నారు. కిర్లంపూడి, రాజుపాలెం, ముక్కొల్లు, వేలంక, సింహాద్రిపురం, తామరాడ, రామచంద్రపురం, గోనేడ పరిసర గ్రామాల్లో కాపు నాయకులు, మహిళలు రోడ్డెక్కి తమ ఉద్యమనేతకు మద్దతు పలికారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి గరిటెలతో కంచాలను మోగిస్తూ ఆందోళన చేపడుతున్నారు. రాత్రికి కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్నారు. రోజూ భారీ సంఖ్యలో మహిళలు, యువత, కాపులు ముద్రగడ ఇంటికి వెళ్లి సంఘీభావం తెలుపుతున్నారు.



ముద్రగడను కలిసిన కాపు మహిళలు

ముద్రగడ ఉద్యమానికి మద్దతు

డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ

కిర్లంపూడి: ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి కాంగ్రెస్ పార్టీ మద్దతు ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు పంతం నానాజీ అన్నారు. మంగళవారం కిర్లంపూడిలోని ముద్రగడ పద్మనాభాన్ని కలిసి మద్దతు పలికారు. రాజమహేంద్రవరం నాయకులు ఎన్‌వి శ్రీనివాస్, బానే పల్లి మురళీధర్, ఆకుల భాగ్యలక్ష్మి, వెంకట్రావు, కూనపురెడ్డి శ్రీనివాస్ ముద్రగడను కలిసి సంఘీభావం తెలిపారు. పంతం నానాజీ మాట్లాడుతూ ముద్రగడ పాదయాత్రకు అనుమతివ్వాలన్నారు. కాపులు శాంతియుతంగా పాదయాత్ర చేస్తామంటే ప్రభుత్వం ఎందుకు అడ్డుకుంటుందో అర్థం కావడంలేదన్నారు. గోదావరి పుష్కరాల్లో సీఎం చంద్రబాబు కారణంగా దుర్ఘటన జరిగినప్పటికీ కృష్ణా పుష్కరాలకు ఆయన హాజరుకాలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను హౌస్ అరెస్టుచేయడంపై నిరసన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని, చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం నిరంకుశత్వంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సీఎంచంద్రబాబు కేవలం కాపుల మీదే ముట్టడి చేస్తున్నారని ప్రజాస్వామ్యానికి కళంకం లేకుండా ఉండాలన్నారు. కార్యక్రమంలో మట్టా శివప్రకాశ్ తదితరులున్నారు.



కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న కాపులు


● సినిమా గైడ్

జగ్గంపేట

శ్రీనిక్స్ -1	ఫిదా
శ్రీనిక్స్ -2	వాసుకి
రాజవేణి	ప్రేమలీల పెళ్లిగోల
కృష్ణవేణి	వైశాఖం
వెంకటరత్నం	పెద్దలకు మాత్రమే
శ్రీ నాగేశ్వరా	గౌతమ్‌నంద

సూక్తి

లక్ష్య సాధనలో ఎన్నిసార్లు ఓడినా సరే.. మరోసారి ప్రయత్నించు.



© EPA

వావ్.. చార్లెస్ వంతెన

స్విట్జర్లాండ్‌లోని ఆల్ఫ్స్ పర్వతాల్లో పచ్చదనం పరుచుకున్న అందాలతో, ప్రకృతి శోభతో అలరారే రెండు కొండ ప్రాంత గ్రామాలే.. జెర్మట్, గ్రెచెన్. వాటి మధ్యలో లోతైన గ్రాబెంగూఫర్ లోయ. గ్రెచెన్ నుంచి జెర్మట్‌కు చేరుకోవాలంటే ఆ లోయతో పాటు, చిన్న చిన్న కొండలూ ఎక్కి దిగాల్సిందే. మొత్తంగా మూడు గంటల సమయం పడుతుంది. అక్కడి ప్రజలకు ఇప్పుడు ఆ సమస్య తీరిపోయింది. కేవలం పది నిముషాల్లోనే ఇరు గ్రామాలకు చకచకా వెళ్లిపోవచ్చు. ఎలానో తెలుసా? ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెన అక్కడ ప్రారంభించారు.



ఆల్ఫ్‌పర్వతాల్లోని రెండు కొండల మధ్య ఓ పొడవాటి వంతెన నిర్మించారు. దాని పేరు "చార్లెస్ కువోనెన్". గాలికి ఊగుతూ, తూగుతూ ఉండే ఆ వంతెనను చూస్తుంటే.. కొందరికి కొండల మధ్య వెండి ఊయల్లా తోస్తుంది. ఇంకొందరికి నడిచే రోలర్ కోస్టర్‌లా కనిపిస్తుంది. ఇది సస్పెన్షన్ మోడల్ బ్రిడ్జి. వంతెనపై నడుస్తుంటే కాస్త ఊగుతూ ఉంటుంది.

జూలై 29న ప్రారంభమైన ఈ వంతెన ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనగా రికార్డుల్లోకి ఎక్కింది. దీని పొడవు 494 మీటర్లు.

ఈ వంతెన భూ ఉపరితలానికి 85 మీటర్ల ఎత్తులో ఉంది.


ఇప్పటివరకు జర్మనీలోని 'టైటాన్-ఆర్‌టీ' వంతెనను అతి పొడవైనదిగా పేర్కొనేవారు.

ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనల్లో రష్యాలోని 'స్కైపార్క్ బ్రిడ్జ్' మూడో స్థానంలో ఉంది. 2016 సోచి ఒలింపిక్స్ సందర్భంగా దీన్ని నిర్మించారు.

ఎత్తయిన ప్రదేశాలను చూసి భయపడేవారు, 'చార్లెస్ కువోనెన్' వంతెన దాటాలంటే కళ్లు మూసుకోవాల్సిందేనని జెర్మట్ ట్రావెల్ బోర్డు ప్రతినిధి అంటున్నారు.

రోడ్డు మార్గంలో వంతెన కట్టాలంటేనే ఓ నెల రోజుల సమయం పడుతుంది. కానీ రెండు కొండల మధ్యలో నిర్మించిన ఈ బ్రిడ్జిని కేవలం 10 వారాల్లోనే పూర్తి చేయడం విశేషం.

చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

రాహుల్ : కుట్టేముందు దోమలు ఎందుకు శబ్దం చేస్తాయి?

రోహిత్ : దాడి చేయబోతున్నాను అని వర్తమానం ఇవ్వడం యుద్ధనీతిలో భాగం.




దారి కనుక్కోండి



చెప్పగలరా?

జాలిలో ఉన్నా కానీ గాలిలో లేను
బిరుదులో ఉన్నా కానీ అరుదులో లేను
లిపిలో ఉన్నా కానీ తాపిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?


రంగులు వెయ్యండి



బొమ్మ గీయండి



టంగ్ ట్విస్టర్స్



1. I would if I could, and if I couldn't, how could I?You couldn't, unless you could, could you?
2. The crow flew over the river with a lump of raw liver.
3. National Sheepshire Sheep Association

ఒకే అక్షరం

1. TOTAL	మొ	
2. BUD	మొ	
3. PLANT	మొ	

ఔనా!



వందలో డెబ్బై శాతం మంది 'హైపనిక్ జెర్క్' ఎదుర్కొన్నవారే. ఇదేదో కొత్త వ్యాధి అని అనుకుంటున్నారా? అదేం కాదు. మాంచి నిద్రలో ఉన్నప్పుడు ఎక్కడ నుంచో కింద పడుతున్నట్లు అనిపించి చటుక్కున మెలకువ వస్తుంది. అదే 'హైపనిక్ జెర్క్'.

మీకుతెలుసా?

మీకు చెట్లతో కూడిన అరణ్యాలే తెలుసు.. మరి శిలలతో ఉన్న అడవి తెలుసా? చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో ఉన్న పొడవైన శిలల సముదాయాన్నే 'స్టోన్ ఫారెస్ట్' అని పిలుస్తారు.



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ఐత్యంకమ ▸ ....
2. సందనపా ▸ ....
3. పిగూడుట్ట ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. IRAN ▸ ....
2. IDWE ▸ ....
3. DMBU ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

ఒకే అక్షరం : 1. మొత్తం 2. మొగ్గ 3. మొక్క
చెప్పగలరా? : జాబిలి
జంతర్‌మంతర్ : 1. ఐకమత్యం 2. సంపాదన 3. పిట్టగూడు
జంబ్లింగ్ వర్డ్స్ : 1.RAIN 2.WIDE 3.DUMB

సిట్టింగులూ తస్మాత్ జాగ్రత్త!

(మొదటిపేజీ తరువాయి) అసైన్డ్ కొండలను నిబంధనలకు విరుద్ధంగా లీజులు సంపాదించి ఒక కీలక ప్రజాప్రతినిధి కోట్లకు కోట్లు ఆర్జించారు. ఇందులో ట్రాన్స్‌పోర్టులో తమ పార్టీ వారిని కాదని వైసీపీ వారికి కాంట్రాక్టు కట్టబెట్టారని పెద్దాపురం టీడీపీ నేతలు పార్టీ అధిష్టానానికి పలు ఫిర్యాదులు పంపినట్లు తెలిసింది. ఇంత భారీస్థాయిలో కాకపోయినా.. ఇలాంటి వ్యవహారాలు జిల్లావ్యాప్తంగా ఉన్నాయి. మండపేట ఏరియాలో ఇసుక మాఫియాలో ఓ ప్రజాప్రతినిధి భారీగా రాబట్టుకున్నారనే విమర్శలున్నాయి. ల్యాండ్ సెటిల్‌మెంట్లు, పోలీస్ సెటిల్‌మెంట్లు, కాంట్రాక్టు పనులు.. ఇలాఆదాయం వచ్చే అన్నింటా వాలిపోతున్నారు. పార్టీలో దీర్ఘకాలంగా ఉంటూ సేవలు అందిస్తున్న అసలు-సిసలు కార్యకర్తలకు మాత్రం అవకాశం దక్కనివ్వడంలేదు. దీంతో సహజంగానే కార్యకర్తల్లో అసహనం, అసంతృప్తి ఎక్కువైపోతున్నాయి. దీంతో కార్యకర్తలే ఒక స్థాయి దాటి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాయకులే కాంట్రాక్టులు పట్టుకుపోతే.. ఏళ్ల తరబడి రూపాయి కూడా ఆశించకుండా పార్టీ కోసం.. పరుగులు పెడుతుంటామని, ముఖ్యనేతలు వచ్చేటప్పుడు ప్రజల సమీకరణ, బ్యానర్లు కట్టడం, ఏర్పాట్లు వంటి వి అన్నీ తామే దగ్గరుండి..వారం పది రోజులు పనులన్నీ మానుకొని, పగలురాత్రి పనిచేసి.. ఆ కార్యక్రమాలను జయప్రదం చేస్తామని అంటున్నారు. ఇంతా చేస్తే.. చివరికి ఆ వచ్చే చిన్న చిన్న కాంట్రాక్టులు కూడా మాకు ఇవ్వకపోతే.. మేం ఎలా బతకాలి? అని ప్రశ్నిస్తున్నారు. లేదంటే ఇచ్చినవారికే ఇచ్చి..ఒకరినే పెద్దవాడిని చేసేస్తున్నారని.. ఇందులో కూడా తరతమ భేదాలు చూపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పార్టీని బతికించకుండా, పార్టీని నమ్ముకున్న వారిని పట్టించుకోకుండా.. ఒకే ఎజెండాతో వెళుతున్నారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇపుడు కోట్లకు కోట్ల రూపాయలు కూడబెట్టే నేతలు... తర్వాత ఎన్నికలలో అందులో కొంతైనా పార్టీ కోసం ఖర్చుచేస్తారా? అంటూ ప్రశ్నిస్తున్నారు. గతంలో వీళ్లు పార్టీకి ఏమైనా ఖర్చు చేశారా? ఏమేరకు ఆస్తులు పోగొట్టుకున్నారు? అంటూ ప్రశ్నిస్తున్నారు. కార్యకర్తలలో ఎపుడైతే వ్యతిరేకత వచ్చిందో.. సహజంగానే ప్రజల్లోనూ ఆ వ్యతిరేకత పాకుతుంది. ఎందుకంటే కార్యకర్తలు మన స్ఫూర్తిగా పనిచేయకపోతే.. ఏ నాయకుడు ఎదగలేడనేది జగమెరిగిన రాజకీయ సత్యం.. అందుకే రాజకీయ నాయకులు..తమతో పాటు.. కార్యకర్తలు జారిపోకుండా జాగ్రత్తలు తీసుకుంటుంటారు. ఈ పరిస్థితుల్లో కార్యకర్తలే తమ నాయకుడిని నేరుగా విమర్శిస్తుంటే ప్రజలు ఎందుకు గౌరవిస్తారు? ఈ పరిస్థితులలో చాలా చోట్ల సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజలలో వ్యతిరేకత మొదలవుతోంది.

కొత్త అభ్యర్థుల కోసం..

జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో ఖచ్చితంగా అభ్యర్థులను మార్చాలని పార్టీ అధిష్టానానికి కార్యాలయ నివేదిక వెళ్లినట్లు సమాచారం. ఇందు లో కాకినాడ లోక్‌సభ పరిధిలో మూడు, రాజమహేంద్రవరం పరిధిలో రెండు, అమలాపురం పరిధిలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఎనిమిది మందిలో మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టిన వాళ్లూ ఉన్నారు. ఆయా అసెంబ్లీ స్థానాలకు నియోజకవర్గ స్థాయిలో బలమైన ప్రత్యామ్నాయ నేతలు ఎవరు ఉన్నారు? అన్నదానిపై ఇప్పటికే ఆరా మొదలైంది. బలమైన అభ్యర్థులు దొరకని పక్షంలో ఎన్ఆర్ఐలను దింపాలన్న యోచనలో కూడా పార్టీ నేతలు ఉన్నట్లు వినికిడి.

ఈ నేపథ్యంలో వచ్చే ఎన్నికల నాటికి బలమైన అభ్యర్థుల కోసం టీడీపీ అధిష్టానం ఇప్పటి నుంచే కసరత్తు ప్రారంభించింది. బీజేపీతో పొత్తు ఉన్న పక్షంలో మళ్లీ ఒక అసెంబ్లీ సీటు ఇవ్వనున్నారు. జనసేనతో కలసి ఎన్నికలకు వెళ్లే పక్షంలో నాలుగు అసెంబ్లీ సీట్లు ఇవ్వడానికి టీడీపీ సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. జనసేన ప్రభావం కూడా జిల్లాలో ఎక్కువగా ఉండ టంతో పవన్ కల్యాణ్ ప్రచారం కూడా ఆ పార్టీకి ఉపయోగపడుతుందని ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చారు. దీనివల్ల ప్రస్తుత ఎమ్మెల్యేల పనితీరు సరిగా లేకపోవడం.. జిల్లాలో భవిష్యత్తులో ఏర్పడే కొత్త పొత్తులు, సమీకరణాలకు లాభిస్తుందని కూడా భావిస్తున్నారు.

ముగ్గురు ఎంపీలకు సీట్లు అనుమానమే..

(మొదటిపేజీ తరువాయి)

గెలిచారు. రాజమహేంద్రవరం, అమలాపురం ఎంపీలు లక్ష ఓట్లకుపైగా మెజార్టీతో గెలిస్తే.. నర్సింహం 3వేల ఓట్లతో గెలిచారు. అయితే చివరి నిమిషంలో జరిగిన రాజకీయ సమీకరణాల వల్ల కూడా ఎడ్జ్‌లో గెలిచారనే వాదన ఉంది. ఈ నేపథ్యంలో ఊహించని విధంగా మూడు అసెంబ్లీ స్థానాలలో టీడీపీ ఓడిపోయిందన్న అంచనాలూ ఉన్నాయి. ఈపరిస్థితుల్లో తన సెగ్మెంట్‌లో అన్ని నియోజకవర్గాలను గెలిపించగలిగే నాయకుడు కావాలనే బలమైన కారణాల వల్ల కూడా వచ్చే ఎన్నికలలో కాకినాడ నుంచి కొత్త వ్యక్తి లోక్‌సభ బరిలోకి దిగే అవకాశం ఉండవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. వీటికితోడు క్షేత్రస్థాయిలో ఎంపీలు చురుకుగాలేరని, తమకు వచ్చిన నిధులు పూర్తి స్థాయిలో ఖర్చుచేయడంలేదనే విమర్శలున్నాయి.

మూడేళ్లలో రూ.18.72 కోట్ల అభివృద్ధి

పదిహేనురోజులపాటు జనంతోనే
రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్

(రాజమహేంద్రవరం - ఆంధ్రజ్యోతి)

మూడేళ్లకాలంలో తన నియోజకవర్గం పరిధిలో రూ.18.72 కోట్ల అభివృద్ధి చేపట్టానని, అందులో పలు పనులు పూర్తయ్యాయని, ఇంకొన్ని జరుగుతున్నాయని, కొన్ని అధికారుల ప్రతిపాదనలో ఉన్నాయని రాజమహేంద్రవరం ఎంపీ మాగంటి మురళీమోహన్ స్పష్టం చేశారు. తన మూడేళ్ల పాలనలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గంలో ప్రత్యక్షంగాను, పరోక్షంగా అభివృద్ధి కార్యక్రమంలో భాగస్వామ్యున్ని అవడం ఆనందంగా ఉందన్నారు. రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్, ప్లాట్‌ఫాంల అభివృద్ధికి, విమానాశ్రయం రన్‌వే విస్తరణకు నిధులు తెచ్చానన్నారు. విమానాలు నైట్‌హాల్టు అనుమతి సాధించానన్నారు. ప్రతిష్టాత్మక కొవ్వూరు-రాజమహేంద్రవరం రైలు బ్రిడ్జి ఆధునికీకరణ పనులు చేయించానని వివరించారు. మోరంపూడి సహా పలు ఫ్లై ఓవర్‌బ్రిడ్జిలకు అనుమతులు తెచ్చానన్నారు. ఇంకా పలురకాల అభి వృద్ధి పనులు చేయించానన్నారు. మూతపడుతున్న రాజమహేంద్రవరం రైల్వేహైస్కూల్‌ను తిరిగి తెరిపించడంతోపాటు ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయించడం వంటి పనులు ఎన్నో చేశానన్నారు.

ఎంపీ ల్యాడ్స్ నిధులతో..

తన ఎంపీల్యాడ్స్ నిధులతో ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేల ప్రతిపాదనల ప్రకారం పలు అభివృద్ధి పనులు చేశానని తెలిపారు. రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గానికి రూ.1.81కోట్లు, రూరల్ నియోజకవర్గానికి రూ.78లక్షలు మేచింగ్ గ్రాంటుగా రూ.45లక్షలు, అనపర్తి నియోజకవర్గానికి రూ.1.83లక్షలు, మ్యాచింగ్ గ్రాంటుగా రూ.10లక్షలు, రాజానగరం నియోజకవర్గానికి రూ.కోటి, మ్యాచింగ్‌గ్రాంటుగా రూ.5లక్షలు, కొవ్వూరుకు రూ.99 లక్షలు, మ్యాచింగ్ గ్రాంటుగా రూ.5లక్షలు, నిడదవోలుకు రూ.1.66కోట్లు, మ్యాచింగ్ గ్రాంటుగా రూ.10లక్షలు, గోపాలపురం నియోజకవర్గానికి రూ.3.15 కోట్లు, మ్యాచింగ్‌గ్రాంటుగా రూ.2.58 కోట్లు, కేటాయించినట్టు వివరించారు. ఇందులో తన దత్తత గ్రామం సంజీవపురం అభివృద్ధి నిధులు ఉన్నాయని వివరించారు.

రేపు ఏం జరగబోతోంది?

జగ్గంపేట : కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం గృహనిర్బంధం బుధవారంతో ముగుస్తోంది. దీంతో గురువారం నుంచి పాదయాత్ర ప్రారంభించడానికి ముద్రగడ మళ్లీ సన్నద్ధమవుతున్నారు. జూలై 26న చలో అమరావతి పాదయాత్ర ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్న ముద్రగడను ఆయన ఇంట్లోనే పోలీసులు గృహనిర్బంధం చేశారు. అనుమతి లేకుండా పాదయాత్ర చేయడానికి వీల్లేదంటూ అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో ముద్రగడను ఆగస్టు 2వరకు గృహనిర్బంధం చేసిన విషయం విధితమే. అయితే జూలై 26వతేదీకి వారం రోజుల ముందు నుంచి జిల్లాకు విజయనగరం, విశాఖ, కడప, కర్నూలు, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి పోలీసు సిబ్బందిని తీసుకువచ్చి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. తుని విధ్వంసం దృష్ట్యా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యగా భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఆరువేల మందిని పోలీసులను రంగంలోకి దించి కిర్లంపూడి గ్రామంలో 800పైగా పోలీసులను బందోబస్తుకు నియమించి పలు చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి జిల్లా మొత్తాన్ని పోలీసులు తమ పరిధిలోకి తీసుకున్నారు.నిరవధిక పాదయాత్ర కారణంగా పోలీసులు ఎన్నిరోజులు అడ్డుకున్నా మరుసటి రోజు పాదయాత్ర చేస్తానని చెప్పడంతో ముద్రగడ ఏడు రోజులు పాటు గృహనిర్బంధంలో ఉంచుతున్నట్లు తెలిపారు. ఇది గృహనిర్బంధం కాదని పోలీసులు తర్వాత ప్రకటించారు. దీంతో రెండురోజులకు పరిస్థితి సద్దుమనగడంతో ఇతర జిల్లాల నుంచి వచ్చిన పోలీసులు వారివారి ప్రాంతాలకు తర లించడం, పోలీస్ పికెటింగ్‌లవద్ద తనిఖీలు సడలింపు చేయడంతో పరిస్థితి చక్కబడింది. ఇప్పటి వరకు బాగానే ఉన్నప్పటికీ నేటితో ముద్రగడ గృహనిర్బంధ సమయం ముగియడంతో మరలా ఆసక్తి నెలకొంది. ఆగస్టు 2వరకు గృహనిర్బంధంచేస్తే ఆగస్టు 3నపాదయాత్ర చేసి తీరుతానని ముద్రగడ తేల్చి చెప్పడంతో ఏం జరుగుతుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈవారం రోజుల్లో కాపు ఉద్యమాన్ని అడ్డుకోవడం ద్వారా ఉద్యమకారులు ఎటువంటి ఆలోచనలు చేస్తున్నారో పోలీసులు పసిగట్టినట్లు తెలుస్తుంది. దీని కారణంగానే ఇతర జిల్లాల పోలీసులను పంపించి స్థానిక జిల్లా పోలీసులనే బందోబస్తుగా పెట్టారు. రేపు ముద్రగడ ఇంటి నుంచి పాదయాత్రకు ఇంటిగేటు వరకు రావడం పోలీసులు అడ్డుకోవడం, అనుమతిలేదు కుదరదని చెప్పడంతో ముద్రగడ రెండుమాటలు మాట్లాడి వెనుదిరిగి ఇంట్లోకి వెళ్లడం ఇదే సీన్ రిపీట్ అవుతుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. ముద్రగడ మొదటి నుంచి నిరవధిక పాదయాత్రతో చావోరేవో తేల్చుకుంటావని చెబుతూ వస్తున్నారు. దీన్ని బట్టి ముద్రగడ పాదయాత్ర విషయంలో ఎంతో స్పష్టంగా ఉన్నట్లు తెలుస్తోంది. అంతే స్పష్టతతో పోలీసులున్నట్లు ఇటీవల జరిగిన పరిణామాల దృష్ట్యా స్పష్టమయింది. ముద్రగడ ఉద్యమం ప్రారంభం నుంచి అనుమతి తీసుకోనని చెబుతూ వస్తున్నారు. ఒక ప్రక్క నిరవధిక పాదయాత్ర కావడంతో ఏ సమయంలో పాదయాత్ర మొదలవుతుందో తెలియక పాదయాత్రలో పాల్గొందామనుకున్న కాపులు తర్జనభర్జన పడుతున్నారు.

కాకినాడ నగరపాలక సంస్థ డివిజన్ల రిజర్వేషన్లు ఖరారు

కాకినాడ కార్పొరేషన్: కాకినాడ నగరపాలక సంస్థలోని 50 డివిజన్లకు రిజర్వేషన్లు ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.298ని మంగళవారం రాత్రి జారీ చేసింది. దీని ప్రకారం ఎస్టీలకు ఒక డివిజన్ వచ్చింది, ఎస్సీలకు నాలుగు డివిజన్లు (మహిళలు-2, జనరల్-2) వచ్చాయి. బీసీలకు కేటాయించిన 17 డివిజన్లలో (మహిళలు-8, జనరల్-9). ఓసీ జనరల్ కేటగిరీలో మహిళలు 15, ఓసీ జనరల్ 13 డివిజన్లు. ఏ డివిజన్లకు ఏ రిజర్వేషన్ ఇవ్వాలో స్థానికంగా ఖరారు చేస్తారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 6 7, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారులు, ప్రియతముల విషయాల్లో ప్రోత్సాహకరం. ఉన్నత విద్యా విషయాలు, సమావేశాలు, చర్చల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రయాణాలు, వ్యూహరచనలకు అనుకూలం.




వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. ఇంటి అవసరాలకు సకాలంలో డబ్బు చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.



మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. బంధుమిత్రులతో సమావేశాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి కీలక సమాచారం అందుకుంటారు. సమావేశాల్లో, బృందకార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగులు సహకరిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. క్యాటరింగ్, రిటైల్ రంగం, హోటల్, వైద్య రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పెట్టుబడులు, పొదుపు పథకాలు లాభిస్తాయి. విద్యార్థులకు ప్రోత్సాహకరంగా ఉంటుంది. సృజనాత్మక రంగాల వారికి ప్రోత్సాహకరం. చిన్నారుల విషయంలో శుభ పరిణామాలు చోటుచేసుకుంటాయి.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పాదగయలో కలెక్టరు దంపతుల పూజలు

ఆద్యంతం కుమార్తెను ఎత్తుకునే ఉన్న కలెక్టరు



పిఠాపురం పాదగయ క్షేత్రంలో కలెక్టరు దంపతులు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా దంపతులు మంగళవారం సాయంత్రం సందర్శించారు. తమ కుమార్తె మైత్రితో కలిసి కలెక్టరు, ఆయన సతీమణి శ్రేయలు పాదగయలోని కుక్కుటేశ్వరస్వామి, దత్తాత్రేయస్వామి, రాజరాజేశ్వరీదేవి, పురుహూతికాఅమ్మ వార్లను దర్శించుకుని పూజలు నిర్వహించారు. వేదపండితులు క్షేత్రప్రాశస్త్యం వివరించి ఆశ్వీరచనాలు పలికారు. కుమార్తె మైత్రితో కలిసి కలెక్టరు దంపతులు ఆలయాన్ని దర్శించడం ఇదే ప్రథమం. పాదగయ క్షేత్రం వద్ద కారు దిగిన దగ్గర నుంచి తిరిగి మరలా కారు ఎక్కే వరకూ ఎక్కడా కుమార్తెను దించకుండా కలెక్టరు ఎత్తుకునే ఉన్నారు. ఇది అందరి దృష్టిని ఆకర్షించింది. పాదగయ ఈవో చందక దారబాబు కలెక్టరు దంపతులకు శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో ఎల్.రఘుబాబు, పిఠాపురం తహసీల్దారు బి.సుగుణ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు

'మార్గదర్శి' విద్యార్థుల ఎంపిక



విజేతలకు జ్ఞాపికను అందజేస్తున్న కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు

తాళ్లరేవు: మచిలీపట్నంలో జూలైలో జరిగిన అండర్-17 రాష్ట్రస్థాయి ఆటలపోటీల్లో తాళ్లరేవు మార్గదర్శి విద్యార్థులు ప్రతిభను కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యారని కరస్పాండెంట్ పెమ్మాడి వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. అండర్-17 వాలీబాల్‌లో గెద్దాడ శ్యామ్‌కుమార్, మట్టపర్తి సాయిమహేష్, దోనం ప్రేమస్వరూప్, అండర్-14 కబడ్డీలో కొప్పాడి నూకాంజలి, ధనలక్ష్మి, నాగిడి లోకేశ్వరి, సంగాడి రాణీమీరాబాయి ప్రతిభను కనబరచినట్లు తెలిపారు. క్రీడాకారులకు రాష్ట్ర ఎక్సైజ్‌శాఖా మంత్రి కొల్లు రవీంద్ర జ్ఞాపికనందించారన్నారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో మహారాష్ట్రలో జరగబోయే జాతీయస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కరస్పాండెంట్, ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి, జడ్పీటీసీ పొన్నమండ రామలక్ష్మి, సర్పంచ్ వాసంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయులు క్రీడాకారులను అభినందించారు.

పంటలు సమృద్ధిగా పండాలి..



గోకవరం మండలంలోని అచ్యుతాపురంలో కోటి తలంబ్రాల పంటకు హనుమాన్ ఆవాహ పూజ చేస్తున్న కల్యాణం అప్పారావు, భక్తులు.

-గోకవరం

పట్టిసీమ తరహాలో..

- పోలవరం నిర్వాసితులకూ పరిహారం చెల్లించాలి
- పార్టీలకతీతంగా పోలవరంపై ఉద్యమిద్దాం
- మన కేక అమరావతిలో విన్పించాలి.. ఢిల్లీ పెద్దలనూ కదిలించాలి
- పోలవరం నిర్వాసితుల రాస్తారోకోలో భద్రాచలం ఎమ్మెల్యే సున్నంరాజయ్య



పోలవరం నిర్వాసితుల రాస్తారోకోలో మాట్లాడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే సున్నంరాజయ్య

చింతూరు: పట్టిసీమ తరహాలోనే పోలవరం నిర్వాసితులకు కూడా పరిహారం అందజేయాలని భద్రాచలం ఎమ్మెల్యే సున్నంరాజయ్య డిమాండ్ చేశారు. చింతూరులో పోలవరం నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో భారీ రాస్తారోకోతోపాటు చట్టి కూడలి వద్ద మూడు గంటలపాటు జాతీయ రహదారిని దిగ్బంధించారు. ఈసందర్భంగా సున్నంరాజయ్య మాట్లాడుతూ 2019నాటికల్లా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేస్తామని పదేపదే చెబుతున్న పాలకులు నిర్వాసితులను గాలికొదిలేద్దామని అనుకుంటున్నారా అంటూ ప్రశ్నించారు. పట్టిసీమ నిర్వాసితులకు చెల్లించిన భూపరిహారం తరహాలో ఇక్కడ ఎందుకు చెల్లించరంటూ ఆయన నిలదీశారు. పోలవరంతో విలీన ప్రజలు జలసమాధి అవుతుంటే పాలకులు మాత్రం అదేమిపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విలీన నిర్వాసితులకు కూడా పట్టిసీమ తరహాలోనే భూపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. పునరావాసం విషయంలో గిరిజన, గిరిజనేతర అనే తేడా లేకుండా అందరికీ న్యాయంచేయాలని ఆయన కోరారు. 18ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరికి ప్యాకేజీ అమలుచేయాలన్నారు. గిరిజనులు, గిరిజనేతరులు కలసిమెలసి ఇక్కడ జీవిస్తున్నారని, అటువంటి వారిని విడదీయరాదన్నారు. ముంపు సర్వేల్లో అవక తవకలు ఉన్నాయని, తిరిగి సర్వేచేయాలని డిమాండ్ చేశారు. న్యాయమైన పరిహారం పొందేవరకూ రాజకీయాలు పక్కనపెట్టి అందరం కలసిపోరాడదా మని రాజయ్య పిలుపునిచ్చారు.



రాస్తారోకోకు తరలివచ్చిన పోలవరం నిర్వాసితులు

ప్రభుత్వం దిగి వచ్చేంతవరకూ పోరాడామన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 17, 18తేదీలలో విలీన మండలాల్లో సంపూర్ణ బందు పాటిద్దామన్నారు. ముఖ్యమంత్రి పరిహారం విషయంలో స్పష్ట మైన ప్రకటన చేయాలని, ఆ ప్రకటనను పాటించాలని రాజయ్య డిమాండ్ చేశారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి అరుణ్ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులకు న్యాయం చేయాలని, లేదంటే ముఖ్యమంత్రిని గద్దె దించుతామని హెచ్చరించారు.

తుని పట్టణంలో ఐటీ దాడులు

- బంగారు వ్యాపారులు, డాక్టర్ల ఇళ్లల్లో సోదాలు
- నోట్ల రద్దు నాటి లావాదేవీల ఆధారంగా గుర్తింపు

తుని: తుని పట్టణంలో మంగళవారం ఇరువురు ప్రముఖ వైద్యులు, పలువురు బంగారుషాపు యజమానులపై ఐటీశాఖ దాడులు నిర్వహించింది. పెద్దనోట్ల రద్దు సమయంలో జరిపిన బ్యాంకు లావాదేవీల ఆధారంగా ఈ దాడులు నిర్వహిస్తున్నట్లు ఆదాయ పన్నుశాఖ డిప్యూటీ కమిషనర్ మూర్తినాయక్ తెలిపారు. పోస్టాఫీసు వీధిలో గల తల్లీ పిల్లల ఆస్పత్రి, దుర్గాదాస్ వీధిలో గల సురేష్ ఆర్థోపెడిక్ ఆస్పత్రితోపాటు వెంకన్నబాబు జ్యూయలర్స్, లక్ష్మీ గణపతి జ్యూయలర్స్, ధనలక్ష్మి జ్యూయలర్స్, దాడిశెట్టి నరసయ్య అండ్‌సన్స్ జ్యూ యలర్స్ షాపులపై ఏకకాలంలో నాలుగు బృందాలు దాడులు నిర్వహించారు. ఇం దుకు సంబంధించిన షాపులు, ఇళ్లలోనూ సోదాలు నిర్వహించారు. దీనికి సంబంధించిన పూర్తివివరాలు తెలిపేందుకు అధికారులు నిరాకరించారు. దాడులు పూర్తైన తరువాతే వివరాలు తెలుపుతారన్నారు. దీంతో ఐటీ దాడులు చేస్తున్నట్లు తెలుసు కున్న బంగారం షాపు యజమానులు షాపులు మూసివేశారు. అయితే నోట్ల రద్దులో లావాదేవీలు ఆధారంగానే ఈ దాడులు నిర్వహిస్తున్నట ఐటీ అధికా ర్లు తెలిపారు. ఆయన వెంట ఆదాయపన్నుశాఖ అధికారి నాగరాజు తదితరులున్నారు.



బంగారంషాపును తనిఖీ చేస్తున్న అధికార్లు

రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ పోటీలకు

దామిరెడ్డిపల్లి విద్యార్థులు



పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కడియం: రాష్ట్రస్థాయి మినీ వాలీబాల్ పోటీలకు వీరవరం బీఎస్ఎన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు కొండేటి సునీల్‌కుమార్, కొండేటి మధుప్రసాద్‌లు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం కె.జయలక్ష్మి, పీఈటీ కిషోర్‌కుమార్‌లు తెలిపారు. గతనెల 27న బిక్కవోలు మండలం ఊలపల్లిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు నెల్లూరులో జరిగే మినీవాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సునీల్‌కుమార్, మదులను దామిరెడ్డిపల్లి, వీరవరం గ్రామాల సర్పంచ్‌లు షేక్ తానీషాబేగం, పడమటి భాగ్యవతిలతోపాటు ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

నేడు గ్రంథావిష్కరణ

అమలాపురం టౌన్: కామాక్షి పీఠాధిపతి కామేశమ హర్షి ఆశీస్సులతో పట్టణానికి చెందిన పుత్సా కృష్ణకామేశ్వర్ శ్రీమదాంధ్ర మహాభారతం-సరళవచనం గ్రంథాన్ని రచించారు. నన్నయ్యభట్టారకుని రచనకు సంక్షిప్తరూపం ఇస్తూ ఆది, సభాపర్వాలను సరళవచనంలో కృష్ణకామేశ్వర్ రచించారు. అమలాపురం కూచిమంచి అగ్రహారంలోని శ్రీకామాక్షీపీఠంలో బుధవారం సాయంత్రం 3 గంటలకు విద్వాన్ చక్కా సత్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో గ్రంథావిష్కరణ జరుగుతుందని శ్రీ గీతాప్రచార సమాజం కార్యదర్శి తటవర్తి సూర్యభాస్కరరావు తెలిపారు. డాక్టర్ పోచినపెద్ది కామసత్యనారాయణ గ్రంథ సమీక్ష నిర్వహిస్తారు.

● మినీ ఇంటర్వ్యూ



చురుగ్గా అంగన్ వాడీ భవనాల నిర్మాణం

పబ్బినీడి సత్యనారాయణ,
మండల ఇంజనీరింగ్ అధికారి

● అంగన్‌వాడీ భవనాలు ఎన్ని మంజూరయ్యాయి?

పది భవనాలు మంజూరుకాగా, రెండు పూర్తయ్యాయి. 8 నిర్మాణంలో ఉన్నాయి.

● పంచాయతీ భవనాల నిర్మాణం జరుగుతోందా?

ఇప్పటికే గొల్లవిల్లి, భీమనపల్లి పంచాయతీ భవనాల నిర్మాణం పూర్తయింది. మరో మూడు గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయి.

● సీసీ రహదారుల నిర్మాణ పనుల పరిస్థితేంటి?

అన్ని గ్రామాల్లోను ఎన్ఆర్ఈజీఎస్ భాగస్వామ్యంతో సీసీ రహదారుల నిర్మాణం జరుగుతోంది.

● ఉప్పలగుప్తం

పందులను పట్టుకునేందుకు చెన్నై బృందం

మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్

అమలాపురం టౌన్: పట్టణంలో పందుల స్వైర విహారాన్ని అరికట్టేందుకు మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ ప్రత్యేకచర్యలు చేపట్టారు. పందుల పెంపకందారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. పట్టణంలో ఎక్కడైనా పందులను విచ్చలవిడిగా తిరుగుతూ స్వైరవిహారం చేస్తే పెంపకందారులను బాధ్యులను చేస్తామని హెచ్చరించారు. పందులను భద్రపర్చుకునేందుకు పెంపకందారులు 48 గంటలపాటు గడువు కోరగా, ఆ మేరకు మున్సిపల్ కమిషన్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు అంగీకరించారు. మంగళవారం పట్టణంలోని పలు పందులను పెంపకందారులు పట్టుకుని భద్రపర్చుకున్నారు. ఇదిలావుండగా గడువు ముగిసిన వెంటనే పందులను పట్టుకుని బయటప్రాంతాలకు తరలించేందుకు చెన్నై నుంచి ప్రత్యేకంగా 20మంది సిబ్బందిని రప్పించినట్టు చైర్మన్ గణేష్ తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఆశెట్టి ఆదిబాబు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

అమలాపురం

శ్రీవెంకటపద్మావతి

స్క్రీన్-1 వైశాఖం
స్క్రీన్-2 బాహుబలి
గణపతి నిన్నుకోరి
రమా శమంతకమణి
శేఖర్ స్క్రీన్-1 శమంతకమణి
స్క్రీన్-2 మాయామాల్
శ్రీలలిత దువ్వాడ జగన్నాథం
వెంకటరామ దండుపాళ్యం-2
వెంకటరమణ ఫిదా

ఎన్ .కొత్తపల్లి ఫీడర్ పరిధిలో అన్నీ సమస్యలే

విద్యుత్ సరఫరా హెచ్చుతగ్గులతో దెబ్బతింటున్న గృహోపకరణాలు

ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో ఎన్.కొత్తపల్లి ఫీడర్ వినియోగదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ఫీడర్ పరిధిలో ఉన్న గ్రామాల వినియోగదారులు రెండేళ్లుగా నానా ఇబ్బంది పడుతున్నారు. విద్యుత్ సరఫరా ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి. చిన్న గాలికి, స్వల్ప వర్షానికి విద్యుత్‌సరఫరా నిలిచిపోవడం సర్వసాధారణమైంది. ఇటీవల ఈ ఫీడర్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయి. ఫలితంగా ప్రతి పది లేదా 15 నిమిషాలకు సరఫరా నిలిచిపోతుంది.. మళ్లీ వస్తుంది.. ఈకారణంగా విద్యుత్ గృహోపకరణాలు దెబ్బతింటున్నాయి. వినియోగదారులు నష్టపోతున్నారు. రెండేళ్లుగా ఈ ఇబ్బందుల అధికారులకు వివరిస్తున్నప్పటికీ ఎవరూ స్పందించిన దాఖలాలు లేవు. ఈ ఫీడర్ పరిధిలో గొల్లవిల్లిలోని కొంతభాగం, సన్నవిల్లి, చినగాడవిల్లి, పెదగాడవిల్లి, మునిపల్లి, వానపల్లిపాలెం, ఎన్.కొత్తపల్లి, రాఘవులపేట గ్రామాలున్నాయి. దాదాపు ఈ ప్రాంతం ఎక్కువగా చెట్లు, తుప్పలతో వ్యాపించి ఉంటుంది. వానపల్లిపాలెం నుంచి ఎన్.కొత్తపల్లి వరకు విద్యుత్ స్తంభాల మధ్య దూరం ఎక్కువగా ఉండటంతో తీగలు సాగిపోయి ఒక మోస్తరు గాలికి కూడా తీగలు కలిసిపోవడంతో సరఫరా నిలిచిపోవడమే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతింటున్నాయి. ఈలోపాన్ని రెండేళ్ల క్రితమే గుర్తించిన అధికారులు ఇప్పటికీ సరిచేయలేదు. ఇటీవల ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాల మధ్య దూరం తగ్గించాలని అంచనాలు తయారుచేశారు.

దీని ప్రకారం అవసరమైన స్తంభాలు తెచ్చి ఆయా ప్రదేశాల్లో ఉంచారు. అయితే ఇప్పటికీ వాటిని నిలబెట్టే పరిస్థితి లేదు. ఈవిషయంలో ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్థానిక ట్రాన్స్‌కో అధికారులు పట్టించుకోవడంలేదని వినియోగదారులు వాపోతున్నారు. ఈఫీడర్‌పై వినియోగదారులు తాము నష్టపోయిన పరికరాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.

కాపుల కాగడాల ప్రదర్శన



కాగడాల ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

అమలాపురం రూరల్: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఈనెల 3వ తేదీ నుంచి చేపట్టనున్న చలో అమరావతి పాదయాత్రకు పేరూరు కాపుయువజన సంక్షేమసంఘం పూర్తి సంఘీభావం తెలిపింది. మంగళవారం రాత్రి పేరూరు జంక్షన్‌లో యువజన సంక్షేమసంఘం ఆధ్వర్యంలో కాగడాలు, కొవ్వొత్తులతో నిర్వహించిన ప్రదర్శనలో అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలుచేయాలని, కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలతో హోరెత్తించారు. ముద్రగడ వెంటే తామంతా నిలుస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో సంక్షేమసంఘ ప్రతినిధులు మొయిల సత్తిబాబు, చింతపల్లి ఆంజనేయులు, పసుపులేటి వెంకటరమణ, తొమ్మిదేళ్ల నాగు, చింతపల్లి సత్యనారాయణ, మొయిల సత్యనారాయణ, పిల్లా రాఘవులు, డేగల రమణ, మోటూరి చంద్రరావు పాల్గొన్నారు.

వృద్ధుడి ఆకస్మిక మృతి

ఉప్పలగుప్తం: సైకిల్‌పై వస్తూ దారిలోనే ఒక వృద్ధుడు ఆకస్మికంగా మృతిచెందాడు. వాడపర్రుకు చెందిన జొన్నాడ నరసింహమూర్తి(75) మంగళవారం ఉప్పలగుప్తం ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లాడు. అక్కడ అన్నసమారాధనలో పాల్గొని మధ్యాహ్నం సైకిల్‌పై తిరిగివస్తూ సిరిపల్లి-మునిపల్లి ఆర్అండ్‌బీ రహదారిపై గొరగనమూడి డ్రైన్ సమీపంలో దిగి ప్రాణాలు విడిచాడు. రోడ్డుపక్కనే మృతదేహాన్ని చూసిన స్థానికులు బంధువులకు సమాచారం అందించారు. దీనిపై ఎటువంటి కేసు నమోదుచేయలేదని ఎస్ఐ డి.రమేష్‌బాబు తెలిపారు.

మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్ నూరు శాతం వేయాలి

ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు



వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందరావు

అమలాపురంటౌన్: ప్రస్తుతం ప్రపంచంలో ప్రమాదభరితంగా మారుతున్న తట్టువ్యాధి నుంచి బయటపడేందుకు 15 ఏళ్లలోపు వారంతా విధిగా మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. అమలాపురం వెత్సావారి అగ్రహారంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల, స్థానిక మాతాశిశు సంరక్షణ కేంద్రంలో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఆనందరావు ప్రారంభించారు. 15 ఏళ్లలోపు పిల్లలందరికీ విధిగా నూరుశాతం టీకాలు పడే విధంగా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్, వైస్‌చైర్మన్ పెచ్చెట్టి విజయలక్ష్మి, కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు, వైద్యాధికారి డాక్టర్ కె.విజయ, ప్రధానోపాధ్యాయుడు బండా ఆర్.కామేశ్వరరావు, కౌన్సిలర్లు ఆశెట్టి ఆదిబాబు, దున్నాల దుర్గ, యాళ్ల నాగసతీష్, బండారు సత్యనారాయణ, నేదునూరి సావిత్రి, నల్లా శ్రీదేవి పార్వతి, దంతులూరి మోహన్ రాజు, అబ్బిరెడ్డి వెంకటనాగేశ్వరరావు, వెలిగట్ల రామలక్ష్మణరావు, వస్కా ఏడుకొండలు, నల్లా స్వామి,గంపల దుర్గాప్రసాద్, తిక్కిరెడ్డి నేతాజీ పాల్గొన్నారు.

తల్లుల సంక్షేమానికి పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందరావు

ఉప్పలగుప్తం: అమ్మ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం సౌభాగ్యంతో వర్ధిల్లుతోందని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు అన్నారు. ఉప్పలగుప్తంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం అన్న అమృతహస్తం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. అయితే ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామపెద్దలు సహకరించాలన్నారు. సర్పంచ్ పెయ్యల రమాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ శిరంగు రాజా, జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు పోలిశెట్టి భాస్కరరావు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిక్కం పెద్దబ్బులు, టీడీపీ మండల కన్వీనర్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నాగులపల్లి వెంకన్నబాబు, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గాలిదేవర సురేష్‌కుమార్, పెయ్యల దుర్గారావు, నాగులపల్లి శ్యామలరావు, పంచాయతీ కార్యదర్శి తిక్కిరెడ్డి రామకృష్ణ, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి డి.మమ్మి, సూపర్‌వైజర్లు ఎస్.కుమారి, దేవి, సీఐటీయూ నాయకురాలు బేబీగంగారత్నం పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల తయారీపై దృష్టి

అల్లవరం: గ్రామాల్లో రోడ్లపక్క, ఇళ్లపరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను సేకరించి సేంద్రియ ఎరువు సంపద తయారీపై పంచాయతీలు దృష్టిసారించాయి. తడి చెత్త, పొడిచెత్తగా విభజించి గ్రామంలో దూరంగా ఏర్పాటుచేసిన సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ షెడ్లలో నిర్మించిన తొట్టెల్లోంచి ఉపయోగపడే చెత్తనుంచి సేంద్రియ ఎరువును తయారుచేస్తున్నారు. ఆ ఎరువు అమ్మకం ద్వారా పంచాయతీల ఆదాయానికి సర్పంచ్‌లు ఊతమిస్తున్నారు. ప్రజాప్రతినిధులు దాతల సహకారంతో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లు ఎరువుల తయారీకేంద్రాలుగా మారుతున్నాయి. గుండెపూడి, కోడూరుపాడు పంచాయతీల్లో సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లు సేకరించిన చెత్తల్లోంచి ఎరువును తయారుచేస్తున్నారు. కోడూరుపాడు, గుండెపూడి పంచాయతీల పరిధిలో చెత్తనుంచి సంపద పేరుతో సేంద్రియ ఎరువు తయారీ షెడ్లు నిర్మించారు. కోడూరుపాడులో గుబ్బలమాతాకస్తూరి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు గుబ్బల సత్యనారాయణమూర్తిలు, గుండెపూడిలో వేగిరాజు వెంకట్రాజు, జడ్పీటీసీ సభ్యురాలు వేగిరాజు వెంకటసత్యవేణిలు తమ సొంత నిధులతో ప్రతి ఇంటికి రెండేసి ప్లాస్టిక్ బుట్టలు చెత్తసేకరణకు ఉచితంగా పంపిణీ చేశారు. ఆ రెండు గ్రామాల్లో సర్పంచ్‌లు గుబ్బల సత్యనారాయణమూర్తి, పినిపే ప్రకాశరావు తోడ్పాటుతో పంచాయతీలు ఆదర్శంగా నిలిచాయి. చెత్త సేకరించే మూడు చక్రాల సైకిళ్లపై చెత్త తెచ్చి షెడ్లకు చేరుస్తున్నారు. తయారుచేసిన సేంద్రియ ఎరువులను మొక్కలు పెంపకాలకు విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. కొన్ని పంచాయతీల్లో స్థలాభావ పరిస్థితులున్నాయి. అధికారులు ప్రత్యేక దృష్టిసారిస్తే ఈపథకం సత్ఫలితాలను ఇస్తుంది.



గుండెపూడిలో కేంద్రం



కొనసాగుతున్న కాపుల ఆందోళనలు

- అంబేద్కర్‌కు వినతిపత్రం ఇచ్చి వేడుకున్న కాపు నాయకులు
- వంటావార్పు చేసి నిరసన

అమలాపురంటౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా 1956 వరకు కాపులకు రిజర్వేషన్లు అమలుచేశారని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి అన్నారు. కాపులకు ఇచ్చిన హామీమేరకు మాత్రమే తాము రిజర్వేషన్లు తక్షణం అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పోలీసు పాలన సాగుతోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాథమిక హక్కులను కాలరాస్తూ చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు, స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరిస్తుందని మరో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆరోపించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి సంఘీభావం తెలుపుతూ చేపట్టిన నిరసనలు మంగళవారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. అమలాపురంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రభుత్వతీరును దుయ్యబడుతూ నినాదాలు చేశారు.

తాతాజీ ఆధ్వర్యంలో వంటావార్పు

ముద్రగడ పద్మనాభానికి సంఘీభావం తెలుపుతూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో అమలాపురం మోబర్లీపేటలో షిర్డీసాయి మందిరం సమీపంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నడిరోడ్డుపై వంటలు చేసి ప్రభుత్వతీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాపుల ఆకలికేకలు ప్రభుత్వానికి వినిపించేది ఎప్పుడని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే అన్నట్టుగా చంద్రబాబు కాపులకు హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. ఆరునెలల కాలంలో కల్పిస్తామన్న రిజర్వేషన్లు ఇంతవరకు ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారు. ముద్రగడ పద్మనాభానికి సంఘీభావంగా ఈనెల 3 నుంచి పాదయాత్ర చేపడతామన్నారు. అనంతరం నడిరోడ్డుపై సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మోటూరి చంద్రమోహన్, పిల్లా నానిబాబు, వాకపల్లి శ్రీనివాసరావు, కె.ఏసుబాబు, బోనం రాంబాబు, కల్వకొలను ఉమ, నల్లా శ్రీను, కర్రి లక్ష్మణ్, ఎం.రవి, సాధనాల మురళి, డేగల రమణ, కె.పాపారావు, నాగులపల్లి సురేష్, గొలకోటి సంజయ్, జంగా వాసు, వర్రే శేషు పాల్గొన్నారు.



వంటావార్పు చేస్తున్న కాపు సంఘం నాయకులు

విష్ణుమూర్తి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబు కాపు అనుబంధ కులాలకు ఇచ్చిన హామీమేరకు తక్షణం రిజర్వేషన్లు కల్పించేవిధంగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కాపు నాయకులు వినతిపత్రం అందించారు. కాపు అనుబంధ కులాల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయాలని చూస్తే తగిన గుణపాఠం తప్పదని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి హెచ్చరించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని కోరుతూ వినతిలో పేర్కొన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు ఉద్యమానికి ఎస్సీ ఎస్టీ యునైటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈతకోట బాలాస్వామి, దళిత నాయకుడు కొల్లి రామచంద్రరావు, డానియేలు తదితరులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని నినాదాలు చేశారు. నిరసనలో పేరాబత్తుల సాయిప్రసాద్, కరాటం ప్రవీణ్, బసవా సూర్యచంద్రరావు, బండారు రామ్మోహనరావు, చేగొండి సూరిబాబు, వాండ్రపు లక్ష్మణరావు, దేశినీడి కిరణ్, సత్యంశెట్టి రాము, అయ్యల బాషా, చిక్కం సూరిబాబు, గనిశెట్టి అరవింద్, సుంకర స్వామినాయుడు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనేవారికి శిక్షణ

అమలాపురం టౌన్: ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా శిక్షణ నిమిత్తం యువతను ఎంపిక చేయనున్నట్టు ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఎంపీడీవో ఎ.శారారాణి తెలిపారు. సెప్టెంబరు 7 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన యువతకు 30 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈనెల 3వ తేదీన అమలాపురం టీటీడీసీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని 17నుంచి 21 ఏళ్లలోపు వయస్సుగల అభ్యర్థులు ఎంపికలో పాల్గొనవచ్చునని చెప్పారు. 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 27వ తేదీ మధ్యలో జన్మించిన వారు శిక్షణకు అర్హులని ఎంపీడీవో శారారాణి తెలిపారు.

విద్యా రంగంలో బాలికలు ఉన్నతి సాధించాలి

ఉప్పలగుప్తం: విద్యా రంగంలో ఉన్నతిని సాధించడం ద్వారా భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లోను దూసుకెళతారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విజ్ఞప్తి చేశారు. గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ అరిగెల నానాజీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కార్యక్రమంలో 101 మంది విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైనింగ్ హాలు నిర్మించాలని విద్యార్థినులు ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే క్రీడామైదానాన్ని ఆధునికీకరించామని, క్రీడా వేదిక నిర్మించామని, త్వరలో డైనింగ్ హాలు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విద్యార్థినులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీపీ శిరంగు రాజా, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, ఎన్.కొత్తపల్లి సర్పంచ్ లంకె రామకృష్ణవర్మ, టీడీపీ మండల కన్వీనర్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, ప్రధానోపాధ్యాయుడు గరిమెళ్ల స్వామి, అడబాల సత్యనారాయణ, పిల్లా బుజ్జి, గాలిదేవర సురేష్, అరిగెల నరేష్ పాల్గొన్నారు.



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఆనందరావు

అమలాపురంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఏఐటీయూసీ శిక్షణ తరగతులు

అమలాపురం రూరల్: ఈనెల 11 నుంచి 13వ తేదీవరకు అమలాపురంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఏఐటీయూసీ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిబాబు తెలిపారు. ఈదరపల్లి ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘాల సన్నాహక సమావేశం సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్సీ కలిదిండి రవికిరణ్ వర్మ గౌరవాధ్యక్షుడిగాను, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ అధ్యక్షుడిగాను కె.సత్తిబాబు ప్రధాన కార్యదర్శిగాను, కోశాధికారిగా గుత్తుల విజయభాస్కరరావుతో పాటు కార్యవర్గసభ్యులతో ఆహ్వాన సంఘాన్ని నియమిస్తున్నట్టు ప్రకటించారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కిర్ల కృష్ణారావు, నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, ఎన్.రామచంద్రరావు, కె.నాగబాబు, కొప్పుల బాబి, కుడుపూడి సత్యనారాయణ, ఊటాల వెంకటేష్, ఆర్.రామదాసు, కాళ్ల భీమరాజు, కొండ దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశమైన నాయకులు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటుగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటుగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం

వాడపర్రులో కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన

ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్

ఉప్పలగుప్తం: వాడపర్రులో మంగళవారం రాత్రి టీబీకే జేఏసీ యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యువత నినాదాలు చేశారు. శాంతియుతంగా పాదయాత్ర నిర్వహణకు అడ్డంకులు కల్పిస్తున్న ప్రభుత్వచర్యలను యువత ఖండించింది. కార్యక్రమంలో మారిశెట్టి కృష్ణమూర్తి, మారిశెట్టి రాజేష్, దూలం సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న యువకులు

విగ్రహ ప్రతిష్ఠ పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: ఎస్.యానాం విజయ గణపతి ఆలయంలో మంగళవారం రెండో రోజు ప్రతిష్ఠ పూజలు జరిగాయి. సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు ఆధ్వర్యంలో పలువురు రుత్వికులు ప్రత్యేక హోమం నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది.



కొనసాగుతున్న కాపుల ఆందోళనలు

- అంబేద్కర్‌కు వినతిపత్రం ఇచ్చి వేడుకున్న కాపు నాయకులు
- వంటావార్పు చేసి నిరసన

అమలాపురంటౌన్: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన విధంగా 1956 వ రకు కాపులకు రిజర్వేషన్లు అమలుచేశారని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి అన్నారు. కాపులకు ఇచ్చిన హామీమేరకు మాత్రమే తాము రిజర్వేషన్లు తక్షణం అమలుచేయాలని డిమాండ్ చేస్తు న్నట్టు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రస్తుతం పోలీసు పాలన సాగుతోందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ప్రాథమిక హక్కులను కాలరాస్తూ చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలు, స్ఫూర్తికి విరుద్ధంగా వ్యవహరి స్తుందని మరో కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆరోపించారు. కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభానికి సంఘీభావం తెలుపుతూ చేపట్టిన నిరసనలు మంగళ వారం నాటికి ఏడో రోజుకు చేరుకున్నాయి. అమలాపురంలో వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ప్రభుత్వతీరును దుయ్యబడుతూ నినాదాలు చేశారు.

తాతాజీ ఆధ్వర్యంలో వంటావార్పు

ముద్రగడ పద్మనాభానికి సంఘీభావం తెలుపుతూ కాపు ఉద్యమనేత కల్వకొలను తాతాజీ ఆధ్వర్యంలో అమలా పురం మోబర్లీపేటలో షిర్డీసాయి మందిరం సమీపంలో వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. నడిరోడ్డుపై వంటలు చేసి ప్రభుత్వతీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాపుల ఆకలికేకలు ప్రభుత్వానికి వినిపించేది ఎప్పుడని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్ల కోసమే అన్నట్టుగా చంద్రబాబు కాపులకు హామీ ఇచ్చారా అని ప్రశ్నించారు. ఆరునెలల కాలంలో కల్పిస్తామన్న రిజర్వేషన్లు ఇంతవరకు ఎందుకు అమలుచేయలేదని ప్రశ్నించారు. ముద్రగడ ప ద్మనాభానికి సంఘీభావంగా ఈనెల 3 నుంచి పాదయాత్ర చేపడతామన్నారు. అనంతరం నడిరోడ్డుపై సామూహికంగా భోజనాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు మోటూరి చంద్రమోహన్, పిల్లా నానిబాబు, వాకపల్లి శ్రీనివాసరావు, కె.ఏసుబాబు, బోనం రాంబాబు, కల్వకొలను ఉమ, నల్లా శ్రీను, కర్రి లక్ష్మణ్, ఎం.రవి, సాధనాల మురళి, డేగల రమ ణ, కె.పాపారావు, నాగులపల్లి సురేష్, గొలకోటి సంజయ్, జంగా వాసు, వర్రే శేషు పాల్గొన్నారు.



వంటావార్పు చేస్తున్న కాపు సంఘం నాయకులు

విష్ణుమూర్తి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

ముఖ్యమంత్రి చంద్రబాబు కాపు అనుబంధ కులాలకు ఇచ్చిన హామీమేరకు తక్షణం రిజర్వేషన్లు కల్పించేవిధంగా ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహా నికి కాపు నాయకులు వినతిపత్రం అం దించారు. కాపు అనుబంధ కులాల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేయా లని చూస్తే తగిన గుణపాఠం తప్పదని కాపు రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థా పక అధ్యక్షుడు నల్లా విష్ణుమూర్తి హెచ్చ రించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాల ని కోరుతూ వినతిలో పేర్కొన్నారు. తొలు త అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర జేఏసీ కన్వీనర్ నల్లా పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాపు ఉద్యమానికి ఎస్సీ ఎస్టీ యునైటెడ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈతకోట బాలస్వామి, దళిత నాయకుడు కొల్లి రామచంద్రరావు, డా నియేలు తదితరులు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వం మొండివైఖరిని విడనాడాలని నినాదాలు చేశారు. నిరసనలో పేరాబత్తుల సాయిప్రసాద్, కరాటం ప్రవీణ్, బసవా సూర్య చంద్రరావు, బండారు రామ్మోహనరావు, చేగొండి సూరి బాబు, వాండ్రపు లక్ష్మణరావు, దేశినీడి కిరణ్, సత్యంశెట్టి రాము, అయ్యల బాషా, చిక్కం సూరిబాబు, గనిశెట్టి అరవింద్, సుంకర స్వామినాయుడు పాల్గొన్నారు.

ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లో పాల్గొనేవారికి శిక్షణ

అమలాపురం టౌన్: ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్‌లో భా గంగా శిక్షణ నిమిత్తం యువతను ఎంపిక చేయనున్నట్లు ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, ఎంపీడీవో ఎ.శారారాణి తెలిపారు. సెప్టెంబరు 7 నుంచి 30వ తేదీ వరకు విజయవాడలో ఎయిర్ ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా కాకినాడ సెట్రాజ్ ఆధ్వర్యంలో ఎంపిక చేసిన యు వతకు 30 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈనెల 3వ తేదీన అమలాపురం టీటీడీసీ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు అభ్యర్థుల ఎంపిక జరుగు తుందని 17నుంచి 21 ఏళ్లలోపు వయస్సుగల అభ్యర్థులు ఎంపికలో పాల్గొనవచ్చునని చెప్పారు. 1998 జనవరి 13 నుంచి 2001 జూన్ 27వ తేదీ మధ్యలో జన్మించిన వారు శిక్ష ణకు అర్హులని ఎంపీడీవో శారారాణి తెలిపారు.

విద్యా రంగంలో బాలికలు ఉన్నతి సాధించాలి

ఉప్పలగుప్తం: విద్యా రంగంలో ఉన్నతిని సాధించడం ద్వారా భవిష్యత్తులో మహి ళలు అన్ని రంగాల్లోను దూసుకెళతారని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు విజ్ఞప్తి చే శారు. గొల్లవిల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ అరిగెల నానాజీ అధ్యక్షతన మంగళ వారం జరిగిన కార్యక్రమంలో 101 మంది విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో డైనింగ్ హాలు నిర్మించాలని విద్యార్థినులు ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే క్రీడామైదానాన్ని ఆధునికీకరించామని, క్రీడా వేదిక నిర్మించామని, త్వరలో డైనింగ్ హాలు నిర్మాణానికి కూడా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విద్యార్థినులకు హామీని చ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దేశంశెట్టి వెంకటలక్ష్మీనారాయణ, ఎంపీపీ శి రంగు రాజా, ఎస్ఎంసీ చైర్మన్ పిల్లా నాగమణి, ఎన్.కొత్తపల్లి సర్పంచ్ లంకే రామకృష్ణ వర్మ, టీడీపీ మండల కన్వీనర్ నిమ్మకాయల సూర్యనారాయణమూర్తి, ప్రధానోపాధ్యా యుడు గరిమెళ్ల స్వామి, అడబాల సత్యనారాయణ, పిల్లా బుజ్జి, గాలిదేవర సురేష్, అరిగెల నరేష్ పాల్గొన్నారు.



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఆనందరావు

అమలాపురంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఏఐటీయూసీ శిక్షణ తరగతులు

అమలాపురం రూరల్: ఈనెల 11 నుంచి 13వ తేదీవరకు అమలాపురంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఏఐటీయూసీ శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధ్యక్షుడు కె.సత్తిబాబు తె లిపారు. ఈదరపల్లి ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హాలులో మంగళవారం ఏఐటీయూసీ అనుబంధ సంఘాల సన్నాహక సమావేశం సత్తిబాబు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆహ్వాన సంఘాన్ని ప్రత్యేకంగా ఏర్పాటుచేస్తున్నట్టు ప్రకటించారు. ఎమ్మెల్సీ కలిదిండి రవికిరణ్ వర్మ గౌరవాధ్యక్షుడిగాను, మున్సిపల్ చైర్మన్ చిక్కాల గణేష్ అధ్యక్షుడిగాను కె.సత్తిబాబు ప్రధాన కార్యదర్శిగాను, కోశాధికారిగా గుత్తుల విజయభాస్కరరావుతో పాటు కార్యవర్గసభ్యులతో ఆహ్వాన సంఘాన్ని నియమిస్తున్నట్టు ప్రకటించారు. శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని నాయ కులు పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మీసాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కిర్ల కృష్ణారావు, నాయకులు వాసంశెట్టి సత్తిరాజు, ఎన్.రామచంద్రరావు, కె.నాగబాబు, కొప్పుల బాబి, కుడుపూడి సత్యనారాయణ, ఊటాల వెంకటేష్, ఆర్.రామదాసు, కాళ్ల భీమరాజు, కొండా దుర్గారావు పాల్గొన్నారు.



సమావేశమైన నాయకులు

కొబ్బరి మార్కెట్

కొబ్బరి రకం	ధర (రూ.ల్లో)
కొత్తకొబ్బరి(క్వింటాల్)	8000-8500
కొత్తకొబ్బరి (రెండవరకం)	6500
కురిడీ కొబ్బరి(పాతవి)	
గండేరా (వెయ్యి)	10000
గటగట (వెయ్యి)	6500
కురిడీ కొబ్బరి (కొత్తవి)	
గండేరా (వెయ్యి)	9000
గటగట (వెయ్యి)	6,000
నీటికాయ	
పాత(ముక్కుడు)(వెయ్యి)	7000-7500
కొత్త(పచ్చి) (వెయ్యి)	8000-8500
కొబ్బరి నూనె (15 కిలోలు)	2,500
ఒక కిలో	170

- అంబాజీపేట

వాడపర్రులో కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన

ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్

ఉప్పలగుప్తం: వాడపర్రులో మంగళ వారం రాత్రి టీబీకే జేఏసీ యువత ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన జరిగింది. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవా లని యువత నినాదాలు చేశారు. శాంతియు తంగా పాదయాత్ర నిర్వహణకు అడ్డంకులు కల్పిస్తున్న ప్రభుత్వచర్యలను యువత ఖండించింది. కార్యక్రమంలో మారిశెట్టి కృష్ణ మూర్తి, మారిశెట్టి రాజేష్, దూలం సూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్న యువకులు

విగ్రహ ప్రతిష్ఠ పూజలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

ఉప్పలగుప్తం: ఎస్.యానాం విజయ గ ణపతి ఆలయంలో మంగళవారం రెండో రోజు ప్రతిష్ఠ పూజలు జరిగాయి. సుదర్శనం వెంకటజనార్దనాచార్యులు ఆధ్వర్యంలో ప లువురు రుత్వికులు ప్రత్యేక హోమం ని ర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది.

సమాచారం...

అరటి మార్కెట్

(గెల రేటు)

రకం	కనిష్ఠ రూ.	గరిష్ఠ రూ.
కర్పూర	100	200
చక్రకేళి (తెలుపు)	150	350
ఎర్రచక్కర కేళి	200	400
అమృతపాణి	100	300
బుషావళి	100	200
అరటి (బొంత)	100	200

- రావులపాలెం



తల్లి పాలతో చిన్నారుల ఆరోగ్యం పదిలం

అనపర్తి : తల్లి పాలతోనే చిన్నారులకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మహేంద్రవాడలో అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

6న మండల పరిషత్ సమావేశం

బిక్కవోలు: బిక్కవోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6న ఎంపీపీ బేరా వేణమ్మ అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పి.విజయభాస్కర్ తెలిపారు. సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరు కావాలన్నారు.



ఆలమూరులో నిరసన ప్రదర్శన చేస్తున్న దృశ్యం

కొనసాగుతున్న నిరసన ప్రదర్శనలు

ఆలమూరు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పిలుపులో భాగంగా మండలంలో కాపుల నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నాయి. ఆలమూరులో మంగళవారం మండల కాపు సంఘం అధ్యక్షుడు చల్లా ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేశారు. కాపుల ఆకలి కేకలు అమరావతికి వినిపించేలా కంచాలు, గరిటెలతో మోగించాలని పిలుపులో భాగంగా కాపులు ఈ కార్యక్రమం నిర్వహించారు. నాలుగు రోజులుగా కొవ్వొత్తులతో గ్రామాలలో నిరసన తెలియజేస్తున్నారు. ముద్రగడను గృహనిర్బంధం చేయడం అన్యాయమన్నారు. శాంతియుత పాదయాత్రను అడ్డుకోవడం చట్టవిరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆలమూరు సబ్‌రిజిస్టార్‌గా బాధ్యతలు స్వీకరించిన వీరభద్రరావు

ఆలమూరు సబ్ రిజిస్టార్‌గా వీరభద్రరావు

ఆలమూరు:ఆలమూరు సబ్‌రిజస్టార్‌గా పీఎస్‌వీఎస్‌ఎస్.వీరభద్రరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కాకినాడ కార్యాలయంలో పనిచేస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న విజయభాస్కరరెడ్డి సోమవారం పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో వీరభద్రరావును నియమిస్తూ ఉన్నతాధికారులు ఆదే శాలు జారీ చేశారు. ఈ మేరకు వీరభద్రరావు సబ్ రిజిస్టార్‌గా బాధ్యతలు స్వీకరించారు.

● సినిమా గైడ్

అనపర్తి:

సూర్యశ్రీ ఫిదా

సత్యగౌరి గౌతమ్‌నందా

ఆదరణ కోల్పోతున్న బీఎస్ఎన్ఎల్ ల్యాండ్ లైన్‌లు?

అనపర్తి : టెలిఫోన్ సేవలు సామాన్యుడికి కూడా అందుబాటులోకి వచ్చి విశేష సేవలందించిన బీఎస్ఎన్ఎల్ ల్యాండ్‌లైన్ల పరిస్థితి నేడు అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందాన తయారయింది. ఒకప్పుడు లాండ్ లైన్ కావాలంటే డిపాజిట్ చెల్లించి ఏళ్ల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. అయితే మారిన పరిస్థితుల్లో ప్రయివేటు కంపెనీలు పెరిగిపోవడంతో ల్యాండ్ లైన్లకు ఆదరణ తగ్గింది. ప్రయివేటు కంపెనీ పోటీ ఓ వైపు ఉంటే మరో వైపు సిబ్బంది నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి మరీ పెరిగింది. అయితే ఇప్పటికీ కూడా బీఎస్ఎన్ఎల్‌కు ఉన్న సాంకేతికత ప్రయివేటు కంపెనీలకు కూడా లేదనడంలో అతిశయోక్తి లేదు. అనపర్తి టెలిఫోన్ ఎక్సేంజీ పరిధిలో సుమారు ఐదు వేల వరకు ఉండే ల్యాండ్ లైన్లు ఇప్పుడు తగ్గిపోడానికి కొందరు సిబ్బంది నిర్లక్ష్యం కారణమని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. లాండ్‌లైన్ ఉన్న సుమారు తొంబై శాతం మంది బ్రాడ్ బ్యాండ్ కనెక్షన్ ఉన్నవారే ఉన్నారు. అయితే వీరి కనెక్షన్‌కు స్థంభంపై ఉండే బాక్సులలో కనెక్షన్ ఇవ్వాల్సిన సిబ్బంది, బాక్సులను పక్కన పడేసి ఆరు బయటకే వైర్లు కనెక్షన్ ఇవ్వడంతో అనేక మంది వినియోగదారులు నాణ్యమైన నెట్ సేవలు పొందలేక పోతున్నారు. ల్యాండ్ లైన్‌కు ఫోన్ చేస్తే విపరీతమైన శబ్దాలు రావడం ఇక్కడ షరా మామూలుగా మారిందని వినియోగదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్న కనెక్షన్లను కాపాడాలని పలువురు బీఎస్ఎన్ఎల్ అధికారులను కోరుతున్నారు.



ఆరు బయట కనెక్షన్ ఇవ్వడంతో ఎండకు ఎండి వానకు తడుస్తున్న వైర్లు



నంద్యాలలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అనపర్తి బృందానికి మంత్రి అభినందన

అనపర్తి : నంద్యాల ఉప ఎన్నికల కోసం అనపర్తి నుంచి వెళ్లిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బృందాన్ని పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాధ్‌రెడ్డి అభినందించారు. సీఎం ఆదేశాల మేరకు గత పది రోజులుగా నంద్యాల ఎన్నికల ప్రచారంలో అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పాల్గొంటున్నారు. మంగళవారం నంద్యాలలో అనపర్తి బృం దంతో సమావేశమైన మంత్రి, నియోజకవర్గ పరిస్థితులపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు ద్వారంపూడి సూరారెడ్డి, మామిడిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



ధ్వజ స్థంభాన్ని అభిషేకిస్తున్న మహిళలు

ఘనంగా మహాధ్వజ స్థంభ పునప్రతిష్ఠ పూజలు

అనపర్తి : గ్రామ సంరక్షణ మహా ధ్వజ స్థంభ పున ప్రతిష్ట పూజలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఇటీవల అపనర్తి గ్రామ సంరక్షణ ధ్వజ స్థంభం నేల కొరగడంతో పున ప్రతిష్ఠించడానికి దాతలు ముందుకు రావడంతో నూతన ధ్వజ స్థంభాన్ని సిద్ధం చేశారు. బుధవారం స్థంభం పున ప్రతిష్ట సందర్భంగా సోమవారం నుంచి ప్రత్యేక పూజలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ధ్వజ స్థంభానికి మహిళలు హరిద్రాభిషేకం నిర్వహించారు. బుధవారం అన్నసమారాధన నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

ఆలమూరు: శ్రావణమాసం మంగళవారం కావడంతో ఆలమూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయానికి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. స్వామి వారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు వెలవలపల్లి చైతన్య ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా అభిషేకాలు నిర్వహించారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వెలవెలబోయిన సబ్‌రిజిస్టార్ కార్యాలయం



బిక్కవోలులో డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న సబ్‌రిజిస్టార్ భద్రరావు

బిక్కవోలు: భూములు, ఇళ్ల స్థలాల విలువలను మంగళవారం నుంచి పెంచడంతో బిక్కవోలు సబ్ రిజిస్టార్ కార్యాలయం వెలవెలబోయింది. సోమవారం వీటి ధరలు పాతరేట్లతోనే రిజిస్ట్రేషన్ చేయించుకోడానికి అవకాశం ఉండడంతో సోమవారం కక్షిదారులతో సబ్ రిజిస్టార్ కార్యాలయం కిక్కిరిపోయింది. అయితే బీఎస్ఎన్ఎల్ వాటి నెట్ మధ్యాహ్నం నుంచి పనిచేయకపోవడంతో కక్షిదారులు అవస్థలు పడ్డారు. అయితే రాత్రి 10 గంటల నుంచి పనిచేయడంతో సిబ్బంది మంగళవారం తెల్లవారుజామున నాలుగు గంటల వరకు పనిచేసి 82 రిజిస్ట్రేషన్లను పూర్తి చేశారు. దీంతో సోమవారం ఒక్క రోజే రూ. 20 లక్షల ఆదా యం వచ్చినట్టు ఇన్‌చార్జి రిజిస్టార్ భద్రరావు తెలిపారు. సోమవారం మాత్రం ధరలు ఐదు నుంచి పది శాతానికి పెరగడంతో కేవలం ఆరు రిజిస్ట్రేషన్లు మాత్రమే చేశామని, దీంతో రూ.లక్ష ఆదాయం వచ్చిందన్నారు.



మహేంద్రవాడలో పింఛన్లు పంపిణీ చేస్తున్న సిబ్బంది


28 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

● మొదటి రోజు మొరాయించిన ట్యాబ్‌లు
● వేలిముద్రలు పడక వృద్ధుల అవస్థ

అనపర్తి : అనపర్తి మండలంలోని మంగళవారం ప్రారంభమైన పింఛన్ల పంపిణీ సాయంత్రానికి 28శాతం పూర్తయినట్టు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం తెలిపారు. పలు చోట్ల వేలిముద్రలు పడకపోవడంతో వృద్ధులు ఇబ్బంది పడ్డారు. అనపర్తిలోని పలు చోట్ల పింఛన్ల పంపిణీ వేగంగా జరిగినప్పటికీ, కొందరి వృద్ధుల వేలిముద్రలు పడక పోవడంతో సాయంత్రం వరకు పడిగాపులు పడ్డారు. పలు చోట్ల ట్యాబ్‌లు మొరాయించడంలో పింఛన్ల పంపిణీలో అంతరాయం ఏర్పడింది.

గృహ నిర్మాణ లబ్ధిదారుల ఎంపికపై గ్రామసభలు

ఆలమూరు: ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణ పథకం ద్వారా గృహాలు నిర్మించుకునే వారికి ఈ నెల నాలుగు నుంచి గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు గృహనిర్మాణశాఖ ఏఈ ఎస్.జేజుబాబు తెలిపారు. గతంలో జరిగిన పల్స్ సర్వేలో భాగంగా గుర్తించి లబ్ధిదారుల జాబితా ప్రకారం ఎంపిక జరుగుతుందన్నారు. ఈ నెల నాలుగున మడికి, ఆల మూరు, చొప్పెల్ల, చెముడులంక, జొన్నాడ, మూలస్థాన అగ్రహారం గ్రామాలు, ఐదున బడుగువానిలంక, నవాబుపేట, నర్సిపూడి, చింతలూరు, పెనికేరు, కలవచర్ల, 7న పెదపళ్ల, పినపళ్ల, సంధిపూడి, గుమ్మిలేరు, మోదుకూరు, సూర్యారావుపేటలో గ్రామసభలు జరుగుతాయన్నారు.



తక్కెడమార్...!

తూకాల్లో తేడాలు
సామాన్యుల జేబులకు చిల్లు
కేసులు రాస్తున్నా మారని వ్యాపారుల తీరు
ఎవరికి చెప్పాలో తెలియని వినియోగదారుడు



రాజమహేంద్రవరం సిటీ/ రాజమహేంద్రవరం అర్బన్ / దేవీచౌక్: తార్‌మార్... తక్కెడమార్ అంటూ బరువు ఎటువైపుందో చూపించమంటూ చిన్నప్పుడు స్నేహితులతో పిల్లలు ఆడుకుంటూ ఉంటారు. బరువు ఎటుందో పట్టుకోవడం కూడా కష్టతరం. అచ్చం అలానే ఉంది ప్రస్తుతం అధికశాతం వ్యాపారుల తీరు. ఆ తక్కెడలో మాయేంటో ప్రజలకు తెలీదు. ఆదరబాదరాగా పచారీ(కిరాణా) దుకాణాలకు వెళ్లడం, సరుకులతో ఇంటి దారిపట్టడం. షాపుల్లో తూకాల వద్ద జరిగే మోసాలను ప్రజలు పెద్దగా పట్టించుకోకపోవడంతో అటువంటి వాటిని ఆసరాగా చేసుకున్న వ్యాపారులు ఇష్టానుసారం తూకాల్లో తేడాలు చేసి పేదలను దోచేస్తున్నారు.

కిలోకు 200 గ్రాముల నష్టం

గతంలో తక్కెడ కాటాలతో తూకాలుండేవి. తక్కెడకు కట్టిన చైనులింకుల్లో కాని, తక్కెడ కిందిభాగంలో కాని ఇనుపముక్కను అతికించడం అప్పటికప్పుడు తీసేసేలా అయస్కాంతాలు పెట్టడం చేసి దోపిడీ చేసేవారు. చేత్తో పట్టుకుని తూచే కాటాలైతే బొటనవేలు, చిటికెనవేలితో నొక్కి ఎక్కువ పదార్థాలు తూగకుండా తూకానికి తక్కువే వచ్చేలా వ్యవహరిస్తూ వినియోగదారునికి మాత్రం ఒక పిసర ఎక్కువే పడుతుంది అన్నట్లుగా అభూతకల్పన చేసి మోసగించేవారు. అటుపై ఎలక్ట్రానిక్ కాటా రంగ ప్రవేశం చేయడం, కాటాలో కొన్ని మార్పులు చేసి సరికొత్త కాటాలను తయారు చేసిమార్కెట్లోకి దింపారు. ఎలక్ట్రానిక్ కాటా ఉద్దేశ్యం మంచిదే అయినప్పటికీ దాన్ని కూడా టాంపరింగ్ చేసేస్తున్నారు ఎక్కువశాతం మంది వ్యాపార ఘనులు. 100 నుంచి 150 గ్రాములు అదనపు బరువుపడేలా సెట్ చేసి తూకాలు తూస్తారు. దీనివల్ల వినియోగదారుడికి కిలోలో కనీసం 150, 200 గ్రాములు పోతుంది. ఖాళీగా ఉండే దుకాణాల్లో ఈ దోపిడీ ఎక్కువగా చేయడానికి అవకాశం ఉంటుంది కానీ నిత్యం రద్దీగా ఉండే చోట కిలోలు కిలోలే వెనకేసే పరిస్థితి. నగరంలోని అన్ని కిరాణా దుకాణాల్లోను 60శాతం ఎలక్ట్రానిక్ కాటాలు, 40శాతం సాధారణ గిన్నె కాటాలు వినియోగిస్తున్నారు. ప్రతి దుకాణంలోను తూకాల్లో తేడాలున్నాయి. మరోపక్క పండ్ల దుకాణాలు, కూరగాయలు, రోడ్లపక్కన ఖర్జూరం, జీళ్లు, తోపుడుబండ్లపై చేసే కూరగాయలు తదితర వ్యాపారాలు తూకాల్లో దారుణంగా వ్యవహరిస్తున్నారు. పావుకిలోకి 30 గ్రాముల వరకూ కోత పడుతోంది. ఒక్కసారి అరకిలో వస్తువు వారి దగ్గర కొని సొంతకాటాలో తూకం వేసుకుంటే ఆ తేడా స్పష్టమవుతుంది. చికెన్, మటన్, ఫిష్ వంటి మాంసాహార దుకాణాల్లో ఎక్కడా నిబంధనలు పాటించడంలేదు. తూనికలు, కొలతలశాఖ ముద్ర ఉన్న కాటాలు ఎన్ని ఉన్నాయని లెక్కిస్తే ఆ ముద్ర కనిపించే పరిస్థితి రాజమహేంద్రవరంలో కానరావడంలేదు. పేద, మధ్య తరగతి ప్రజలు అధికశాతం నిత్యావసరాలు రోజువారీ కొనుగోలు చేస్తారు కాబట్టి ఎక్కువ దోపిడీకి గురయ్యేది ఆ వర్గాలే. నెలకోసారి కిరాణా సరుకులు బల్క్‌గా హోల్‌సేల్ షాపుల వద్ద కొనుగోలు చేసేవారు ఈ దోపిడీకి కాస్త దూరంగానే ఉన్నప్పటికీ మిగిలిన వర్గాలు ప్రతిరోజూ తూనికలు, కొలతల్లో లోపాలకు నష్టపోతూనే ఉన్నారు.

తక్కెట యంత్రాలకు సీలు ఎక్కడ...

పచారీ సరుకులు, పండ్ల దగ్గర నుంచి మాంసం వరకూ అన్నిచోట్లా వస్తువులను తూకం వేసినట్టు కనబడుతున్నాయే కానీ ఎన్ని తక్కెళ్లకు అధికారిక సీలు ఉన్నదనేది ప్రశ్నార్థకం. ఒక మోస్తరు దుకాణాల్లో ఎలక్ట్రానిక్ కాటాలు ఉంటున్నాయి. అవి టాంపరింగ్ చేస్తున్నారని వినియోగదారులు ఆరోపణలు చేస్తున్నారు. ఇక తక్కెడల విషయం చెప్పనవసరంలేదు. ఇంటికెళ్లి బరువు సరిచూసుకునే వారు దాదాపుగా ఉండరు. అందువల్ల ఈ మోసాలు బయటపడ్డంలేదు. నగరంలో వేలల్లో వ్యాపార దుకాణాలు ఉన్నాయి. ఆదివారం అయితే ఈ మోసాలు మరీ ఎక్కువగా ఉంటూ మాంసప్రియులకు అసహనం కల్గిస్తున్నాయి. నగరంలో ప్రధానంగా జాంపేట, ఆర్ట్సు కాలేజీ రోడ్డు, వీఎల్ పురం జంక్షన్, లాలాచెరువు, నాగుల చెరువు బజార్, క్వారీమార్కెట్ ఏరియా, మోరంపూడి జంక్షన్ తదితరచోట్ల మాంసాహార దుకాణాలు ఉన్నాయి. మేక, కోడిమాంసాలు తూకాలు వేస్తున్నారు. ఎలక్ట్రానిక్ కాటా డిస్‌ప్లేకు వాస్తవ బరువుకు తేడాలు ఉంటున్నాయని మాంసప్రియులు అంటున్నారు. అదనంగా వేసిన వాటిని కలిపి కూడా తూకాలు లెక్కిస్తున్నారు. మాంసంపై నీళ్లు ఎక్కువగా చల్లడం, తక్కెడల్లో ఆకులు వంటివి వేసి నీళ్ల చల్లడం చేస్తున్నారు. దీంతో కిలో దగ్గర కనీసం 100 గ్రాములు వినియోగదారుడు నష్టపోతున్నాడు. గతంలో రూ.5 మోసానికి రూ.50వేలు వినియోగదారునికి చెల్లించాలని వినియోగదారుల ఫోరంలో తీర్పుచెప్పిన సందర్భాలున్నాయి. బరువును నిర్థారణ చేసుకునే వెసులుబాటు లేకపోవడం, ఒకవేళ మోసం జరిగిందని పసిగట్టినా ఎవరికి, ఎలా ఫిర్యాదు చేయాలో తెలియకపోవడం మోసాల తూకాలకు వరంగా మారింది. పెద్ద వ్యాపార సంస్థలను సంబంధిత శాఖ అధికారులు కొంత పట్టించుకున్నప్పటికీ చిన్న, రోజువారీ వ్యాపారస్తులపై కొంత ఉదాసీనత ప్రదర్శిస్తుందన్నట్టు ఉంది. సామాన్యులు ఎక్కువగా కొనుగోలు చేసేది చిన్న స్థాయి వ్యాపారస్తుల వద్ద నుంచే. దీనితో సామాన్యులు, పేదవారు ఎక్కువగా నష్టపోతున్నారు. తూకంలో నష్టాలు కంటపడితే ఎవరికి ఫిర్యాదు చేయాలనే అంశాన్ని ప్రజాబాహుళ్యంలోకి పెద్ద ఎత్తున ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది. ప్రతి దుకాణం వద్ద సంబంధితశాఖల అధికారుల ఫోన్ నెంబర్లు ప్రదర్శించే బోర్డులు ఏర్పాటు చేయాలని, తరచుగా తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు.

తరచూ దాడులు చేస్తున్నాం..
తనిఖీలు జరుపుతున్నాం

తూనికల్లో మోసాలను అరికట్టేందుకు తరచూ వ్యాపార సంస్థలపై దాడులు జరుపుతున్నాం. చిన్న చిన్న వ్యాపార సంస్థలతోపాటు పెద్దషాపులు, మాల్స్‌పై కేసులు రాస్తున్నాం. పెట్రోలు బంకులు, వేయింగ్ బ్రిడ్జిలు, బెస్ట్‌ప్రైస్ వంటి కార్పొరేట్ షాపింగ్ మాల్స్‌లోనూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నాం. రైతుబజార్లు, రేషన్‌షాపుల్లోనూ తనిఖీలు చేస్తున్నాం. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటివరకూ వంద కేసులు నమోదు చేశాం. స్టాంపింగ్ ఫీజు కింద రూ.22లక్షల 28వేల85లు, కాంపౌండింగ్ ఫీజు కింద రూ.10లక్షల 53వేల500 వసూలు చేశాం. నాలుగు పెట్రోలు బంకులపై కేసులు రాసి రూ.3లక్షల40వేలు వసూలు చేశాం. 45 వేబ్రిడ్జిలు, 15 షాపింగ్‌మాల్స్, 11 రేషన్‌షాపులు, 8 చికెన్ మటన్ షాపులపైనా కేసులు నమోదు చేశాం. అక్రమార్కులపై మరింత విస్తృతంగా దాడులు చేయడానికి సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. 8మంది ఇన్‌స్పెక్టర్లకు కేవలం ఇద్దరు మాత్రమే పనిచేస్తున్నాం. మరో ఇద్దరు ట్రైనింగ్‌లో ఉన్నారు. సబార్డినేట్ స్టాఫ్ కూడా తక్కువగా ఉన్నారు. తూకాల్లో ఎవరైనా మోసాలకు పాల్పడితే వెంటనే 9490165668 నెంబరుల నాకు ఫిర్యాదు చేయొచ్చు. అక్రమార్కులపై వెంటనే చర్యలు తీసుకుంటాం.

-బి.సాయిరాం, తూనికలు కొలతలశాఖ అధికారి

ములక్కాడ @ రూ.10

రాజమహేంద్రవరం అర్బన్: ములక్కాడకు భారీ గిరాకీ ఏర్పడింది. రాజమహేంద్రవరం బహిరంగ మార్కెట్లో ఒక్కో ములక్కాడ రూ.10కు విక్రయిస్తున్నారు. రైతుబజార్‌లో మాత్రం రూ.6 ఉంది. జిల్లాలోని మెట్టప్రాంతాలైన గోకవరం, కోరుకొండ, రంపచోడవరం తదితర ప్రాంతాల్లో ములక్కాడ కాపు లేదు. ప్రస్తుతం విజయవాడ సమీపంలోని పెనుమాక ప్రాంతం నుంచి మాత్రమే ములక్కాడలు రాజమహేంద్రవరం మార్కెట్‌కు వస్తున్నాయి. దీంతో వీటికి ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది. ములక్కాడ నిత్యావసరం కాకపోయినా సాంబారు వంటి వంటల్లో ములక్కాడ తప్పనిసరిగా వినియోగిస్తుంటారు. కొంతమంది కూరలకు వాడుతుంటారు. దీంతో కొనుగోళ్లు ఆశాజనకంగానే సాగుతున్నాయి. నిన్నమొన్నటి వరకూ రూ.4, రూ.5 ఉండే ములక్కాడ ఒకేసారి రూ.10కు చేరడంతో ములక్కాడ ప్రియులు సైతం కొనేందుకు వెనుకడుగు వేస్తున్నారు.





గోదావరి స్టేషన్ వారధి..
పట్టించుకునే బాధ్యత ఎవరిది

గోదావరి రైల్వేస్టేషన్‌లో పుష్కరాలకు ప్రయాణికుల రద్దీని తట్టుకునేందుకు నిర్మించిన ఫుట్ ఓవర్ బ్రిడ్జిని అధికారులు పట్టించుకోవడంలేదు. రాత్రి పూట మందుబాబులకు నిలయంగా మారింది. స్టేషన్ ప్రాంగణమంతా పిచ్చిమొక్కలతో నిండి మందు సీసాలతో దర్శనమిస్తున్నాయి. బ్రిడ్జిపై నిత్యం బిచ్చగాళ్లు చేరి కాలక్షేపం చేస్తున్నారు.

(ఫొటోలు: ఇలియాస్ ఉద్దీన్, రాజమహేంద్రవరం)



బ్రిడ్జిపై మొలుస్తున్న పిచ్చి మొక్కలు



దుర్వాసన వెదజల్లుతున్న అండర్ పాస్ వే



బిచ్చగాళ్లకు నిలయం ఫుట్ ఓవర్ బ్రిడ్జి



స్టేషన్ ప్రాంగణంలో మందు సీసాలు

వికాస, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ

కార్పొరేషన్: ఈ నెల పదో తేదీ నుంచి వికాస, నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని నిరుద్యోగ యువతకు టీసీఎస్ సంస్థలో ఉద్యోగాల కల్పన నిమిత్తం ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ నిర్వహిస్తామని వికాస పథకా సంచాలకుడు వీఎన్ రావు తెలిపారు. కమ్యూనికేషన్ స్కిల్స్, యాటిట్యూడ్ డవలప్‌మెంట్, ఎనలిటికల్, లాజికల్ రీజనింగ్, కంప్యూటర్‌లో బేసిక్ స్కిల్స్‌లో 30 రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. 2016, 2017 సంవత్సరాల్లో ఉత్తీర్ణులయిన డిగ్రీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 5న శారదాదేవి గుడి సమీపంలోని నగరపాలక సంస్థ స్కిల్ డవలప్‌మెంట్ సెంటర్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 87909 35195 నెంబరులో సంప్రదించాలన్నారు.

సిటిజన్ బ్యాంక్ సేవలు అభినందనీయం

నూతన పథకాల ప్రారంభ సభలో ఐ బ్యాంక్ చైర్మన్ బాలకృష్ణ

కార్పొరేషన్: సహకార రంగంలో బ్యాంకుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించిన నాగే గణనీయంగా అభివృద్ధి చెందుతాయని, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడం అభినందనీయమని బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ చైర్మన్ బాదం బాలకృష్ణ పేర్కొన్నారు. సిటిజన్ బ్యాంక్ 20వ వార్షికోత్సవం సందర్భంగా ప్రవేశపెట్టిన కొత్త సేవలను మంగళవారం ఆయన లాంచనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాలకృష్ణ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థలో ఖాతాదారుల అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ సకాలంలో సేవలందిస్తే వాటి మనుగడ సుస్థిరంగా కొనసాగుతుందన్నారు. సముచితమైన వడ్డీని ఖాతాదారులకు అందిస్తు బ్యాంకు ప్రగతిలో వారిని వాటాదారులను చేస్తుండటం గొప్ప విషయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన బ్యాంక్ డైరెక్టర్ కె.సత్యనారాయణ మాట్లాడుతూ 1997లో సీనియర్ సిటిజన్లను దృష్టిలో పెట్టుకుని ఏర్పాటుచేసిన తమ బ్యాంక్ ఎన్నో సత్ఫలితాలు ఇస్తోందన్నారు. చైర్మన్‌గా వ్యవరిస్తున్న అంతర్జాతీయ పారిశ్రామికవేత్త ఎంఎస్ఆర్ ప్రసాద్ నేతృత్వంలో నాలుగు కొత్త సేవలను ప్రవేశపెట్టామన్నారు. రూ. 700 కోట్ల డిపాజిట్లతో రూ.750 కోట్ల లావాదేవీలతో ప్రగతి పథంలో పయనిస్తున్నామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 47 శాఖలతో ఖాతాదారులకు సేవలను సకాలంలో అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎంసీలో ఎమిరేటర్స్ ప్రొఫెసర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పుల్లారావును సత్కరించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ ఎం.లోవరాజు, ఎం.సూర్యారావు, కె.వీరేశ్వరరావు, శ్రీరామారావు, కె.సాంబమూర్తి, కె.బాబూరావు, ఎన్.రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



సిటిజన్ బ్యాంక్ 20వ వార్షికోత్సవాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న బాలకృష్ణ


డీసీసీ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న అధ్యక్షుడు నానాజీ, కాంగ్రెస్ నాయకులు

కాపులకు ఇచ్చిన హామీ నిలుపుకోవాలి

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ

కార్పొరేషన్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చంద్రబాబు నిలుపుకోవాలని, కాపులను బీసీల్లో చేర్చాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పంతం నానాజీ డిమాండ్ చేశారు. కాపులను బీసీలలో చేరుస్తామని టీడీపీ ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దెనెక్కి, మూడేళ్ల అవుతున్నా నెరవేర్చకుండా నీరుగారుస్తోందని పేర్కొంటూ మంగళవారం సాయంత్రం డీసీసీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ దీనిపై పీసీసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారన్నారు. ఈ సమస్యపై అఖిలపక్ష కమిటీ వేసి తక్షణ పరిష్కారానికై కృషి చేయాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు వివిధ రీతుల్లో నిరసనలు తెలుపుతామన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుంచి కల్పన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ కార్యదర్శులు బసవా చంద్రమౌళి, తూము బన్ను, నాయకులు పెద్దాడ సుబ్బారాయుడు, మట్టా ప్రసాద్, ఆకుల రమణ, రవిరాజు, రవి, అబ్బుల్లా, అల్లాడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా, విషజ్వరాల మరణాలు కొనసాగుతున్నా

ప్రభుత్వానికి పట్టదా

సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు

భానుగుడి: ఏజెన్సీలో చాపరాయి ఘటన అనంతరం అడ్డతీగల, గంగవరం, రంపచోడవరం, దేవీపట్నం, రాజవొమ్మంగి, మారేడుమిల్లి, విలీన మండలాల్లో మలేరియా, విష జ్వరాల బారిన పడి గిరిజనుల మరణాల పరంపర కొనసాగుతున్నా ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగతా బంగార్రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాపరాయి ఘటనలో ప్రభుత్వం అరకొర చర్యలు చేపట్టి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఆ తర్వాత కూడా విషజ్వరాలతో గిరిజనులు మృతి చెందుతూనే ఉన్నారన్నారు. వైద్య రంగాన్ని ప్రయివేటుపరం చేయడానికి ప్రయత్నిస్తున్న ప్రభుత్వానికి ఇదేమీ పట్టడం లేదని ఆరోపించారు. ఏజెన్సీలో మరణాలకు బాధ్యత వహించి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసనగా ఈ నెల 14 నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. 16న కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేస్తామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి కొసిరెడ్డి గణేశ్వరరావు, ఏగుపాటి అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాను బాధ్యతగా వేయించాలి

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే అనంతలక్ష్మి

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా మీజిల్స్, రుబెల్లా (ఎంఆర్) టీకా వేయించాలని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి కోరారు. కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని రమణయ్యపేట పంచాయతీ పరిధిలో గల గైగోలుపాడు 50వ డివిజన్ శ్యామలాంబ ఆలయం వద్ద మంగళవారం చైతన్య స్కూలు విద్యార్థులకు నిర్వహించిన ఎంఆర్ టీకా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిదండ్రులందరూ తమ పిల్లలకు ఎంఆర్ టీకాను బాధ్యతగా వేయించాలన్నారు. టీకాపై ఆరోగ్య కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, కాకినాడ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ మల్లికార్జునరావు, ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ డాక్టర్ అభిషేక్‌జైన్, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మట్టా ప్రకాష్‌గౌడ్, డాక్టర్ ప్రభాకర్, జన్మభూమి కమిటీ సభ్యులు, ఆరోగ్య, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.


వ్యాక్సినేషన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

15లోగా మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాన్ని పూర్తి చేసి


బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించాలి

ఓడీఎఫ్ గ్రామాల ప్రత్యేకాధికారి చినబాబు

కరప: మండలంలోని గ్రామాల్లో చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై మంగళవారం బీసీ సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు, ఓడీఎఫ్ గ్రామాల ప్రత్యేకాధికారి ఎం. చినబాబు అధికారులతో సమీక్షించారు. కరప మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గుత్తుల భీమశంకరరావు, ఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో కలిసి ఆయా గ్రామాల్లో ఐఎస్ఎల్ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో తొలి రెండు విడతల్లో 11 ఓడీఎఫ్ గ్రామాలను ప్రకటించగా కొరుపల్లి, పాతర్లగడ్డ, జి.బావారం, కొంగోడు, పెదకొత్తూరు, జడ్.బావారం, విజయరాయుడుపాలెం గ్రామాల్లో నూరు శాతం పూర్తయ్యాయన్నారు. మిగిలిన కరప, గొర్రిపూడి, పెనుగుదురు, వలసపాకలలో 212 మరుగుదొడ్లు పూర్తి చేయాల్సి ఉందన్నారు. మూడో విడతలో ప్రకటించిన నడకుదురు, ఉప్పలంక, కూరాడ, అరట్లకట్ట, గొడ్డటిపాలెం, గురజనాపల్లి, పెద్దాపురప్పాడు, వేములవాడ, యండమూరు, సిరిపురం, వాకాడ, వేళంగి గ్రామాల్లో 1,027 మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉండగా 719 నిర్మాణాలకు మంజూరు లభించిందన్నారు. ఆగస్టు 15లోగా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసి కరపను బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా ప్రకటించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు.


వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రగతిని ఆన్‌లైన్‌లో పరిశీలిస్తున్న చినబాబు

ఎన్టీఆర్ వైద్యసేవ కేసులను
బయటకు పంపితే కఠిన చర్యలు
జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రాఘవేంద్రరావు



పాతబస్టాండ్ సెంటర్: ప్రతీరోజూ కాకినాడ ప్రభుత్వాసుపత్రికి వచ్చే నిరుపేద, మధ్య తరగతికి చెందిన రోగులు, క్షతగాత్రులను ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులకు తరలిస్తే దళారులు, ఆసుపత్రి సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ మానుకొండ రాఘవేంద్రరావు హెచ్చరించారు. మంగళవారం ఆయన ఎన్టీఆర్ వైద్య సేవ సిబ్బందితో సమీక్ష నిర్వహించి పలు సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీజీహెచ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవలో అమలయ్యే కేసులను కొంతమంది దళారులు, సిబ్బంది ప్రైవేట్ ఆసుపత్రులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో జీజీహెచ్‌లో ఎన్టీఆర్ వైద్య సేవ కింద సుమారు 900 మందికి పైగా ప్రత్యేక వైద్య చికిత్స అందేదన్నారు. అయితే కొంతమంది స్వార్థపరులు లాభాపేక్షతో బయటి ఆసుపత్రులకు రోగులను తరలిస్తుండటంతో కొంత కాలంగా ఆ సంఖ్య ఆరు వందలకు పడిపోయిందన్నారు. దాంతో ఎన్టీఆర్ వైద్యసేవ నుంచి ఆసుపత్రి అభివృద్ధికి ఉపయోగించే నిధులు నిర్వీర్యం అయ్యాయన్నారు. ఈ నిధులపైనే చాలా వరకు ఆసుపత్రి కార్యకలాపాలు ఆధారపడి ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో ఎవరైనా దుశ్చాహసానికి పాల్పడి రోగులను బయటి ఆసుపత్రిలకు తరలిస్తున్నట్లు నిర్ధారణ జరిగితే దళారీ అయితే జైలుకు పంపుతామని, రెగ్యులర్ ఉద్యోగి అయితే సస్పెండ్ చేస్తామని, ప్రైవేట్ సిబ్బంది అయితే విధుల నుంచి పూర్తిగా తొలగిస్తామని డాక్టర్ రాఘవేంద్రరావు హెచ్చరించారు. ఆసుపత్రి అభివృద్ధికి వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పని చేయాలన్నారు.



మహిళలకు కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వనమాడి

మహిళలకు ఆర్థిక చేయూతనిస్తాం
కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు

కార్పొరేషన్:
మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి టీడీపీ ప్రభుత్వం అన్ని విధా లా చేయూత అందిస్తోందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. కాకినాడ నగరపాలక సంస్థ, పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) సంయుక్త ఆధ్వర్యంలో మహిళలకు కుట్టుశిక్షణ కల్పించి జీవనోపాధి నిమిత్తం 96 కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. మంగళవారం బ్యాంక్ పేటలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వనమాడి చేతులమీదుగా వీటిని అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా పరిపుష్టి చెందడానికి అనేక కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ కేవీకే రత్నబాబు, టౌన్ ప్రాజెక్టు అధికారి ఎన్.భాస్కరరావు, టీడీపీ నగర అధ్యక్షుడు సుంకర తిరుమలకుమార్, లయన్స్ క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ బాదం బాలకృష్ణ, టీడీపీ నాయకులు పిల్లి కోదండం, జంగా బుజ్జి, రాజశేఖర్, గూడుపు రమణ, పలివెల రవి, బాదం కుమార్, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

• సినిమా గైడ్

ఆనంద్	ఫిదా
అంజని	దండుపాళ్యం-2
గీత్	ముబారకన్x
సంగీత్	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్1	గౌతమ్‌నంద
దేవీస్క్రీన్ 2	ఫిదా
దేవీస్క్రీన్x 3	నిన్నుకోరి
శ్రీప్రియ	వాసుకి
పద్మప్రియ	శమంతకమణి
సీ1	డీజే దువ్వాడ జగన్నాథం
సీ2	వాసుకి
మయూరి	దండుపాళ్యం-2
సత్యగౌరి	అమీతుమీ
తిరుమల	గౌతమ్‌నంద
వీర్‌కమల్	రారండోయ్ వేడుక చూద్దాం
లక్ష్మి	గౌతమ్‌నంద

ముగ్గురి సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోదం

జేఎన్టీయూకే:
పరిశీలకుల బృందం సిఫార్సుల మేరకు టి.సత్యనారాయణ, కె.నవీన్‌కుమార్, జి.సుస్మితవల్లీ సిద్ధాంత వ్యాసాలకు పీహెచ్‌డీలుగా జేఎన్టీయూకే ఆమోద ముద్ర లభించినట్టు పీఆర్వో ప్రొఫెసర్ సీహెచ్ సాయిబాబు తెలిపారు. సత్యనారాయణకు గణితంలోను, నవీన్‌కుమార్, సుస్మిత వల్లీలకు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలోను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు లభించాయన్నారు. సత్యనారాయణ సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గాను, నవీన్‌కుమార్ విశాఖపట్నం గీతం విశ్వవిద్యాలయంలోని ఐటీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను, సుస్మిత వల్లీ హైదరాబాద్‌లోని గీతం యూనివర్శిటీ ఐటీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గాను విధులు నిర్వర్తిస్తున్నారని పీఆర్వో తెలిపారు.

పిల్లలకు ఎంఆర్ టీకా తప్పనిసరి

పాతబస్టాండ్ సెంటర్: పొంగు, తట్టు తదితర ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా 9 నుంచి 15 ఏళ్లలోపు బాలబాలికలకు ఎంఆర్ టీకా వేయించడం తప్పనిసరి అని కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి (జీజీహెచ్) సూపరింటెండెంట్ డాక్టర్ మానుకొండ రాఘవేంద్రరావు సూచించారు. మంగళవారం ఆయన జీజీహెచ్‌లో ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీజిల్స్, రుబెల్లా వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు అంకితభావంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. డబ్ల్యూహెచ్‌వో, యూనిసెఫ్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయన్నారు. ఒక్క టీకాతో పొంగు, తట్టు వ్యాధులు భావితరాలకు సోకుండా సమూలంగా నివారించవచ్చన్నారు. మీజిల్స్ (తట్టు) వల్ల పిల్లలకు న్యుమోనియా, అతిసార, ఇతర ప్రాణాంతక వ్యాధులు సోకవచ్చన్నారు. రుబెల్లా (పొంగు) గర్భిణులకు సోకితే పుట్టబోయే పిల్లలకు అంధత్వం, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. సెప్టెంబరు 8వ తేదీ వరకు జీజీహెచ్‌లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్‌లో ఉదయం 9 నుంచి 2 గంటల వరకు టీకాలు వేస్తామన్నారు. బుధ, శని, ఆదివారాలు మినహా మిగతా రోజుల్లో పూర్తిస్థాయిలో టీకాలు వేస్తామన్నారు. పిల్లలకు ఈ టీకా వేయించి భావితరాలు పూర్తి ఆరోగ్యవంతంగా ఉండేలా కృషి చేయాలని డాక్టర్ రాఘవేంద్రరావు కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఎంవో డాక్టర్ సుధీర్, ఫ్యామిలీ ప్లానింగ్ హెచ్‌వోడీ డాక్టర్ భరతలక్ష్మి, డాక్టర్ ఇందిరా సూర్యకుమారి, డాక్టర్ సుబ్బరాజు, హెచ్ఐ వెంకటేశ్వరరావు, పీహెచ్ఎం సీహెచ్ మీనాక్షి, జి.మేరీసుధ, వి.సత్యవతి, వి.సుజాత తదితరులు పాల్గొన్నారు.



బాలికకు టీకా వేస్తున్న జీజీహెచ్ సూపరింటెండెంట్ రాఘవేంద్రరావు



అవార్డు అందుకుంటున్న లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షుడు గోవిందరావు

లయన్స్ ఎలైట్‌కు ఉత్తమ సేవా అవార్డులు

కార్పొరేషన్:
సేవా రంగంలో జాతీయ స్థాయి గుర్తింపు పొందిన లయన్స్ ఎలైట్ క్లబ్‌కు 2016-17 సంవత్సరానికి ప్రతిష్టాత్మకమైన నాలుగు ఉత్తమ సేవా అవార్డులు లభించాయి. ఈ మేరకు లయన్స్ డిస్ట్రిక్ట్ అవార్డు మీట్‌లో ఈ అవార్డులను క్లబ్ అధ్యక్షుడు బడే గోవిందరావుకు అందజేశారు. బెస్ట్ అప్రిసియేషన్, బెస్ట్ ప్రెసిడెంట్, బెస్ట్ క్లబ్ ఫౌండర్, సెంటినరీ మెంబర్‌షిప్ అవార్డులను లయన్స్ గవర్నర్ నూకరాజు చేతులమీదుగా ఆయన అందుకున్నారు. లయన్స్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న క్లబ్ అధ్యక్షుడు గోవిందావు మాట్లాడుతూ గత యేడాది క్లబ్ సభ్యుల సహకారంతో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. విద్య, క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని, విశ్వేశ్వరావు పర్యవేక్షణలో నిర్వహించిన క్రీడలకు విశేష స్పందన వచ్చిందన్నారు. సొంత నిధులతో బులుసు సాంబమూర్తి వికలాంగ బాలికల పాఠశా లకు ప్రతినెలా క్రమం తప్పకుండా బియ్యం పంపుతున్నామన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న క్లబ్ వ్యవస్థాపకుడు ముంజులూరి విశ్వేశ్వరరావును ప్రశంసించారు. కార్యక్రమంలో మండలీక వెంకటశాస్త్రి, చల్లా నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



తెల్ల తాచు హతం

కొత్తపల్లి: స్థానిక ఊరచెరువు సెంటర్లో ప్రజలను భయపెట్టిన తెల్లతాచును గ్రామస్థులు చంపేశారు. కొత్తపల్లి సతీష్ చంద్రభవన్‌లో భవన నిర్మాణకార్మికులు మంగళవారం నెలవారీ సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. భవనం పక్కన ఉన్న తుప్పల్లో నుంచి వచ్చిన తాచుపాము పక్కనే బడ్డీకొట్టులో ప్రవేశించింది. బడ్డీ కొట్టు నిర్వహించే వృద్ధుడు గుర్తించి చెప్పడంతో కార్మికులు ఐదు అడుగుల తాచుపామును చంపారు.

సంక్షేమ బోర్డు నిధులు ప్రభుత్వ ఖర్చులకు వినియోగమా: బేబీరాణి

కొత్తపల్లి: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను ప్రభుత్వం సొంత ఖర్చులకు వినియోగించుకోవడం అన్యాయమని సీటీయూ ఉపాధ్యక్షురాలు బేబీరాణి అన్నారు. కొత్తపల్లిలో మంగళవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘ సమావేశంలో ఆమె ప్రసంగించారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేస్తోందన్నారు. ప్రజలు, కార్మికులకు రేషన్‌కార్డులపై పంచదార, కిరోసిన్ రద్దు చేయడం దారుణమన్నారు. రేషన్ బియ్యం కోసం ఉపాధి మానుకుని వెళ్తున్నప్పటికీ ఫింగర్ ప్రింట్ కోసం నాలుగైదుసార్లు తిరిగే పరిస్థితి ఉందన్నారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు సాంబశివకుమార్, కార్యదర్శి సత్యనారాయణ, వేపకాయల జోగిరాజు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.




కరపలో పింఛను కోసం ఎండలో నిరీక్షిస్తున్న వృద్ధులు, పంచాయతీ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న పింఛనుదారులు

ట్యాబ్‌ల మొరాయింపు

పింఛను సొమ్ము కోసం పంచాయతీల వద్ద లబ్ధిదారుల నిరీక్షణ

కరప: రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో పేరు తీసుకువచ్చిన ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం సాంకేతిక కారణాలతో క్షేత్రస్థాయిలో అభాసుపాలవుతోంది. ప్రతీనెలా ట్యాబ్‌లు మొరాయించాయని, సర్వర్ సమస్య ఉందని, ఐరిస్ పడట్లేదని... ఇలా ఏవో కారణాలను సాకుగా చూపించడంతో సకాలంలో సొమ్ము అందక పింఛనుదారులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. రూ.1,000 నుంచి రూ.1,500 దాకా అందుకునే లబ్ధిదారులు ఈ సాంకేతిక అంశాలు అర్థం కాక తలపట్టుకుంటున్నారు. ప్రతీ నెలా ఈ దుస్థితి ఎదురవుతున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవట్లేదు. మండలంలో మంగళవారం నాడు పింఛను తీసుకోవడానికి లబ్ధిదారులు గుమిగూడగా సర్వర్ సమస్యతో గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. తాగడానికి కనీసం మంచినీళ్లు లేక తమ వంతు వచ్చే వరకు ఆయా పంచాయతీల కార్యాలయాల వద్ద పడిగాపులుపడ్డారు. 3వ తేదీలోగా పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలని మండల స్థాయి అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, సిగ్నల్స్ లేక సర్వర్ సమస్య తలెత్తి జాప్యం జరుగుతుంటే లబ్ధిదారులతో పడలేకపోతున్నామంటూ పంచాయతీల కార్యదర్శులు, వీఆర్వోలు గగ్గోలు పెడుతున్నారు. ప్రతీనెలా సాంకేతికపరమైన కారణాలతో పింఛన్ల పంపిణీ సజావుగా జరగట్లేదని, ఆ ఇబ్బంది తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సిబ్బంది కోరుతున్నారు. మండలంలోని కరప, వేములవాడ, సిరిపురం, వాకాడ, వేళంగి, నడకుదురు తదితర గ్రామాల్లో మంగళవారం పింఛన్ల పంపిణీ నత్తనడకన జరిగిందని పలువురు లబ్ధిదారులు ఆరోపించారు.

రూ.45 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం

రమణయ్యపేట (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ నియోజకవర్గ పరిధిలోని జయేంద్రనగర్ ప్రధాన రహదారిలో నగరపాలక సంస్థ నిధులు రూ.45 లక్షలతో చేపట్టనున్న రోడ్డు వెడల్పు, డివైడర్ పనులకు ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్లు నిర్మిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు, నాయకురాలు గుత్తుల అచ్చియమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనంతలక్ష్మి

ప్రత్యేక అవసరాల పిల్లల 'భవిత'కు కృషి

సర్వశిక్షా అభియాన్ రాష్ట్ర పరిశీలకుడు ప్రసాద్



ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు చేస్తున్న ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ప్రసాద్

కరప: ప్రత్యేకావసరాలు కలిగిన పిల్లల బంగారు భవితకు ప్రభుత్వం కృషి చేస్తోందని, దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అటువంటి వారికి భవిత కేంద్రాలను ఏర్పాటుచేసి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నట్టు సర్వశిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) రాష్ట్ర పరిశీలకుడు ఎస్.ప్రసాద్ తెలిపారు. కరపలోని భవిత కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించి చిన్నారులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం కరప, వేములవాడ, వేళంగి గ్రామాల్లో పర్యటించి పాఠశాలల పనితీరు, విద్యార్థుల హాజరు శాతం, రికార్డులను పరిశీలించారు. బడి ఈడు పిల్లలంతా పాఠశాలల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలుచేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రసాద్ వెంట సర్వశిక్షా అభియాన్ ఏఎంవో చామంతి నాగేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి కొప్పుల బులికృష్ణవేణి, ఫిజియోథెరపిస్ట్ పి.మారుతి, భవిత ఉపాధ్యాయురాలు మహ్మద్ బషీరున్నీషా ఉన్నారు.

యానాం సమాచారం





ప్రభుత్వ ఆసుపత్రిలో సమావేశమైన జిప్‌మెర్ బృందంలోని సభ్యులు

జిప్‌మెర్ వైద్య నిపుణుల బృందం పర్యటన

యానాం: కేంద్ర వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు పుదుచ్చేరిలోని ప్రతిష్ఠాత్మక వైద్య విజ్ఞాన సంస్థ జిప్‌మెర్‌కు చెందిన వైద్య నిపుణుల బృందం మంగళవారం సాయంత్రం యానాం ఆసుపత్రిని పరిశీలించింది. ఈ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీగా తీర్చిదిద్దడానికి తీసుకోవాల్సిన దశల వారీ చర్యలను ఈ కమిటీ ప్రతిపాదిస్తుంది. జూలై 17,18 తేదీల్లో ఒక కమిటీ పర్యటించగా మంగళవారం పర్యటించిన కమిటీ చివరిది. నిపుణుల బృందం సూచనలు, కల్పించాల్సిన ఏర్పాట్లపై జిప్‌మెర్ డైరెక్టర్ ఎస్సీ పరీజాకు నివేదిక ఇస్తామని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ కేవీ రామన్ తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన బృందానికి యానాం పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ టి.రవిశంకర్ సహకరించారు.

హిందూ ధర్మ పరిరక్షణకు కృషి

సమరసత సేవా ఫౌండేషన్ సలహా సంఘం అధ్యక్షుడు సత్తిబాబు

కరప: సమరసత సేవా ఫౌండేషన్ సలహా సంఘం మండల శాఖను ఏర్పాటు చేసినట్టు బీజేపీ సీనియర్ నాయకుడు, మండల ధర్మ ప్రచారక్ పడాల రఘు తెలిపారు. పెనుగుదురులో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అధ్యక్షుడిగా బుద్దాల వీర వెంకట సత్యనారాయణ (సత్తిబాబు), ఉపాధ్యక్షుడిగా కాదా సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా పుట్టా వీరప్రసాద్‌గాంధీ, కార్యదర్శిగా ముమ్మిడి పెదకాపు, సభ్యులుగా మేడిశెట్టి సత్తిబాబు, గేదెల సత్తిబాబు, వడ్లమూరి దుర్గారావు, అప్పనపల్లి సత్తిబాబు, వనుం నాగబాబు, ముమ్మిడి చంటిబాబు, నందికోళ్ళ రవితేజ, గౌరవాధ్యక్షుడిగా కృష్ణగోపాల్ లునానిలను ఎంపిక చేశామన్నారు. మహిళా విభాగం కన్వీనర్‌గా త్రివర్ణ ఆదిలక్ష్మి, కో-కన్వీనర్‌గా దంగేటి మంగయ్యమ్మలను ఎంపికచేశామన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు సత్తిబాబు మాట్లాడుతూ మండలంలో హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. ఎస్సీ, బీసీ, అగ్నికుల క్షత్రియుల పేటల్లో ఆలయాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తామన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న సమరసత సేవా ఫౌండేషన్ సలహా సంఘం ప్రతినిధులు

● సినిమా గైడ్

యానాం

శ్రీపద్మ	శమంతకమణి
శ్రీవీరేశ్వర	నిన్ను కోరి
సత్య (నీలపల్లి)	ఫిదా
దేవీమహల్(తాళ్లరేవు)	నిన్ను కోరి

ఎంసీఐ అధ్యక్షురాలితో మంత్రి మల్లాడి భేటీ



యానాం: పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు మంగళవారం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ జయశ్రీ మెహతాతో సమావేశమయ్యారు. పుదుచ్చేరి సెంట్రలైజ్డ్ అడ్మిషన్ కమిటీ (సెంటాక్) ద్వారా మెడిసిన్ పీజీ సీట్లు పొందిన 49 మంది లబ్ధిదారుల పేర్లను 95 మంది అనర్హుల జాబితాలో చేర్చి వారిని తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసిన నైనంపై ఆమెతో చర్చించారు. సదరు విద్యార్థులపై జారీ చేసిన ఉత్తర్వులను ఉపసంహరించాలని మల్లాడి విజ్ఞప్తి చేశారు.

పుదుచ్చేరి పర్యాటక శాఖ, సమాచార శాఖ కార్యదర్శి పి.పార్థీబన్‌తో మంత్రి మల్లాడి కృష్ణారావు వివిధ అంశాలపై చర్చించారు. సోమవారం సాయంత్రం పార్థీబన్‌ను తన కార్యాలయానికి పిలిచిన మల్లాడి యానాం ప్రాంతానికి చెందిన పత్రికలకు పెండింగ్ బిల్లులను దశలవారీగా చెల్లించాలని సూచించారు. మీడియాలో పనిచేస్తున్న వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడానికి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని సూచించారు.



కాపులను బీసీల్లో చేర్చాలని ఆందోళన

ఆత్రేయపురం: కాపులను బీసీల్లో చేర్చాలని కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాపుల ఆకలికేకలు చంద్రబాబుకు వినిపించేలా కాపు జేఏసీ నేతలు కంచాలు మోగించారు. ఆత్రే యపురం, పులిదిండి, వెలిచేరు, ర్యాలి తదితర గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం రాత్రి పులిదిండిలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

ఎక్కడ చూసినా ఇసుక నిల్వలే!

- పట్టించుకోని అధికారులు

రావులపాలెం రూరల్: ప్రభుత్వం పేద ప్రజలకోసం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానం మాఫియా సభ్యులకు కాసులు పండిస్తున్నాయి. అర్ధరాత్రి ఇసుకదందాకు అంతు లేకుండాపోతుంది. గోదావరికి వరదలు వస్తాయన్న తరుణంలో రావులపాలెం మండలంలోని ఇసుక మాఫియా సభ్యులు మండల పరిధిలోని ఊబలంక, గోపాలపురం ఇసుక ర్యాంపుల నుంచి ఇసుకను మండల పరిధిలోని పలు రహస్య ప్రాంతాల్లో అక్రమ నిల్వచేశారు. అయితే గ్రామస్థాయి అధికారులు కూడా ఈ నిల్వల గురించి పట్టించుకోకపోవడంతో రావులపాలెం మండలంలో ఖాళీ ప్రాంతాలు అద్దెకు తీసుకునీ మరీ ఇసుక నిల్వలు పెట్టిన పరిస్థితులు తలెత్తాయి. ప్రస్తుతం ఐదు యూనిట్ల లారీ ఇసుక రూ.8వేల నుంచి రూ.10వేలు ఉండగా ప్రయాణ దూరాన్నిబట్టి రూ.15వేలనుంచి రూ.18వేలవరకు విక్రయిస్తూ మాఫియా సభ్యులు కాసులు దండుకుంటున్నారు. ఊబలంక పరిసర ప్రాంతాలు, రావులపాలెం బంగారుపాపమ్మ గుడి సమీపంలో, సుందరనగర్‌వద్ద, రావులపాడులో, పొడగట్లపల్లిలో పలు ప్రాంతాల్లో గోపాలపురం జాతీయరహదారి చెంతనే ఉన్న ఖాళీస్థలాల్లో, లంక పొలాల్లో అక్రమ ఇసుకనిల్వలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం దీనిపై దృష్టిసారించాలని పలువురు కోరుతున్నారు.



గోపాలపురం జాతీయరహదారి చెంతన ఇసుకగుట్టలు

● మినీ ఇంటర్వ్యూ



5500 ఎకరాల్లో సార్వాసాగు

కె.సునీత, వ్యవసాయాధికారిణి

●మండలంలో రైతులు ఎంత విస్తీర్ణంలో సార్వా సాగు నిర్వహిస్తున్నారు?

సుమారు 5500 ఎకరాల్లో సార్వాసాగు చేపడుతున్నారు. 98 శాతం రైతులు ఊడ్పులు నిర్వహించారు.

●రైతులకు యాజమాన్య సూచనలు అందిస్తున్నారా?

ప్రతి రోజు పొలంబడి నిర్వహించి సాగునీటి, ఎరువుల యాజమాన్య పద్ధతులపై సూచనలు అందిస్తున్నాం.

●రైతులకు రాయితీపై పథకాలు అమలు చేస్తున్నారా?

రైతులతో పాటు కౌలురైతులకు వ్యవసాయ పెట్టుబడులకు సంబంధించి బ్యాంకర్లతో సంప్రదించి రుణాలు అందించే చర్యలు చేపడుతున్నాం. దీనికి సంబంధించి రైతు సదస్సులు నిర్వహిస్తున్నాం.

●యాంత్రీకరణ పనిముట్లు రాయితీపై అందిస్తున్నారా?

రైతులకు సబ్సిడీపై వివిధ పథకాలు అందిస్తున్నాం. రైతులకు పది ట్రాక్టర్లు మంజూరయ్యాయి. యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీపై అందించే చర్యలు చేపడుతున్నాం. సొసైటీలు, డీలర్ల వద్ద పూర్తిస్థాయిలో ఎరువుల నిల్వలు సిద్ధంగా ఉన్నాయి.

● ఆత్రేయపురం

వేదాలను సంరక్షించండి

ఆత్రేయపురం: వేదాలను సంరక్షించుకోవాలని అనుష్టాన కేంద్రం ఘనాపాఠీలు పేర్కొన్నారు. మంగళవారం కంచి కామకోటి పీఠాధిపతి అనూరాధ నక్షత్రం సందర్భంగా ఆత్రేయపురం అగ్రహారం వీధిలోని అనుష్టాన కేంద్రంలో వేద పఠనంపై మంగళవారం చర్చాగోష్టి నిర్వహించారు. ఘనాపాఠీలు యడవల్లి సూర్యసుబ్రహ్మణ్య ఘనాపాఠీ, తనికెళ్ల భరద్వాజావధాని, తంగిరాల దత్తాత్రేయశర్మ, చంద్రశేఖర్ అవధాని, కూచిభట్ల కౌండిన్య శర్మ, భమిడిపల్లి సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. అనుష్టాన కేంద్రంలో విద్యార్థులకు వేదసభ నిర్వహించారు. వేదాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.



● సినిమా గైడ్

రావులపాలెం:

అక్షర-1	నిన్ను కోరి
అక్షర-2	వైశాఖం
పద్మశ్రీ	వాసూకీ
వెంకటేశ్వర	ఫిదా

'అందరి కలయికతోనే పార్టీ బలోపేతం'

రావులపాలెం రూరల్: బీజేపీ బలోపేతానికి అందరినీ కలుపుకుని పోతేనే పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందని, అంతర్గత విభేదాలు తలెత్తితే పార్టీ ప్రతిష్టకే భంగం వాటిల్లుతుందని బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, తమలంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. రావులపాలెం ఆదిలక్ష్మీనగర్‌లో పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి అధ్యక్షతన బీజేపీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రూపు రాజకీయాల వల్ల పార్టీ పరువు పోవడమే కాకుండా పార్టీ ఉనికి దెబ్బతినే అవకాశం ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిక్కిన విశ్వేశ్వరరావు, ఆర్‌వీ నాయుడు, ఏపీఆర్ చౌదరి, బసవా శివరామప్రసాద్, మేకా వెంకటసుబ్బారావు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి లక్ష్మీనారాయణ, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న బీజేపీ నాయకులు



వెదిరేశ్వరంలో మొక్కలు నాటే కార్యక్రమం పరిశీలిస్తున్న తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్

గ్రామాల్లో తహసీల్దార్ పర్యటన

రావులపాలెం రూరల్: రావులపాలెం మండలంలోని పోతరాజుపల్లి, వెదిరేశ్వరం గ్రామాల్లో తహసీల్దార్ సీహెచ్ ఉదయభాస్కర్ పర్యటించారు. హౌసింగ్ లబ్ధిదారుల ఎంపిక, పల్స్ సర్వే డేటా తదితర అంశాలపై సర్పంచ్‌లు, ఎంపీటీసీసభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, ప్రజలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. వెదిరేశ్వరంలో రెవెన్యూ ప్లానిటేషన్‌కు సంబంధించి రెండు గ్రూపులకు వెలుగుశాఖ ద్వారా మొక్కలునాటి వాటిని పోషించే బాధ్యత డ్వాక్రా గ్రూపులకు అప్పగించారు. అనంతరం మొక్కలునాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో సయ్యపురాజు రామకృష్ణంరాజు, సర్పంచ్ కాశి నాగేశ్వరరావు, వైస్‌ఎంపీపీ దండు వెంకటసుబ్రహ్మణ్యవర్మ, సర్పంచ్ కాసా చాముండేశ్వరి, కాసా సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

కులమతాలకు బీజేపీ అతీతం

●పార్టీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య

రావులపాలెం రూరల్: కులమతాలకు అతీతంగా అందరితో కలుపుగోలుతనంగా పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాలకొండయ్య అన్నారు. మంగళవారం రావులపాలెం వచ్చిన ఆయనకు జిల్లా కార్యవర్గ సభ్యుడు కంకటాల నాని ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా భారీ ఊరేగింపుతో వెదిరేశ్వరం రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని మాలకొండయ్య పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడారు. బీజేపీ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 130మందికి శిక్షణనిచ్చిందన్నారు. శిక్షణ పొందినవారు గ్రామాల్లో పర్యటిస్తూ కేంద్రప్రభుత్వం పథకాలను, పనితీరును ప్రజలకు వివరిస్తారన్నారు. యువత, రైతు, ఓబీసీ, మహిళ, ఎస్సీ, మైనార్టీ, కార్మికమోర్చలు ఏర్పాటుచేసి ఆయా విభాగాలవారికి ప్రత్యేకలబ్ధి చేకూరేవిధంగా నరేంద్రమోదీ కృషిచేస్తున్నారన్నారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యుడు కంకటాల నానికి మాలకొండయ్య పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాలూరి సత్యానందం, జనిపిరెడ్డి తాతారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెదిరేశ్వరం రోడ్డులో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మాలకొండయ్య

గ్యాస్ స్టవ్ లీక్

●మహిళకు తీవ్రగాయాలు

ఆత్రేయపురం: గ్యాస్‌స్టవ్ లీకేజీ కారణంగా మహిళ తీవ్రంగా గాయపడింది. ఆత్రేయపురం గ్రామానికి చెందిన గొట్టిముక్కల లక్ష్మి(58) మంగళవారం స్థానిక జ్ఞానపీఠంలో వంట చేస్తుండగా మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది. స్థానికులు హుటాహుటీన 108 అంబులెన్స్ ద్వారా రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించారు.

జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

రావులపాలెం రూరల్: ఇటీవల జాతీయస్థాయిలో జరిగిన నృత్య పోటీల్లో రావులపాలెం నారాయణ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపాల్ ఎండీ హుస్సేన్ తెలిపారు. సిమ్లాలో నిర్వహించిన ఆలిండియా డ్యాన్స్ అండ్ మెరిట్ పోటీల్లో నారాయణ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న ఎన్.హరిణి కూచిపూడి జూనియర్స్ విభాగంలో ద్వితీయస్థానం, సెమీక్లాసికల్ గ్రూపుడ్యాన్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించి పతకాలను కైవసం చేసుకుంది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ ఎండీ హుస్సేన్, డివిజనల్ డీన్ ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.విజయభాస్కరరావు, హారిక తదితరులు అభినందించారు.

ఆలయాల్లో పూజలు

ఆత్రేయపురం: ఆత్రేయపురం, లొల్ల, ర్యాలి, బొబ్బర్లంక లోని హనుమాన్ ఆలయాల్లో మంగళవారం ప్రత్యేకపూజలు నిర్వహించారు. గంధసింధూరం, తమలపాకులతో పూజలు నిర్వహించారు. హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు. సంతాన సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయం, ర్యాలి జగన్మోహినీ కేశవ స్వామి ఆలయాలు భక్తజనంతో కిటకిటలాడాయి.

వ్యాక్సిన్లు తప్పనిసరిగా వేయించాలి: ఆర్‌ఎస్

కొత్త పేట: ప్రభుత్వం అమలుచేస్తున్న ఎమ్మార్ వ్యాక్సిను పిల్లలకు తప్పనిసరిగా వేయించాలని మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. మంగళవారం వానపల్లి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన వ్యాక్సిన్ కేంద్రాన్ని ఆర్‌ఎస్ ప్రారంభించారు. సర్పంచ్ మిద్దే అనూరాధ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బండారు సత్యానందరావులు మాట్లాడారు. మొదటిరోజు 340 మంది పిల్లలకు వ్యాక్సిను వేసినట్టు పీహెచ్‌సీ వైద్యాధికారి ఎంవీవీఎస్‌ఎస్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ధర్నాల రామకృష్ణ, బండారు వెంకటసత్తిబాబు, పార్టీ మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాసరావు,మిద్దే ఆదినారాయణ, డాక్టర్ భార్గవి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రాకేష్ కృష్ణచౌదరి తదితరులు పాల్గొన్నారు.



వ్యాక్సిన్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తపేట మండలంలో కాపుల నిరసనలు

కొత్త పేట: కొత్తపేట మండలంలో మంగళవారం ముద్రగడ పాదయాత్రకు ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని ఆరోపిస్తూ వినూత్నంగా నిరసన తెలియజేశారు. కొత్తపేట పాతబస్టాండ్ సెంటర్‌లో కాపు జేఏసీ నాయకులు కంచాలు, గరిటెలతో ఆకలి కేకల పేరుతో కంచాలను వాయిస్తూ నిరసన తెలియజేశారు. మండల పరిధి అవిడిలో పెద్దసంఖ్యలో యువకులు ప్రధాన సెంటర్‌కు ర్యాలీగా తరలివచ్చి అర్ధనగ్న ప్రదర్శనతో నిరసన తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో కొత్తపేట జేఏసీ నాయకులు సలాది చిన్ని, చీకట్ల ప్రసాద్, పెదపూడి బాపిరాజు, సలాది బ్రహ్మాజీరావు, పాయసం సతీష్, ముద్రగడ సత్యనారాయణ, సలాది వెంకటేశ్వరరావు, అన్యం సత్తిరాజు, పేపకాయల బ్రహ్మానందం, పెదపూడి శ్రీనివాస్, దాసరి వీరయ్య, సలాది నాని తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు ఎంతోమేలు

ఆత్రేయపురం: తల్లి పాలు బిడ్డకు ఎంతో శ్రేష్ఠమని సర్పంచ్‌లు చిలువూరి ధనలక్ష్మి, పి.ధనలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆత్రేయపురం, ర్యాలి తదితర గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు

ఆంధ్రజ్యోతి 5 మండపేట
బుధవారం 2/ 8/ 2017
మండపేట । కపిలేశ్వరపురం । రాయవరం

పింఛన్ కోసం వృద్ధుల పాట్లు

వేకువజామున పనిచేయని ట్యాబ్‌లు

మండపేట: ఈనెల నుంచి ఉదయం 5.30గంటలకే ప ట్టణాల్లో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించాలని కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. పింఛన్ల పంపిణీ కేంద్రాలకు నగదు, ట్యాబ్‌లతో సిబ్బంది చేరుకున్నారు. లబ్ధిదారులు కూడా వచ్చారు. ట్యాబ్‌లు ఉదయం 5.30 నుంచి 8 వరకు పనిచేయకపోవడంతో వృద్ధులు పడిగాపులు కాశారు. ఉదయం ఎనిమిది తర్వాత కొత్త యాప్ సాయంతో పింఛన్లు పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం పింఛన్ల పంపిణీ ఉదయం 5.30 గంటలకే జరిగిన ఏర్పాట్ల వల్ల అనుకున్న రీతిలో లబ్ధిదారులనుంచి స్పందన రాలేదు.

పర్యావరణానికి మొక్కలు దోహదం

టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్‌బాబు

మండపేట: ఏడిద రోడ్డులో ఉన్న వేగుళ్ల సూర్యారావు జూనియర్ కళాశాల ప్రాంగణంలో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పర్యావరణ కాలుష్యనివారణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు వి.సాయికుమార్‌బాబు అన్నారు. పోలీసులు సమాజ సేవలో భాగస్వాములై మొక్కలు నాటడం హర్షనీయమన్నారు. పట్టణ సీఐ గీతారామకృష్ణ మాట్లాడుతూ పచ్చదనం, పరిశుభ్రత, వల్ల మానవాళికి మేలు జరుగుతుందన్నారు. సమాజంలోని విద్యార్థులంతా పర్యావరణం కోసం పాటుపడాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ నజీరుల్లా, పోలీసులు, విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

'వేద పరిరక్షణ అందరి బాధ్యత'

మండపేట: వేదాల ద్వారానే మానవ మనుగడ సాధ్యమని టీటీడీ దేవస్థానానికి చెందిన వేదపండితులు శ్రీనివాస అవధాని అన్నారు. మండపేటలోని రథం గుడి ప్రాంగణంలో మంగళవారం వేదపారాయణం చేశారు. టీటీడీకి చెందిన 40 మంది వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. వేదాల విశిష్టతను గురించి వారు వివరించారు. కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం బోర్డుసభ్యుడు అవసరాల వీర్రాజు, పెనుమర్తి సుబ్బారావు, వేదపండితులు, భక్తులు పాల్గొన్నారు.

మండపేటలో వీసీ సెట్ ప్రారంభం

మండపేట: మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ వసతి లేకపోవడంతో కమిషనర్, ఉద్యోగులు తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లేవారు. ఈ సమస్యకు తెరపడింది. మున్సిపల్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ సెట్‌ను చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ మంగళవారం కమిషనర్ చాంబర్‌లో ప్రారంభించారు. ఇప్పటికే డిజిటల్ కార్యకలాపాల ద్వారా పాలన సాగిస్తున్నందున మున్సిపాల్టీ ఉద్యోగులు ఇక నుంచి బయటకు వెళ్లే సమస్యకు తెరపడింది. కార్యక్రమంలో కమిషనర్ వీ.వీ.కన్యాకుమారి, ఉద్యోగులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ ప్రారంభం



కపిలేశ్వరపురం: మండలంలోని అంగర, కోరుమిల్లి గ్రామాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని 9 నెలల నుంచి 15ఏళ్ల వయస్సుగల చిన్నారులకు మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అంగర జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్ శిబిరాన్ని ఎంపీపీ కాద వెంకటరాంబాబు, జడ్పీటీసీ జె. సూర్యావతి ప్రారంభించారు. వ్యాధులను దరిచేరకుండా ప్రభుత్వం అందిస్తున్న వ్యాక్సిన్‌ను అందరికీ అందేలా చూడాలని వైద్య, ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమాల్లో సర్పంచ్ సలాది వీరబాబు, వైద్యాధికారి కె. శివరంజని, పీహెచ్ఎన్ ఎస్. లక్ష్మీకుమారి, హెచ్ఈ శ్రీకృష్ణ, ఎంపీహెచ్ఈవోలు జె. మల్లికార్జునుడు, పి. సురేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

రూబెల్లాతో ప్రాణాంతకవ్యాధుల దూరం



మండపేటలో మీజిల్లా రూబెల్లా వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు

మండపేట: ప్రాణాంతక వ్యాధులు తట్టు, పొంగుల నుంచి చిన్నారులను కాపాడేందుకు ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పాలడుగు చంద్రమౌళి జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూబెల్లా వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఎమ్మెల్యే వేగుళ్ల ప్రారంభించారు. 9నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన చిన్నారులకు వ్యాక్సిన్ వేయించాలని ఆయన కోరారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో టీకాలను వేస్తున్నట్టు మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవరప్రకాష్ అన్నారు. కమిషనర్ వీ.వీ.కన్యాకుమారి మాట్లాడుతూ రూబెల్లా వ్యాక్సిన్ చిన్నారులకు సంజీవని లాంటిదన్నారు. ఆరోగ్య కేంద్ర ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యేశ్వరి మాట్లాడుతూ పట్టణంలో 46 బృందాలు పిల్లలకు టీకాలు వేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైఎస్ చైర్మన్ గడిసత్యవతి, తహసీల్దార్ మేకా వెంకటేశ్వర్లు, మండపేట లయన్స్ క్లబ్, రోటరీ క్లబ్ అధ్యక్షుడు గనిశెట్టి శ్రీను, మన్య ప్రసాద్, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాళ్లకూరి గొల్లబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బి.రామకృష్ణ, టీడీపీ నాయకులు వల్లూరి నారాయణమూర్తి, కురసాల సత్యనారాయణ, గడిరాంబాబుతోపాటు కౌన్సిలర్లు మందపల్లి చంద్రశేఖర్, బండి గోవిందు, జె.సూర్యారావు, ఉపాధ్యాయులు, శానిటరీ ఎస్ఎస్ వెంకటరామారెడ్డి, సత్తిరాజు, అంగన్‌వాడీ, వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బుల్లబ్బును అభినందిస్తున్న వేగుళ్ల

ఉత్తమ స్పోకెనర్‌గా బుల్లబ్బు

మండపేట: మండలంలోని ద్వారపూడికి చెందిన టీడీపీ గ్రామాధ్యక్షుడు అడబాల బుల్లబ్బు తణుకులో నిర్వహించిన తూర్పు,పశ్చిమ, కృష్ణాజిల్లాల టీడీపీ కార్యకర్తల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. పార్టీ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అంశాలపై బుల్లబ్బు చేసిన ప్రసంగాలకు ఆయన ఉత్తమ స్పోకెన్‌కు ఎంపికయ్యారు. నిర్వాహకులు తణుకులో ఎంపిక చేసి జ్ఞాపికను అందించారు. ఉత్తమ కార్యకర్తగా ఎంపికైన బుల్లబ్బును మంగళవారం మండపేట పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అభినందించారు. మంచి వక్తగా, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా బుల్లబ్బు పార్టీకి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. బుల్లబ్బును కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలని వేగుళ్ల పిలుపునిచ్చారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చేకూరి రమేష్ రాజు, ద్వారపూడి సర్పంచ్ తొర్లపాటి ఉషశ్రీలాజర్, తదితరులు బుల్లబ్బును అభినందించారు.

తల్లిపాలతోనే సంపూర్ణ ఆరోగ్యం

కపిలేశ్వరపురం: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కె. సరోజినీదేవి అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం కపిలేశ్వరపురం రామకృష్ణ నగర్‌లోని బీసీ కమ్యూనిటీ హాలులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. అప్పుడే పుట్టిన శిశువుకు ముర్రుపాలు పట్టించడం ద్వారా ఆ శిశువు సంపూర్ణ, శారీరక, మానసిక వికాసానికి దోహదపడతాయన్నారు. ప్రతీబిడ్డకు 6 నెలల వరకు తల్లిపాలు విధిగా ఇవ్వాలని, ఇందుకోసం తల్లులకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని సూచించారు. చిన్నారుల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఈనెల 7 వరకు వారంరోజుల పాటు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను అందరూ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డుమెంబర్ ఎం. దుర్గాదేవి, కపిలేశ్వరపురం సెక్టార్ పరిధిలోని 10 అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు, తల్లులు పాల్గొన్నారు.

బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా బ్రహ్మం

మండపేట: ఏపీ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా మండపేటకు చెందిన కొలగాడి వీరబ్రహ్మం నియమితులయ్యారు. ఈమేరకు నియామకపు ఉత్తర్వులను ఆ సంఘం అధ్యక్షుడు డి.ఉదయకిరణ్ జారీచేశారు. బీసీలందరికి అండగా ఉంటానని వీరబ్రహ్మం తెలిపారు. ఆయనను జిల్లా అధ్యక్షుడు కె.సత్యనారాయణ తదితరులు అభినందించారు.

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



రాయవరం: రాయవరం పాతబస్టాండ్ సెంటర్‌లో ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయంలో శ్రావణమాసం మంగళవారం పురస్కరించుకుని ప్రత్యేకపూజలు చేశారు. పురోహితులు కూరేళ్ల సూర్యనారాయణమూర్తి అర్చకత్వంలో ఆంజనేయస్వామికి వేకువజామునుంచి పంచద్రవ్యాలతో అభిషేకాలు చేశారు. ప్రత్యేక అలంకరణ జరిపి సింధూరపూజ, నాగవల్లిదళఅర్చనలు, నీరాజన మంత్రపుష్పాలు, మహానివేదన జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అధికసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించారు.



శ్మశానవాటిక పనులను పరిశీలిస్తున్న దృశ్యం

శ్మశానవాటిక అభివృద్ధి పనుల పరిశీలన

రాయవరం: మండలంలోని లొల్ల గ్రామంలో సుమారు 10లక్షల రూపాయలతో చేపట్టిన శ్మశాన వాటిక అభివృద్ధిపనులను మంగళవారం డ్వామా అడిషినల్ పీడీ ఎం.శ్యామల పరిశీలించారు. ఎన్ఆర్ నిధులు 3లక్షలు, ప్రభుత్వనిధులు 7లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు జరుగుతున్న తీరును ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా అడిషినల్ పీడీ మాట్లాడుతూ మండపేట నియోజకవర్గంలో మండలంలోని లొల్ల, కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామాల్లో శ్మశాన వాటికల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. తొలుతగా ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో సిబ్బంది ఖచ్చితంగా సమయపాలన పాటించడంతో పాటు కూలీలకు ఖచ్చితమైన పని, వేతనంతోపాటు సమయపాలన ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అడిగిన ప్రతిఒక్కరికి పనికల్పించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్‌మూర్తి, ఎన్.ఆర్ఈజీఎస్ ఏపీవో టి.శ్రీప్రియ, సైదారావు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.



కంది విత్తనాలు అందజేస్తున్న చిత్రం

వెంటూరులో 'పొలం పిలుస్తోంది'

రాయవరం: మండలంలోని వెంటూరులో మండల వ్యవసాయాధికారి టి.పద్మజారాణి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో రైతులనుద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో వరిదుబ్బులు పిలకల దశలో ఉన్నందున పొలాల్లో పరిమాణం తక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. పురుగు మందులు ఎక్కువగా వాడరాదన్నారు. ప్రస్తుత సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. అనంతరం బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులకు కంది విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొప్పిశెట్టి మాధవరావు, ఎంపీఈవోలు ఎస్.హేమంత్, సుబ్బారావు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మండపేట

సత్యశ్రీ	వాసుకీ
రాజారత్న	దండుపాళ్యం 2
రాజారత్న మినీ	మాయ బజార్
అంబికా	శమంతకమణి
సప్తగిరి	గౌతమ్‌నందా
సప్తగిరి మినీ	నిన్ను కోరి
కృష్ణ	బాహుబలి
విజయమహల్	మాయ బజార్

కపిలేశ్వరపురం

అంగర:శ్రీభీమేశ్వర	ఫిదా
శ్రీవెంకట మాణిక్యాంబ	గౌతమ్‌నంద

అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం: వేగుళ్ల

రాయవరం: రాయవరంలో పలు అభివృద్ధి పనులకు మంగళవారం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు భూమిపూజ చేశారు. సర్పంచ్ పాలింగి చిన్నబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ఎన్ఆర్ఈజీఎస్, 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 56లక్షలతో నిర్మిస్తున్న డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం సమీపంలో సుమారు రూ.9.50 లక్షలతో నిర్మిస్తున్న చెత్తనుంచి సంపద తయారీ కేంద్రానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీటవేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో డ్వామా అడిషినల్ పీడీ ఎస్.శ్యామల, ఎంపీపీ మాకన మీనాక్షి, ఉపసర్పంచ్ తమలంపూడి గంగాధరరెడ్డి, ఎంపీటీసీ నాళం పార్వతి, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ తమలంపూడి వెంకటరామారెడ్డి(రాము), ఎంపీడీవో ఎన్.వీవీఎస్ఎన్. మూర్తి అధికారులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

నేడు విద్యుత్‌సరఫరా నిలిపివేత

ముమ్మిడివరం: ముమ్మిడివరం విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయ పరిధిలోని ముమ్మిడివరం పట్టణంలో బుధవారం ఉదయం విద్యుత్‌సరఫరాను నిలిపివేస్తున్నట్టు ఏఈ ఒ.చినమాల్యాద్రి తెలిపారు. బుధవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. చెట్ల కొమ్మలు తొలగింపు, విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు.

రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమం చేస్తాం

● జీవో 30ని తీసుకొచ్చింది ముద్రగడే ● ప్రభుత్వ తీరుపై కాపు నాయకులు, మహిళలు కంచాలతో నిరసన



ముమ్మిడివరంలో కంచాలతో నిరసన తెలుపుతున్న కాపులు



ఐ.పోలవరంలో కంచాలతో నిరసన తెలుపుతున్న మహిళలు

ముమ్మిడివరం: కాపు రిజర్వేషన్ సాధనకు ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకున్నందుకు నిరసనగా మంగళవారం ముమ్మిడివరం మండలం పళ్లవారిపాలెంలో కాపులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఖాళీ కంచాలపై గరిటెలతో మోగించే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ నాయకులు ముద్రగడ పద్మనాభాన్ని విమర్శించడం మాని కాపులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలుచేయడానికి కృషిచేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉండగా జీవో 30ని తీసుకొచ్చింది ముద్రగడేనని వారు పేర్కొన్నారు. చంద్రబాబు జీవో 30ని అమలుచేయడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో గోదశి నాగేశ్వరరావు, వల్లభరెడ్డి వెంకటేశ్వరరావు, పళ్ల రామారావు, గణేశుల బ్రహ్మానందం, యేడిద దొరబాబు, జె.ఆదినారాయణ, నిమ్మకాయల కొండయ్య, వల్లభరెడ్డి రామారావు, బొర్రా విష్ణు, నిమ్మన భాస్కరరావు, ఆర్ .జానకిరామయ్య, పి.సూరిబాబు, పళ్ల వెంకటేశులు, నిమ్మన నాగు, అబ్బిరెడ్డి సుందరరావు, సీహెచ్ .సత్తిరాజు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐ.పోలవరం: కాపు ఉద్యమనేత ముద్రగడ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా కొమరగిరి పంచాయతీ పరిధి బాలయోగి కాలనీకి చెందిన కాపు మహిళలు మంగళవారం కంచాలతో నిరసన తెలిపారు. ముద్రగడ చేపట్టిన పాదయాత్రకు ప్రభుత్వం అడ్డుతగలడాన్ని నిరసిస్తూ కాపు సోదరులు, మహిళలు నిరసన వ్యక్తం చేశారు. కాపు రిజర్వేషన్ సాధించేవరకు ఉద్యమాన్ని ఆపే ప్రసక్తేలేదని కాపులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

రూ.1.40 కోట్లతో దుప్పిల్లంక రోడ్డు ఆధునికీకరణ

ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు

ఐ.పోలవరం: నాబార్డు నిధులు రూ.1.40 కోట్లతో టి.కొత్తపల్లి పంచాయతీ పరిధి దుప్పిల్లంక రోడ్డును బీటీ రోడ్డుగా ఆధునికీకరిస్తున్నట్టు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. మంగళవారం టి.కొత్తపల్లి గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే దుప్పిల్లంక రోడ్డు పనులను ప్రారంభించారు. అనంతరం ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.7లక్షలతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ.50లక్షలతో పలు అభివృద్ధి పనులపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్టు ఆయన వెల్లడించారు. నీరు-చెట్టు పథకంలో భాగంగా రూ.80లక్షలతో ఆధునికీకరిస్తున్న మురమళ్ల-ఎద్రగరువు కాల్వగట్టు రోడ్డు ఆధునికీకరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, ఎంపీపీ ఇందుకూరి పద్మ, మురమళ్ల డీసీ సాగిరాజు సూరిబాబు, ఇందుకూరి కేశవరామరాజు, టీడీపీ మండలాధ్యక్షుడు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు, వైస్‌ఎంపీపీ నల్లా మోహనరావు, గ్రామసర్పంచ్ అప్పాడి గన్నియ్య, బొంతు శ్రీరాములు, పండు రాంజీ, పచ్చిమాల భగవాన్‌దాసు పాల్గొన్నారు.



టి.కొత్తపల్లిలో దుప్పిల్లంక రోడ్డు శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

చిన్నారులకు మీజిల్స్ రుబెల్లా టీకాలు



సీతారామపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

తాళ్లరేవు: 9నెలలు నుంచి 15ఏళ్ల లోపు చిన్నారులందరికీ మీజిల్స్ రుబెల్లా టీకాలను తప్పనిసరిగా వేయించాలని తాళ్లరేవు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో సీతారామపురంలో విద్యార్థులు మంగళవారం ర్యాలీను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ టేకుమూడి అనంతలక్ష్మి మాట్లాడుతూ చి న్నారులకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లను వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీచైర్మన్ పెన్మెత్స లక్ష్మీనారాయణరాజు, హెల్త్‌ఎడ్యుకేటర్ సీతామహాలక్ష్మి, టేకుమూడి లక్ష్మణరావు, ప్రధానోపాధ్యాయురాలు అనిత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీలు, ఆశా వర్కలు పాల్గొన్నారు.

సత్యనారాయణ సేవలు మరువలేనివి



సత్యనారాయణ దంపతులను సన్మానిస్తున్న యూటీఎఫ్ సభ్యులు

ముమ్మిడివరం: ఉపాధ్యాయులు వారి పదవీకాలంలో అందించిన సేవలే గుర్తింపునిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనాతవరం పంచాయతీ పరిధిలోని టి.సావరం ప్రాథమిక పాఠశాలలో పనిచేసి పదవీవిరమణ పొందిన కప్పగంతుల సత్యనారాయణ వీడ్కోలుసభలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. 28సంవత్సరాలు ఉపాధ్యాయుడిగా ఎన్నో సేవలందించి ఎంతోమంది పిల్లలకు విద్యాబుద్ధులు అందించారని ఆయన సేవలను కొనియాడారు. గ్రామస్థులు పాఠశాల అభివృద్ధికమిటీ, ఉపాధ్యాయులు యూటీఎఫ్ మండలశాఖ సత్యనారాయణ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ చైర్‌పర్సన్ చేట్ల నాగమణి, దంగేటి పండు, ధూళిపార్వతి, షేక్ గౌస్‌మొహిద్దీన్, సత్తాల నాగరాజు, జె.సత్యనారాయణ, ఆర్.నాగార్జునరావు, ఎస్.శ్రీనివాస్, ఫిరోజ్ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

ముమ్మిడివరం:

శ్రీవెంకటేశ్వర	**ఫిదా**
శ్రీకృష్ణ	**దండుపాళ్యం-2**

కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కార్మికసంక్షేమ మండలి సభ్యుడు గళ్లా రాము



సమావేశంలో మాట్లాడుతున్న కార్మికశాఖ మండలి సభ్యుడు గళ్లా రాము

తాళ్లరేవు: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి సభ్యుడు గళ్లా రాము అన్నారు. మంగళవారం తాళ్లరేవులోని కేశవస్వామి దేవాలయంలో శివగణేష్ వడ్రింగి పనివార్ల కార్మికసంఘ అధ్యక్షుడు కనకాల సూరిబాబు అధ్యక్షతన కార్మికుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కార్మిక సంక్షేమ మండలి సభ్యుడు గళ్లా రాము మాట్లాడుతూ జిల్లాలో జూన్ 30నాటికి భవన నిర్మాణ కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలకు ప్రభుత్వం రూ.25.53 కోట్లు ఖర్చుచేసినట్లు తెలిపారు. ఇందులో సహజ మరణంపొందిన 3851మందికి రూ.12.60కోట్లు, 4731మందికి ప్రసూతిసాయం కింద రూ.6.10కోట్లు 794మందికి వివాహ కానుక కింద రూ.50.45లక్షలు ప్రమాదవశాత్తు మరణించిన 163మందికి రూ.3.52కోట్లు, శాశ్వత అంగవైకల్యానికి గురైన 13మందికి రూ.12.50లక్షలు, తాత్కాలిక అంగవైకల్యానికి గురైన 33మందికి రూ.3.12లక్షలు, 1879మంది చనిపోయిన మృతదేహాల దహన సంస్కారాలకు రూ.2.27కోట్లు కార్మికశాఖలో సభ్యులుగా నమోదుకాని 10మంది లబ్ధిదారులకు రూ.4లక్షలు సాయంగా అందించిందన్నారు. కార్మికశాఖలో గుర్తింపును పొందలేని సభ్యులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలన్నారు. సమావేశంలో గుత్తుల సూర్యనారాయణ, కర్రి కాళీ శివప్రసాద్, యిల్ల మహేశ్వరరావు, పెమ్మాడి దివాకర వర్మ, చెల్లుబోయిన వెంకటరమణ, వి.రమణ, మల్లాడి నాగరాజు, రేకాడి మహేష్, అనుసూరి గంగాధరరావు, రత్స శ్రీను పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి విరాళం



మురమళ్ల అన్నదాన పథకానికి విరాళం అందిస్తున్న ఉదయత్రినాథ్

ఐ.పోలవరం: మురమళ్ల భద్రకాళీ సమేత వీరేశ్వర స్వామి ఆలయ నిత్యాన్నదాన పథకానికి కాకినాడకు చెందిన భక్తుడు వెల్లా ఉదయత్రినాథ్ రూ.10,116 విరాళం అందించారు. విరాళం సొమ్మును ఆలయ కార్యనిర్వహణాధికారి వై.సత్యనారాయణకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా దాత త్రినాథ్‌కు ఆలయ సిబ్బంది స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందించి సత్కరించారు. కార్యక్రమంలో సూపరింటిండెంట్ కఠారి శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

చైతన్యయూత్ వెల్ఫేర్ అసోసియేషన్

ముమ్మిడివరం: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో చేపట్టే స్వచ్ఛ పక్షోత్సవాల్లో యువజన సంఘాలు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొనాలని చైతన్యయూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పిలుపునిచ్చింది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ యువకేంద్రం ఆగస్టు 1నుంచి 15వరకు స్వచ్ఛ పక్షోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముమ్మిడివరం ఉషాకిరణ్ ఐటీఐలో స్వచ్ఛభారత్ గురించి, స్వచ్ఛభారత్ ద్వారా గ్రామాల అభివృద్ధి, పరిసరాల పరిశుభ్రతపై విజన్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఎన్.ప్రసాద్ వివరించారు. ఈ సందర్భంగా తాము పరిశుభ్రంగా ఉంటామని, గృహాన్ని, కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో చైతన్యయూత్ అధ్యక్షుడు జీవీ సత్యనారాయణ, ఆర్.చినలోవబాబు, ఎం.శివకుమార్, టి.బాలశ్రీనివాస్ పాల్గొన్నారు.



ముద్రగడకు మద్దతుగా కొవ్వొత్తుల ర్యాలీ

పెద్దాపురం రూరల్ : మండలంలోని పులిమేరు గ్రామంలో ముద్రగడ కాపు ఉద్యమానికి మద్దతుగా గ్రామ యువత ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. వంద మంది యువకులు పాల్గొన్నారు. గ్రామంలో కొవ్వొత్తుతో ప్రదర్శన నిర్వహించి ముద్రగడ ఉద్యమం విజయవంతం కావాలని ఆకాక్షించారు.

రేపు కట్టమూరులో
గీతా పారాయణం

పెద్దాపురం రూరల్ : మండలంలోని కట్టమూరులో భగవద్గీత ప్రచారసమితి ఆధ్వర్యంలో ఈ నెల మూడున స్థానిక కేశవ పట్టాభిరామ స్వామి దేవస్థానంలో గీతాపారాయణం నిర్వహించనున్నట్టు సమితి కన్వీనర్ పచ్చిపాల ప్రసాదరావు (గోరింట ప్రసాద్) తెలిపారు. సమితి వ్యవస్థాపకులు మల్లిఖార్జున స్వామి పర్యవేక్షణలో గీతాపారాయణం నిర్వహిస్తామన్నారు.



విష్ణుసహస్రనామ పారాయణలో పాల్గొన్న శ్రీనివాసా భక్త మండలి సభ్యులు

తిరుమల బయలుదేరిన
భక్త మండలి బృందం

పెద్దాపురం రూరల్ : మండలంలోని కాండ్రకోట గ్రామానికి చెందిన శ్రీని వాసా భక్త మండలి బృందం సోమవారం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. తిరుమలలో విష్ణు సహస్రనామా పారాయణం ఈ బృందం రెండు రోజులు నిర్వహించనున్నట్టు బృందం సభ్యులు తెలిపారు. సుమారు 30 మంది సభ్యులు తిరుమలకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ అఖండ జప యజ్ఞంలో భాగంగా లోక కల్యాణార్థం, సర్వ మానవాళిహితం కోసం విష్ణుసహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బృంద సభ్యులు తుమ్మూరి వెంకట సుబ్బారావు, తాటికొండ వెంకటేశ్వరరావు, నేతి వీరభద్రరావు, పార్ని చక్రరావు, ఒబిలిశెట్టి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్ టీకాలకు
సన్నాహాలు

సామర్లకోట: సామర్లకోట మండలంలోని 79 పాఠశాలల్లో 17,691 మంది విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ చేపట్టేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. వేట్లపాలెం పీహెచ్‌సీ, సామర్లకోట ప్రభుత్వాసుపత్రిలో వైద్య ఆరోగ్య విద్యాశాఖ, ఐసీడీఎస్‌ల సంయుక్త సౌజన్యంతో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

● సినిమా గైడ్

సామర్లకోట:

జయలక్ష్మి1	ఫిదా
జయలక్ష్మి 2	వాసూకీ
సత్యకృష్ణ	గౌతమ్‌నంద
విఘ్నేశ్వర	---

పెద్దాపురం:

లలిత	వాసూకీ
శ్రీలలిత	శమంతకమణి
అరుణ	రాధ
వీరభద్ర	నిన్ను కోరి
శోభ	ఫిదా

ఎమ్మార్ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

హోంమంత్రి రాజప్ప

సామర్లకోట: పిల్లలను ప్రాణాంతకమైన తట్టు, పొంగు వ్యాధుల నుంచి రక్షించే టీకాను సద్వినియోగం చేసుకోవాలని హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. సామర్లకోట అయోధ్య రామపురం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఎమ్మార్ వ్యాక్సినేషన్‌ను హోం మంత్రి మంగళవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మన్యం పద్మావతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రాజప్ప మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి పదిహేను ఏళ్ల లోపు పిల్లలందరికీ ఎమ్మార్ టీకాను తప్పక వేయించాలన్నారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో 11లక్షల 85వేల 563 మందికి ఎమ్మార్ టీకాలు వేయనున్నట్టు తెలిపారు. ముందుగా అర్బన్ పట్టణాలలో ఈ కార్యక్రమం అమలు చేస్తున్నామని చెప్పారు. గ్రామాలలో సెప్టెంబర్ 8 వరకు జరుగుతుందన్నారు. అనంతరం పిల్లలకు ఎమ్మార్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లు, మన్యం పద్మావతి, యార్లగడ్డ రవిచంద్రప్రసాద్, ఇన్‌ఛార్జ్ కమిషనర్ పి.సోమేశ్వరరావు ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ చైర్మన్ అడబాల కుమారస్వామి, డీసీఎస్ డాక్టర్ పి.చంద్రరావు, ఎంఈవో కె.వి.రమణమ్మ,మన్యం చంద్రరావు,మట్టపల్లి లక్ష్మీభ్రమరాంభ,కంటే జగదీష్‌మోహన్,బడుగు శ్రీకాంత్, పోలిపల్లి హైమావతి, హెచ్‌ఎం తోటకూర సాయి రామకృష్ణ, రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సామర్లకోటలో వ్యాక్సినేషన్ ప్రారంభిస్తున్న మంత్రి రాజప్ప

పంటల సాగులో సస్యరక్షణ చర్యలు అవశ్యం

పెద్దాపురం రూరల్ : రైతులు పంటలసాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (మార్టేరు) శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని జె.తిమ్మాపురంలో వరి పం టను మంగళవారం పరిశీలించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్. చాముండేశ్వరి, డాక్టర్ శ్రీనివాసరావు, ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ ప్రవీణ డాక్టర్ సీవీ రెడ్డి మాట్లాడుతూ రైతులు పంటల సాగులో సస్యరక్షణ చర్యలు పాటించాలని, మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు. రైతులు నేరుగా వెదజల్లు సాగు పద్ధతి, డ్రమ్ సీడర్, యంత్రాలతో సాగు పద్ధతులను, వరి నాట్లు వేయడం వంటి పద్ధతులను అవలంభించడం ద్వారా కలుపు సమస్యను అధిగమించవచ్చన్నారు. ఒకవేళ కలుపు సమస్య ఎదురైతే సస్యరక్షణ చర్యలు పాటించాలన్నారు. విత్తిన 20 రోజులు తరువాత సస్యరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. దీనిలో భాగంగా ఆత్మా సౌజన్యంతో వేసిన వరి పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం సీహెచ్ నాగబాబు, ఎంపీఈవో షేక్ బాలాజీ రైతులు పాలచర్ల విశ్వనాథం, మట్టపర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



జె.తిమ్మాపురంలో వరి పైరును పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

279 జీఓను రద్దు చేయాలని నిరసన

పెద్దాపురం: మున్సిపాల్టీలలో పారిశుధ్య సిబ్బంది పొట్ట కొట్టే 279జీఓను వెంటనే రద్దు చేయాలని కార్మిక సిబ్బంది మంగళవారం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శన మున్సిపల్ కార్యాలయం నుంచి వేములవారి సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం మానవహారం చేపట్టి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 279 జీవోతో పారిశుధ్య సిబ్బందిలోని ఎస్.సీ.,ఎస్.టీ, బీసీ యువకులు ఉపాధి కోల్పోతారన్నారు.కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిని ఉపసంహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.శ్రీనివాస్, వర్రె గిరిబాబు, శిశకోటి అప్పారావు, ఎం.రమేష్, పి.వీరబాబు, వి.శకుంతల పి.గంగాభవాని, వి.కుమారి పాల్గొన్నారు.



ఆర్.ఓ. ను సత్కరిస్తున్న ఉద్యోగులు

కృష్ణకుమారి
సేవలు ప్రశంసనీయం

సామర్లకోట: మున్సిపల్ రెవెన్యూ అధికారిగా పనిచేసి సోమవారం పదవీవిరమణ పొందిన వి.కృష్ణకుమారికి మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఆధ్వ ర్యంలో ఘనంగా వీడ్కోలు సత్కారం నిర్వహించారు.మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ పి.సోమేశ్వరరావు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ కృష్ణకుమారి సేవలు పలువురికి మార్గదర్శకమన్నారు. ఈ సందర్భంగా ఆర్.ఓ. కృష్ణకుమారిని పూలమాలలతో సత్కరించి జ్ఞాపిక అం దజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత మేనేజర్ నస్రీన్ బేగం, మున్సిపల్ ఏఈలు వీరభద్రరావు, రాజశేఖర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, టీపీఎస్ మంజుల, టీపీబీవో రమ్య, కాంట్రాక్టు సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో పింఛన్ల పంపిణీ

సామర్లకోట: మండలంలోని 18 గ్రామాలలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. మండలంలో రూ.84లక్షల,85వేలు పిం ఛను సొమ్మును పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో బి.నాగేశ్వరరావు వెల్లడించారు. నవర, పి.వేమవరం, పనసపాడు, వి.కె.రాయపురం గ్రామాల్లో ఆన్‌లైన్ అనుసంధానం కాకపోవడంతో పింఛన్ల పంపిణీకి కొంత మేర అంత రాయం ఏర్పడినట్టు ఆయా పంచా యతీ కార్యదర్శుల ద్వారా సమాచారం అందింది. సామర్లకోట పట్టణ పరిధిలో 5179 పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి రూ.56లక్షల 3వేలు సొమ్మును సిద్ధం చేసినట్టు మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనర్ పి.సోమేశ్వరరావు తెలిపారు. ఇందుకు 15 మంది సిబ్బందిని మంగళవారం ఒకటి నుంచి 15 వార్డుల వరకు లబ్ధిదారులకు పింఛను సొమ్ము పంపిణీ చేసేలా చర్యలు తీసుకున్నామని కమిషనర్ చెప్పారు. కాగా ఆయా వార్డులలో పింఛను సొమ్ము పంపిణీ తీరును సీనియర్ కౌన్సిలర్ మన్యం చంద్రరావు, టీడీపీ కార్యదర్శి ఎస్.సి, ఎస్.టి. విజిలెన్స్ మానటరింగ్ కమిటీ సభ్యులు బడుగు శ్రీకాంత్ పరిశీలించారు.

గృహనిర్మాణ పథకంపై
అవగాహన సదస్సులు

సామర్లకోట: మండలంలో హౌసింగ్ ఫర్ ఆల్ పథకంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించేందుకు సామర్లకోట ఎంపీడీవో బి.నాగేశ్వరరావు, తహసీల్దార్ ఎల్.శివకుమార్, హౌసింగ్ ఏఈ వేణుగోపాలరావు మంగళవారం పెదబ్రహ్మదేవం, వి.కె.రాయపురంలలో అవగాహన సదస్సులు నిర్వహించారు. గృహనిర్మాణ పథకానికి లబ్ధిదారులను ప్రాథమికంగా ఎంపిక చేశారు. కాగా మంగళశారం సామర్లకోట మండలంలో అచ్చంపేటలో గ్రామసభ నిర్వహించేందుకు అక్కడ ప్రజాప్రతినిధి ఒకరు అభ్యంతరం వ్యక్తం చేయడంతో గ్రామసభను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. గ్రామసభను అడ్డుకోవడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమని అధికారులు పేర్కొంటూ గురువారం గ్రామసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని పంచాయతీ కార్యదర్శిని ఎంపీడీవో బి.నాగేశ్వరరావు ఆదేశించారు. కాగా ఈ నెల 2న పనసపాడు, జి.మేడపాడు, మాధవపట్నంలో 3న గొంచాల, బోయనపూడి గ్రామాల్లో 5న రావువారి చంద్రపాలెం, వేట్లపాలెం, నవర గ్రామాల్లో, 7న హుస్సేన్‌పురం, పి.వేమవరం గ్రామాలలో 8న పవర, పండ్రవాడ, కాపవరం గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

అధికారుల సమన్వయలోపం
సిబ్బందికి శాపం

వ్యాక్సినేషన్ కార్యక్రమానికి ఎదురుచూపులు

సామర్లకోట: అధికారుల మధ్య సమన్వయ లోపంతో ఎమ్మార్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి హాజరైన ఆరోగ్య, ఐసీడీఎస్, ఉపాధ్యాయ సిబ్బంది సుమారు రెండున్నర గంటలపాటు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మంగళవారం సామర్లకోట పట్టణంలో వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని స్థానిక జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో ప్రారంభిస్తామని, ఉదయం 8 గంటలకల్లా సిబ్బంది హాజరు కావాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులు ఆదేశించారు. అయితే అధికారులు పదిన్నర వరకు ఉన్నత పాఠశాలకు హాజరు కాలేదు. మూడు శాఖలకు చెందిన అధికారులు నిర్ణీత సమయానికి రాకపోవడంతో వ్యాక్సినేషన్ కార్యక్రమానికి సుమారు మూడు గంటలపాటు అంతరాయం ఏర్పడింది. ఇదే విషయాన్ని ఆసుపత్రి డీసీఎస్ డాక్టర్ పి.చంద్రరావు, జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.చంద్రయ్య, రాష్ట్ర పరిశీలకుడు డాక్టర్ అరుణ్‌కుమార్‌కు జిల్లా మానవహక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ ఫిర్యాదు చేశారు. ఇటువంటి పరిస్థితి బుధవారం నుంచి అయిన తలెత్తకుండా సరిదిద్దాలని అధికారులను కోరారు.



ఉపరాష్ట్రపతి అభ్యర్థి వెంకయ్యనాయుడుకు పుష్పగుచ్ఛాన్ని అందచేస్తున్న స.హ. చట్టం సభ్యుడు శ్రీనివాస్

వెంకయ్యనాయుడిని కలిసిన
స.హ. చట్టం సభ్యుడు శ్రీనివాస్

పెద్దాపురం రూరల్ : ఉపరాష్ట్రపతి అభ్యర్థి ముప్పవరపు వెంకయ్యనాయుడిని దివిలి గ్రామానికి చెందిన సమాచార హక్కు చట్టం జిల్లా సలహా కమిటీ సభ్యుడు గేదెల శ్రీనివాస్ అమరావతిలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఈ చట్టంపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

గొర్రెలకు ధనుర్వాత వ్యాక్సిన్లు

సామర్లకోట: సామర్లకోట ప్రభుత్వ పశు వైద్యశాల ఆవరణలో మంగళవారం గొర్రెలు, మేకలలో ధనుర్వాతం నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్నిపశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రారంభించారు. ప్రస్తుత సీజన్‌లో గొర్రెలు, మేకలను ఎంట్రోటేక్సిమియా అనే ధనుర్వాత వ్యాధి నివారణకు ఈ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు. గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ పూర్తి చేశామన్నారు.

★★★

ఆంధ్రజ్యోతి

12

గన్నవరం

బుధవారం 2/8/2017

పి.గన్నవరం | పి.గన్నవరం రూరల్ | మామిడికుదురు | అయినవిల్లి | అంబాజీపేట

అంబాజీపేట: నందంపూడి గ్రామదేవత ముత్యాలమ్మ తీర్థం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సోమవారం రాత్రి నిర్వహించిన జాతరలో గరగనృత్యాలు, శక్తివేషాలు, తీన్‌మార్ పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. తీర్థం సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఉదయం నుంచి అమ్మవారిని పలువురు భక్తులుదర్శించుకొని మొక్కుబడులు తీర్చుకొన్నారు.



పాదయాత్రపై ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం తగదు

● వైవీపాలెంలో ముద్రగడకు మద్దతుగా వంటా-వార్పు ● కంచాలు..గరిటెలతో మహిళల నిరసన ● బి.దొడ్డవరంలో కొవ్వొత్తుల ర్యాలీ



పి.గన్నవరంలో కంచాలు, గరిటెలతో మహిళల నిరసన



అంబాజీపేట సెంటర్‌లో కాపు నాయకుల నిరసన



మామిడికుదురులో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న కాపులు

పి.గన్నవరం రూరల్: కాపులకు రిజర్వేషన్ కల్పించి ఆకలిబాధలు తప్పించాలని కోరుతూ వినూత్నంగా యర్రంశెట్టివారిపాలెంలో మహిళలు, కాపునాయకులు కంచాలతో నిరసన వ్యక్తం చేశారు. వైవీపాలెం గ్రామస్థులు, మండల జేఏసీ అధ్యక్షుడు కొమ్మూరి మల్లిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత మహిళలు కంచాలు, గరిటెలతో నిరసన తెలిపారు. అనంతరం వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు, ప్రధాన రహదారి వద్దకు చేరుకున్నారు. అనంతరం కంచాలు, గరిటెలను మోగిస్తూ కాపు ఉద్యమనాయకుడు ముద్రగడ పద్మనాభంకు సంఘీభావం తెలిపారు. పాదయాత్రకు అనుమతినివ్వాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. అలాగే మహిళలు, కాపునాయకులు, యువత ప్రధాన రహదారిపై అన్నం కంచాలతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు. అలాగే వంటా-వార్పు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జేఏసీ మండలాధ్యక్షుడు కొమ్మూరి మల్లిబాబు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం కాపు ఉద్యమాన్ని నిర్వీర్యం చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నుతున్నారని ఆయన విమర్శించారు. పోలీసుల సహాయంతో ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అప్పన సురేష్‌నాయుడు, పెద్దిరెడ్డి రంగారావు, కొప్పుల సుబ్బారాయుడు, యర్రంశెట్టి తాతయ్యనాయుడు, సుంకర వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు, ఎస్.శ్రీనివాసరావు, ఎం.బాబి, ఎన్.పండు పాల్గొన్నారు.

అంబాజీపేట: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేపట్టే పాదయాత్రకు ప్రభుత్వం, పోలీసులు ఆంక్షలు పెట్టడం తగదని కాపు నేతలు అన్నారు. ముద్రగడ పాదయాత్రకు మద్దతుగా అంబాజీపేట సెంటర్‌లో కంచాలు వాయిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాపు నేతలు మాట్లాడుతూ ముద్రగడ శాంతియుతంగా చేపట్టే పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని కోరారు. పాదయాత్రకు వెళ్లే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. ముద్రగడపై కాపు మంత్రులు రకరకాల ప్రకటలను చేస్తున్నారని అన్నారు. అనంతరం ముద్రగడకు మద్దతుగా నినాదాలు చేశారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబుకు కాపులు తగిన గుణపాఠం చెబుతున్నారు. కార్యక్రమంలో మైపాల తాతాజీ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, అరిగెల సూరిబాబు, బండారు శ్రీను, అప్పన శ్రీను, మంచాల వెర్రబ్బాయి, సుదాత్తుల రాము, కుంపట్ల శ్రీనుబాబు, సుంకర నాయుడు, నల్లా మౌళి పాల్గొన్నారు.

మామిడికుదురు: కాపు రిజర్వేషన్ల కోసం పాదయాత్ర చేపట్టిన కాపు ఉద్యమనాయకుడు ముద్రగడ పద్మనాభంకు అనుమతినివ్వాలంటూ బి.దొడ్డవరంలో కొవ్వొత్తుల ర్యాలీని సోమవారం రాత్రి నిర్వహించారు. కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కాపులను బీసీల్లో చేరుస్తామని హామీనిచ్చి విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో పోతు కాశీ, కొమ్ముల జంగమయ్య, వర్ధినేని తులసీరామ్, వాకపల్లి వీరాస్వామి పాల్గొన్నారు.

● మినీ ఇంటర్వ్యూ



ముంపు ప్రాంతాల్లో పారిశుధ్య చర్యలు

బండారు సూరన్న, పంచాయతీ విస్తరణాధికారి, అయినవిల్లి

● ముంపు ప్రాంతాల్లో ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

వర్షాలకు ముంపునకు గురైన కాలనీల్లో నీటిని బయటకు తోడుట, దోమలమందు పిచికారీ చేస్తున్నాం.

● గ్రామాల్లో అంటువ్యాధులు ఏమైనా ప్రబలాయా?

ఎటువంటి అంటువ్యాధులు ప్రబలలేదు.

● 'వనం-మనం' ప్రగతి ఏమిటి?

వనం-మనంలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాల వద్ద, గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శులతో మొక్కలు పంపిణీ చేస్తున్నాం. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఇంటింటా మొక్కలు నాటుతున్నాం.

● దేవాలయాలకు మొక్కలు పంపిణీ చేస్తున్నారా?

హరితప్రసాదం కార్యక్రమం ద్వారా దేవాలయాలకు మొక్కలు పంపిణీ చేస్తున్నాం. దేవాలయాలకు 500మొక్కలు పంపిణీ జరిగింది.

● పారిశుధ్య నిర్వహణ ఎలాఉంది?

ఆరోగ్యసిబ్బంది, గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ జరుగుతుంది.

● అయినవిల్లి

మేకల కబేళాను తొలగించాలి

చింతనలంక గ్రామస్థులు

అయినవిల్లి: చింతనలంకలో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న మేకల కబేళాలను తొలగించాలని గ్రామస్థులు పేర్కొన్నారు. కబేళా తొలగించాలని అమలాపురం ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు నకళ్లను విలేఖరులకు అందజేశారు. గతంలో అధికారుల ఆదేశాలతో కబేళా మూసివేస్తారని చెప్పారని కాని ఇటీవల అదే ప్రాంతంలో మేకలకబేళా నిర్వహించడానికి శాశ్వత రేకుషెడ్డు నిర్మించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అధికారులు మేకల కబేళా తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

● సినిమా గైడ్

తాటిపాక:

శ్రీలక్ష్మి	ఫిదా
పద్మప్రియ	ఏజెంట్ భైరవ
వెంకటేశ్వర	వాసుకి
శ్రీనివాస	గౌతమ్‌నంద

అంబాజీపేట:

వీరభద్ర	దువ్వాడ జగన్నాథం

దాతల సాయంతోనే పాఠశాలల అభివృద్ధి

ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి



విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పి.గన్నవరం రూరల్: ప్రతి గ్రామంలో దాతలు, పూర్వవిద్యార్థుల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి పేర్కొన్నారు. పి.గన్నవరం మెయిన్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన స్కూలుబ్యాగులను విద్యార్థులకు పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. బడిరుణం తీర్చుకుందాం కార్యక్రమం ద్వారా ప్రతిగ్రామంలోని దాతలు పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని ఆయన అన్నారు. విద్యార్థులకు బ్యాగులు సమకూర్చిన అడ్డగళ్ల బాబూరావు కుమార్తెలను ఆయన అభినందించారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల ఆనందరావుకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సంసాని లక్ష్మీగౌరి, గ్రామసర్పంచ్ చుట్టుగుళ్ల షర్మిళ, ఎంపీటీసీ టి.నరసింహాదేవి, ఎంఈవో కె.హెలీనా, ముచ్చెర్ల సాయి, కట్టా అబ్బు, కొండా వెంకటేశ్వరరావు, కుంపట్ల లక్ష్మీభగవాన్, చీకట్ల అర్జునరావు, వాసంశెట్టి రమణ, పితాని రాంబాబు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలు గుర్తింపునిస్తాయి

అంబాజీపేట: 39ఏళ్ల పాటు విధులు నిర్వర్తించి రైతులకు సేవలందించిన సొసైటీ సీఈవో మేడిద వెంకటరాయుడు సేవలు అభినందనీయమని రాష్ట్ర సహకార యూనియన్ జిల్లా డైరక్టర్ గణపతి వీరరాఘవులు పేర్కొన్నారు. స్థానిక సొసైటీ కార్యాలయంలో సీఈవో ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరాయుడి సేవలను కొనియాడారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సహకార యూనియర్ విద్యాధికారి ఆదిమూలం వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి సీఈవో కుంపట్ల అయ్యప్పనాయుడు, ఉపాధ్యక్షుడు గుత్తుల సూర్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్ రవణం రాము, డైరెక్టర్లు నిమ్మకాయల వెంకటరెడ్డినాయుడు, యాగన పండు, మేడిద అయ్యవార్లు, పరసా సత్తిబాబు, కొర్లపాటి రామచంద్రరావు, మట్టపర్తి గోపాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

మామిడికుదురు: నగరం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేసి ఉద్యోగ విరమణ చేయనున్న కుడుపూడి రాజేంద్రప్రసాద్ అభినందన సభ నగరం పోలీస్‌స్టేషన్‌లో జరిగింది. కార్యక్రమంలో రాజోలు సీఐ క్రిష్టోఫర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కానిస్టేబుల్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసేవారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు జి.వెంకటేశ్వరరావు, ఎస్.లక్ష్మణరావు, హెడ్ కానిస్టేబుళ్లు పి.వెంకటేశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తట్టు..రుబెల్లా లేని సమాజానికి కృషి

మామిడికుదురు: తట్టు, రుబెల్లా వ్యాధులు లేని సమాజానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని జడ్పీటీసీ సభ్యుడు విత్తనాల మాణిక్యాలరావు పేర్కొన్నారు. ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని సోమవారం ఆయన లూటుకుర్రు పీహెచ్‌సీలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9నెలల నుంచి 15ఏళ్లలోపు వారందరికీ ఈ వ్యాక్సిన్ వేయించేలా ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్లు మద్దాల కృష్ణమూర్తి, సూదా బాబ్జీ, సర్పంచ్ కశిరెడ్డి అంజిబాబు, కమిటీ మెంబర్ కొల్లాబత్తుల వెంకటరమణ, పీహెచ్‌సీ వైద్యాధికారి నల్లి నితేష్‌కుమార్, సీహెచ్‌వో సౌదామణి, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్‌గా శివరామకృష్ణ

పి.గన్నవరం రూరల్: బీసీ సంక్షేమసంఘం అభివృద్ధికి బీసీలంతా కృషిచేయాలని బీసీ సంక్షేమసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపర్తి సూర్యచంద్రరావు పేర్కొన్నారు. పి.గన్నవరంలో మంగళవారం బీసీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.గన్నవరం నియోజకవర్గ బీసీ సంక్షేమసంఘం కన్వీనర్‌గా మొండెపులంక గ్రామానికి చెందిన కడలి శివరామకృష్ణప్రసాద్‌ను నియమిస్తున్నట్టు ప్రకటించారు. అనంతరం శివరామకృష్ణను సంఘసభ్యులు అభినందించారు. కార్యక్రమంలో యాండ్ర శ్రీనివాస్, వాసంశెట్టి కుమార్, కుడుపూడి చిన్నా, కడలి స్వామి, కడలి శ్రీనివాస్, యాండ్ర దొరబాబు పాల్గొన్నారు.

పి.గన్నవరం హైస్కూలు హెచ్‌ఎంగా దామోదర్

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎంగా మాజీ ఎంఈవో కొక్కిరి దామోదరం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ముంగండ, ముంజవరంకొట్టు పాఠశాలలో హెచ్‌ఎంగా, మూడు సంవత్సరాలు అదనపు బాధ్యతలుగా ఎంఈవోగా బాధ్యతలు నిర్వహించారు. దామోదరానికి పి.గన్నవరం హైస్కూలు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

టెంట్‌హౌస్ అండ్ లైటింగ్ నూతన కార్యవర్గం ఎన్నిక

పి.గన్నవరం రూరల్: పి.గన్నవరం మండలం టెంట్‌హౌస్ అండ్ లైటింగ్ అసోసియేషన్ సమావేశం కె.ముంజవరం శివారు కఠారిలంకలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. నూతన అధ్యక్షుడిగా అడబాల రామకృష్ణ, కార్యదర్శిగా బండారు శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా కుసుమ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా గిడుగు చంటి, మరికొంతమంది సభ్యులను నూతనంగా ఎన్నుకున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు కమిటీసభ్యులు అభినందనలు తెలిపారు.





బంపర్ ఆఫర్



‘ఇంటింటికీ గ్యాస్’కు పెరుగుతున్న డిమాండ్... తొలి 10వేల కనెక్షన్లకు డిపాజిట్ లేదు... మూడు నెలలు ఉచితంగా గ్యాస్ సరఫరా

కార్పొరేషన్: స్మార్ట్ సిటీ మిషన్‌లో భాగంగా కాకినాడ నగరంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన పైప్ లైన్ ద్వారా ఇంటింటికి గ్యాస్ సరఫరాకు ప్రజల్లో డిమాండ్ పెరుగుతోంది. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ సంస్థ, కాకినాడ స్మార్ట్ సిటీ సంయుక్త భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. రూ.5 వేలు డిపాజిట్‌కు గాను తొలుత రూ.వెయ్యి చెల్లించి మిగిలిన మొత్తం వాయిదాలలో చెల్లించేలా ప్రతిపాదించారు. అయితే ఇంటింటికీ గ్యాస్ ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఏకే దాస్ తొలి 10 వేల కనెక్షన్ల వరకు డిపాజిట్ లేకుండా అందించేందుకు, మూడు నెలలు గ్యాస్ ఉచితంగా ఇచ్చేందుకు ప్రకటించారు. దీంతో ఇంటింటికీ గ్యాస్ సరఫరా కనెక్షన్ల బుకింగ్ పట్ల ప్రజలు ఆసక్తి చూపారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో సంస్థ స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి కనెక్షన్ల కోసం దరఖాస్తులు స్వీకరించారు. దీంతో అనూహ్యంగా బుకింగ్ డిమాండ్ పెరిగి 6 వేల దరఖాస్తులు అందాయి. 10 వేల కనెక్షన్ల లక్ష్యం చేరుకునే దిశగా బిల్లు కలెక్టర్లు, సంస్థ సిబ్బంది వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా ‘ఆంధ్రజ్యోతి’తో మాట్లాడుతూ పైప్‌లైన్ ద్వారా గ్యాస్ కనెక్షన్ సురక్షితమైనదని, భద్రతతో కూడుకున్నదని తెలిపారు. పర్యావరణపరంగా హానికరం కానిదన్నారు. అలాగే నెలవారీ గ్యాస్ ఖర్చు కూడా ప్రస్తుత గ్యాస్ ఖర్చు కంటే తక్కువ అవతుందన్నారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అలీంబాషా కోరారు.

క్రీడా కోర్టుల నిర్మాణానికి రంగం సిద్ధం



అభివృద్ధికి నోచుకోనున్న కొత్తపల్లి ఉన్నత పాఠశాల క్రీడా మైదానం

కొత్తపల్లి: ఉప్పాడ కొత్తపల్లి వీర్రాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో రూ.5 లక్షల వ్యయంతో క్రీడా కోర్టుల నిర్మాణానికి రంగం సిద్ధమయింది. సుమారు 1400 మంది విద్యార్థులున్న ఈ ఉన్నత పాఠశాలకు విశాలమైన క్రీడా మైదానం ఉంది. వర్షం వస్తే మైదానమంతా నీటితో నిండి బురదగా మారుతుంది. దీంతో వ్యాయామ విద్య నేర్పాలన్నా వీలులేకపోతోంది. ఈ విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. విశాలమైన క్రీడా మైదానం కలిగిన ఈ ఉన్నత పాఠశాలకు మూడు క్రీడా కోర్టులను నిర్మించేందుకు పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీనిలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ కోర్టులను నిర్మించేందుకు చర్యలు చేపట్టారు. ఈ మూడు కోర్టులను నిర్మించేందుకు అవసరమైన మెటీరియల్‌ను మైదానానికి తరలించారు. ఇటీవల కురిసిన వర్షాలకు క్రీడా ప్రాంగణం బురదమయంగా మారడంతో పనులు ఆలస్యమయ్యాయని త్వరలో నిర్మాణం ప్రారంభించనున్నట్టు వైస్ ఎంపీపీ అనిశెట్టి సత్యానందరెడ్డి చెప్పారు. మండలంలో ఉన్నత పాఠశాలకు కూడా ఎమ్మెల్యే అనుమతితో కోర్టులు మంజూరుచేస్తామని ఎంపీడీవో పాటంశెట్టి నారాయణమూర్తి చెప్పారు.



పిఠాపురంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న రాజు

21న ‘చలో కలెక్టరేట్’

రజకవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు

పిఠాపురం: డిమాండ్ల సాధన కోసం ఈ నెల 21వ తేదీ వరకు రజకవృత్తిదారులు నిర్వహించే ఆందోళనా కార్యక్రమాలను విజయవంతం చేయాలని రజకవృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కోనేటి రాజు కోరారు. పిఠాపురం పట్టణంలోని నండూరి ప్రసాదరావు భవనంలో మంగళవారం కొజ్జవరపు నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రజకుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని, 50 ఏళ్లు నిండిన ప్రతీ రజకవృత్తిదారుడికి రూ.2 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్లు పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 21వ తేదీన నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి రజకులంతా తరలిరావాలని కోరారు. సమావేశంలో సంఘ కార్యదర్శి పెదపూడి చంటిబాబు, జి.రమణ, వెదురుపాక రాజు, ఎస్.శ్రీను, కె.రామకృష్ణ, నూకరాజు, శ్రీను, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎండలతో జనం బెంబేలు


కరప: కొద్ది రోజులుగా కాస్తున్న ఎండలకు జనం బెంబేలెత్తిపోతున్నారు.



ఎండ నుంచి రక్షణగా దుప్పటి కప్పుకుని తొట్టి ఆటోలో ప్రయాణిస్తున్న మహిళలు

ఎండాకాలం ముగిసి వానలు పడినా వాతావరణం మాత్రం చల్లబడలేదు. భానుడి భగభగలతో జనం విలవిల్లాడుతున్నారు. వేసవికాలాన్ని మించి కాస్తున్న ఎండలకు ఇళ్లల్లోంచి బయటకు రావడానికి జనం భయపడుతున్నారు. పెరిగిన ఉష్ణోగ్రతలతో పాటు ఉక్కబోత వాతావరణం మరింత ఇబ్బంది పెడుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సూర్యుడి ఉగ్రరూపంతో మళ్లల్లో నీరు ఇంకిపోయి వరినాట్లు ఒడలి పోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. మరోపక్క పెరిగిన ఉష్ణోగ్రతలతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని ఆ శాఖ అధికారులు చెప్తున్నారు. డిమాండ్‌కు సరిపడ సప్లై లేక గ్రామాల్లో విద్యుత్ అనధికార కోతలు విధిస్తున్నారు.

కనకమహాలక్ష్మికి కారుణ్య నియామకం



కార్పొరేషన్: నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో శానిటరీ వర్కర్‌గా పని చేస్తూ ఇటీవల మరణించిన మంగళగిరి గణేష్ కుమార్తె కనకమహాలక్ష్మికి కమిషనర్ ఎస్.అలీంబాషా ఆదేశాల మేరకు కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగం ఇచ్చారు. మంగళవారం ఆమెకు ఉత్తర్వును అదనపు కమిషనర్ వై.శ్రీనివాసరావు, హెల్తాఫీసర్ ఐ.ప్రభాకర్ అందజేశారు. ప్రజారోగ్య విభాగంలో ఆయాగా విధులకు అనుమతించారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ డీవీవీ సుబ్రహ్మణ్యం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

వలసపాకల (ప్రతాప్‌నగర్): కాకినాడ రూరల్ మండలం తూరంగికి చెందిన పలువురు వైసీపీ నాయకులు మంగళవారం టీడీపీలో చేరారు. టీడీపీ తూరంగి గ్రామ కమిటీ అధ్యక్షుడు కర్రి గణపతిరెడ్డి ఆధ్వర్యంలో తూరంగి మహాలక్ష్మినగర్‌కు చెందిన కాకి శ్రీను, వెంకటలక్ష్మి, నాగమణి, సత్యవతి, కె.కాంత, వెంకటలక్ష్మి, నాగవేణి, సత్యవతి, రాము టీడీపీలో చేరారు. వారికి టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్తిబాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూరంగిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో రూ.2 కోట్ల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణతో గ్రామంలో సీసీ రోడ్లు నూరు శాతం పూర్తవుతాయన్నారు. గ్రామంలో ప్రధానంగా ఉన్నటువంటి నీటి సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి పనులను చూసి పలువురు టీడీపీలో చేరుతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు వీరన్న, ఫణి, ప్రకాష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్‌ కార్యాలయాన్ని పరిశీలించిన స్పెషల్‌ కలెక్టర్‌



ప్రత్తిపాడు: మండల పరిషత్‌ కార్యాలయాన్ని మంగళవారం స్పెషల్‌ కలెక్టర్‌ ఓ.ఆనంద్‌బాబు పరిశీలించారు. మండలంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌లు, పారంపాండ్స్‌ వంటి నిర్మాణాలపై ఆయన సమీక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వి.రామకృష్ణ, ఉపాధి హామీ పథకం అధికారులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న కాపు సంఘం నేతలు



కత్తిపూడిలో కంచాలు మోగిస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఆందోళనలు



కోడూరులో కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న కాపులు

ప్రత్తిపాడు: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకున్నందుకు కు నిరసనగా మంగళవారం ధర్మవరంలో కాపులు నిరసన తెలిపారు. తాపీమేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో కాపు యువత, ముద్రగడ అభిమానులు ధర్మవరం సత్తెమ్మతల్లి గుడి వద్ద వినూత్నరీతిలో నిరసన చేపట్టారు. ఆందోళనలో ధర్మవరం కాపు జేఏసీ నాయకులు జువ్వల చినబాబు, పుణ్యమంతుల కామరాజు, సానా నూకరాజునాయుడు, తాపీ మేస్త్రీల సంఘం నాయకులు గంగారావు, రాయి వెంకటరమణ, కర్రి శ్రీనివాస్‌, చింతల లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

ఏలేశ్వరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం చేస్తున్న ఉద్యమానికి మద్దతుగా మంగళవారం రాత్రి ఏలేశ్వరంలో కాపులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు సంక్షేమ సంఘం మండల నాయకులు గోపు వెంకట్రావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో బాలాజీచౌక్‌ సెంటర్‌ నుంచి పాతబస్టాండ్‌ సెంటర్‌, మార్కెట్‌వీధి, పోలీస్‌స్టేషన్‌ మీదుగా తిరిగి బాలాజీచౌక్‌ సెంటర్‌ వరకు ప్రధాన వీధుల గుండా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గోపు శ్రీనివాసరావు, బత్తుల గోపి, కానూరి భద్రం, వీరంరెడ్డి దొరబాబు, కొల్లూరి సత్తిబాబు, చిక్కాల లక్ష్మణరావు, కామన నాగ, పిడుగు క్రాంతికుమార్‌, ఉగ్గిన రమణ తదితర కాపు సంఘాల నేతలు పాల్గొన్నారు.

శంఖవరంలో: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభంనకు మద్దతుగా కత్తిపూడిలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ ఆవరణలో పలువురు నేతలు కంచాలు మోగిస్తూ నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న అన్నవరం పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని విడిచిపెట్టారు. జిల్లాలో నిబంధనలు ఉన్నందున ఆందోళనలు చేయవద్దని అన్నవరం ఎస్సై పార్థసారధి తెలిపారు. కార్యక్రమంలో గౌతు సుబ్రహ్మణ్యం, గౌతు అర్జిబాబు, గౌతు దొరబాబు, కరణం సుబ్రహ్మణ్యం, గౌతు వాసు, రావూరి వెంకటేశ్వరరావు, జీలకర్ర లక్ష్మణ్‌, గాబు కృష్ణ, జీలకర్ర త్రిమూర్తులు, జీలకర్ర విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

రౌతులపూడిలో: కాపులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని మండల కాపు యువత మండల అధ్యక్షుడు కూరగాయల వెంకటరమణ అన్నారు. కోడూరు గ్రామంలో కాపులంతా కంచాలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంటి శ్రీను, పడాల కృష్ణమూర్తి, లంక సూరిబాబు, యిజ్జపు లింగా, ఇ.రాములు, పడాల బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో వైసీపీ నేతలను కలిసి వివరాలు వెల్లడిస్తున్న వైస్‌ ఎంపీపీ బాబ్జి

తెలుగుదేశం పార్టీకి వైస్‌ ఎంపీపీ రాజీనామా

వైసీపీలోకి చేరుతున్నట్లు సమావేశంలో వెల్లడి

ఏలేశ్వరం: మండలంలోని టీడీపీలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాల మధ్య వ్యక్తిగత కారణాలతో తాను టీడీపీని వీడుతున్నట్లు మండల ప్రజా పరిషత్‌ ఉపాధ్యక్షుడు కొవ్వుల బాబ్జి తెలిపారు. మంగళవారం జరిగిన సమావేశంలో వైస్‌ ఎంపీపీ బాబ్జి మాట్లాడుతూ 2001లో తెలుగుదేశం పార్టీలో చేరిన తాను క్రియాశీలక నాయకుడిగా వ్యవహరించానన్నారు. మాజీ ఎమ్మెల్యే దివంగత పర్వత చిట్టిబాబు మరణంతో నియోజకవర్గంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు, మార్పుల మధ్య టీడీపీలో తనకు గుర్తింపు లభించడం లేదన్నారు. దీంతో తాను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నానన్నారు. ప్రజల అభివృద్ధి, సంక్షేమం వైసీపీతోనే సాధ్యపడుతుందని గుర్తించి ఆపార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్‌ పర్వత పూర్ణచంద్రప్రసాద్‌ నేతృత్వంలో ఈనెల 3న వైసీపీలోకి చేరుతున్నట్లు బాబ్జి తెలిపారు. సమావేశంలో ఆయన వెంట అలమండ చలమ్మయ్య, శిడగం వెంకటేశ్వరరావు, సామంతుల సూర్యకుమార్‌, కాశెపు నూకపతిరావు, వాగు బలరాం, ఇజ్జనగిరి శివప్రసాద్‌, తొండారపు రాంబాబు తదితర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వరుపుల

ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు

సమర్థవంతంగా పనిచేయాలి

ప్రత్తిపాడు: ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు కోరారు. మండల పరిషత్‌ కార్యాలయంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారంపై అధికారులు అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ముఖ్యంగా వెలుగు పథకంలో భాగంగా డ్వాక్రా సంఘాలకు రుణాల మంజూరు వ్యవహారం, ఆర్‌డబ్ల్యుఎస్‌ శాఖ పనితీరుపై ఎమ్మెల్యే సమావేశంలో అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎంపీపీ బత్తుల లోవకుమారి మండలంలో ప్రభుత్వాధికారుల సమావేశంలో మండలాభివృద్ధికి సహకరించాలని కోరారు. స్పెషల్‌ కలెక్టర్‌ ఆనంద్‌, ఏఎంసీ చైర్మన్‌ కొమ్ముల కన్నబాబు, సర్పంచ్‌ యాళ్ల విశ్వేశ్వరరావు, తహసీల్దార్‌ నాగమల్లేశ్వరరావు పాల్గొనగా ఈసమావేశంలో యుజేపురం ఎంపీటీసీ వట్టికూళ్ల కృష్ణసత్యనారాయణ, మండల కో ఆప్షన్‌ సభ్యుడు దలే చిట్టిబాబు, యుజేపురం, పెదశంకర్లపూడి గ్రామాల్లో నెలకొన్న విద్యుత్‌ సమస్యలు, వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లుల సమస్యలు సమావేశం దృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎంపీడీవో వి.రామకృష్ణ, ఏవో ఏవి రాజేష్‌, ఏపీవో కొండలరావు తదితర అధికారులు శాఖల వారీ అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు.



విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేస్తున్న టీడీపీ మున్సిపల్‌ కౌన్సిలర్‌, లయన్స్‌ క్లబ్‌ ప్రతినిధులు

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

ఏలేశ్వరం: మొక్కల పెంపకంతోనే పర్యావరణానికి రక్షణ లభిస్తుందని టీడీపీ మున్సిపల్‌ కౌన్సిలర్‌ మాది నారాయణస్వామి, లయన్స్‌ క్లబ్‌ మాజీ అధ్యక్షుడు బదిరెడ్డి సతీష్‌ గోవింద్‌బాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని దిబ్బలపాలెం నాగార్జున విద్యా సంస్థల ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణ కోరుతూ ర్యాలీ, అవగాహన సదస్సు, మొక్కల పంపిణీ వంటివి నిర్వహించారు. స్కూల్‌ ప్రిన్సిపాల్‌ నడిమింటి సత్యప్రసాద్‌ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి నారాయణస్వామి, గోవిందబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్‌ జోనల్‌, మండల ప్రతినిధులు చౌదరి రాంబాబు, ఒబ్బిణ్ణి రామకృష్ణ, సామంతుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, జూనియర్‌ కళాశాల విద్యార్థులు

ఖాళీ లెక్చరర్ల పోస్టులు భర్తీ చేయాలని విద్యార్థుల ఆందోళన

ఏలేశ్వరం: ఖాళీగా ఉన్న లెక్చరర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్‌ కళాశాల విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఎస్‌ఎఫ్‌ఐ పెద్దాపురం డివిజన్‌ అధ్యక్షుడు ఆర్‌.ఈశ్వరరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు డి.నూకరత్నం, ఎం.సూరిబాబు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పట్టణంలో ప్రదర్శన చేపట్టారు. నాలుగురోడ్ల జంక్షన్‌లో మానవహారం అనంతరం బాలాజీ చౌక్‌ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. పాఠాలు బోధించే వారు లేక ఇటీవల యూనిట్‌ పరీక్షలు రాయలేని పరిస్థితి ఎదురైందన్నారు. కార్యక్రమంలో వైశాఖి, బి.సాగర్‌, కె.రమేష్‌, డి.సాయికుమార్‌, అనిల్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

ఏలేశ్వరం: 108 అంబులెన్స్‌లో ఒక మహిళ పండంటి బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మర్రివీడు గ్రామంలో చోటుచేసుకుంది. కంబాలపాలెం గ్రామానికి చెందిన కె.శాంతికి మంగళవారం పురిటి నొప్పులు మొదలయ్యాయి. దీంతో కుటుంబీకుల సమాచారంతో 108 సిబ్బంది ఆమెను ఏలేశ్వరం ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మర్రివీడు గ్రామం వద్దకు వచ్చేసరికి నొప్పులు అధికం కావడంతో 108 ఈఎంటీ ఎన్‌.ప్రసాద్‌, పైలెట్‌ సిహెచ్‌ బాలరాజు చికిత్సలు అం దించి ప్రసవం జరిపించారు. తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నారని మెరుగైన వైద్యం నిమిత్తం ప్రభుత్వాస్పత్రిలో చేర్చామని 108 సిబ్బంది తెలిపారు.

● సినిమా గైడ్‌

ఏలేశ్వరం:	
వెంకటసూర్య	ఫిదా
జయశ్రీ	గౌతమ్‌నంద
కత్తిపూడి:	
సత్యనారాయణ	గౌతమ్‌ నందా
రౌతులపూడి:	
శ్రీమహాలక్ష్మి	గురు

ఉపాధికూలీల వేతన బకాయిలను తక్షణం చెల్లించాలి

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో ఉన్న ఉపాధి కూలీలకు చెల్లించిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఉపాధికూలీల సంఘం డిమాండు చేసింది. రెండు నెలల నుంచి వేతనాలు అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కూలీల ఆకలిబాధలు తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. బ్యాంకుల చుట్టూ తిరగలేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు సరిగా పట్టించుకోకపోవడంపై పలు విమర్శలకు దారితీస్తున్నాయన్నారు. పాతపద్ధతిలోనే పోస్టాఫీసుల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. కొంతమంది కూలీలకు వేతనాలు ఉపాధి ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచే వేతనాలు అందలేదని, క్షేత్రస్థాయి అధికారులు తక్షణమే సాంకేతిక సమస్యలను పరిష్కరించి వేతనాలు అందేలా చూడాలని ఉపాధి కూలీల సంఘ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.

వేణుగోపాలస్వామి ఆలయంలో 11న వ్రతాలు

పిఠాపురం: స్థానిక రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా 11వ తేదిన సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 9.30 గంటలకు స్వామి అమ్మవార్లకు విశేష సహస్రనామ పూజ అనంతరం వ్రతాలు ప్రారంభమవుతాయని ఆలయ ఈవో సీహెచ్‌వీ రమణమూర్తి, అర్చకుడు విజయజనార్దనాచార్యులు తెలిపారు. పూజలో పాల్గొనే మహిళలు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.





పిఠాపురం జగ్గయ్యచెరువు కాలనీలో కంచాలు కొడుతూ కాపుల నిరసన



గొల్లప్రోలులో రోడ్లు ఊడుస్తూ నిరసన తెలుపుతున్న కాపులు



పిఠాపురం మండలం గోకివాడలో కాపుల కొవ్వొత్తుల ప్రదర్శన

కంచాలు మోగిస్తూ కాపుల నిరసన

పిఠాపురం: స్థానిక జగ్గయ్యచెరువు కాలనీలో కాపు ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కాపు జేఏసీ నాయకులు కంచాలు కొడుతూ నిరసన తెలిపారు. కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకోవడంపై వారు నిరసన వ్యక్తం చేశారు. ఉద్యమాన్ని పోలీసుల సహాయంతో అణిచివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ముద్రగడ గురువారం నుంచి చేపట్టనున్న పాదయాత్రలో తామంతా పాల్గొంటామని ప్రకటించారు. ఆందోళనలో కాపు జేఏసీ నేతలు గుండా వెంకటరమణ, తలిశెట్టి వెంకటేశ్వరరావు, గండేపల్లి బాబీ, బాలిపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఊడుస్తూ కాపుల నిరసన

గొల్లప్రోలు: కాపులను బీసీల్లో చేర్చాలనే డిమాండ్‌తో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడాన్ని నిరసిస్తూ గొల్లప్రోలు పట్టణంలో కాపులు కరణంగారితోటలో చీపుర్లు పట్టి రోడ్లు ఊడ్చి నిరసన తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ఉన్నా దాని కాలరాస్తున్నారని విమర్శించారు. ఆందోళనలో కాపు నాయకులు దాసం లోవబాబు, కీర్తి వెంకటరమణ, తొగరు నానాజీ, రామకృష్ణ, మొగలి అప్పన్న, కామేశ్వరరావు, దాసం చంటి తదితరులు పాల్గొన్నారు.

పిఠాపురం మండలంలో

పిఠాపురం రూరల్: మండలంలోని గ్రామాల్లో కాపుల ఆందోళనలు కొనసాగాయి. గోకివాడ గ్రామంలో కాపు యువకులు, నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను ప్రభుత్వం అడ్డుకోవడంపై నిరసన తెలిపారు.

చేబ్రోలు, దుర్గాడల్లో కాపుల ఆందోళన



గొల్లప్రోలు మండలం దుర్గాడలో కాపుల అర్ధ ప్రదర్శన

గొల్లప్రోలు రూరల్లో..

మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం పాదయాత్రను అడ్డుకునేందుకు రాష్ట్రప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిరసిస్తూ గొల్లప్రోలు మండలం దుర్గాడ, చేబ్రోలు గ్రామాల్లో కాపులు మంగళవారం రాత్రి ఆందోళనలు నిర్వహించారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తామన్న ముద్రగడకు అనుమతి ఇవ్వకుండా పోలీసులతో అణిచేందుకు ప్రయత్నిస్తున్న తీరుపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.



కొండెవరంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కాపు నాయకులు, మహిళలు

చేబ్రోలులో కాగడాలతో ప్రదర్శన జరిపారు. కాపు యువకులు, నాయకులు ఈబీసీ కాలనీలో వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. దుర్గాడ గ్రామంలో కాపు యువకులు అర్ధనగ్న ప్రదర్శన జరిపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కొండెవరంలో కొవ్వొత్తులతో ర్యాలీ

కొత్తపల్లి: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం ఈనెల 3న తలపెట్టిన అమరావతి పాదయాత్రకు మద్దతుగా మండలంలోని కొండెవరం, పొన్నాడ శివారు రావివారిపోడు గ్రామాల్లో మంగళవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కొండెవరానికి చెందిన కాపునేత పీఏసీఎస్ ఉపాధ్యక్షులు గాది వీరభద్రరరావు ఆధ్వర్యంలో పలు కాపు యువకులు, మహిళలు కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. అలాగే రావివారిపోడులో కాపునాయకులు జ్యోతుల బాబులు ఆధ్వర్యంలో కాపు నాయకులు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ వెంటే తాము అమరావతి పాదయాత్రలో పాల్గొంటామని వారు స్పష్టంచేశారు. కొవ్వొతుతల ప్రదర్శనలో కొండెవరం కాపు నాయకులు మారిశెట్టి శ్రీను, మేడిశెట్టి శ్రీరాములు, ఇంటి తాతబ్బాయి, గాది గంగబాబు, ఆనాల సుదర్శన్, రావివారిపోడు కాపు నాయకులు రావి నూకరాజు, బావిశెట్టి నారాయణస్వామి తదితర కాపునాయకులు పాల్గొన్నారు.

నరసింగపురంలో తిలక్ వర్ధంతి

పిఠాపురం రూరల్: మండలంలోని నరసింగపురం మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో లోకమాన్య బాలగంగాధర్ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. తిలక్ చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తిలక్ జీవితచరిత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సీహెచ్‌వీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తిలక్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

● సినిమా గైడ్

పిఠాపురం:

పూర్ణా	ఏజెంటు భైరవ
అన్నపూర్ణ	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర	--
శివదుర్గ	రెండు రెళ్లు ఆరు
శ్రీసత్యా	నిన్ను కోరి

పారిశుధ్య నిర్వహణ మెరుగుపడకుంటే చర్యలు

వార్డు పర్యటనల్లో ఎమ్మెల్యే వర్మ




పట్టణంలోని వార్డుల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: పట్టణంలో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడాలని లేకుంటే చర్యలు తప్పవని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ హెచ్చరించారు. స్థానిక 9, 10, 11 వార్డుల్లో మంగళవారం ఆయన పర్యటించారు. పలు ప్రాంతాల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉండడాన్ని గుర్తించారు. అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం కాలువల్లో పూడికలు తొలగించాలని ఆదేశించారు. ఎక్కడా పారిశుధ్యంపై ఫిర్యాదులు ఉండకూడదని స్పష్టం చేశారు. కల్వర్టులకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు నిర్వహించాలని సూచించారు. అందుకు అవసరమయితే నామినేషన్‌పై పనులు అప్పగించాలని ఆదేశించారు. పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్లు విషయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండకూడదని తెలిపారు. ఇందునిమిత్తం వార్డుల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో పర్యటిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట మునిసిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, గుడా డైరెక్టరు పిల్లి రవికుమార్, వైస్ ఛైర్మన్ పిల్లి చిన్నా, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, కొరుప్రోలు శ్రీను, దేవరపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

పాదగయలో 11న సామూహిక వరలక్ష్మి వ్రతాలు

పిఠాపురం: పట్టణంలోని పాదగయ క్షేత్రంలో ఈ నెల11వ తేదిన సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించాలని కుక్కుటేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్తలమండలి సమావేశం నిర్ణయించింది. పాదగయలో మంగళవారం ఛైర్మన్ కొండేపూడి సూర్యప్రకాష్ అధ్యక్షతన ట్రస్ట్‌బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శ్రావణమాసంలో ఏటా నిర్వహించే వ్రతాల విషయంపై చర్చ జరిగింది. భక్తులందరికి అనువుగా ఉండే విధంగా మూడో శుక్రవారం 11న వ్రతాలు నిర్వహించాలని తీర్మానించారు. ప్రతీ సంవత్సరం రెండువేల మందికి పైగా భక్తులు వ్రతాలు ఆచరించేందుకు వస్తున్నందున ఆ మేరకు ఏర్పాట్లు చేయాలని సమావేశం సూచించింది. భక్తులకు పూజా ఏర్పాట్లు, అన్నప్రసాద పంపిణీ తదితరాలపై చర్చించారు. సమావేశంలో ఆలయ కార్య నిర్వహణాధికారి చందక ధారబాబు, ధర్మకర్తలమండలి సభ్యులు దంగేటి దొరయ్య, ఓగేటి మురళీ, సూరవరపు సుబ్బారావు, కస్తూరి అప్పారావు, బండే రాఘవ, కోట శ్రీరామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ వడ్డి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం



ధర్మకర్తల మండలి సమావేశం

ప్రతి చిన్నారికి మీజిల్స్-రూబెల్లా వ్యాక్సినేషన్ తప్పనిసరి

● ఎమ్మెల్యే వర్మ



రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వర్మ

పిఠాపురం: ప్రతీ చిన్నారి మీజిల్స్ రూబెల్లా వ్యాక్సినేషన్ చేయించుకోవాలని పిఠాపురం ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ అన్నారు. ఈ విషయంలో అందరికి మరింత అవగాహన కల్పించాలని సూచించారు. పిఠాపురం పట్టణంలోని రాజీవ్ గాంధీ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో మీజిల్స్-రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులు రాకుండా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. 15 సంవత్సరాల లోపు చిన్నారులందరికి ఉచితంగా ఈ టీకాలు వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ కరణం చిన్నారావు, టీడీపీ పట్టణశాఖ అధ్యక్షుడు రెడ్డెం భాస్కరరావు, కమిషనరు ఎమ్.రామ్మోహన్, ప్రభుత్వాసుపత్రి ప్రదాన వైద్యాధికారి డాక్టర్ విజయశేఖర్, హెచ్‌డీఏస్ సభ్యుడు గుత్తుర్తి విజయేంద్ర, కౌన్సిలరు వేణుం సురేష్, హెచ్‌ఎమ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛ పక్షోత్సవాలు ప్రారంభం

రామచంద్రపురం: స్థానిక డా వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయంకు చెందిన ఎస్‌కేపీపీ ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా స్వచ్ఛ పక్షోత్స వాలను ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎం సత్తిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీడీ అసోసియేషన్ అధ్యక్షుడు జె.రఘురామ్ విచ్చేసి పక్షోత్సవ ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ పి.విజయలక్ష్మి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

● మినీ ఇంటర్వ్యూ



పశువులకు గొంతువాపు నివారణ టీకాలు

ఎం.కృష్ణార్జునరావు
మండల పశువైద్యాధికారి

● మండలంలో ఎన్ని పశువులకు వ్యాక్సిన్‌లు వేశారు?

మండంలంలో ఇప్పటి వరకూ 7వేల పశువులకు దొమ్మ, గొంతువాపు వ్యాధి నివారణ టీకాలు వేశాము.

● ఎన్ని పశువులకు వేయాలని లక్ష్యం?

మండలంలోని కోటిపల్లి, కె.గంగవరం, పేకేరు, పామర్రు ఆసుపత్రుల పరిధిలో 8500 పశువులకు వేయాలనేది లక్ష్యం

● మిగిలిన పశువులకు ఎప్పటిలోగా వేస్తారు?

ఆగష్టు 15లోగా లక్ష్యం పూర్తి చేస్తాము.

● కె.గంగవరం

నేడు గంగవరంలో మెగా మెడికల్ క్యాంపు

కె.గంగవరం: కె.గంగవరంలోని దీవెన గ్రైడ్స్‌లో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఫాస్టర్ సలాది జకారియా తెలిపారు. శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈఅవకాశాన్ని గంగవరం పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

అందరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి

రాజమహేంద్రవరం అర్బన్: అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు వచ్చేలా ప్రయత్నిస్తానన్నారు. మంగళవారం తన కార్యాలయంలో పింఛను దారులు, ఇళ్లు, కేంద్ర ప్రభుత్వ పథకం ఎన్ఎఫ్‌బీసీ పథకం లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చే సి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. వారితో ముఖాముఖి మాట్లాడుతూ ప్రధానిమోదీ పథకాలను పేద లు అందరికీ అందేలా తెలియజేయాలని కోరారు.

● సినిమా గైడ్

రామచంద్రపురం	
అన్నపూర్ణ	వాసుకి
రాజగోపాల్	పటేల్ సర్
కిషోర్	
సూర్య స్క్రీన్-1	గౌతమ్‌నంద
సూర్య స్క్రీన్-2	ఏజెంట్‌భైరవ
ద్రాక్షారామ	
శివరంజని	వాసుకి
శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
సూర్య	డీజే

ఆరోగ్యకర సమాజమే ప్రభుత్వాల లక్ష్యం: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు

రామచంద్రపురం: ఆరోగ్యవంతమైన సమాజం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషిచేస్తున్నాయని ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు అన్నారు. మంగళవారం మీజిల్స్, రుబెల్లా వాక్సిన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే త్రిమూర్తులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ధేశించిన వయస్సుగల ప్రతీ పిల్లవాడికి ఈ వాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. వారిలో వచ్చే ఎన్నో రోగాలను రానీయకుండా ఈవ్యాక్సిన్ కాపాడుతుందన్నారు. ప్రభుత్వం ఆసుపత్రులలో సైతం కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఈప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేద, బడుగు, బలహీనవర్గాల ఆరోగ్య పరిరక్షణకు అనేక పథకాలను అమలుచేస్తున్నారన్నారు. వాటన్నింటినీ సద్వినియోగంచేసుకొని ఆగ్యోవంతమైన సమాజ ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలని ్నంటిలోను పిల్లలకు డా. కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ గరిగిపాటి సూర్యనారాయణమూర్తి, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు నందుల రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మోడరన్ అధినేత జివి రావు, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పెమ్మనబోయిన సత్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్ ప్రవీన్, ఇన్‌ఛార్జి కమిషనర్ జి రాధాకృష్ణ, వార్డు కౌన్సిలర్ హెచ్ఎం సులేహ, పత్తిగుళ్ళ లక్ష్మీశైలజాప్రసాద్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.సూర్యనారాయణ, ఇన్‌చార్జి హెచ్ఎం ముమ్మిడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శశిమహిత నవోదయకు ఎంపిక



విద్యార్థినిని అభినందిస్తున్న ఎంఈవో

రామచంద్రపురం: పెద్దాపురం నవోదయ విద్యాలయం 9వ తరగతి ప్రవేశ పరీక్షలో భాష్యం విద్యార్థిని కాకరపల్లి శశిమహిత ఎంపికైనట్లు నవోదయ కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు సత్తినేటి వెంకటరమణ తెలిపారు. 6వ తరగతి ప్రవేశానికి కూడా రాగం సత్యానందం ఎంపికైనట్లు ఆయన చెప్పారు. ఈసందర్భంగా ఎంపికైన విద్యార్థులను మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు, ఎంఈవో ఎం శ్రీనివాస్, డా. స్టాలిన్ తదితరులు అభినందించారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సన్మానం



సన్మాన సభలో పాల్గొన్న ఆర్డీవో కే సుబ్బారావు

రామచంద్రపురం: పదవీ విరమణచేసిన పలువురు ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. మంగళవారం స్థానిక రత్నంపేట మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పనిచేసి పదవీవిరమణచేసిన ఉపాధ్యాయులు పెండ్యాల సుబ్రహ్మణ్యశర్మ, వంటెద్దు జగదీశ్వరరావులను పాఠశాల ఉపాధ్యాయులు దుశ్శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో ఎం శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు కేతా గోవిందరాజు, అకడమిక్‌కోఆర్డినేటర్ బి.శివ రామకృష్ణమూర్తి పలువురు ఉపాధ్యాయులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా హిందీ పండిట్‌గా పనిచేసి పదవీవిరమణ చేసిన కస్తూరి అనూరాధను మున్సిపల్ చైర్మన్ ఎస్ఆర్‌కే రాజగోపాల్‌నరసరాజు ఉపాధ్యాయులు దుశ్శాలువా జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు నందుల రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, మున్సిపల్ కౌన్సిల్ ప్రతిపక్షనాయకుడు వాడ్రేవు సాయిప్రసాద్, డీవైఈవో జంధ్యాల సూర్యప్రకాశరావు, ఎంఈవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆర్డీవో కార్యాలయ ఏవోగా పనిచేసి పదవీవిరమణచేసిన ఎల్ సుధాకరదాసును ఆర్డీవో కే సుబ్బారావు దుశ్శాలువా జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు.

మోడరన్ విద్యార్థుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న జివి రావు

రామచంద్రపురం: మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు మోడరన్ విద్యాసంస్థల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఈకార్యక్రమాన్ని ప్రారంభించిన మోడరన్ అధినేత జివి రావు మాట్లాడుతూ వాతావరణంలో వస్తున్న మార్పుల కారణంగా రోగాలు అనేకం వస్తున్నాయని వాటిని ఎదుర్కొని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న ఇటువంటి వాక్సిన్‌లను వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ అధికారులు జి మాణిక్యం. జి.పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

చట్టంపై ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం: సీనియర్ సివిల్ జడ్జి



సదస్సులో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్

రామచంద్రపురం: చట్టంపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి నాగిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక పురపాలకసంఘ పరిధిలోని 1వ వార్డు కొత్తూరు ఎస్సీపేటలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి నాగిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ చిన్న తగాదాకు న్యాయస్థానం వరకూ వచ్చి కాలాన్ని, ధనాన్ని వృధాచేసుకోవద్దని పెద్దలలోపెట్టి పరిష్కరించుకోవాలని అన్నారు. తప్పనిసరి పరిస్థితులలోనే స్యాయస్థానాలను ఆశ్రయించాలన్నారు. అనంతరం మహిళా చట్టాలను, ప్రామిసరీనోట్ల సమస్యలకు సంబంధించిన చట్టాలను ఆయన వివరించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎం శివకిరణ్, న్యాయవాదులు బొడ్డుసత్యమూర్తి, పీ సర్సింహమూర్తి, కాకుళవరపు రామచంద్రరావు, జానకి, దొమ్మలపాటి సత్యనారాయణ, సంపదరావు, కామేశ్వరరావు, ఐ.గంగాధర్, ఎస్.రామ్మూర్తి, వార్డు కౌన్సిలర్ చింతపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ



బియ్యం పంపిణీచేస్తున్న లయన్ గోలి మంగాదేవి

రామచంద్రపురం: మోడరన్ లయన్స్‌క్లబ్ దత్తత గ్రామం యనమదలలో సపోర్టుటు సీనియర్ సిటిజన్స్ పథకంపేరిట 50మంది వృద్ధులకు ఏడేసి కిలోల చొప్పున బియ్యాన్ని లయన్ గోలి మంగాదేవి పంపిణీ చేశారు. కార్యక్రమంలో డీసీకే సాయిరాంచౌదరి, క్లబ్ అధ్యక్షుడు సీహెచ్ రాజేష్, కార్యదర్శి వివిఎస్ ప్రసాద్, కోశాధికారి వి.ఉదయభాను తదితరులు పాల్గొన్నారు.

కడియపులంకలో తల్లిపాల వారోత్సవం

కడియం: కడియపులంక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా పాపరాము, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ, చింతపర్తి సత్యనారాయణ, అంగన్‌వాడీలు కె.కుమా రి, హేమలత పాల్గొన్నారు.

కంది పంట సాగుతో అధికా ఆదాయం

కె.గంగవరం: వరితో పాటు కంది పంటను సాగుచేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చునని మండల వ్యవసాయ విస్తరణాధికారి సతీష్ అన్నారు. మంగళవారం పామర్రు, యండగండి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వరి పంటకు సస్యరక్షణ చర్యలు వివరించారు. పొలం గట్లపై, ఖాళీ స్థలాల్లో కందులు విత్తనాలు నాటారు. కంది పంట సాగుచేయడం వలన రైతులకు కలిగే ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో ఎంపీఈవోలు రమణ, రైతులు పాల్గొన్నారు.



కందుల విత్తనాల నాటుతున్న ఏఈవో సతీష్

5న మండల పరిషత్ సమావేశం

రాజానగరం: రాజానగరం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 5న ఎంపీపీ బచ్చు శ్యామల అధ్యక్షతన ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీవో మహేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో వివిధ శాఖలు ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. మండల ప్రజాపరిషత్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు.

ఆంజనేయస్వామికి పూజలు



ఆంజనేయస్వామి వారికి పూజలు చేస్తున్న పండగలు

కోరుకొండ: స్థానిక దేవుని కోనేటి వద్ద గల అభయ ఆంజనేయస్వామివారికి మంగళవారం ప్రత్యేకపూజలు అభిషేకాలు జరిగాయి. పాంచరాత్ర ఆగమశాస్త్ర ప్రకారం ఆలయ ప్రధానార్చకులు విరగవరపు రఘురామ్‌ఆచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పంచామృతాలతో అభిషేకం, తమలపాకులతో అర్చన నిర్వహించారు. అనంతరం సేవాకాలం తీర్థ ప్రసాదగోష్టి జరిగింది. అదేవిధంగా కోరుకొండ మండలం గాదరాడ ఓంశివశక్తిపీఠం నందుగల ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అదేవిధంగా కోరుకొండ హరేరామ సమాజం నందుగల ఆంజనేయస్వామి వారి ఆలయంలోనూ, స్థానిక గాంధీచౌక్ సెంటర్‌లో గల ఆంజనేయస్వామి ఆలయంలోనూ, మునగాల, మధురపూడి గ్రామాల్లోగల ఆంజనేయస్వామి వారి ఆలయాలందు ప్రత్యేక అర్చనలు నిర్వహించారు.

సర్పంచ్‌కు తెలియకుండా గ్రామసభ!

ఉపాధిహామీ పనులకు పంచాయతీతో పనిలేదట!

కోరుకొండ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రెండేళ్ల నుంచి కోరుకొండ మండలం జగన్నాథపురం(గుమ్ములూరు) గ్రామంలో జరుగుతున్న ఏ ఒక్కపని గురించి ఆ గ్రామంలోని ప్రజాప్రతినిధులకు తెలియదు. కనీసం గ్రామపంచాయతీ నుంచి తీర్మానాలు కూడా తీసుకోకుండ లక్షలాది రూపాయల పనులకు బిల్లులు చెల్లిస్తున్న సంఘటన మండలంలో తీవ్ర సంచలనం రేకెత్తించింది. సంవత్సరానికి ఒకసారి ఉపాధిహామీ పనులపై జరిగే సోషల్ ఆడిట్ గ్రామ సభకూడా గ్రామ సర్పంచ్‌కు గాని, ఎంపీటీసీ సభ్యునికి గాని తెలియపర్చకుండా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ కనుసన్నల్లో జరగటం దానికి మండల స్థాయి అధికారులు వత్తాసు పలకడం ఆ గ్రామం ప్రథమ పౌరురాలు చిటికిన సత్యవతి భాస్కరరావులను అవమాన పరిచే విధంగా ఉందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంచాయతీ పాలక వర్గానికి తెలియకుండా కనీసం సర్పంచ్ కూడా తెలియకుండా ఉపాధిహామీ పథకం సిబ్బంది రహస్యంగా పనులు చేయడం పట్ల గ్రామంలో పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. తాజాగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన సోషల్ ఆడిట్ గ్రామసభకూడా తమకు తెలియదని సర్పంచ్ చిటికెల సత్యవతి, ఎంపీటీసీ బుద్దే వెంకటేశ్వరావు, పంచాయతీ పాలకవర్గ సభ్యుడు ఎం.నాగేశ్వరరావు తదితరులు తెలిపారు. ఈసందర్భంగా వారు మంగళవారం రాత్రి కోరుకొండలో విలేఖర్లతో మాట్లాడారు. తమ గ్రామంలో ఉపాధిహామీ పనులు పంచాయతీ ఆమోదం లేకుండా కనీసం పంచాయతీకి తెలియజేయకుండా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ తన ఇష్టానుసారం చేసుకుపోతున్నాడని గతంలో ఎంపీడీవోకి,



సర్పంచ్‌కు తెలియకుండా జరుగుతున్న గ్రామసభ

ఉపాధి హామీ ఏపీవోకి తెలియజేసినప్పటికీ ఇంతవరకూ వారు ఎలాంటి చర్యలు చెపట్టలేదదన్నారు. గ్రామస్థులందరికీ అవసరమైన గ్రామ పంచాయతీ ప్రతిపాదించిన ఏ ఒక్క పనినీ గడిచిన రెండు సంవత్సరాల్లో ఉపాధిహామీ పనులను చెపట్టలేదని సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలంటూ గ్రామ పంచాయతీ పాలకవర్గం జిల్లా కలెక్టర్‌ను కోరనున్నట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ పాలకవర్గానికి, గ్రామస్థులందరికీ సమాచారం ఇచ్చి గ్రామ పంచాయతీ వద్ద సోషల్ ఆడిట్ గ్రామసభ జరపాలని, పనుల వివరాలన్నీ బహిరంగా గ్రామస్థులందరికీ తెలియపర్చాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిపై పంచాయతీ పాలకవర్గం ఒక ప్రత్యేక తీర్మానం చేసి జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులకు తెలియజేస్తామన్నారు. ఎన్టీఆర్ జలశిరి పథకంలోకూడా ఉపాధిహామీ సిబ్బంది అక్రమాలకు పాల్పడ్డారని పంచాయతీ పాలకవర్గం ఆరోపించింది. వీటన్నింటిపైనా బహిరంగ విచారణ చేయాలని వారు డిమాండ్ చేశారు.

జాతీయ గుర్తింపు పొందే పరిశోధనలు అవసరం

'అక్కు' ఉపకులపతి ముత్యాలనాయుడు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న అక్కు వీసీ ముత్యాలునాయుడు

దివాన్‌చెరువు: విశ్వవిద్యాలయంలో అనేక మంచి పరిశోధనలు జరగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు అన్నారు. ఆ పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపును పొంది విశ్వవిద్యాలయం ప్రతిష్టను పెంచేవిగా ఉండాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగం సహాయ అధ్యాపకుడు డాక్టర్ శీలం రాజ్యలక్ష్మి, డాక్టర్ కె.రామచంద్రరావు రాసిన ప్రిపరేషన్ అండ్ ప్రొపర్టీస్ ఆఫ్ వేర్ ఎర్త్ జోప్డ్ నాన్ లీనియర్ ఆప్టికల్ సింగల్ క్రిస్టల్స్ పుస్తకాన్ని ఉపకులపతి మంగళవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజాన్ని బట్టి భవిష్యత్‌లో అనేక పరిశోధనలు జరగాలన్నారు. విశ్వవిద్యాలయం అటువంటి పరిశోధనలకు పునాది కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా శాస్త్ర,సాంకేతిక రంగాలలో పరిశోధనలు జరగాలని చెప్పారు. ఈ పుస్తకంలో ప్రధానంగా కాంతి అనువర్తిత పదార్థాలను కాంతి ఉద్గార పదార్థాల గుర్తింపునకు ఉపయోగిస్తారనే పరిశోధనలలోని సారాంశాన్ని పుస్తక రూపంలో ఆవిష్కరించారన్నారు. ఫిజిక్స్, బోటనీ, కెమిస్ట్రీ పరిశోధక విద్యార్థులకు ఈ పుస్తకం మార్గదర్శకం అవుతుందని చెప్పారు. అంతే కాకుండా ఈ పుస్తకంలోని పరిశోధించిన అంశాలకుగాను జాతీయ స్థాయి అవార్డు రావడం విశేషమన్నారు. ఇటువంటి పరిశోధనలు మరిన్ని జరగాలని భావి పరిశోధకులకు విశ్వవిద్యాలయం నాందిగా నిలబడాలన్నారు. విశ్వవిద్యాలయంలో విలువైన పరిశోధనా పుస్తకాన్ని తీసుకువచ్చిన అధ్యాపకులు రామచంద్రరావు, రాజ్యలక్ష్మిలను వీసీ అభినందించారు. పరిశోధనలపై వీసీ ప్రత్యేక దృష్టి సారించారని అందుచేతనే మంచి పరిశోధనలు వస్తున్నాయని సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అధ్యాపకులు డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి, ఫిజిక్స్ విభాగాధ్యాపకులు వై.సుప్రియ, ఎన్.శ్రీనివాస సుబ్బారావు, డాక్టర్ కె.సుధారాణి, దివ్య విద్యాసంస్థల డైరెక్టర్ బర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

రహస్యంగా గ్రామ సభలు

కోరుకొండ: ఉపాధిహామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలు కనీసం ప్రజాప్రతినిధులకుగాని, జన్మభూమి కమిటీ కిగాని తెలియకుండా రహస్యంగా నిర్వహిస్తున్నారని కోరుకొండ సొసైటీ అధ్యక్షుడు జంబూపట్నం జన్మభూమి కమి టీ కన్వీనర్ నాగా రమేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జంబూపట్నంలో జరిగే గ్రామసభ గురించి తమకు తెలియదన్నారు. ముందుగా గ్రామంలో దండోరా వేసి గ్రామసభలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

'అక్కు' డిగ్రీ ద్వితీయ, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

దివాన్‌చెరువు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను నన్నయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మంగళవారం విడుదల చేశారు. గత (2015-16 సంవత్సరం 4వ సెమిస్టర్, 2016-17 సంవత్సరం 2వ సెమిస్టర్) బ్యాచ్‌కి సంబంధించిన ఫలితాలు వివరాలు వీసీ తెలిపారు. బీఏ పరీక్షలు 2037 మంది రాయగా 32.45 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అనగా 661 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. బీఏ (ఫిలాసఫీ) 35మంది రాయగా 31మంది ఉత్తీర్ణులై 88.57శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బీఏ(జియాలజీ)లో 25మందికి గాను 18 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. బీకామ్‌లో 3060 మంది విద్యార్థులు 933 మంది ఉత్తీర్ణులయ్యారు, ఉత్తీర్ణత శాతం 30.49గా ఉందని తెలిపారు. బీకామ్ (ఒకేషనల్)లో 4107కు 1591మంది ఉత్తీర్ణులై ఉత్తీర్ణత శాతం 38.74 సాధించారన్నారు. బీఎస్సీలో 9653 కు 4524 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 46.87గా ఉంది. బిఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతాశాతం78.79గా ఉంది. బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33 మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతా శాతం 78.79గా ఉంది.



పరీక్షా ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ ముత్యాలు నాయుడు

బీసీఏలో 184కు 113 మంది ఉత్తీర్ణులై 61.41 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. 4వ సెమిస్టర్ పరీక్షలు 19వేల608మంది రాయగా వారిలో 8వేల259మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 42.12గా ఉంది. అలాగే 2వ సెమిస్టర్ పరీక్షలు 24 వేల681మంది విద్యార్థులు రాయగా 9వేల221మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 37.36గా ఉందని వీసీ తెలిపారు. ఈపరీక్షా ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కె.శ్రీరమేష్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ వి.పెర్సిస్, డీన్‌లు ఆచార్య ఎస్.టేకి, వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్‌వర్మ, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి, పరీక్షా విభాగం సూపరింటెండెంట్ జి.చంద్రకళ, వీఏఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయుల సమావేశం

దివాన్‌చెరువు: మీజిల్స్ రుబెల్లా (ఎమ్మార్) వ్యాక్సిన్ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 2న పాఠశాలల ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటుచేశామని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రవికుమార్ తెలిపారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు పాలచర్లలోని పీహెచ్‌సీ వద్ద ఈ సమావేశం జరుగుతుందన్నారు. పాలచర్ల పీహెచ్‌సీ పరిధిలో గల లాలాచెరువు హౌసింగ్ బోర్డు, దివాన్‌చెరువు, శ్రీరాంపురం శ్రీకృష్ణపట్నం, కోలమూరు. రాయుడుపాకలు ఆరోగ్య ఉపకేంద్రాలు పరిధిలోకి వచ్చే ప్రభుత్వ ప్రైవేట్ యాజమాన్యాలకు చెందిన ప్రాథమిక, యూపీ ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు ఈ సమావేశానికి హాజరుకావాలని రవికుమార్ విజ్ఞప్తిచేశారు.

గ్రామ సభలు ద్వారా ఇళ్లులేని నిరుపేదల జాబితాలు

ఈవోపీఆర్అండ్ఆర్డీ జాన్‌మిల్టన్

రాజానగరం: స్మార్ట్‌పల్స్ సర్వే ద్వారా ఇళ్లు లేని నిరుపేదలను గుర్తించి అర్హులైన నిరుపేదల జాబితాలను రూపొందించేందుకుగాను మండలంలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్అండ్ఆర్డీ జాన్‌మిల్టన్ తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ ఇందుకోసం ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. 31న తూర్పుగోనగూడెం, రాజానగరం, కొండగుంటూరు, సంపత్‌నగరం, నందరాడ, నరేంద్రపురం గ్రామాల్లో ఈసదస్సులు ప్రారంభిచామన్నారు. అలాగే 1న సీతారాంపురం, కలవచర్ల, నామవరం, భూపాలపట్నం, 2న పరిజల్లిపేట, పల్లకడియం, జి.యర్రంపాలెం, కొత్తతుంగపాడు, దివాన్‌చెరువు, లాలాచెరువు గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహిస్తారన్నారు. అలాగే 3న కానవరం, తోకాడ, పాతతుంగపాడు, రాదేయపాలెం, శ్రీకృష్ణపట్నం గ్రామాల్లోనూ, 4న ముక్కినాడలోనూ, 5న చక్రద్వారబంధం గ్రామంలో గ్రామసభలు నిర్వహించేందుకు ఆయా గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించామన్నారు.

రహదారిపై సంచరిస్తున్న పశువుల స్వాధీనం

కోరుకొండ: మండల ప్రధాన కేంద్రం కోరుకొండలోనే ప్రధాన రహదారులపై ప్రమాద కరంగా ఉన్న పశువులను గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుంటుందన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్టాండ్‌నందు కూరగాయల దుకాణాలవద్ద, కిరణా షాపుల వద్ద, రాత్రింబవళ్లు పశువులు సంచరిస్తూ ప్రమాదాలను కారణమవుతున్నాయి. ఎప్పటికపుడు వీటిపై ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ అధికారులతో జరిపిన సమీక్షా సమావేశంలోనూ ఈ పశువుల సంచారంపై చర్చించారు. ఇష్టానుసారంగా రోడ్లపైకి వదిలివేసే పశువులను పంచాయతీ సిబ్బంది పట్టుకుని పంచాయతీ ఆవరణకు తరలించాలన్నారు. రెండు రోజుల్లో పశువుల యజమానులు రాకుంటే ఆ పశువులను సమీపంలోని గోశాలలకు తరలిస్తామని పంచాయతీ పాలక వర్గం ప్రకటించింది.



● సినిమా గైడ్

సీతానగరం:
గీతా బాలాజీ : బాహుబలి-2
రామదుర్గ : బాహుబలి-2
కోరుకొండ:
రామకృష్ణ : శమంతకమణి

నియోజకవర్గంలో 3808 మందికి ఓటు హక్కు

రాజానగరం: తలపెట్టిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో 3534మందికి ఓటు హక్కు కల్పించినట్లు రాజానగరం తహసీల్దార్ జి.అనంతలక్ష్మి సత్యవతిదేవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ నియోజక వర్గ కేంద్రమైన రాజానగరంలో 1719 మంది, సీతానగ రంలో 1022మంది, కోరుకొండలో 1067మంది ఓటు హక్కుపొందినట్లు చెప్పారు. వీరిలో యువ ఓటర్లు 1353 మంది కాగా, 2455 మంది చేర్పులు, మార్పులు, తొలగింపులు, బదిలీలు ఉన్నట్లు చెప్పారు. మూడు మండలాల పరిధిలో ఫారం-8ఎ లో 96మంది, ఫారం-8లో 853 మంది, ఫారం-7లో 764 మంది, ఫారం-6లో 353మంది తమ ఓటు హక్కును పొందినట్లు చెప్పారు.

రోడ్డు ప్రమాదంలో
యువకుడికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం గోదావరి బండ్‌రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సీతానగ రం మండలం రాజులపాలెనికి చెందిన నేతల అంబేద్కర్ అనే యువకుడికి హైదరాబాద్‌లో ఒక ప్రైవే ట్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. తన స్టడీ సర్టిఫికెట్లు తీసుకునేందుకు తాను చదువుకున్న కాకినాడకు బైక్‌పై బయలుదేరాడు. ఒక స్నేహితుడు వేమగిరి మీదుగా కాకినాడ వెళ్తే దగ్గరని చెప్పడంతో బైక్‌పై సీతానగరం నుంచి రాజమహేంద్రవరం వచ్చి గోదావరి బండ్‌రోడ్డు మీదుగా ధవళేశ్వరం వెళ్తుండగా బండ్‌రోడ్డులో ఒక ఆటో అతివేగంగా వచ్చి అంబేద్కర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థాని కులు అతడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈమేరకు వన్‌టౌన్‌పో లీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పి.గన్నవరం రూరల్: మండలంలోని చాకలిపాలెం వద్ద మోటారుసైకిల్‌ను ఆయిల్ ట్యాంకర్ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైనట్లు స్థానికు లు తెలిపారు. లంకల గన్నవరం శివారు జొన్నల్లంకకు చెందిన చందాడి ఏడుకొండలు, కొపనాతి శ్రీను మోటార్ బైక్‌పై జగ్గన్నపేట నుంచి జొన్నల్లంక వస్తుండగా అదేస మయంలో గన్నవరం నుంచి నగరం వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ చాకలిపాలెం రైనుమిల్లి సమీపంలో ఢీకొట్టింది. ఈ ఘటనలో చందాడి ఏడుకొండలుకు తీవ్రగాయాల య్యాయి. కొపనాతి శ్రీనుకు స్వల్పగాయాలయ్యాయి. ఇద్దరిని చికిత్స నిమిత్తం రాజోలు ప్రభుత్వాస్పత్రికి తరలిం చిగా ఏడుకొండలు మృతి చెందినట్టు స్థానికులు తెలిపారు.

పాడిగేదె మృతిపై ధర్నా

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురం పశువుల ఆసుపత్రి ఎదుట మాచర శివారు శ్రీరామపురానికి చెందిన పాడిరైతు దొమ్మేటి శ్రీనివాస్ మంగళవారం ధర్నాకు దిగారు. రూ.లక్షా 50వేలు విలువ చేసే పాడిగేదె వైద్యుడు అందు బాటులో లేని కారణంగా మృతిచెందిందంటూ ఆరోపించారు. గత నెల 31న తన మకాంలోని పాడిగేదె ఈనిక సమస్యతో బాధపడుతుండగా కపిలేశ్వరపురం ఆసుపత్రికి సమాచారం ఇచ్చినా వైద్యుడిలేని కారణంగా కిందిస్థాయి సిబ్బందితో వైద్యం చేయించుకునే పరిస్థితి తలెత్తిందన్నారు. అదే రోజు పరిస్థితి విషమించడంతో గేదె మృతిచెందింది. సకాలంలో గేదెకు సరైన వైద్యం అందకపో వడం వల్ల మృతిచెందిందని బాధిత రైతు శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మెన్ పువ్వల చిట్టిబాబు, నామాల బొజ్జియ్య, మట్టపర్తి శ్రీకృష్ణ, డి. సత్య నారాయణ, కె. కృష్ణమూర్తి, డి. అప్పారావు, తదితర రైతు లు పాల్గొన్నారు.

జిల్లాలో 8.05 లక్షల జాబ్‌కార్డులు
డ్వామా అడిషనల్ పీడీ శ్యామల

రాయవరం: జిల్లాలో ఉపాధి హామీ పథకంలో 8 లక్షల 5వేల మంది కూలీలు జాబ్‌కార్డులు కలిగి ఉన్నార ని డ్వామా అడిషనల్ పీడీ ఎం.శ్యామల తెలిపారు. మం గళవారం రాయవరంలో ఆమె మాట్లాడారు. వీరిలో 7లక్షల 62వేల92మంది పనుల్లో పాల్గొంటున్నారని, ప్రతి కూలీకి పనికి తగ్గవేతనం లభించేలా చర్యలు తీసుకుం టున్నామన్నారు. జిల్లాలో 45వేల 524 శ్రమశక్తిసంఘాలు ఉన్నాయన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం
డివైడర్‌పైకి దూసుకుపోయిన సిమెంట్ లోడు లారీ
ఆటో బోల్తా, ఇద్దరికి గాయాలు

రాజానగరం: జాతీయ రహదారిపై గైట్ ఇంజనీరిం గ్ కళాశాల ఎదురుగా మంగళవారం ఉదయం త్రుటిలో పెనుప్రమాదం తప్పింది. సూర్యాపేట నుంచి సిమెంట్ లోడుతో వైజాగ్ వైపు వెళ్తున్న లారీ గైట్ ఇంజనీరింగ్ కళా శాల సమీపంలోకి వచ్చే సరికి ఇదే మార్గంలో ముందు వెళ్తున్న ప్రయాణికుల ఆటో గైట్ వద్ద డివైడర్ క్రాస్ చేసేందుకు మలుపుతిప్పాడు. ఇది గమనించిన లారీ సిమెంట్ లోడు లారీ అదుపుతప్పి జాతీయ రహదారిపై ఉన్న డివైడర్‌పైకి దూసుకుపోయింది. ఆటో కూడా అదు పుతప్పి బోల్తా పడటంతో ఆటోలో ఉన్న ప్రయాణిల్లో ఇద్దరికి స్వల్పగాయాలయ్యాయి. అలాగే డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్తంభం కూడా ఒరిగిపోయింది. ఈ సమయంలో ఏవిధమైన రాకపోకలు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. కాగా సంఘటనా స్థలా న్ని రాజానగరం ఇన్‌చార్జ్ సీఐ ముక్తేశ్వరరావు, ఎస్ఐ రాజ శేఖర్ సందర్శించి, ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.



గైట్ సమీపంలో డివైడర్‌పైకి దూసుకెళ్లిన లారీ

మల్లిబాబు నియామకంపై అభినందన


మల్లిబాబు

రాజానగరం: శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జునస్వామి అన్నదాన సత్రం, వెల్ఫేర్ కమిటీ సభ్యులుగా తూర్పుగో దావరి జిల్లా రాజానగరం గ్రామానికి చెందిన బైరెత్తి మల్లిబాబు నియమితులయ్యా రు. ఈమేరకు అన్నదాన సత్రం చైర్మన్ టి.మల్లేశ్వరరావు చేతులమీదుగా నియామకపు పత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా బలపడిన వారి నుంచి ఫండ్స్ వసూలుచేసి ఆర్థికంగా వెనుకబడిన కరికాల భక్తుల కుల విద్యార్థులకు ఆరోగ్యం, విద్య, వైద్యం ఖర్చులు నిమిత్తం ఆర్థిక చేయూత కల్పించడమే ప్రధాన ఉద్దేశంగా చెప్పా రు. అలాగే శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు తమ సంఘం తరపున వసతి సౌకర్యాలు కల్పించే దిశగా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం రాజాన గరం కరికాల భక్తుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్‌గా మల్లిబాబు శ్రీశైలం మల్లికార్జునస్వామి అన్నదానం సత్రం, వెల్ఫేర్ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన మల్లికార్జునరావును రాజానగరం ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్, ఎంపీపీ బచ్చు శ్యామల ప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు వంక మల్లికార్జునస్వామి, జడ్పీటీసీ సభ్యులు కొల్లం రత్నం, టీడీపీ మండల అధ్యక్షుడు గంగిశెట్టి చంటిబాబు, నాయ కులు నీలపాల అరవరాజు, దొండపాటి లాజర్, రాజాన గరం కరికాల భక్తుల సంక్షేమ సంఘం సభ్యులు అభినం దించారు.

బీజేపీకి పేదల్లో ఆదరణ ఉంది: మాలకొండయ్య


మాట్లాడుతున్న మాలకొండయ్య

ఆలమూరు: భారతీయ జనతాపార్టీకి పేద బడుగుబ లహీన వర్గాల ఆదరణ మెండుగా ఉం దని, జిల్లాలో పార్టీ బలపడుతోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వై.మాలకొం డయ్య అన్నారు. ఆలమూరులో మంగళవారం బీజేపీ కార్య వర్గ సమావేశం జిల్లా యువమోర్చ నాయకుడు పోలబ త్తుల రామకృష్ణరాజు అధ్వర్యంలో జరిగింది. ఈసందర్భం గా జరిగిన సభలో మాలకొండయ్య మాట్లాడుతూ దేశం లో మోదీ పాలనకు పూర్తి ఆదరణ ఉందని, అన్ని వర్గాల నుంచి పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. పార్టీని గ్రామీ ణ స్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి జరుగు తుందని చెప్పారు. జిల్లాలో పార్టీ బలపడుతుందని రాను న్న రోజుల్లో మరింత బలపడతామన్నారు. ఈసందర్భంగా కంకటాల నాని అధ్వర్యంలో 75మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పాలూరి సత్యనందం, వేశినేటి కిరణ్, అరవింద్, జయప్రకాష్, మోహ న్ సంతోష్‌రాజ్, సీతారామరెడ్డి, సూరిబాబు పాల్గొన్నారు.

రూ.8లక్షల వ్యయంతో
ఊర చెరువుకు రెండు కల్వర్టులు

దివాన్‌చెరువు: పాలచర్ల గ్రామంలోని ఊరచెరు వుకు రూ.8లక్షల వ్యయంతో రెండు కల్వర్టులు నిర్మిం చామని పాలచర్ల పంచాయతీ కార్యదర్శి డి.శ్రీరామ్ తెలిపారు. స్థానిక విలేఖర్లతో మంగళవారం ఆయన మాట్లాడుతూ గతంలో చెరువుకు తూర ఉండేదని చెప్పారు. దానితో అధికంగా వర్షాలు పడి చెరువు నిండిన సందర్భంలో మిగులు జలాలు సమీపంలోని దళితపేట ముంపుకు గురయ్యేదన్నారు. పాలచర్ల గ్రామసందర్శన సందర్భంగా సమస్యను ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ దృష్టికి స్థానికులు తీసుకువెళ్లార న్నారు. వారు సూచనలు ప్రకారం గ్రామ పంచాయతీ సాధారణ నిధులతో ఒక్కొక్కటి రూ.4లక్షల వంతున వ్యయపరచి రెండు కల్వర్టులను నిర్మించామన్నారు. చెరువుకు కల్వర్టుల నిర్మాణానికి చొరవ చూపిన ఎమ్మెల్యే వెంకటేష్‌కు తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు పాలచర్ల ఆకర్షణీయ గ్రామ బాగస్వామి గంగిశెట్టి చంటిబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే తీసుకున్న చర్యలు కారణంగానే ఎరువు ముంపునకు మోక్షం కలిగిందన్నారు.

మినీలారీ బోల్తా

మండపేట: పట్టణంలోని విజయలక్ష్మీనగర్‌లో మంగళవారం డ్రైవింగ్ స్కూల్‌కు చెందిన కారు ఒకటి గేదెను తీసుకువెళ్తున్న మినీలారీని ఢీకొట్టడంతో వ్యాను తిరగబడినట్టు స్థానికులు తెలిపారు. ప్రమాదంలో గేదెకు గాయాలయ్యాయి. వ్యానులో ప్ర యాణిస్తున్న ఇద్దరు చిన్నారులు సురక్షితంగా బయట పడడంతో స్థాని కులు ఊపిరి పీల్చుకున్నారు.

కట్నం వేధింపుల కేసులో భర్తకు ఏడాది జైలు

రాజమహేంద్రవరం సిటీ: భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్న ఒక భర్తకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ రాజమహేంద్రవరం ఐదో అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్‌వీ రామకృష్ణ తీర్పునిచ్చారని మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ భరత్‌మాతాజీ తెలిపారు. 2013, ఆగస్టు 3న రాజమహేంద్రవరం శంభూనగర్‌కు చెందిన ఆలేటీ వరలక్ష్మి తన భర్త వీరవెంకటసింహాచలం అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై అప్పటి సీఐ అంబికా ప్రసాద్ కేసునమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడు వెంకటసింహాచలానికి సెక్షన్ 498ఏ ఐపీసీ కింద ఏడాది కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా, సెక్షన్ 324 ఐపీసీ కింద రూ.2000 జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే మరో రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు డీఎస్పీ తెలిపారు.

గన్నికృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన మిల్లు ఉద్యోగులు

రాజమహేంద్రవరం సిటీ: ఇంటర్నేషనల్ పేపర్‌మిల్లులో విధుల నుంచి తొలగించి మళ్లీ విధుల్లోకి తమను చేర్చుకోవడంలో కీలకభూమిక పోషించిన గుడా ఛైర్మన్ గన్నికృష్ణకు ఉద్యోగులు కె.లచ్చిరెడ్డి, డి.సత్యనారాయణ, రతన్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం గన్నికృష్ణ కార్యాలయంలో ఆయనను స్వయంగా కలిశారు. పదిమంది కార్మికులం రోడ్డున పడితే అందులో ఏడుగురిని విధుల్లోకి తీసుకునేందుకు మీరు చూపిన చొరవ మరువలేమన్నారు. ఈ సందర్భంగా గన్నికృష్ణ మాట్లాడుతూ కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆకుల సత్యనారాయణలను తాను కలసి వెలగపూడికి మిల్లు యాజమాన్య ప్రతినిధులను రప్పించి చర్చలు జరిపామని, ఇద్దరు ఎమ్మెల్యేలు ఇందుకు పూర్తిగా సహకరించారని చెప్పారు. మిగిలిన ముగ్గురు కార్మికుల విషయాన్ని త్వరలోనే చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిల్లు ఉద్యోగులు జగన్నాథం, ఎం.విజయకుమార్, టి.శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, టీఎన్‌టీయుసీ అధ్యక్షుడు చిట్టూరి ప్రవీణ్‌చౌదరి, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సైదుబాబు, ఇతర నాయకులు టి.ఉమామహేశ్వరరావు, భీమశంకరం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుడా ఛైర్మన్ గన్నికృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్న మిల్లు ఉద్యోగులు

● మినీ ఇంటర్వ్యూ



500 పుస్తకాలతో లైబ్రరీ

పి.సూర్యభాస్కరం, గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారిణి, ఆనంద్‌నగర్

ప్రశ్న: లైబ్రరీ ఏ వేళల్లో పనిచేస్తుంది?
ఉదయం 9గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 4నుంచి 7వరకు ఉంటుంది.

ప్రశ్న: లైబ్రరీలో ఎన్ని పుస్తకాలున్నాయి?
500 పుస్తకాల వరకు ఉన్నాయి. వాటితో పాటు దినపత్రికలు వస్తున్నాయి.

ప్రశ్న: ఈ లైబ్రరీకి ప్రతిరోజు ఎంతమంది పాఠకులు వస్తారు?
ఆనంద్‌నగర్ లైబ్రరీకి సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు రోజుకు 60మంది వస్తారు.

ప్రశ్న: లైబ్రరీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు ఏమిటి?
లైబ్రరీ 2010లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి లైబ్రరీ వారోత్సవాలతోపాటు సంక్రాతికి ముగ్గులపోటీలు, వేసవిలో విద్యార్థులకు డ్రాయింగ్‌పోటీలు, శిక్షణ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

అర్బన్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో వనం మనం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా ఎస్పీ నూతన కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఎస్పీ రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో వేప, నేరేడు మొక్కలను నాటారు. పచ్చదనాన్ని పెంపొందించుకుని పర్యావరణాన్ని ప్రతిఒక్కరూ పరిరక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రెడ్డి గంగాధర్, రజనీకాంత్‌రెడ్డి, డీఎస్పీలు రమేష్‌బాబు, రామకృష్ణ, త్రినాధ్, శ్రీనివాసరావు, భరత్‌మాతాజీ, నారాయణరావు, సత్యనారాయణ, సీఐలు బాజీలాల్, మారుతీరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఎస్పీ రాజకుమారి

12వ రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్ష

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించే తీర్మానం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం సుబ్బారావుపేట నుంచి ఉప్పాటి అప్పారావు, కొల్లి శ్రీను, రామవరపు కోటేశ్వరరావు, మోర్తా పెద్ద వెంకన్న, మోర్త నూకరాజు, రాయిసుబ్బారావు, లంకయేసు, కోరిమిల్లిరమేష్, రాయిసిరి, జుత్తుకప్రసాద్ పాల్గొన్నారు.

వెంకటరమణకు బీసీ నాయకుల పరామర్శ

దేవీచౌక్: అపహరణకు గురై ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పసుపులేటి వెంకటరమణను మంగళవారం బీసీ సంఘ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు మాట్లాడుతూ.. తొలుత సాధారణ చికిత్స చేసి పంపించారని, తాము తీవ్రంగా స్పందించడంతో మెడికో లీగల్ కేసు నమోదు చేశారన్నారు. కిడ్నాప్ చేసిన నేరస్తులను అరెస్టు చేయాలన్నారు. సరైన చికిత్స చేయకుండా ప్రభావితం చేసిన వారి బండారం బట్టబయలు చేయాలన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు దొమ్మేటి సోమశంకరరావు, బీసీ నాయకుడు నరవ గోపాలకృష్ణ, బిల్డర్ చిన్నా, మార్గాని రామకృష్ణగౌడ్, గోలి రవి, ముచ్చకర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

కాపునాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని కిర్లంపూడిలో గృహనిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ రాజమహేంద్రవరంలో కాపునాయకులు మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు మహిళా జేఏసీ కన్వీనర్ ఆకుల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి నగర కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, నాయకులు నందెపు శ్రీనివాస్, ఆకుల షణ్ముఖరావు, ఎన్.ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకుల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కాపుఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్ర జరగకుండా ప్రభుత్వం ఉక్కుపాదం మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ర్యాలీ జరుగుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. కాకీల నీడలో కాపు జాతిని ఎన్నిరోజులు నిర్బంధిస్తారని జేఏసీ నాయకులు నినాదాలు చేశారు.



కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న కాపునాయకులు

● గోదావరి సిటీ

కోకో విజేతలుగా జూనియర్ కళాశాల విద్యార్థులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం రైట్ కాలేజీలో జరిగిన కోకో పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం విద్యార్థులు సురేంద్ర, లోకేష్, శ్యామలరావు, మోహన్, పవన్, గౌస్, శ్యామ్, అక్షయ్, శ్రీకాంత్, ప్రసన్న, జగదీష్, రాజ్‌కుమార్, రమేష్ విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

కార్పొరేషన్ చేతికి అంగన్‌వాడీల ప్రీస్కూల్ నిర్వహణ



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్, కమిషనర్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రీస్కూల్స్ నిర్వహణ బాధ్యతలను నగరపాలక సంస్థ స్వీకరించడంవల్ల భవిష్యత్తులో అంగన్‌వాడీ కేంద్రాలు మరింత అభివృద్ధి చెందుతాయని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. నారాయణపురం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మేయర్ పంతం రజనీ శేషసాయి, కమిషనర్ వి.విజయరామరాజు మంగళవారం సందర్శించారు. నగరంలో నారాయణపురం ప్రాథమిక పాఠశాల, ఉల్లితోట బంగారయ్య ప్రాథమిక పాఠశాల, అన్నపూర్ణమ్మపేట స్పెషల్ ప్రాథమిక పాఠశాల, మంగళవారపుపేట ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడానికి సౌకర్యాలను కల్పించినట్టు కమిషనర్ తెలిపారు. పిల్లలను ఆకట్టుకునేలా గదులను ఆకర్షణీయంగా రంగుల బొమ్మలతోను, ఆంగ్ల అక్షరాలు, తెలుగు అక్షరాలతోను తీర్చిదిద్దారన్నారు. ప్రీస్కూల్స్ నిర్వహణ సమర్థవంతంగా ఉండే కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలు ఆశాజనకంగా ఉంటాయని ఎమ్మెల్సీ సోమువీర్రాజు అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేషన్ నిర్వహించడాన్ని ప్రజాప్రతినిధులు అభినందించారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకన్
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

రైతు బజార్లలో కూరగాయల ధరలు

1-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	15-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	38-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	26-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	30-00
బీరకాయలు	18-00
క్యాబేజీ	14-00
క్యారెట్	22-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	30-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	14-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	34-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	28-00
పెండలం	22-00
కంద	24-00
ములక్కాడ	6-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	60-00
బీన్స్ గింజలు	44-00
బొబ్బర్లు	32-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	46-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బన్

ప్రాణాంతక వ్యాధులను

తరిమికొట్టేందుకే ఎంఆర్ వ్యాక్సిన్

నగరంలో లక్షా25వేలమంది పిల్లలకు వ్యాక్సినేషన్: ఎమ్మెల్యే ఆకుల


రూబెల్లా వ్యాక్సిన్ వేస్తున్న షర్మిలారెడ్డి

దేవీచౌక్: పిల్లలకు సోకే ప్రాణాంతక వ్యాధులను తరిమికొట్టేందుకే మీజిల్స్-రూబెల్లా(ఎంఆర్) వ్యాక్సిన్ వేస్తామని అర్బన్ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను రెండో డివిజన్‌లోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో పిల్లలకు ఆయన మంగళవారం వ్యాక్సిన్ వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కొంతసేపు ఆయన తన వృత్తిని గుర్తు చేసుకుని వైద్యుడిగా మారిపోయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా ఈ వ్యాక్సిన్ అందజేస్తున్నాయన్నారు. నగరంలో ఒక లక్షా25వేల మందికి వ్యాక్సిన్ వేయడానికి యంత్రాంగం నిబద్ధతతో పనిచేయాలని, అందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు. శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ చొరవతో పిల్లల ఆరోగ్యం బాగుండాలనే ఉద్దేశంతో ఎంఆర్ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తామని, వ్యాధులు వచ్చిన తర్వాత బాధపడే కంటే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలో భాగంగా ఈ వ్యాక్సినేషన్ వేస్తున్నారని చెప్పారు. మేయర్ పంతం రజనీ శేషసాయి మాట్లాడుతూ నగరంలోని 50 వార్డులలో 220 సెంటర్లలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపడుతున్నామన్నారు. 9నెలల నుంచి 15ఏళ్ల వయస్సు గల పిల్లలకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని చెప్పారు. వ్యాక్సినేషన్‌కు సంబంధించి కార్పొరేషన్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ వి.విజయరామరాజు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ పితాని లక్ష్మీకుమారి, వైసీపీ ఫ్లోర్ లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి, అడిషనల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, ఆదిరెడ్డి వాసు పాల్గొన్నారు.

● **విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్‌లో..** నారాయణపురం విజ్ఞాన్ బ్రిలియంట్ స్కూల్‌లో 170మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశామని ప్రిన్సిపల్ పరిమి త్యాగరాజు తెలిపారు. దీంతో తమ పాఠశాలలో నూరుశాతం వ్యాక్సినేషన్ వేస్తామన్నారు.

రుబెల్లా వ్యాక్సిన్‌ను బాధ్యతగా వేయించండి

రాజమహేంద్రవరం సిటీ: రుబెల్లా వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన పిల్లలందరికీ వారి తల్లిదండ్రులు బాధ్యతగా వేయించాలని వైసీపీ ఫ్లోర్‌లీడర్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. నెహ్రూనగర్ హైస్కూల్, ప్రాథమిక పాఠశాలల్లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా స్వయంగా దగ్గరుండి పిల్లలకు వాక్సినేషన్ వేశారు. స్కూల్ హెచ్ఎం ఎంవీవీ సత్యనారాయణ, విశ్వేశ్వరరావు, మెడికల్ సిబ్బంది ఎస్ఎస్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఆర్ వాక్సిన్‌పై ప్రచారం

రాజమహేంద్రవరం సిటీ: మీజిల్స్-రుబెల్లా వ్యాక్సినేషన్‌పై నగరంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో ఆటో మైక్ ద్వారా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన ఈ ప్రచార రథాన్ని క్లబ్ రీజనల్ ఛైర్‌పర్సన్ సీహెచ్ శివప్రసాద్ ప్రారంభించారు. కరపత్రాలను గ్రంధి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. నగరంలోని 9నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు కలిగిన పిల్లలందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి ఈ అవకాశాన్ని వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుబ్బల రాంబాబు కోరారు. కార్యక్రమంలో కార్యదర్శి తుమ్మిడి అరుణ్‌కుమార్, సుధా ఆఫ్‌సెట్ అధినేత బట్టు విశ్వేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

తొలిరోజు 38వేల107మందికి ఎంఆర్ వ్యాక్సిన్

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసే ప్రక్రియ విజయవంతంగా ప్రారంభమైందని తొలిరోజు 38వేల107మంది చిన్నారులకు వ్యాక్సిన్ వేశారని నగరపాలక సంస్థ కమిషనర్ విజయరామరాజు తెలిపారు. నగరంలో 223 పాఠశాలల్లో మీజిల్స్-రుబెల్లా వ్యాక్సిన్ వేశామన్నారు. డివిజన్‌లోని ప్రాథమిక కేంద్రాలనుంచి ఏఎన్ఎంలు, నగరపాలక సంస్థ ఆరోగ్య సిబ్బంది సమర్థవంతంగా సేవలందించారని తెలిపారు. బుధవారం 22 డివిజన్లలో ఈ టీకా కార్యక్రమం జరుగుతుందని, తొలిరోజులాగే సమర్థవంతంగా ఉద్యోగులంతా సేవలందించాలని ఆదేశించారు.

'శాంతి మానవతా - ఇదే మన భారతీయతా' కరపత్రం ఆవిష్కరణ

రాజమహేంద్రవరం అర్బన్: శాంతి మానవతా- ఇదే మనభారతీయతా అనే కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. సినీనటుడు సుమన్ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. యూత్ వెల్ఫేర్ రాజమహేంద్రవరం నగరశాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమన్ పాల్గొని మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం మన దేశప్రగతికి మూలమంత్రమన్నారు. అన్ని మతాల


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సినీ నటుడు సుమన్ తదితరులు

వారి ఆదరాభిమానాల వల్లే తాను ఇంత స్థాయికి చేరుకోగలిగానన్నారు. వైసీపీ నాయకురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ భారతదేశం సర్వమతాల స్వర్గధామమన్నారు. పండుగల వచ్చినప్పుడు అన్ని మతాల వారు ఐకమత్యంతో ఎలా జరుపుకుంటారో దేశం మీదకి శత్రువులు వస్తే అదేలా సమర్థవంతంగా ఎదుర్కొంటారని అన్నారు. కార్యక్రమంలో యూత్ వెల్ఫేర్ సభ్యులు మహమ్మద్ ముఖ్బీయార్, షేక్ నూరు, మహ్మద్ రఫీ, ఆరీఫ్ బాషా, మహమ్మద్ ఇస్లాం, సయ్యద్ ఫైయాజ్, మంజీరా యువజన సంఘం అధ్యక్షుడు ముద్దాల అను తదితరులు పాల్గొన్నారు.

పచ్చదనంతో సెంట్రల్ జైల్ రోడ్


సెంట్రల్ రోడ్‌లో గ్రీనరీని పరిశీలిస్తున్న కమిషనర్ విజయరామరాజు

కమిషనర్ విజయరామరాజు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరంలో పలు ప్రాంతాలను గ్రీన్‌బెల్ట్‌గా తీర్చిదిద్దడంలో భాగంగా సెంట్రల్ జైల్ రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. జైల్ రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా జరుగుతున్న గ్రీనరీ అభివృద్ధి పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటిన్నర కిలోమీటర్ల పొడవు గల జైలు రహదారి ప్రాంతాన్ని రూ.15 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఆగస్టు 15 నాటికల్లా పనులు పూర్తి చేస్తామని కార్పొరేషన్ ఈఈ సత్యకుమారి కమిషనర్‌కు వివరించారు. రాజమహేంద్రవరాన్ని పచ్చదనంతో సుందరంగా తీర్చిదిద్దే పనులను వేగవంతం చేయాలని కమిషనర్ ఆదేశించారు.

బాక్సింగ్‌లో ఎస్‌కేవీటీ విద్యార్థి ప్రతిభ

దేవీచౌక్: గతనెల 29, 30 తేదీల్లో విశాఖపట్నం రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన రాష్ట్ర ఓపెన్ 25వ కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ ఫుల్ కౌంట్ విభాగంలో ఎస్‌కేవీటీ కళాశాలలో బీఏ మొదటి ఏడాది విద్యార్థి జి.రమేష్ ప్రతిభ కనబర్చి రెండోస్థానంలో నిలిచాడని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.పేరయ్యానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

ఈపీఎఫ్ స్టాఫ్ యూనియన్ ఎన్నిక

దేవీచౌక్: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన యూనియన్ ఎన్నికల్లో పి.యజ్ఞేశ్వరశర్మ వైస్ ప్రెసిడెంట్‌గా రాజేష్‌కుమార్, యూనిట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. కేవీ జగదీష్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీహెచ్ బంగార్రాజు, ట్రెజరర్ జి.సుబ్బలక్ష్మి, ఎంఎస్‌వీవీ సత్యనారాయణ. కేఈవీ రమణ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎలక్షన్ ఆఫీసర్ డి.మోహన్‌రాజు ప్రకటించారు. ఈ సందర్భంగా భవిష్యనిధి సంస్థ సభ్యులందరూ ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మొక్కలు నాటిన రాజమండ్రి వారియర్స్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం సీజీటీఎం స్కూల్ ప్రాంగణంలో రాజమండ్రి వారియర్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. దీనికి సంబంధించి ఆ సంఘం అధ్యక్షుడు ఉదయరాణా, యువ నాయకులు జీవీ శ్రీరాజ్, జక్కపూడి గణేష్ ముఖ్యఅతిథులుగా హాజరై చిన్నారులతో మొక్కలు నాటే కార్యక్రమం చేశారు. నగరంలోని సమస్యలపై తనదైన శైలిలో రాజమండ్రి వారియర్స్ స్పందించి ముందుకు సాగుతుందని ఉదయరాణా తెలిపారు. కార్యక్రమంలో వారియర్స్ సభ్యులు సుంకర హేమంత్, మధు, చైతన్య పసుపులేటి, ఎయిర్‌టెల్ వాసు, కుప్పాల రవిశంకర్, గాడాల శ్రీను, చక్రధర్ పాల్గొన్నారు.


సెంట్రల్ రోడ్‌లో గ్రీనరీని పరిశీలిస్తున్న కమిషనర్ విజయరామరాజు

ప్రధాన మంచినీటి విభాగం సమస్యను మేయర్‌కు వివరించాం: గుడా చైర్మన్ గన్నికృష్ణ

రాజమహేంద్రవరం సిటీ: నగర ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించాల్సిన బాధ్యత నగరపాలక సంస్థపై ఉందని ప్రభుత్వంలో ఉన్న తాను ఆ సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని గుడా చైర్మన్ గన్నికృష్ణ తెలిపారు. ప్రధాన మంచినీటి విభాగంలో తన తనిఖీ వెనుక వేరే రాజకీయ దురుద్దేశ్యాలు లేవని, మూడు సార్లు కార్పొరేషన్‌లో టీడీపీ అధికారాన్ని ఇచ్చి, తమను నమ్మిన నగర ప్రజలకు ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత తమ పార్టీపై ఉందని, అందుకే ప్రధాన మంచినీటి విభాగం సమస్య ముఖ్యమంత్రి చంద్రబాబుకు మచ్చ రాకూడదనే తాను పరిశీలించి లోపాలను మేయర్‌కు వివరించానన్నారు. ప్రధాన మంచినీటి విభాగంలోని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని మేయర్ హామీ ఇచ్చారని తెలిపారు.

కట్నం వేధింపుల కేసులో భర్తకు ఏడాది జైలు

రాజమహేంద్రవరం సిటీ: భార్యను అదనపు కట్నం కోసం వేధిస్తున్న ఒక భర్తకు ఏడాది జైలుశిక్ష విధిస్తూ రాజమహేంద్రవరం ఐదో అదనపు జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ సీహెచ్‌వీ రామకృష్ణ తీర్పునిచ్చారని మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ భరత్‌మాతాజీ తెలిపారు. 2013, ఆగస్టు 3న రాజమహేంద్రవరం శంబూనగర్‌కు చెందిన ఆలేటీ వరలక్ష్మి తన భర్త వీరవెంకటసింహాచలం అదనపు కట్నం కోసం వేధిస్తున్నాడని మహిళా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై అప్పటి సీఐ అంబికా ప్రసాద్ కేసునమోదు చేశారు. నేరం రుజువు కావడంతో నిందితుడు వెంకటసింహాచలానికి సెక్షన్ 498ఏ ఐపీసీ కింద ఏడాది కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా, సెక్షన్ 324 ఐపీసీ కింద రూ.2000 జరిమానా విధించారు. జరిమానా కట్టకపోతే మరో రెండు నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చినట్లు డీఎస్పీ తెలిపారు.

● మినీ ఇంటర్వ్యూ



500 పుస్తకాలతో లైబ్రరీ

పి.సూర్యభాస్కరం, గ్రంథాలయ ఇన్‌చార్జి అధికారిణి, ఆనంద్‌నగర్

ప్రశ్న: లైబ్రరీ ఏ వేళల్లో పనిచేస్తుంది?
ఉదయం 9గంటల నుంచి 12 వరకు, సాయంత్రం 4నుంచి 7వరకు ఉంటుంది.

ప్రశ్న: లైబ్రరీలో ఎన్ని పుస్తకాలున్నాయి?
500 పుస్తకాల వరకు ఉన్నాయి. వాటితో పాటు దినపత్రికలు వస్తున్నాయి.

ప్రశ్న: ఈ లైబ్రరీకి ప్రతిరోజు ఎంతమంది పాఠకులు వస్తారు?
ఆనంద్‌నగర్ లైబ్రరీకి సీనియర్ సిటిజన్స్, విద్యార్థులు రోజుకు 60మంది వస్తారు.

ప్రశ్న: లైబ్రరీ ఆధ్వర్యంలో జరిగే ప్రత్యేక కార్యక్రమాలు ఏమిటి?
లైబ్రరీ 2010లో ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి లైబ్రరీ వారోత్సవాలతోపాటు సంక్రాతికి ముగ్గులపోటీలు, వేసవిలో విద్యార్థులకు డ్రాయింగ్‌పోటీలు, శిక్షణ వంటి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

గన్నికృష్ణకు కృతజ్ఞతలు తెలిపిన మిల్లు ఉద్యోగులు

రాజమహేంద్రవరం సిటీ: ఇంటర్నేషనల్ పేపర్‌మిల్లులో విధుల నుంచి తొలగించి మళ్లీ విధుల్లోకి తమను చేర్చుకోవడంలో కీలకభూమిక పోషించిన గుడా చైర్మన్ గన్నికృష్ణకు ఉద్యోగులు కె.లచ్చిరెడ్డి, డి.సత్యనారాయణ, రతన్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం గన్నికృష్ణ కార్యాలయంలో ఆయనను స్వయంగా కలిశారు. పదిమంది కార్మికులం రోడ్డున పడితే అందులో ఏడుగురిని విధుల్లోకి తీసుకునేందుకు మీరు చూపిన చొరవ మరువలేమన్నారు. ఈ సందర్భంగా గన్నికృష్ణ మాట్లాడుతూ కార్మిక శాఖా మంత్రి పితాని సత్యనారాయణ, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆకుల సత్యనారాయణలను తాను కలసి వెలగపూడికి మిల్లు యాజమాన్య ప్రతినిధులను రప్పించి చర్చలు జరిపామని, ఇద్దరు ఎమ్మెల్యేలు ఇందుకు పూర్తిగా సహకరించారని చెప్పారు. మిగిలిన ముగ్గురు కార్మికుల విషయాన్ని త్వరలోనే చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిల్లు ఉద్యోగులు జగన్నాథం, ఎం.విజయకుమార్, టి.శ్రీనివాసరెడ్డి, గోవిందరాజులు, టీఎన్‌టీయుసీ అధ్యక్షుడు చిట్టూరి ప్రవీణ్‌చౌదరి, ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు సైదుబాబు, ఇతర నాయకులు టి.ఉమామహేశ్వరరావు, భీమశంకరం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



గుడా చైర్మన్ గన్నికృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతున్న మిల్లు ఉద్యోగులు

అర్బన్ జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో వనం మనం

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం అర్బన్‌జిల్లా ఎస్పీ నూతన కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం వనం మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ఎస్పీ రాజకుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో వేప, నేరేడు మొక్కలను నాటారు. పచ్చదనాన్ని పెంపొందించుకుని పర్యావరణాన్ని ప్రతిఒక్కరూ పరిరక్షించుకోవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రెడ్డి గంగాధర్, రజనీకాంత్‌రెడ్డి, డీఎస్పీలు రమేష్‌బాబు, రామకృష్ణ, త్రినాధ్, శ్రీనివాసరావు, భరత్‌మాతాజీ, నారాయణరావు, సత్యనారాయణ, సీఐలు బాజీలాల్, మారుతీరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు పాల్గొన్నారు.



కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న ఎస్పీ రాజకుమారి

12వ రోజుకు ఎమ్మార్పీఎస్ దీక్ష

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ఈ వర్షాకాల సమావేశంలో పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు చట్టబద్ధత కల్పించే తీర్మానం చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 12వ రోజుకు చేరుకున్నాయి. మంగళవారం సుబ్బారావుపేట నుంచి ఉప్పాటి అప్పారావు, కొల్లి శ్రీను, రామవరపు కోటేశ్వరరావు, మోర్తా పెద్ద వెంకన్న, మోర్త నూకరాజు, రాయిసుబ్బారావు, లంకయేసు, కోరిమిల్లిరమేష్, రాయిసిరి, జుత్తుకప్రసాద్ పాల్గొన్నారు.

వెంకటరమణకు బీసీ నాయకుల పరామర్శ

దేవీచౌక్: అపహరణకు గురై ప్రస్తుతం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న పసుపులేటి వెంకటరమణను మంగళవారం బీసీ సంఘ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా బీసీ సంఘం నగర అధ్యక్షుడు మజ్జి అప్పారావు మాట్లాడుతూ.. తొలుత సాధారణ చికిత్స చేసి పంపించారని, తాము తీవ్రంగా స్పందించడంతో మెడికో లీగల్ కేసు నమోదు చేశారన్నారు. కిడ్నాప్ చేసిన నేరస్తులను అరెస్టు చేయాలన్నారు. సరైన చికిత్స చేయకుండా ప్రభావితం చేసిన వారి బండారం బట్టబయలు చేయాలన్నారు. ఈ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. జిల్లా అధ్యక్షుడు దొమ్మేటి సోమశంకరరావు, బీసీ నాయకుడు నరవ గోపాలకృష్ణ, బిల్డర్ చిన్నా, మార్గాని రామకృష్ణగౌడ్, గోలి రవి, ముచ్చకర్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

కాపునాయకుల కొవ్వొత్తుల ర్యాలీ

రాజమహేంద్రవరం సిటీ: కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభాన్ని కిర్లంపూడిలో గృహనిర్బంధం చేయడాన్ని నిరసిస్తూ రాజమహేంద్రవరంలో కాపునాయకులు మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాపు మహిళా జేఏసీ కన్వీనర్ ఆకుల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీకి నగర కాపు సంఘం అధ్యక్షుడు ఆకుల వీర్రాజు, నాయకులు నందెపు శ్రీనివాస్, ఆకుల షణ్ముఖరావు, ఎన్.ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆకుల భాగ్యలక్ష్మి మాట్లాడుతూ కాపుఉద్యమనేత ముద్రగడ పద్మనాభం పాదయాత్ర జరగకుండా ప్రభుత్వం ఉక్కుపాదం మోపడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం ర్యాలీ జరుగుతుండగా పోలీసులు అడ్డుకున్నారు. కాకీల నీడలో కాపు జాతిని ఎన్నిరోజులు నిర్బంధిస్తారని జేఏసీ నాయకులు నినాదాలు చేశారు.



కొవ్వొత్తులతో ర్యాలీ చేస్తున్న కాపునాయకులు

● గోదావరి సిటీ

కోకో విజేతలుగా జూనియర్ కళాశాల విద్యార్థులు

దేవీచౌక్: రాజమహేంద్రవరం రైట్ కాలేజీలో జరిగిన కోకో పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల రాజమహేంద్రవరం విద్యార్థులు సురేంద్ర, లోకేష్, శ్యామలరావు, మోహన్, పవన్, గౌస్, శ్యామ్, అక్షయ్, శ్రీకాంత్, ప్రసన్న, జగదీష్, రాజ్‌కుమార్, రమేష్ విజేతలుగా నిలిచారని ప్రిన్సిపాల్ కొత్తపల్లి వీర్రాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

కార్పొరేషనX చేతికి అంగనX వాడీల ప్రీస్కూల్ నిర్వహణ



అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మేయర్, కమిషనర్

దేవీచౌక్(రాజమహేంద్రవరం): ప్రీస్కూల్స్ నిర్వహణ బాధ్యతలను నగరపాలక సంస్థ స్వీకరించడంవల్ల భవిష్యత్తులో అంగన్‌వాడీ కేంద్రాలు మరింత అభివృద్ధి చెందుతాయని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. నారాయణపురం ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని మేయర్ పంతం రజనీ శేషసాయి, కమిషనర్ వి.విజయరామరాజు మంగళవారం సందర్శించారు. నగరంలో నారాయణపురం ప్రాథమిక పాఠశాల, ఉల్లితోట బంగారయ్య ప్రాథమిక పాఠశాల, అన్నపూర్ణమ్మపేట స్పెషల్ ప్రాథమిక పాఠశాల, మంగళవారపుపేట ప్రాథమిక పాఠశాలల్లో అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహించడానికి సౌకర్యాలను కల్పించినట్లు కమిషనర్ తెలిపారు. పిల్లలను ఆకట్టుకునేలా గదులను ఆకర్షణీయంగా రంగుల బొమ్మలతోను, ఆంగ్ల అక్షరాలు, తెలుగు అక్షరాలతోను తీర్చిదిద్దారన్నారు. ప్రీస్కూల్స్ నిర్వహణ సమర్థవంతంగా ఉండే కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలల్లో ప్రవేశాలు ఆశాజనకంగా ఉంటాయని ఎమ్మెల్సీ సోమువీర్రాజు అన్నారు. అంగనX వాడీ కేంద్రాలను కార్పొరేషన్ నిర్వహించడాన్ని ప్రజాప్రతినిధులు అభినందించారు.

● సినిమా గైడ్

అశోక	బాహుబలి-2
స్వామి	దండుపాళ్యం-2
గీతా అప్సర	వాసుకి
కుమారి	ఫిదా
నాగదేవి	శమంతకమణి
శ్రీ శివజ్యోతి	మాయామాల్
రంభ	గౌతమ్‌నంద
ఊర్వశి	నిన్నుకోరి
మేనక	ఫాస్ట్ అండ్ ఫ్యూరియస్-8
అనూశ్రీ(సాయికృష్ణ)	గౌతమ్‌నంద
సూర్యప్యాలెస్	గౌతమ్‌నంద
సూర్యమినీ	ముబారకX
శ్యామల	ఫిదా
రాజా	గౌతమ్‌నంద

రైతు బజార్లలో కూరగాయల ధరలు

1-8-2017 రేట్లు రూ.(కిలో)

ఉల్లిపాయలు	15-00
టమాట	36-00
వంకాయలు (నలుపు, గులాబి)	28-00
తెల్ల వంకాయలు	38-00
దొమ్మేరు వంకాయలు	38-00
పచ్చిమిర్చి	26-00
బెండకాయలు	22-00
కాకరకాయలు	30-00
బీరకాయలు	18-00
క్యాబేజీ	14-00
క్యారెట్	22-00
దొండకాయలు	22-00
బంగాళాదుంపలు	12-00
గోరుచిక్కుడు	30-00
దోసకాయలు	18-00
ఆనబకాయ	14-00
పొట్లకాయి	12-00
అరటికాయలు	6-00
చిక్కుళ్లు	34-00
చేమదుంపలు	28-00
పునాస మామిడి	-
చిలకడదుంపలు	28-00
పెండలం	22-00
కంద	24-00
ములక్కాడ	6-00
బీట్‌రూట్	26-00
కీర దోస	22-00
బీన్స్ కాయలు	60-00
బీన్స్ గింజలు	44-00
బొబ్బర్లు	32-00
అల్లం	50-00
మామిడికాయ	6-00
క్యాప్సికమ్	46-00
కొత్తిమీర కట్ట	12-00
ఆకుకూరలు (3 కట్టలు)	10-00

-రాజమహేంద్రవరం అర్బనX

అందరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి: ఎమ్మెల్యే

రాజమహేంద్రవరం అర్బన్: అర్హులైన పేదలందరికీ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని సిటీ ఎమ్మెల్యే డాక్టర్ ఆకుల సత్యనారాయణ అన్నారు. అర్హులైన వారికి పింఛన్లు వచ్చేలా ప్రయత్నిస్తానన్నారు. మంగళవారం తన కార్యాలయంలో పించనుదారులు, ఇళ్లు, కేంద్ర ప్రభుత్వ పథకం ఎన్ఎఫ్‌బీసీ పథకం లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేసి వారికి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. వారితో ముఖాముఖి మాట్లాడుతూ ప్రధానిమోదీ పథకాలను పేదలు అందరికీ అందేలా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్యసింగ్, రౌతువాసు, ఎస్‌వీ రాణి, పెదిరెడ్డి రాజేశ్వరి, కె.మోహన్, అడ్డాల ఆదినారాయణ, సంగేశ్వరరావు, శంకర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం గోదావరి బండ్‌రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. సీతానగరం మండలం రాజులపాలేనికి చెందిన నేతల అంబేద్కర్ అనే యువకుడికి హైదరాబాదులో ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. తన స్టడీ సర్టిఫికెట్లు తీసుకునేందుకు తాను చదువుకున్న కాకినాడకు బైక్‌పై బయలుదేరాడు. ఒక స్నేహితుడు వేమగిరి మీదుగా కాకినాడ వెళ్తే దగ్గరని చెప్పడంతో బైక్‌పై సీతానగరం నుంచి రాజమహేంద్రవరం వచ్చి గోదావరి బండ్‌రోడ్డుమీదుగా ధవళేశ్వరం వెళ్తుండగా బండ్‌రోడ్డులో ఒక ఆటో అతివేగంగా వచ్చి అంబేద్కర్ బైక్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం రాజమహేంద్రవరం ప్రభుత్వ సుపత్రికి తరలించారు. ఈ మేరకు వన్‌టౌన్‌పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాతీయ గుర్తింపు పొందే పరిశోధనలు అవసరం

'అక్కు' ఉపకులపతి ముత్యాలనాయుడు

దివాన్‌చెరువు: విశ్వవిద్యాలయంలో అనేక మంచి పరిశోధనలు జరగాలని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలునాయుడు అన్నారు. ఆ పరిశోధనలు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపును పొంది విశ్వవిద్యాలయం ప్రతిష్టను పెంచేవిగా ఉండాలన్న ఆకాంక్షను ఆయన వ్యక్తంచేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగం సహాయ అధ్యాపకుడు డాక్టర్ శీలం రాజ్యలక్ష్మి, డాక్టర్ కె.రామచంద్రరావు రాసిన ప్రిపరేషన్ అండ్ ప్రాపర్టీస్ ఆఫ్ పేర్ ఎర్త్ జోప్డ్ నాన్ లీనియర్ ఆప్టికల్ సింగిల్ క్రిస్టల్స్ పుస్తకాన్ని ఉపకులపతి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుతున్న సమాజాన్ని బట్టి భవిష్యత్‌లో అనేక పరిశోధనలు జరగాలన్నారు. విశ్వవిద్యాలయం ఆటువంటి పరిశోధనలకు పునాది కావాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా శాస్త్రసాంకేతిక రంగాలలో పరిశోధనలు జరగాలని చెప్పారు. ఈ పుస్తకంలో ప్రధానంగా కాంతి అనువర్తిత పదార్థాలను కాంతి ఉద్దార పదార్థాల గుర్తింపునకు ఉపయోగిస్తారనే పరిశోధనలలోని సారాంశాన్ని పుస్తక రూపంలో ఆవిష్కరించారన్నారు. ఫిజిక్స్, బోటనీ, కెమిస్ట్రీ పరిశోధక విద్యార్థులకు ఈ పుస్తకం మార్గదర్శకం అవుతుందని చెప్పారు. అంతే కాకుండా ఈ పుస్తకంలోని పరిశోధించిన అంశాలకుగాను జాతీయ స్థాయి అవార్డు రావడం విశేషమన్నారు. ఇటువంటి పరిశోధనలు మరిన్ని జరగాలని భావి పరిశోధకులకు విశ్వవిద్యాలయం నాందిగా నిలబడాలన్నారు. విశ్వవిద్యాలయంలో విలువైన పరిశోధనా పుస్తకాన్ని తీసుకువచ్చిన అధ్యాపకులు రామచంద్రరావు, రాజ్యలక్ష్మిలను వీసీ అభినందించారు. పరిశోధనలపై వీసీ ప్రత్యేక దృష్టి సారించారని అందుచేతనే మంచి పరిశోధనలు వస్తున్నాయని సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.మట్టారెడ్డి అన్నారు. కార్యక్రమంలో ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం అధ్యాపకులు డాక్టర్ బి.జగన్మోహనరెడ్డి, ఫిజిక్స్ విభాగాధ్యాపకులు వై.సుప్రియ, ఎస్.శ్రీనివాస సుబ్బారావు, డాక్టర్ కె.సుధారాణి, దివ్య విద్యాసంస్థల డైరెక్టర్ బర్ల విజయ్ పాల్గొన్నారు.

'అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి'

కడియం: అన్నివర్గాల సంక్షేమానికి తెలుగుదేశం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని టీడీపీ ప్రజాప్రతినిధులు తెలిపారు. దుళ్లలో మంగళవారం కార్పొరేషన్‌బ్యాంక్ ద్వారా ఇటీవల మంజూరైన 12 కాపు కార్పొరేషన్ రుణాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా అర్హులైన ప్రతిఒక్కరికీ రుణాలను అందజేస్తూ అన్నివర్గాల ప్రజలను ఆదుకునే విధంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతూ స్వయంశక్తిపై వారు నిలదొక్కుకునేలా సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ, మాజీ సర్పంచ్ చిట్టూరి అమ్మిరాజు, పాలపర్తి ప్రకాష్‌కుమార్, యన్నమని లక్ష్మీపతి, ముమ్మిడి దేవీనాగేశ్వరరావు, బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.



కాపు రుణాలను అందజేస్తున్న మార్గాని సత్యనారాయణ

మహిళల సమస్యను పరిగణలోకి తీసుకోవాలి

● రాజమహేంద్రవరం వైసీపీ గ్రేటర్ ఇన్‌చార్జి దుర్గేష్



దుళ్లలో మాజీ ఎమ్మెల్సీ దుర్గేష్‌కు సమస్యను వివరిస్తున్న మహిళలు

కడియం: ఏ ప్రభుత్వాలు అయినా మహిళల సమస్యను పరిగణలోకి తీసుకుని వారికి ఇబ్బంది లేకుండా చూడాలని రాజమహేంద్రవరం వైసీపీ గ్రేటర్ ఇన్‌చార్జి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. దుళ్ల గ్రామానికి చెందిన మహిళలు తమ ప్రాంతంలో మద్యంషాపునుఏర్పాటు చేస్తున్నారంటూ సమస్యను కందుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం కందుల దుర్గేష్ దుళ్ల గ్రామానికివెళ్లి మహిళల సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు ఉన్నప్పటికీ, మహిళలకు ఇబ్బంది కలిగే విధంగా షాపులు ఏర్పాటు చేయడం సరికాదని వారి ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గట్టి నర్సయ్య, టేకి శ్రీనువాస్, సాపిరెడ్డి సూరిబాబు, వివేకానంద, రాంబాబు, జూనియర్ జక్కంపూడి తదితరులు ఉన్నారు.

అమృత పథకం అమలు చేసే నగరాలకు వెళతాం

● టీడీపీ కార్పొరేటర్లు

రాజమహేంద్రవరంఅర్బన్: రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కార్పొరేటర్లు అంతా స్టడీ టూర్‌లో భాగంగా త్వరలోనే అమృత పథకం అమలుచేసే నగరాలను సందర్శిస్తామని టీడీపీ కార్పొరేటర్లు కోసూరి చండీప్రియ, మజ్జి పద్మ తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. నగరపాలక సంస్థ ఏర్పడ్డాక స్టడీ టూర్‌లు ఆయా కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో ఇప్పటికి రెండు జరిగాయని, ప్రస్తుత కౌన్సిల్ ఏర్పడ్డాక స్టడీ టూర్ వెళ్లేందుకు మేయర్, టీడీపీ, వైసీపీ కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులంతా కలిసి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఇతరనగరాల్లో చేసిన అభివృద్ధిపై అవగాహన తెచ్చుకుని వాటిని మన నగరంలో అమలు చేసేందుకు చర్యలు చేపడతామని చెప్పారు. మేయర్ పంతం రజనీశేషసాయి ఇప్పటికే దేశంలోని కొన్ని నగరాల్లో పారిశుధ్య నిర్వహణపై అవగాహన తెచ్చుకుని ఇక్కడ అమలుకు శ్రీకారం చుట్టారని చెప్పారు. స్టడీటూర్‌లనేవి నగరాభివృద్ధికే ఉపయోగపడతాయన్నారు. త్వరలోనే తామంతా స్టడీ టూర్‌కి వెళ్తామని, షెడ్యూల్ ఖరారు కాలేదని తెలిపారు. సమవేశంలో టీడీపీ కార్పొరేటర్లు గరగపార్వతి, సింహానాగమణి, పితాని లక్ష్మీకుమారి, పెనుగొండ విజయభారతి, కరగాని మాదవి, ద్వారా పార్వతీసుందరి, రెడ్డిపార్వతి, వెలుగు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ కోసూరి చండీప్రియ

రహస్యంగా గ్రామ సభలు

కోరుకొండ: ఉపాధిహామీ సోషల్ ఆడిట్ గ్రామ సభలు కనీసం ప్రజాప్రతినిధులకుగాని, జన్మభూమి కమిటీ కిగాని తెలియకుండా రహస్యంగా నిర్వహిస్తున్నారని కోరుకొండ సొసైటి అధ్యక్షుడు జంబూపట్నం జన్మభూమి కమిటీ కన్వీనర్ నాగా రమేష్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం జంబూపట్నంలో జరిగే గ్రామసభ గురించి తమకు తెలియదన్నారు. ముందుగా గ్రామంలో దండోరా వేసి గ్రామసభలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

రేపటి నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు

గోదావరి సిటీ: రాజమహేంద్రవరం స్థానిక ఆర్యాపురం శ్రీకృష్ణచైతన్య మిషన్, ఆశ్రమంలో శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు ఈనెల 3నుంచి 15వరకూ జరగనున్నాయని ఆశ్రమ ఇన్‌చార్జి శ్రీపాదహరిదాస బ్రహ్మచారి తెలిపారు. ప్రతిరోజు సాయంత్రం 6గంటలకు శ్రీరాధాకృష్ణుల ఊయల ఉత్సవం, 4వతేదీ సాయంత్రం 7.30నుంచి ఊయల లీల విశిష్టత వర్తమాన ఆచార్య త్రిదండిస్వామి భక్తి కంకణవనమహారాజ్ వారి ఉపన్యాసాలు, 5వ తేదీ శ్రీకృష్ణ లీలామృత ప్రవచనం 7వ తేదీ బలరామ జయంతి పూజ, 15న శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా బాలల కృష్ణ వేషధారణ పోటీలు జరుగుతాయని భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని బ్రహ్మచారి అన్నారు.



ఉత్సవాలకు సిద్ధమైన దేవతామూర్తులు

నేడు ఎమ్మార్ వ్యాక్సిన్‌పై ఉపాధ్యాయుల సమావేశం

దివాన్‌చెరువు: మీజిల్స్ రుబెల్లా (ఎమ్మార్) వ్యాక్సిన్ కార్యక్రమానికి సంబంధించి ఈనెల 2న పాఠశాలల ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటుచేశామని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రవికుమార్ తెలిపారు. స్థానిక విలేఖర్లతో మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు పాలచర్లలోని పీహెచ్‌సీ వద్ద ఈ సమావేశం జరుగుతుందన్నారు.

5న మండల పరిషత్ సమావేశం

రాజానగరం: రాజానగరం మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 5న ఎంపీపీ బచ్చు శ్యామల అధ్యక్షతన ఉదయం 10గంటలకు నిర్వహించనున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీవో మహేశ్వరరావు మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో వివిధ శాఖలు ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించడం జరుగుతుందన్నారు. మండల ప్రజాపరిషత్ సమావేశపు హాలులో నిర్వహించనున్న ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు.

'అక్కు' డిగ్రీ ద్వితీయ, నాలుగో సెమిస్టర్ ఫలితాలు విడుదల

దివాన్‌చెరువు: ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ రెండో, నాలుగో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను నన్నయ విశ్వ విద్యాలయ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు మంగళవారం విడుదల చేశారు. గత (2015-16 సంవత్సరం 4వ సెమిస్టర్, 2016-17 సంవత్సరం 2వ సెమిస్టర్) బ్యాచ్‌కి సంబంధించిన ఫలితాలు వివరాలు వీసీ తెలిపారు. బీఏ పరీక్షలు 2037 మంది రాయగా 32.45 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. అనగా 661 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు. బీఏ (ఓపెలాసఫీ) 35మంది రాయగా 31మంది ఉత్తీర్ణులై 88.57శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. బీఏ(జియాలజీ)లో 25మందికి గాను 18 మంది ఉత్తీర్ణులై 72 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. బీకామ్‌లో 3060 మంది విద్యార్థులు 933 మంది ఉత్తీర్ణులయ్యారు, ఉత్తీర్ణతా శాతం 30.49గా ఉందని తెలిపారు. బీకామ్(ఒకేషనల్)లో 4107కు 1591మంది ఉత్తీర్ణులై ఉత్తీర్ణత శాతం 38.74 సాధించారన్నారు. బీఎస్సీలో 9653 కు 4524 మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 46.87గా ఉంది. బిఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతాశాతం78.79గా ఉంది. బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీలో 33 మందికి 26మంది ఉత్తీర్ణులు కాగా, ఉత్తీర్ణతా శాతం 78.79గా ఉంది. బీసీఏలో 184కు 113 మంది ఉత్తీర్ణులై 61.41 శాతం ఉత్తీర్ణత శాతం సాధించారు. 4వ సెమిస్టర్ పరీక్షలు 19వేల608మంది రాయగా వారిలో 8వేల259మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 42.12గా ఉంది. అలాగే 2వ సెమిస్టర్ పరీక్షలు 24 వేల681మంది విద్యార్థులు రాయగా 9వేల221మంది ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణతా శాతం 37.36గా ఉందని వీసీ తెలిపారు. ఈపరీక్షా ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డాక్టర్ టి.మురళీధర్ ప్రిన్సిపాల్‌లు డాక్టర్ కె.శ్రీరమేష్, డాక్టర్ ఎ.మట్టారెడ్డి, డాక్టర్ కె.సుబ్బారావు, డాక్టర్ వి.పెర్సిస్, డీన్‌లు ఆచార్య ఎస్.టేకి, వై.శ్రీనివాసరావు, ఆచార్య పి.సురేష్‌వర్మ, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎస్.లింగారెడ్డి, పరీక్షా విభాగం సూపరింటెండెంట్ జి.చంద్రకళ, వీఏఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా ఫలితాలు విడుదల చేస్తున్న వీసీ ముత్యాలు నాయుడు

ఉపాధి కూలీల వేతన బకాయిలను తక్షణం చెల్లించాలి

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో ఉన్న ఉపాధి కూలీలకు చెల్లించిన బకాయి వేతనాలను తక్షణమే చెల్లించాలని ఉపాధికూలీల సంఘం డిమాండు చేసింది. రెండు నెలల నుంచి వేతనాలు అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి కూలీల ఆకలిబాధలు తీర్చాలని కోరుతున్నారు. పాతపద్ధతిలోనే పోస్టాఫీసుల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అధికారులు తక్షణమే సాంకేతిక సమస్యలను పరిష్కరించి వేతనాలు అందేలా చూడాలని ఉపాధికూలీల సంఘ అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు.





ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న మలికిపురం సర్పంచ్ లక్ష్మీదేవి. పక్క చిత్రంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమంలో పాల్గొన్న మలికిపురం, సఖినేటిపల్లి ఎంపీపీలు గంగాభవానీ, లక్ష్మీసరస్వతి

ఎంఆర్ వ్యాక్సిన్x ను సద్వినియోగం చేసుకోండి

మలికిపురం: అర్హులైన చిన్నారులంతా ఎంఆర్ వ్యాక్సిన్ వేయించుకోవాలని మలికిపురం, సఖినేటిపల్లి ఎంపీపీలు జి.గంగాభవానీ, లక్ష్మీసరస్వతి కోరారు. వాణీకాన్వెంట్‌లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అదేవిధంగా బట్టేలంక జిల్లాపరిషత్ హైస్కూలులో లక్కవరం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభించారు. గుడిమెళ్లంక భాష్యం పాఠశాలలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను మలికిపురం సర్పంచ్ కాకి లక్ష్మీదేవి, ఎంఈవో ఎం.విజయశ్రీ, ఎంపీటీసీ ముత్యాల దుర్గాదేవి ప్రారంభించారు. లక్కవరం పీహెచ్‌సీ వైద్యాధికారి పి.ఆశాశ్రీ మాట్లాడుతూ మలికిపురం మండలంలో తొలిరోజు 13,694 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పీహెచ్‌సీ ఛైర్మన్ ఎం.విజయరంగారావు, సర్పంచ్‌లు కందికట్ల కమలామణి, చెల్లుబోయిన పెద్దిరాజు, ఎంపీటీసీ సభ్యుడు బోనం ఏసు, రాయుడు ఈశ్వరి, పీహెచ్‌సీ వైద్యబృందం, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.



ముద్రగడకు మద్దతుగా బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ముద్రగడకు మద్దతుగా బైక్‌ర్యాలీ

మలికిపురం: ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలని కోరుతూ కేశనపల్లి, తూర్పుపాలెంకు చెందిన యువకులు మంగళవారం బైక్‌ర్యాలీ నిర్వహించారు. తూర్పుపాలెం, కేశనపల్లి, పడమటిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, మోరి మీదుగా మలికిపురం వరకు ర్యాలీ నిర్వహించారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతినివ్వాలని, కాపులను బీసీల్లో చేర్చాలని డిమాండు చేశారు.

డ్రెయిన్‌లోపడి మత్స్యకారుడు మృతి

మలికిపురం: చింతలమోరికి చెందిన సంగాని శ్రీను(38) వేటకు వెళ్లి శంకరగుప్తం డ్రెయిన్‌లో పడి మృతి చెందడంతో కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమాలో మంజూరైన రూ.5వేలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.విజయమోహన్, ఎంపీటీసీ రాపాక లక్ష్మీకుమారి, బీమామిత్ర నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



తాటిపాకలో చంద్రన్న బీమా నగదు అందజేస్తున్న సర్పంచ్ వరలక్ష్మి

చంద్రన్న బీమా ఆపన్నులకు అమృతహస్తం

రాజోలు: చంద్రన్న బీమా ఆపన్నులకు అమృతహస్తం వంటిదని సర్పంచ్ సరెళ్ల వరలక్ష్మి అన్నారు. తాటిపాక గ్రామానికి చెందిన కుడుపూడి రాజ్యలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చంద్రన్న బీమా కార్యక్రమంలో మంజూరైన రూ.5వేల నగదును రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యులకు మంగళవారం సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ పిల్లి శ్రీరామ్మూర్తి, ఎంపీటీసీ మెడబల రాజ్‌కుమార్, డ్వాక్రా యానిమేటర్ నాగిరెడ్డి అలివేలుమంగతాయారు, సరెళ్ల శ్రీనివాస్, బీమామిత్ర సిబ్బంది విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు సీనియర్ అసిస్టెంట్ మృతి

రాజోలు: జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.వెంకటరత్నం(58) మంగళవారం మృతి చెందారు. రాజమండ్రి నుంచి రాజోలు కోర్టుకు రెండు నెలల క్రితం బదిలీపై ఆయన వచ్చారు. మంగళవారం ఉదయం కోర్టులో విధులు నిర్వహిస్తుండగానే కుర్చీలో నుంచి ముందుకు పడిపోవడంతో వెంటనే సిబ్బంది ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్టు వైద్యులు తెలిపారు. వెంకటరత్నం ఆకస్మిక మృతి చెందడంపై రాజోలు సీనియర్ సివిల్‌జడ్జి ఐ.కరుణకుమార్, జూనియర్ సివిల్ జడ్జి పి.రమారెడ్డి, రాజోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

రేపు టీటీడీసీలో నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు

అంతర్వేది: సఖినేటిపల్లి మండలంలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకై 3వ తేదీన అమలాపురం టీటీడీసీలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని సఖినేటిపల్లి ఎంపీడీవో వరప్రసాద్ తెలిపారు. 17 ఏళ్ల నుంచి 21 సంవత్సరాల మధ్యలో ఉన్న వారు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు అర్హులని ఆయన తెలిపారు.



చింతలపల్లిలో రైతులకు ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు

రాజోలు: రైతులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా రాజోలు ఎమ్మెల్యే గొల్లపల్లి సూర్యారావు కోరారు. చింతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పిప్పళ్ల లక్ష్మీసత్యకనకదుర్గ అధ్యక్షతన ఉద్యానశాఖ ఆధ్వర్యంలో సీడీబీ, ఎల్‌వోడీపీ పథకం కింద ఎస్సీ కొబ్బరి రైతులకు ఎరువుల పంపిణీ, ఎరువుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమా నికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రైతులకు రూ.24వేలకోట్లు రుణమాఫీ చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్ అల్లూరి వెంకటసూర్యనారాయణరాజు, దంతులూరి రామకృష్ణంరాజు, పిప్పళ్ల మల్లు, సొసైటీ అధ్యక్షుడు కల్వకొలను శ్రీనివాస్‌ఏడుకొండలు, మంగెన నాని, గ్రామశాఖ టీడీపీ అధ్యక్షుడు, పిప్పళ్ల రాము, గుడాల విశ్వనాథం, బత్తుల నారాయణరావు, అమలాపురం ఏడీహెచ్ సీహెచ్ శ్రీనివాసులు, రాజోలు ఉద్యానశాఖాధికారి సీహెచ్ ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తాం

రాజోలు: ప్రజల సహకారంతో గ్రామాభివృద్ధికి మరింత కృషి చేస్తానని శివకోడు సర్పంచ్ కసుకుర్తి రామకృష్ణ అన్నారు. పంచాయతీ సర్పంచ్‌గా ఐదో సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఎంపీటీసీ చాగంటి శిరీష, వార్డు సభ్యులు మంగళవారం ఆయనను సన్మానించారు. సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు రెండుపూటలా తాగునీరందిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు పినిశెట్టి సత్యవాణి, చాగంటి శ్రీనివాసరావు, ఉంద్రు రామకృష్ణ, మన్నే గంగాధరం, చాగంటి స్వామి, సెక్రటరీ ఎ.శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

● సినిమా గైడ్

మలికిపురం:

వెంకటనారాయణ	ఫిదా
శంకర్	గౌతమ్‌నంద
పద్మజ	వాసుకి
సత్యజ్యోతి	రైల్వే ఆంటీ

లక్కవరం:

వేణుగోపాల	గౌతమ్‌నంద

'అందరి కలయికతోనే పార్టీ బలోపేతం'

రావులపాలెం రూరల్: బీజేపీ బలోపేతానికి అందరినీ కలుపుకుని పోతేనే పార్టీ అభివృద్ధి పథంలో నడుస్తుందని, అంతర్గత విభేదాలు తలెత్తితే పార్టీ ప్రతిష్టకే భంగం వాటిల్లుతుందని బీజేపీ నాయకులు యాళ్ల దొరబాబు, తమలంపూడి రామకృష్ణారెడ్డి అన్నారు. రావులపాలెం ఆదిలక్ష్మీనగర్‌లో పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షుడు కర్రి సుబ్బారెడ్డి అధ్యక్షతన బీజేపీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రూపు రాజకీయాల వల్ల పార్టీ పరువు పోవడమే కాకుండా పార్టీ ఉనికి దెబ్బతినే అవకాశం ఉందన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. అనంతరం గ్రామంలో ప్రధాని నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిక్కిన విశ్వేశ్వరరావు, ఆర్‌వీ నాయుడు, ఏపీఆర్ చౌదరి, బసవా శివరామప్రసాద్, మేకా వెంకటసుబ్బారావు, కోటిపల్లి సుబ్రహ్మణ్యం, భమిడిపాటి లక్ష్మీనారాయణ, నడింపల్లి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు పంచుతున్న బీజేపీ నాయకులు

11న తంటికొండ వెంకన్న కొండపై సామూహిక వరలక్ష్మి వ్రతం

గోకవరం: మండలంలోని తంటికొండ వేంకటేశ్వర స్వామి ఆలయంపై ఈనెల 11న మహిళలతో సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించనున్నట్టు ఈవో బిడిపి.రామారావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళలకు పూజా సామగ్రి, గాజులు, జాకెట్టు ముక్కలు ఉచితంగా ఇస్తామని ఆయన అన్నారు. కావున మహిళా భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

● మినీ ఇంటర్వ్యూ



తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాం

పి.కృష్ణ, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ

●మండలంలో తాగునీటి సమస్య ఉందా?
మండలంలో 16పంచాయతీలలో తాగునీటి సమస్య లేదు. ఈ ఏడాది ముందుగా అన్ని చర్యలు చేపట్టాం.

●పైపులైను విస్తరణకు చర్యలు చేపట్టారా?
సుమారు రూ.15లక్షల జిల్లా పరిషత్ నిధుల తో పనులు చేసేందుకు చర్యలు తీసుకున్నాం.

●ప్రస్తుతం పైపులైను పనులు జరుగుతున్నాయా?
ప్రస్తుతానికి పనులు జరగడంలేదు. నిధులు వచ్చిన వెంటనే కొన్ని గ్రామాల్లో పైపులైను విస్తరణ పనులు చేపడతాం.

● కోటనందూరు

ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక



చింతకాయల నవ్యశ్రీ

కోటనందూరు: మండలంలోని అల్లిపూడి జిల్లా పరిషత్ హై స్కూల్‌కి చెందిన చింతకాయల నవ్యశ్రీకి నూజివీడులోని ట్రిపుల్ ఐటీలో సీటు లభించింది. ఈ సందర్భంగా నవ్యశ్రీని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రామశేఖర్, తెంటుకృష్ణ కేశవరావు, సర్పంచ్ అంకంరెడ్డి సత్యమూర్తి, ఎంపీటీసీ రుత్తల శ్రీనువాస్, మరిడియ్య తదితరులు పాల్గొన్నారు.

● సినిమా గైడ్

తుని:

శ్రీరామ	డీజే
వీర్రాజు	ఫిదా
శ్రీనివాస	నిన్నుకోరి

పాయకరావుపేట:

గౌతమ్	నిన్నుకోరి
చిత్రమందిర్	రాధ
సాయిమహల్	శమంతకమణి
సూర్యమహల్	దండుపాళ్యం2
శ్రీ శ్రీలక్ష్మి	ఫిదా

రైతులు వరినాట్లలో జాగ్రత్తలు అవసరం

తొండంగి మండల పర్యటనలో శాస్త్రవేత్తల పిలుపు

తొండంగి అర్బన్: రైతులు వరినాట్లు వేసేటపుడు ప్రాథమికంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రఖ్యాత శాస్త్రవేత్తలు డాక్టర్ జె.వెంకటరెడ్డి, పి.ప్రవీణ, ఎన్.చాముండేశ్వరి, ఎన్.శ్రీనివాసు తదితరులు తొండంగి మండలంలోని శృంగవృక్షం తదితర గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా వెదురుపాక వీరబాబు అనే రైతు పొలాన్ని సందర్శించి పలు సూచనలు. సలహాలు ఇచ్చారు. కాయ దమ్ము తరవాత 3బస్తాల ఎస్ఎస్‌పీను వేసుకుని వారం తరువాత పంట దమ్ము చేస్తేకలుపు ఎక్కువ పెరగకుండా ఉంటుందన్నారు. పైగా మొక్క వేరు వ్యవస్థ గట్టి పడుతుందన్నారు. అలాగే నాటేటపుడు నారు కొనలను తుంచినాటడం వల్ల తరువాతి కాలంలో మొవ్వు కుళ్ళు, తెల్ల ఊచ రాకుండా ఉంటుందన్నారు. తొండంగిలో దోమపోటు(సుడిదోమ) ఎక్కువగా ఉంటోందని కనుక నాట్లు లైన్ సోవింగ్ పద్ధతిలో దూరంగా వేసుకోవడం మంచిదన్నారు. కాలిబాటలు తీయడంతప్పని సరిగా చేయాలన్నారు. దుబ్బాకు ఎక్కువ నారు కుచ్చుల్లా పెట్టడం వల్ల పిలకలు తక్కువ వేసే ప్రమాదముందన్నారు. లేతనారు నాటేటపుడు(21 రోజులు) 2లేదా 3మొక్కలను పెట్టాలన్నారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ పిలకలు పెరిగి దుబ్బు బాగావస్తుందన్నారు. పత్తి పంటలను కూడా వారు పరిశీలించి సూచనలు ఇచ్చారు. వారి వెంట ఏవో సౌజన్య, ఎంపీఈవో సతీష్‌వర్మ, మాధురి తదితరులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

ప్రాథమిక ఆసుపత్రి తీరుపై సీపీఐ నిరసన



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

కోటనందూరు: ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బంది అందుబాటులో ఉండకపోవడంపై నిరసనగా సీపీఐ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పద్మకు వినతిపత్రం అందజేశారు. మంగళవారం కోటనందూరు నుంచి ర్యాలీగా బయలుదేరి ఆసుపత్రి, తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్యదర్శి అయిల వీరబాబు మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టరుతో పాటు సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోగులకు ఏచిన్న సమస్య వచ్చినా ఆర్ఎంపీ వైద్యుడిని ఆశ్రయించవలసి వస్తోందని వాపోయారు. మరీ పెద్ద సమస్యలయితే తుని, నర్సీపట్నం వెళ్ళి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితులు నెలకొన్నాయన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆసుపత్రి పనితీరు మరింత మెరుగు పర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అజయ్‌బాబు, ఎన్.సత్యనారాయణ, అల్లు సత్తిబాబు, అప్పారావు, సంబారు రమణ, డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని ప్రశ్నించే హక్కు ముద్రగడకు లేదు

నియోజక వర్గ టీడీపీ కాపు నేతలు

తుని: రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ముద్రగడ పద్మ నాభానికి లేదని నియోజకవర్గం టీడీపీ కాపు నేతలు విమ ర్శించారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ మాట్లాడుతూ టీడీపీకి మద్దతిచ్చిన కాపులకు న్యాయం జరుగుతుందన్నారు. చంద్రబాబుకు మద్దతి వ్వని ముద్రగడకు ప్రశ్నించే అధికారం లేదన్నారు. అసలు చంద్ర బాబుపై నమ్మకం లేకపోతే 2014 ఎన్నికల్లో పెద్దాపురం ఎమ్మెల్యే టిక్కెట్టు ఎందుకు అడిగారో ముద్రగడ సమాధానం చెప్పాలన్నారు. అప్పుడు సీటు ఇవ్వకపోతే ప్రత్తిపాడులో స్వతంత్ర్య అభ్య ర్థిగా పోటీచేసి డిపాజిట్లు కూడా కోల్పోయిన సంగతి కాపులు మర్చిపోలేదన్నారు. ముద్రగడ అధికారంలో ఉన్నప్పుడు కాపులకు ఏంచేశారో చెప్పాలని ప్రశ్నించారు. చంద్రబాబు ఎమ్మెల్యే సీటు ఇవ్వలేదని జగన్‌తో కలిసి కాపు ఉద్యమం అనే నాటకం ఆడుతూ కోట్లు కూడబెట్టుకుంటున్న సంగతి ప్రజలకు తెలియ దనుకోవడం అవివేకమన్నారు. కాపులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వెయ్యి కోట్లు నిధులు కేటాయించిన ఘనత చంద్రబాబుకే ఉందన్నారు. జగన్ మాయనుంచి ముద్రగడ బయటకు రావాల న్నారు. ముద్రగడ వెనుక ఉన్నవారు ఆర్థికంగా నష్టపోవడం తప్పదని ఎద్దేవా చేశారు. ముద్రగడకు జగన్ ప్యాకేజీలు ఎప్పటికప్పుడు అందిస్తున్నారని విమర్శించారు. జిల్లాలో పార్టీ పదవుల సైతం కాపులకే చంద్రబాబు కట్టబెట్టారన్నారు. కార్య క్రమంలో ఉమ్మడి వెంకటరమణ, దేశంశెట్టిసత్తిబాబు, దండు రవి, కర్రి శివ, గెడ్డమూరి శివ, ఏనుగుల నారాయణరావు, కుం దేటి కాశి, తిరుమలనేడి రాజు, మైలవరపు శేషు, పెద్దాడ అప్పా రావు, రామకృష్ణ, పలివెల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ కాపు నాయకులు

కోటి తలంబ్రాల పంటకు హనుమాన్ ఆవాహపూజ

గోకవరం: మండలంలోని అచ్చుతాపురంలో కోటి తలంబ్రాల పంటకు మంగళవారం హనుమాన్ ఆవాహపూజను నిర్వహించారు. విత్తనం నుంచి త లంబ్రాల వరకు అంతా రామమయం అనే భావంతో కోరుకొండ శ్రీచైతన్య సంఘం అధ్యక్షుడు కల్యాణ అప్పారావు ఆధ్వర్యంలో కార్యక్రమం కొనసాగింది. ముందుగా హనుమాన్ చాలీసా పారాయణంతో ఆంజనేయ వేషధారికి భక్తులు పాదపూజ చేశారు. అనంతరం శ్రీరామ నామ సంకీర్తనతో హనుమంతుడు వేషధారి ఆకుమడిలో ఆకుతీసి కట్టలు కట్టగా ఊడ్పు పొలంలో రామ భక్తులు వరినాట్లు వేశారు. శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం చేసి ముక్కోటి దే వతలను కోటి తలంబ్రాల పంటలోకి ఆహ్వానం పలికారు. శ్రీరామనామ విత్తనం మనస్సులో నాటుకుంటే జ్ఞానం పండుతుందని అప్పారావు అన్నారు.

యనమల ఫౌండేషన్ ఆధ్వర్యంలో

నైపుణ్య అభివృద్ధి శిక్షణ

తునిరూరల్: యనమల ఫౌండేషన్, వికాస ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు టీసీఎస్ సంస్థ బీపీఎస్ (బిజినెస్ ప్రాసెస్ సర్వీస్)లో నైపుణ్య అభివృద్ధికి శిక్షణ ఇవ్వడంకోసం ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా కమ్యూనికేషన్ స్కిల్స్, ఆటిట్యూడ్, డెవలెప్‌మెంట్, అనలిటికల్, వాజికల్, రీజనింగ్ కంప్యూటర్‌లో బేసిక్ స్కిల్స్‌లో 30రోజుల పాటు శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. 2016, 2017లో డిగ్రీ పూర్తిచేసిన వారంతా ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ అనంతరం పరీక్ష నిర్వహించి ఎంపికయిన అభ్యర్థులకు టీసీఎస్ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 3లోపు ట్రైనింగ్ సెంటర్, తుని గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో బయోడేటా, జెరాక్స్ సర్టిఫికేట్స్‌తో హాజరు కావాలన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యనమల కృష్ణుడు

తునిరూరల్: గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని తుని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు పేర్కొన్నారు. మండలంలో ఎస్.అన్నవరం పంచాయతీ శివారు జగన్నాధగిరిలో రూ.15లక్షలతో నిర్మించబోతున్న సామాజిక భవనానికి మంగళవారం ఆయన భూమి పూజ చేసి పనులు ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పూర్తిస్థాయి వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు, టీడీపీ జిల్లా కార్యదర్శి పోడిశెట్టి త్రిమూర్తిస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వంగలపూడి బుజ్జి మాట్లాడుతూ మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో బండారు కొండ బాబు, బండారు లక్ష్మణ, సుర్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

విద్యార్థి గణనపై సమీక్ష సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో గీతాదేవి

తునిరూరల్: స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఈవో గీతాదేవి అధ్యక్షతన ఉపాధ్యాయులకు పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లకు సీఆర్‌పీలతో సమీక్షసమావేశం నిర్వహించారు. విద్యార్థి గణన సంబంధించి ఎస్ఎస్ఏ అమలు చేస్తున్న పలు సాంకేతిక అంశాలను ఏఎల్ఎస్ కో-ఆర్డినేటర్ సభ్యులకు వివరించారు. విద్యార్థి గణన ఆగస్టు 5వ తేదీలోగా పూర్తి చేసి అందజేయాలని ఎంఈవో గీతాదేవి ఆదేశించారు.

విద్యార్థులకు ఐడీ కార్డుల వితరణ

గోకవరం: గోకవరంలోని మోడల్ స్కూల్‌లోని 200 మంది విద్యార్థులకు శివ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఐడెంటిటీ కార్డులు వితరణగా అందజేశారు. ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు కాండ్రకోట పద్మనాభరావు, నాగులకొండ కుమార్, మణికంఠ, నాగేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

5

మెట్టసీమ

బుధవారం
2/8/2017

ఆంధ్రజ్యోతి ప్రాంతీయం



‘మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం’



వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న యనమల కృష్ణుడు



శ్రీప్రకాష్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న వైద్యులు

తుని: పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని మార్కెట్ కమిటీ చైర్మన్ యనమల కృష్ణుడు పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వ్యాధు లకు ఒకటే వ్యాక్సిన్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. 9నెలల నుంచి 15 ఏళ్ళ వయస్సు గల పిల్లలందరికి ఈ వ్యాక్సిన్ తప్పని సరిగా వేయించాలన్నారు. ఆరోగ్య పరంగా వైద్యం చేయించుకునేందుకు పేద ప్రజలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడం గుర్తించిన చంద్రబాబు వైద్యం కోసం అనేక నిధులు కేటాయి స్తున్నారన్నారు. అంతేకాకుండా సీఎం సహాయ నిధి ద్వారా కూడ ఎంతో పేదలను ఆదుకుంటున్నార న్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పేదలకు సీఎం సహాయ నిధి అందుతుందన్నారు. అంతేకాకుం డా చిన్నారుల్లో గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉంటుందని వారికి అంగన్‌వాడీ సెంటర్ల ద్వారా మంచి పౌష్టికాహారం అందిస్తున్నారు. 1నుంచి 4వ తేది వరకూ వేసే ఎంఆర్ వ్యాక్సిన్ ప్రతి ఒక్కరికి వేయించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. అనంతరం ఏరియాసుపత్రి సూపరింటెండెంట్ లక్ష్మణరావు విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యినుగంటి సత్యనారాయణ, కమిషనర్ వెంకట్రావు, హెచ్ఎం నూకరత్నం, కౌన్సిలర్లు, కుక్కడపు బాలాజీ, మళ్ళ గణేష్, జల్లు వాసు, సిద్ధాంతపు సత్తిబాబు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీప్రకాష్‌లో

ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని స్థానిక శ్రీప్రకాష్ విద్యాసంస్థలో మంగ ళవారం ఘనంగా ప్రారంభించారు. పాయకరావు పేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ పెదిరెడ్డి శ్రీను, పట్టణ పార్టీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టి బాబు, వైద్యాధికారి డి.శిరిషల హాజరై వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9నెలల వయస్సు నుంచి 15సంవ త్సరాల లోపు పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించడం శ్రేయస్కరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు డు వి.రవికుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వీర్రా జు, శ్రీప్రకాష్ విద్యాసంస్థల సీనియర్ ప్రిన్సిపాల్ ఎంవీవీ మూర్తిలు ప్రసంగించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘పత్తిలో సూక్ష్మధాతులోపాన్ని నివారించాలి’



ఎ.కొత్తపల్లిలో పత్తి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

తొండంగి రూరల్: పత్తిపంటలో నెలకొన్న సూక్ష్మ ధాతులోపాన్ని నివారించడం ద్వారా పైరు ఏపుగా పెరిగేందుకు అవకాశం ఉందని వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం సభ్యులు సూచించారు. మంగళవారం ఎ.కొత్తపల్లి, పీఈ చిన్నయ్యపాలెం తదితర గ్రామాల్లో వివిధ పంటలను పరిశీలించారు. పత్తిలో ప్రస్తుతం చీడపీడలు పెద్దగా ఆశించలేదన్నారు. సూక్ష్మధాతులోపం ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనికి గాను మల్టికెను పిచికారీ చేయాలన్నారు. తద్వారా ధాతులోపం నశించి పైరు ఏపుగా పెరగడంతో పాటు చక్కని దిగుబడి వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. వరి సాగుచేసే రైతులు కాయదమ్ము తర్వాత మూడు బస్తాల ఎస్ఎస్‌పీను వేసుకుని దమ్ము చేయాలన్నారు. తద్వారా వేరు వ్యవస్థ గట్టుపడుతుందన్నారు. నాటేటప్పుడు నారు కొనలను తుంచి నాటాలన్నారు. తద్వారా మొవ్వకుళ్ళు, తెల్ల ఊచ రాకుండా ఉంటుందన్నారు. దోమ పోటు ఎక్కువగాఆశించే అవకాశం ఉన్నందున లైన్ షోయింగ్ పద్ధతిలో నాట్లు వేసి కాలిబాటలో వదలాలన్నారు. లేతనారు నాటేటప్పుడు ఒకటి లేదా రెండు మొక్కలను దుబ్బులో పెట్టాలన్నారు. తద్వారా ఎక్కువ పిలకలు వస్తాయన్నారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చున్నారు. ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ జె.వెంకటరెడ్డి, డాక్టర్ పి.ప్రవీణ్, ఎన్.చాముండేశ్వరి, ఎన్.శ్రీనివాస్‌లతో పాటు వ్యవసాయాధికారి సౌజన్య ఎంపీఈవోలు సతీష్‌వర్మ, మాధురి తదితరులున్నారు.

ఇప్పటికి ఇలా.. మరి నీటి సరఫరా ఎలా?

శిథిలావస్థలో పంపా స్లూయిజ్‌లు ● కనీసం మరమ్మతులకు సైతం నోచుకోని వైనం



కాలువకు ఎక్కడికక్కడ గండ్లు పడ్డ దృశ్యం



శిథిలావస్థకు చేరిన స్లూయిజ్

తొండంగి అర్బన్: పంపా సాగునీటి కాలువల అభివృద్ధి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న మాదిరిగా ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ పనులు ఆరంభమయ్యాయి. కాలువలు కనీసం మరమ్మతులక్కూడా నోచుకోలేదు. అలాగే స్లూయిజ్‌లు కూడా శిథిలావస్థకు చేరుకోగా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈలోగా ఖరీఫ్ ఆరంభం కావడంతో రైతుల గుండెల్లో రైళ్ళు పరుగెడుతున్నాయి. వర్షాలు ప్రారంభమైనా లేదంటే ప్రాజెక్టు ద్వారా నీటిని వదిలినా చుక్క నీరు కూడా పంట భూములకు వెళ్ళే అవకాశం కానరావడం లేదు. దీంతో రైతులు ఆందోళనతో ఉన్నారు. ఆయకట్టు చివరి భూములకు నీరందే అవకాశం లేదన్నారు. ప్రస్తుతం పంపా ఆయకట్టు ప్రాంతంతో పాటు, కలెక్టింగ్ బేసిన్‌లో కూడా వర్షాలు కురవకపోవడంతో ప్రాజెక్టుకు నీరు రావడం గగనకుసుమమవుతోంది. దీంతో ఆయకట్టంతా పుష్కరనీటిపైనే సాగు చేయాల్సిన దుస్థితి. ఇంకా అధికారికంగా పుష్కరనీటిని విడుదల చేయలేదు. ఫలితంగా ఆశించిన స్థాయిలో నాట్లు సాగడంలేదు. చాలా మంది రైతులు వరుణ దేవుడు కరుణ కోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకుని ఎదురు చూస్తున్నారు. అయినా కాలువలు ప్రవాహం నీటికి పూర్తిగా గండి కొట్టే స్థితిలో ఉండడం వల్ల రైతులకు త్వరిత గతిన ఫలితం అందడం ప్రశ్నార్థకమవుతోంది. గొలుసుకట్టు చెరువులపై చూపిన శ్రద్ధ నీటి పంపిణీలో ప్రధానమైన కాలువలు, స్లూయిజ్‌ల పై చూపకపోవడం దారుణమని రైతులు వాపోతున్నారు.

కంచాలు మోగిస్తూ కాపుల నిరసన



ఎస్.అన్నవరంలో కంచాలు మోగిస్తూ నిరసన తెలుపుతున్న కాపులు

తునిరూరల్: కాపు ఉద్యమనేత మాజీమంత్రి ముద్రగడ పద్మనాభంనకు మద్దతుగా ఎస్.అన్నవరం గ్రామంలో కాపు జేఏసీ ఆధ్వర్యంలో కంచాలను మోగిస్తూ నిరసన కార్యక్రమాలు మంగళవారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాపులను బీసీలో చేర్చి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు. కార్పొరేషన్ పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుచేస్తున్నా ప్రభుత్వ నిధులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిపొందుతున్నారు తప్ప పేదరికంలో కొట్టిమిట్టాడుతున్న కాపులకు చేరే పరిస్థితి లేదంటూ విమర్శించారు. కార్యక్రమంలో సరుకునాగేంద్ర నెహ్రూ, నరిశే శివాజీ, కుసనం దొరబాబు, వంగలపూడి గోవిందు, గరగ సూర్యరావు, చోడిశెట్టి గణేష్, వేముల శివ, కనబాబు, ముక్త సత్యనారాయణతో పాటుగా పలువురు కాపు జేఏసీ నాయకులున్నారు.

తాండవ షుగర్స్ ఎండీ నాయుడుకి సన్మానం



ఎండీ నాయుడుని అభినందిస్తున్న సుర్ల లోవరాజు తదితరులు

తుని: ఉత్తమ మేనేజింగ్ డైరెక్టర్‌గా అవార్డు అందుకున్న తాండవ షుగర్స్ ఎండీ వీఎస్ నాయుడుకు స్థానిక ఫ్యాక్టరీలో మంగళవారం అభినందన సభ నిర్వహించారు. తాండవ షుగర్స్ చైర్మన్ సుర్ల లోవరాజు ఆధ్వర్యంలో ఎండీ నాయుడుని సన్మానించారు. ఈ సందర్భంగా లోవరాజు మాట్లాడుతూ ఫ్యాక్టరీ అభివృద్ధి, రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడంలో నాయుడు అందిస్తున్న సేవలను మహారాష్ట్ర కోలాపూర్‌కు చెందిన భారతీయ షుగర్స్ గుర్తించి ఉత్తమ పురస్కారం అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో రైతులకు మరిన్ని సేవలు అందించి అనేక అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయనను పూలమాలలతో అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

జీఎంఆర్ కేర్‌క్లినిక్ ద్వారా ఉచిత వైద్య సేవలు



జీఎంఆర్ కేర్ క్లినిక్ ద్వారా శిబిరంలో సేవలందిస్తున్న వైద్యులు

తొండంగి రూరల్: జీఎంఆర్ కేర్ క్లినిక్ ద్వారా సెజ్ ప్రభావిత గ్రామాల ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందిస్తున్నట్లు క్లినిక్ సూపరింటెండెంట్ డాక్టర్ సత్యనారాయణరాజు తెలిపారు. గడచిన వారం రోజుల్లో తలపంటి పేటలో ఉన్న తమ క్లినిక్ ద్వారా 900మందికి వైద్యం అందించామన్నారు. మొబైల్ యూనిట్ ద్వారా శ్రీరాంపురం, పంపాదిపేటల్లో వైద్య శిబిరాలు నిర్వహించి 150మంది రోగులకు వైద్య చికిత్స అందించారు. వారందరికి సుమారు 90వేలు విలువైన మందులు ఉచితంగా అందించామన్నారు. తీర ప్రాంతంలో ఎక్కువ మంది వైరల్ జ్వరాలతో బాధపడుతున్నారన్నారు. చర్మ వ్యాధులు, కీళ్ళ నొప్పుల బాధితులు ఎక్కువగా ఉన్నారన్నారు. డాక్టర్ స్వాతి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని సూచించారు. సెజ్ ప్రభావిత గ్రామాల్లో అనేక సంవత్సరాలుగా తాము వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. సాగి రమేష్ తదితరులు వారి వెంట ఉన్నారు.

కడియపులంకలో తల్లిపాల వారోత్సవం

కడియం: కడియపులంక అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వారా పాపరాము, ఎంపీపీ మార్గాని లక్ష్మిసత్యనారాయణ, చింతపర్తి సత్యనారాయణ, అంగన్‌వాడీలు కె.కుమారి, హేమలత తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల్లో గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న దృశ్యం

●మినీ ఇంటర్వ్యూ



ప్రతిఒక్కరు సకాలంలో పన్నులు చెల్లించాలి

ఏవీవీ రమణ, పంచాయతీ కార్యదర్శి, ధవళేశ్వరం

●పన్నుల వసూళ్లు లక్ష్యం మేరకు జరుగుతున్నాయా?

గ్రామంలో కొత్తగా పెంచిన ఇంటి పన్నుల డిమాండ్ రూ.3కోట్ల38లక్షలు. ఇప్పటివరకూ 55శాతం పన్నులు వసూలు చేశాం. ఇంకా రూ.కోటి78లక్షలు వసులు కావాల్సిఉంది. ప్రతి ఒక్కరూ సకాలంలో పన్నులు చెల్లించాలి.

●సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ఏం చర్యలు తీసుకుంటున్నారు?

గ్రామంలో జనావాస ప్రాంతాలమధ్య నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి చర్యలు తీసుకుంటున్నాం. కాల్వల్లో మురుగునీరు ప్రవహించడానికి సిల్టునుతొలగింగి, దోమల నివారణకు మందు పిచికారీ చేస్తున్నాం.

●పారిశుధ్య మెరుగుకు ఎటువంటి చర్యలు చేపట్టారు.?

గ్రామంలో పారిశుధ్య మెరుగుకు ప్రణాళికాబద్దంగా పనిచేస్తున్నాం. ప్రధాన రహదారుల తోపాటు, వీధులలో ఎప్పటికప్పుడు చెత్తను తీసివేసి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చల్లే విధంగా పారిశుధ్య టీమ్‌లను ఏర్పాటుచేశాం. చిన్నచిన్న సందుల్లో రిక్షాల సహాయంతో చెత్తను సేకరిస్తున్నాం.

●ధవళేశ్వరం

కాలువ లే 'అవుట్'

కోట్లాది రూపాయల భూమి అన్యాక్రాంతం

కోలమూరు పంచాయతీ పరిధిలోని పోతురాజు కాలువ పరిస్థితి



కాలువ ప్రాంతంలో లే అవుట్ వేసిన దృశ్యం

రాజమహేంద్రవరంరూరల్: సుప్రీమ్‌కోర్టు ఆదేశాల ప్రకా రం చెరువు గట్ల పంట కాలువలు అన్యాక్రాంతం కాకూడదనే నిబంధన ఉంది. అలాంటి ఆదేశాలు కూడా బేఖాతరు చేస్తూ అడ్డగోలుగా అమ్ముకొంటున్నారు. కబ్జాకు కాదేది కనర్హం అన్నట్టు నీటి పారుదలశాఖ, రెవెన్యూ, పంచాయతీకి సంబంధించిన స్థలాలను పూడ్చి ఆక్రమించి, దర్జాగా ప్లాట్‌లు వేసుకొని గుట్టుచప్పుడు కాకుండా అమ్ముకుంటున్నారు. ఈవ్యవహారమంతా గ్రామ రెవెన్యూ అధికారితోపాటు రెవెన్యూ అధికారులకు తెలిసినా అక్రమార్కులు ఇచ్చేమామూళ్లకు కక్కుర్తిపడి తమ పని కాదన్నట్టుగావ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

రాజమహేంద్రవరం రూరల్ మండలం కోలమూరు పంచాయతీ పరిధిలోని కొంతమూరులో పోతురాజు కాలువకు సంబంధించి 333, 334, 335 సర్వే నెంబరులో సుమారు 5 ఎకరాలపై చిలుకు భూమి ఉంది. ఈసర్వే నెంబర్లకు ఆనుకుని సర్వే నెంబరు 340లో 1.50 ఎకరం భూమి ఉంది. ఈ భూమి డాక్యుమెంట్ నెంబరు 2672/2007లో ఒక్కొక్కరికి 0.75 చొప్పున ఇద్దరు వ్యక్తుల పేరిట రిజిస్టరు అయింది. ఈ భూములు గోదావరిపై నిర్మించిన 4వ వంతెనకు చేరువలో ఉండడంతో విపరీతమ్మైన గిరాకీ ఏర్పడింది. ఇదే అదునుగా కాలువను కబ్జా చేసి దర్జాగా అమ్మకాలు చేశారు. రిజిస్ట్రేషన్లు కూడా అయిపోయినట్టు తెలుస్తోంది. 340 సర్వే నెంబరులో ఒక ఆసామి తాలూక భూమి 0.75 సెంట్లు డీఎం ఇండస్ట్రీస్ (9పీఏ సోడా)కి 2010లో రిజిస్టర్డు లీజ్ అగ్రిమెం ట్ కూడా ఇచ్చారు. అదే సర్వే నెంబ రుగల భూమిని వ్యవసాయేతర భూమిగా కన్వర్షన్ కూడా కట్టకుండా 0.75సెంట్ల భూమిని 3690 చదరపు గజాలుగా రెవెన్యూ రిజిస్ట్రేషన్ అధికారుల అండదండలతో ఆన్‌లైన్‌లో పొందుపరచారు.

కాలువను పూడ్చి లేఅవుట్ వేశారు

మరొక విచిత్రమేమిటంటే సర్వే నెంబరు 340లో ఈసీ (ఎన్‌కంబ్‌రెన్స్ సర్టిఫికెట్)రాకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయంలో చేశారంటే ఎంత పగడ్బందీగా చేశారో అర్థమవుతుంది. ఈ వ్యవహారమంతా డాక్యుమెంట్ నెంబరు 2672/2007 ఆధారంగా పోతరాజు కాలువ భూమిని పూడ్చి లేఅవుట్‌గా వేసి తెగనమ్ముకున్నారని గ్రామస్థులు చెబుతున్నారు. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ విధానం కూడా వీరికి కలసి వచ్చింది. పోతురాజు కాలువ భూమిలో వేసిన లేఅవుట్లలోని ప్లాట్‌ను తూర్పుగోదావరి జిల్లా కోనసీమ ప్రాంతం. పశ్చిమగోదావరి జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉన్న రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఆన్‌లైన్‌లో అమ్ముకొని గుట్టు చప్పుడు కాకుండా సొమ్ములు చేసుకున్నారు. సదరు వ్యక్తి తనకున్న భూమిని డీఎం ఇండస్ట్రీస్‌కు లీజుకు ఇచ్చి పోతరాజు కాలువ భూమిని సుమారు 2 ఎకరాల పైచిలుకులో ప్లాట్లు వేసి అమ్ముకుని సొమ్ము చేసుకున్నారన్నమాట.

కోట్లాది రూపాయలు భూమి, కాలువలు అన్యాక్రాంతం

కోట్లాది రూపాయలు విలువగల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నా సంబంధిత అధికారులకు స్థానిక ప్రజాప్రతినిధులకు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ వ్యవహారమంతా గతంలో రూరల్ మండలంలో పనిచేసి బదిలీపై వెళ్ళిన అధికారులకు ప్రమేయమున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుత అధికారులైన వీటిపై శ్రద్ధ కనబరిచి ప్రభుత్వ స్థలాలను అన్యాక్రాంతం కాకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రికార్డులకే పరిమితం

ప్రభుత్వ స్థలాలు, నీటి పారుదలశాఖకు సంబంధించిన కాలువలు, అసైన్డ్ భూములు, అన్నీ కేవలం రికార్డులకే పరిమితమవుతున్నాయే తప్ప క్షేత్రస్థాయిలో చాలావరకు అన్యాక్రాంతమైపోయాయి. 333, 334, 335 సర్వే నెంబర్లలో పోతురాజు కాలువ భూమిని కబ్జాచేసి ప్లాట్ వేసుకుని అమ్ముకున్న వైనంపై రెవెన్యూ అధికారులను వివరణకోరగా తమ భూమి మా అధీనంలోనే ఉందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. డాక్యుమెంట్ నెంబరు 2672/2007 ఆధారంగా సుమారు 2ఎకరాలపై చిలుకు పోతురాజు కాలువకు సంబంధించిన భూమి ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయిందని గ్రామస్థులు చెబుతున్నారు. సర్వే నెంబరు 333, 334, 335గల పోతురాజు కాలువను ఎఫ్‌ఎంబీ ప్రకారం సబ్ కలెక్టరు స్థాయి అధికారి ఆధ్వర్యంలో సర్వే నిర్వహిస్తే సంబంధిత భూమి రిజిస్టరు అయ్యిందా లేదా అనేది తేలుతుంది. పోతురాజు కాలువకు ఒకవైపు ఉన్న భూమి అన్యాక్రాంతమైంది. ఇప్పుడు తాజాగా మరో వైపు ఉన్న సుమారు 2ఎకరాల పైచిలుకు భూమిని కూడా అమ్ముకుని సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు సమాచారం.



డీఎం ఇండస్ట్రీస్

ముగ్గురు ప్రధానోపాధ్యాయుల పోస్టుల మంజూరు

రాజమహేంద్రవరంరూరల్: రాజమహేంద్రవరం రూరల్ మండల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ టీచ ర్ల పోస్టులు రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా మంజూరైనట్టు రూరల్ మండల విద్యాశాఖాధికారి నరసింహరెడ్డి తెలిపారు. శాటిలైట్ సిటీ డి బ్లాక్‌లోగల ఎంపీపీ పాఠశాలకు, కవలగొయ్యి ఎంపీపీ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరయ్యాయి. దీంతో పాటు పిడింగొయ్యి పంచాయతీ పరిధిలోని వెంకటగిరి ఎంపీ యూపీ స్కూలుకు స్కూల్ అసిస్టెంట్ (ఎన్‌ఎస్) ధవళేశ్వరం లోని ఎర్రకొండ ఎంపీయూపీ పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ (పీఎస్), కే కోలమూరు ఎంపీయూపీ పాఠశాలకు స్కూలు అసిస్టెంట్ కోలమూరు పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీ ఎంపీయూపీ పాఠశాలకు స్కూలు అసిస్టెంట్ పోస్టులు మంజూరయ్యాయి. మండల పరిధిలోని 10 గ్రా మాలకు సంబంధించి 19 సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు మండలంలో 8మంది సెకండరీ గ్రేడ్‌టీచర్లు పదవీవిరమణ చేశారు.





వీరవరంలో కాళ్లకు బంధనాలతో నిరసన తెలుపుతున్న కాపు నాయకులు, దుళ్ళలో ఆందోళన చేస్తున్న దృశ్యం

వీరవరంలో కాపు జేఏసీ వినూత్న ప్రదర్శన

● కాళ్లకు బంధనాలతో నిరసన

కడియం: వీరవరంలో కాపు జేఏసీ నాయకులు మంగళవారం వినూత్న నిరసన ప్రదర్శన చేశారు. పాదయాత్రను అడ్డుకున్నందుకు నిరసనగా మోకాళ్లకు బంధనాలు కట్టుకుని నిరసన తెలిపారు. గతంలో తమజాతికి రిజర్వేషన్లు ఉండేవని ఇప్పుడు వాటిని తీసేయడం విచారకరం అన్నారు. కాపు జాతి కోసం పోరాడుతున్న ముద్రగడ పద్మనాభంను అడుగడుగునా పోలీసులచేత ఉద్యమాన్ని ఆపేయడం దారుణం అన్నారు. ఎన్ని అడ్డంకులెదురైనా ముద్రగడ పాదయాత్ర ఆగేదిలేదని ఆయన వెంటే తామంతా నడుస్తామని ఈనెల 3న పద్మనాభం చేపట్టే పాదయాత్రకు తమ పూర్తి మద్దతు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలం సాయిబాబా, రావిపాటి రామచంద్రరావు, గిరజాల బాబు, తాడాల చక్రవర్తి, ఆది మూలం పెద్దబ్బు, గుండాల సూర్యచంద్రావు, చిక్కాల ఉమామహేశ్వరరావు, కొత్తపల్లి రాము, లంక రాంబాబు, వట్టికూటి శ్రీనివాసరావు, బత్తుల బ్రహ్మానాయుడు, తాడల చక్రవర్తి, బత్తుల రాజుకాపు, బత్తుల బాబి, ముద్రగడ ప్రసాద్, అడపా సుబ్రహ్మణ్యం, ఈలి గోపాలం, సాదనాల బాబ్జి, కళ్యాణ సూరిబాబు, ముద్రగడమహేష్, మోతుకూరి సుబ్బారావు, అభయాంజనేయాస్వామి ఆలయకమిటీ, మాధవరాయుడుపాలెం, దామిరెడ్డిపల్లి, పరిసర గ్రామాలకు చెందిన కాపుయువత పాల్గొన్నారు.

దుళ్ళలో కాపు నాయకుల నిరసన

ప్రభుత్వం ఇస్తామన్న రిజర్వేషన్లు వెంటనే అమ లు చేయాలని కాపు నాయకులు మంగళవారం దుళ్లలో నిరసన తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల ముందు కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని హామీ ఇచ్చారని వాటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాపు జాతి కోసం పోరాటం చేస్తున్న ముద్రగడ పద్మనాభం వెంటే తామంతా నడుస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాపు నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి టీడీపీ పెద్దపీట

● టీడీపీ మండల అధ్యక్షుడు మార్గాని



దుళ్ళలో నిర్మాణంలో ఉన్న పంచాయతీ భవనాన్ని పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

కడియం: అభివృద్ధికి టీడీపీ పెద్దపీట వేస్తుందని మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణ అన్నారు. దుళ్లలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులురూ.13లక్షల 50వేలు, పంచాయతీ నిధులు రూ.లక్షా 50వేలతో ఏర్పాటు చేస్తున్న పంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, మండల టీడీపీ అధ్యక్షుడు మార్గాని సత్యనారాయణకు చూపించారు. ఈసందర్భంగా మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయల అభివృద్ధి చేశారన్నారు.కొత్తగా నిర్మిస్తున్న పంచాయతీ భవనం నిర్మాణం, ఎన్నిగదులు, ఎంత నిధులు, ఇంజనీరింగ్ ప్లాన్ తదితర విషయాలను మండల జేఈ కె.రాజబాబు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుర్రపు సత్యనారాయణ, పాలపర్తి ప్రకాష్‌కుమార్, యన్నమని లక్ష్మిపతి, ముమ్మిడి దేవీనాగేశ్వరావు, జేఈ రాజబాబు ఉన్నారు.

● సినిమా గైడ్

వీఎస్ మహాల్	ఫిదా
శ్రీవిజయాటాకీస్	ఫిదా
శ్రీవెంకటసూర్య	గౌతమ్‌నంద
మురళీకృష్ణ	గౌతమ్‌నంద